# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, మార్చి 23, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- V నంబరు -- 2

శక సంవత్సరము - 1927, చైత్రం - 2

## WEDNESDAY, THE 23rd MARCH, 2005

**12 L.A. III S. VOL-- V No. - 2**

**2 - Chaitra, 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

# ( పన్నెండవ శాసనసభ)

## ( మూడవ సమావేశపు : ఇరవై ఆరవ రోజు )

**బుధవారము, మార్చి 23, 2005**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**23-3-2005**

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. సభా కార్యక్రమము
4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
5. స్వల్పవ్యవధి ప్రశ్నలు

6. జీరో అవర్

7. అర్జీల సమర్పణ

8. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

9. 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. XII | (12) | – | పాఠశాల విద్య |
| అభ్యర్థన నెం. XIII | (13) | – | ఉన్నత విద్య |
| అభ్యర్థన నెం. XV | (15) | – | క్రీడలు, యువజన సేవల |
| అభ్యర్థన నెం. XIV | (14) | – | సాంకేతిక విద్య |
| అభ్యర్థన నెం. XVI | (16) | – | వైద్య, ఆరోగ్యం (ప్రతిపాదించబడినవి) |

10. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

జి.వో.నెం. 610 గురించి (కొనసాగింపు)

11. ప్రభుత్వ బిల్లులు

1. 2004, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు (పరిశీలన – ఆమోదించబడినది)
2. 2005, ఆంధ్రప్రదేశ్ వీడియో క్యాసెట్ రికార్డర్ల ద్వారా టెలివిజన్లలో చలన చిత్రాల ప్రదర్శన (క్రమబద్ధీకరణ)( సవరణ) బిల్లు. (పరిశీలన – ఆమోదించబడినది)

12. 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. XVIII | (18) | – | గృహనిర్మాణం |
| అభ్యర్థన నెం. XXII | (22) | – | గిరిజన సంక్షేమం |
| అభ్యర్థన నెం. XXV | (25) | – | మహిళా, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమం |
| అభ్యర్థన నెం. XXIV | (24) | – | అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం |
| అభ్యర్థన నెం. XXI | (21) | – | సాంఘిక సంక్షేమం |
| అభ్యర్థన నెం. XXIII | (23) | – | వెనుకబడిన తరగతుల సంక్షేమం (కొనసాగింపు) |

-----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: The Adjournment Motion given notice of by Sri Ch. Rajeswara Rao and others regarding the new Excise Policy for 2005-06 in view of the Judgement of the High Court Division Bench dated 22.3.2005 is disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the situation arising out of the Judgement of the High Court Division Bench dated 22.3.2005 on New Excise Policy is, also, disallowed.

The Adjournment Motion given notice of by Sri Komireddy Ramulu regarding establishment of a Government B.Ed College at Metpally is, also, disallowed.

Q. No. 2103 has been postponed at the request of the Member. We have a lot of agenda today. Q.No. 2649. Please take your seats. You give a notice under a different rule.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్): ఒక పాలసీని హైకోర్టు కొట్టివేసినపుడు ఈ హౌజ్‌కు ఇన్‌ఫార్మ్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందా లేదా?

శ్రీ వై. రామకృష్ణుడు (తుని) : పాలసీ స్టే టమెంట్‌ను పెట్టమనండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని హైకోర్టు కొట్టివేసింది. అసెంబ్లీలో దాని గురించి చర్చించాలా లేదా?

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఎక్సైజ్ పాలసీ మీద గతంలో రెండు అడ్జర్న్‌మెంట్ మోషన్లు వచ్చాయి. డిస్కస్ చేయడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. అయితే హైకోర్టు జడ్జిమెంట్ చూడాలి. మంచి చెడు చర్చించే దానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. కాని క్వశ్చన్ అవర్‌ను అడ్జర్న్ చేసి, అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద డిస్కస్ చేయడం మాత్రం సరైన పద్ధతి కాదు. తమరు వారితో మాట్లాడి అజెండాలో పెట్టినట్లయితే, ఎప్పుడు పెట్టినా మాకు అభ్యంతరం లేదు, డిస్కస్ చేయడానికి......

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : సార్, వర్కింగ్ లంచ్ పెట్టి, డిస్కస్ చేయండి..

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ప్రతి రోజు అజెండా సర్క్యులేట్ అవుతుంది. ఈ రోజు ఎజెండా కూడా చూచారు. వారి ఆమోదంతోనే ఎజెండా వేశారు. తీరా ఇక్కడకు వచ్చి, ఆ ఎజెండా ప్రక్కన పెట్టండి, వర్కింగ్ లంచ్ పెట్టండి అని చెప్పడం సబబా? సార్, లంచ్ కోసం కాదు, ఒక పద్ధతి ఉంది. ఎజెండా ప్రకారం పోవాలనుకుంటున్నాము. ఇప్పుడు కూడా చెపుతున్నాము. మీరు వారితో మాట్లాడి, హౌజ్ కన్వియన్స్ ప్రకారం మీరు లిస్ట్ అవుట్ చేసిన తరువాత డిస్కస్ చేయడానికి మాకెలాంటి అభ్యంతరం లేదు. ఏ ఫార్మ్‌లో తీసుకుని వస్తారో it is left to the Chair.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: The Government is willing.

SRI Y. RAMAKRISHNUDU: We will go straight. మాకేమి అభ్యంతరం లేదు. కొత్త ఎక్సైజ్ పాలసీ తీసుకున్నారు కాబట్టి, ఆ పాలసీ స్టేట్‌మెంట్‌నే పెట్టమంటున్నాము. రేపు పెడతారా, ఎల్లుండి పెడతారా చెప్పమనండి.

MR. SPEAKER: We will work it out how to take it up.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, చెప్పమనండి, రేపు పెడతామంటే, మాకు అభ్యంతరం లేదు.

శ్రీ కె. రోశయ్య : నేను స్పీకర్‌గారిని డిక్టేట్ చేయడానికి సిద్ధంగా లేను. నేను స్పష్టంగా అప్పీల్ చేశాను. సార్, ప్రభుత్వం సిద్ధంగా ఉంది, మీరు వారి సలహా తీసుకుని మీరు ఆలోచించి, టైమ్ ఫిక్స్ చేస్తే, ఈ హౌజ్‌లో డిస్కస్ చేయడానికి ఏలాంటి అభ్యంతరం లేదుల, ఏ రూపంలో పెట్టాలో మీకు వదిలిపెడుతున్నాము అని చెప్పాను. తమరు నిర్ణయించండి, గవర్నమెంట్ సంసిద్ధంగా ఉందని చెప్పాను.

శ్రీ వై. రామకృష్ణుడు : అదంతా ఎందుకు అధ్యక్షా, రేపు పెడతారా లేదా చెప్పమనండి.

MR. SPEAKER: It is very clear. The Government is willing. How and when to post it we will take it up.

శ్రీ వై. రామకృష్ణుడు : మేము పోస్టింగు గురించి అడగటం లేదు. It is the primary responsibility of the Government to place new policy of the excise on the Floor of the House. మనకు అసెంబ్లీ 31వ తేదీతో అయిపోతుంది. ఇప్పటి వరకు పెట్టలేదు. న్యూ ఎక్సైజ్ పాలసీ మీద స్టేట్‌మెంట్ పెడతారా లేదా అడుగుతున్నాము. పెట్టిన తరువాత డిస్కషన్‌కు వస్తుంది. ఎప్పుడు పెడతారో గవర్నమెంట్ చెప్పాలి, మీరు కాదు.

MR. SPEAKER: Yes. Ramakrishnudu garu, Government is open on that. They have told me and they have left it to the Chair. The Government is open. To see the convenience the matter is left to the Chair. The Chair will post it.

SRI Y. RAMAKRISHNUDU: It is the collective responsibility to place it.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### నగరిలో ఇ.ఎస్.ఐ. ఆసుపత్రి మంజూరు

ప్రశ్న నెం.116(2649)

Sri R. Chenga Reddy (Nagari) - Will the Minister for Labour and Employment be pleased to state:

(a) Whether it is a fact that there number of Industrial Units in and around Nagari, Chittoor district;
(b) Whether there is any proposal to sanction ESI Hospitals at Nagari and Putturu, Chittoor district for the welfare of these industrial workers; and
(c) If so, the details thereof?

MINISTER FORLABOUR AND EMPLOYMENT

(a) Yes Sir. There are 142 coverable employees in one unit at THADUKU in Nagari Mandal and 797 coverable employees in 3 units at Putturu in Chittoor district.
(b) Yes Sir. Already a regular ESI Dispensary is functioning at Nagari. Further the ESI Scheme will be taken up to the area of Thaduku (in and around Nagari & Putturu in Chittoor District.)
(c) (I) Coverable employees at Taduku will be attached to existing ESI Dispensary, Nagari.

(ii) Panel arrangements are being made to provide medical care to the coverable employees at Putturu.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

## సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ టేక్ యువర్ సీట్స్

శ్రీ వై. రామకృష్ణుడు : రేపు పెట్టిస్తారా?

MR. SPEAKER: I will fix the time for it. I will see how the agenda is completed and accordingly I will take it up.

శ్రీ వై. రామకృష్ణుడు : స్టేట్‌మెంట్ టేబుల్ మీద పెట్టడానికి ఇబ్బంది ఏమిటండీ? దానికి టైమ్ అక్కర్లేదు....

MR. SPEAKER: I will let you know. You know very well how I have to take it up.

(అభ్యంతరం )

SRI Y. RAMAKRISHNUDU: We are not able to understand. టేబుల్ మీద స్టేట్‌మెంట్ పెట్టడానికి టైమ్ ఎందుకండీ ?

శ్రీ కె.రోశయ్య : మేము అనౌన్స్ చేసిన పాలసీ గురించి హైకోర్టు పార్షియల్‌గా చెల్లుబాటు కాదని తీర్పు ఇవ్వడం జరిగింది. దానిని చూడాలి ఒకటి. రెండవది, ఇంతకు ముందే ఒక పాలసీ ఉండి, ఆ పాలసీ అమల్లో ఉంటే, దానిపైన ఎప్పుడు ప్రకటన చేస్తారు అని అడగటం సబబుగా ఉంటుంది. గతంలో వారు కూడా పరిపాలన చేసినపుడు, ఎక్సైజ్ పాలసీని వారు తయారు చేసిన తరువాత అది ఏ పద్ధతిలో ఉంది, ఏ రూల్ కింద పెట్టారో కూడా మేము చూడవలసి ఉంటుంది. మా పాలసీని పార్షియల్‌గా కాదు అని చెప్పారు. కాబట్టి జడ్జిమెంట్ కాపీ తెప్పించుకుని, న్యాయపరమైన అంశాల గురించి మాట్లాడి, తమరు ఎప్పుడు అనుమతి ఇస్తే, అప్పుడు స్టేట్‌మెంట్ రూపంలో కాని, హౌజ్ కన్వియన్స్ ప్రకారం చెప్పడానికి మాకెలాంటి అభ్యంతరం లేదు.

(అంతరాయం )

MR. SPEAKER: There is nothing wrong in it. The Minister said that they will make a statement.

SRI Y. RAMAKRISHNUDU: We are very sorry. హైకోర్టు జడ్జిమెంట్ మీద కాదు. గవర్నమెంట్ కొత్త పాలసీని తీసుకునప్పుడు, దానికి సంబంధించిన డాక్యుమెంట్‌ను ఇక్కడ పెట్టవలసిన బాధ్యత వారి మీద ఉంది రాజ్యాంగం ప్రకారం. ఇక్కడ పెట్టకపోతే ఎట్లా? పెట్టమనండి. తరువాత డిస్‌కషన్‌కు ఎప్పుడు అలా చేస్తారు అనేది మీ ఇష్టం.

MR. SPEAKER: You wanted a statement to be made. The question is about the statement. The Government has come forward. I will see the time and definitely I will allow it.

శ్రీ వై. రామకృష్ణుడు : పాలసీ స్టేట్‌మెంట్ టేబుల్ మీద పెట్టడానికి ఒక సెకండ్ టైమ్ చాలు. మీరు ఎట్లాగూ deemed to have placed అని అంటారు.

MR. SPEAKER: You know the conventions which are being followed. ఒక స్టేట్‌మెంట్ రోజంతా చర్చించిన దినాలు కూడా ఉన్నాయి. That is the reason. I have to see the time and post it.

శ్రీ వై. రామకృష్ణుడు : స్టేట్‌మెంట్ పెట్టడానికి ఎందుకు వెనక్కి పోతున్నారు?

(కార్మిక శాఖ మంత్రి శ్రీ జి. వినోద్ తమ సమాధానాన్ని చదువుతూనే ఉన్నారు )

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు గవర్నమెంట్ చెప్పింది వినడం లేదు. Government is willing. ఇప్పుడే టేకప్ చేయాలంటే, I will see the agenda and take it up.

శ్రీ ఇ. దయాకర్‌రావు (వర్ధన్నపేట): ఈలోపు అసెంబ్లీ అయిపోతుంది వారు పెట్టేసరికి.

మిస్టర్ స్పీకర్ : ఎందుకు అయిపోతుంది? Assembly will be there till 31st March. It is left to the Chair and I will take it up.

శ్రీ ఇ. దయాకర్‌రావు : మేము మిమ్మల్ని అడుగుతున్నాము సార్. డేట్ చెప్పితే సరిపోతుంది కదా !

MR. SPEAKER: You cannot force the Chair like this. The matter is left to the Chair. రోజూ పది, పదిహేను నిమిషాల టైమ్ వేస్ట్ అవుతున్నది. నేను మీ కన్సెంట్ తీసుకునే ఎజెండా ఫిక్స్ చేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) : రెండుసార్లు హైకోర్టు స్ట్రక్ డౌన్ చేసింది. ...

MR. SPEAKER: What more do you want? I will set the agenda and take it up. We are losing time. We have to regulate the time. The issue is very clear. The Government has left the matter to the Chair. ఈరోజు ఎజెండా పూర్తి చేసుకుంటే I will find time. ఎప్పుడు అని అడిగితే ఎట్లాగండీ? I have to see the agenda and I have to consult. Take your seats now.

(అంతరాయం )

I am sorry. I cannot convert the House into a BAC meeting.

శ్రీ పి. కేశవ్ : డేట్ చెప్పాలి కదా సార్ !

MR. SPEAKER: When once they have left the matter to the Chair you cannot dictate to the Chair when to take it up. This is not proper. Yes, Minister garu.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు ఒక వాయిదా తీర్మానాన్ని ఇచ్చారు. దానిని తమరు రిజక్టు చేశారు. వెంటనే లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారు మళ్లీ సమయం వేస్ట్ కావద్దని చెప్పి, మేము చర్చకు సిద్ధంగా ఉన్నాము, జడ్జిమెంట్ కాపీ రావాలి అని చెప్పారు. తమరు ఎప్పుడు పోస్ట్ చేసినా డిస్కస్ చేయడానికి మేము తయారుగా ఉన్నాము, ప్రభుత్వ పరంగా అన్ని విషయాలు సభ ముందు ఉంచడానికి తయారుగా ఉన్నాము అని చెప్పాము. We will not shirk away and we will not shy away. గతంలో మాదిరి, ఇక్కడ రెండు, మూడు రోజులు ఎక్సైజ్ విధానం మీద చర్చ జరిగినపుడు, అప్పటి ముఖ్యమంత్రి తల దాచుకున్న విధంగా చేయడం లేదు. ఇప్పటి ముఖ్యమంత్రి ప్రక్కనే ఉంటున్నారు. ప్రతి క్షణం ఇక్కడే ఉంటారు. మీరు ఎట్లా నిర్ణయిస్తే, అట్లా మేము చర్చించడానికి మాకేమి అభ్యంతరం లేదు. హైకోర్టు ఏమి చెప్పిందో అన్నీ మాట్లాడుదాము. We will discuss in depth. నిర్ణయం తీసుకోవడాకి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. We are prepared for discussion అని చెప్పిన తరువాత కూడా అనవసరంగా మేము ఏదో ఫైట్ చేస్తున్నాము అనిపించుకోవడాకి, ప్రజలకు చెప్పుకోవడానికి ప్రయత్నం తప్ప

ఇంకొకటి కాదు. నా అప్పీల్ ఏమిటంటే, టైమ్ వేస్టు చేయకుండా, మీరు ఏ విధంగా డిసైడ్ చేస్తే మేము ఆ విధంగా చర్చించడానికి, అన్ని విషయాలు సభ ముందు పెట్టడానికి తయారుగా ఉన్నాము.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా ......

శ్రీ కె. రాములు (మెట్‌పల్లి) : సార్, చిన్న సబ్మిషన్ .........

మిస్టర్ స్పీకర్ : ఏమిటో చెప్పండి.

SRI KOMIREDDY RAMULU: Sir, let us very honestly think over the issue. Is it such an important issue? మనం ఇక్కడ ఏమి డిస్కస్ చేశాము సార్ ఇప్పటి వరకు. ఒక్క important issue అయినా డిస్కస్ చేశామా? అయితే బాంబుల మీద, బందూకుల మీద, కోతుల మీద, కల్లు మీద మాట్లాడాము.....

(శ్రీ జి. కిషన్ రెడ్డి నుండి అభ్యంతరం )

ఇంత కంటే important issues లేవా? ఎందుకు టైమ్ వేస్టు చేస్తున్నారు వాళ్లు ...We should not waste the time. Let us discuss it in the B.A.C.

MR. SPEAKER: You made your point. I appreciate your concern. ఎస్...రామకృష్ణుడుగారూ....

SRI Y. RAMAKRISHNUDU: You have to come to our rescue.

మిస్టర్ స్పీకర్ : ఎలా మీ రెస్క్యూకి రావాలో చెప్పండి.

శ్రీ వై. రామకృష్ణుడు : న్యూ ఎక్సైజ్ పాలసీ వచ్చిన తరువాత బయట పేపర్లో చర్చకు వస్తున్నది, హైకోర్టులో చర్చకు వచ్చింది, అన్ని చోట్ల చర్చ జరుగుతున్నది కాని ఇక్కడ చట్టాలను రూపొందించే సభ్యులకు మాత్రం చర్చించడానికి అవకాశం కల్పించకపోవడం చాలా విచారకరం. ప్రజల ఆరోగ్యానికి సంబంధించి ..........

MR. SPEAKER: You can discuss this in the Demands.

శ్రీ వై. రామకృష్ణుడు : పాలసీ స్టేట్‌మెంట్‌ను హౌజ్‌లో పెట్టకుండా, హజ్ చర్చించే అవకాశం లేకుండా చేయడం రాజ్యాంగ విరుద్ధం. కాబట్టి హౌజ్‌లో పెట్టమని చెపుతున్నాము....

MR. SPEAKER: What is your opinion?

SRI Y. RAMAKRISHNUDU: The primary and collective responsibility of the Government is to place any new policy on the Floor of the House for discussion. ఎందుకు పెట్టలేకపోతున్నారు? దానిని పెట్టడానికి హైకోర్టు జడ్జిమెంట్ కాపీ అవసరం లేదు. హైకోర్టు జడ్జిమెంట్ వచ్చిన తరువాత మీ రీతిలో మీరు డిస్కస్ చేసుకుంటారు. కాని కావలసింది ఏమిటంటే, మీరు తీసుకున్న పాలసీ గురించి మెంబర్స్ డిస్కస్ చేయడానికి ఎందుకు మీరు వెనకాడుతున్నారు. That is what we are asking.

MR. SPEAKER: That has been agreed now. Let us fix time.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): అధ్యక్షా, ఇప్పటికే 15 నిమిషాలు పోయింది. మేము అనేది ఏమిటంటే, వారు ఒక ప్రధాన సమస్య గురించి అడుగుతున్నారు. దానిని ఎవరూ కాదనడం లేదు. శాసనసభ వ్యవహారాలకు సంబంధించి విషయాలన్నీ తమరి సమక్షంలో నిర్ణయించి, చర్చించబడాలి. అందుకే నిన్న పిలుస్తామన్నారు. అయితే మీ పర్సనల్ ఇన్‌కన్వియన్ వల్ల పిలవలేదు........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

అయ్యా, మీరంతా సుద్దపూసల్లాగా ఎందుకు మాట్లాడుతారు?

నేను చెప్పేది ఏమిటంటే, ఎక్సైజ్ పాలసీకి సంబంధించి నిన్న వ్యవసాయ శాఖ మంత్రిగారు బిల్లు సందర్భంగా కొన్ని అంశాలు చెప్పారు. మేము అనేది ఏమిటంటే, బయట పత్రికల్లో, అన్ని రంగాల్లో ప్రధానంగా వామపక్షాలు తమ వైఖరి స్పష్టం చేయడం జరిగింది. పాలసీ స్టేట్‌మెంట్ గురించి మేము చెప్పాము. గొట్టాల ద్వారా తాగించే ప్రయత్నం చేస్తున్నారు, అది బాగోలేదని చెప్పాము. అయితే ప్రభుత్వానికి అధికారం ఉంది. గతంలో కూడా ఇదే మాదిరిగా చేస్తే, మేము మా నిరశన వ్యక్తం చేశాము. ఈరోజు హైకోర్టు ప్రభుత్వ పాలసీని కొట్టివేసింది. దాని వెనకాల ఎవరు ఉన్నారో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకుంటే, చాలా అంశాల్లో మన ఆత్మ మనకే చెపుతుంది. నేను ఇప్పుడు అనేది పాలసీ పెడుతున్నారు అని. దాని వల్ల పేదలు విపరీతంగా తాగే ప్రమాదం ఉంది, పేదలకు అన్యాయం జరుగుతుంది. కాబట్టి మీరు వెంటనే బిజినెస్ అడ్వయిజరీ మీటింగ్ పిలవండి. కనీసం రిపోర్టు అయినా పెట్టడానికి ఇబ్బంది ఏముంటుంది?

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) : అధ్యక్షా, నిన్న టీ బ్రేక్‌లో పిలుస్తారు అనుకున్నాము. మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద కూడా మమ్మల్ని పిలుస్తారు అనుకున్నాము. కాని మీరు బిజీలో ఉండి పిలవలేదు. ఈ రోజు ఎక్సైజ్ పాలసీకి సంబంధించి చాలా ప్రధానమైన అంశం ఉంది...........

MR. SPEAKER: I will call the Floor Leaders and discuss.

శ్రీ చాడా వెంకటరెడ్డి :......... కాబట్టి బి.ఎ.సి. మీటింగ్ పెట్టి , అందులో చర్చించి, ఒక టైమ్ ఫిక్స్ అప్ చేసుకుని, ఇంకా ఫర్దర్‌గా టైమ్ వృధా కాకుండా,ఇక్కడ డిస్కస్ చేసి సభా సమయం వృధా చేసుకోకుండా, కొనసాగిస్తే బాగుంటుంది. మీరు డిమాండ్స్ అంటున్నారు. నాలుగైదు డిమాండ్స్ తప్ప వేరేవి ఏవీ చర్చకు రాలేదు. ఇక ముందు కూడా డిస్కషన్‌కు వస్తాయన్న గ్యారంటీ లేదు. మూడు రోజుల్లో అసెంబ్లీ అయిపోతుంది. కాబట్టి మీరు బిఎసి పిలిచి, నిర్ణయం తీసుకుని, టైమ్ ఫిక్స్ చేయండి. ఫిక్స్ అప్ చేసిన తరువాత, మాట్లాడుతారా లేదా అనేది వారి ఇష్టం. అయితే హౌజ్ సజావుగా జరగడానికి అవకాశం కల్పించండి. తమరు దీనిపైన ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, హైకోర్టు సింగిల్ బెంచ్, ఆ తరువాత డివిజన్ బెంచ్ ఎక్సైజ్ పాలసీ విధానాన్ని కొట్టి వేసింది. అది unconstitutional అని కొట్టివేయడం జరిగింది. హైకోర్టు కొట్టివేసినందున ప్రతిపక్షాలు అడిగినా, అడగకపోయినా ప్రభుత్వమే ముందుకు వచ్చి, ఈ రకమైన పాలసీని హైకోర్టు unconstitutional అని కొట్టివేసింది కాబట్టి మా విధానం ఇది అని ప్రభుత్వమే ముందుకు వచ్చి చెప్పవలసిన అవసరం ఉంది......

మిస్టర్ స్పీకర్ : ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పిలుస్తాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : .... వాళ్లు వీళ్లు అందరూ అడుగుతున్నారు కాబట్టి, ఈరోజు సాయంత్రం దాకా నిర్విఘ్నంగా సభను కొనసాగించి, వీటన్నింటి గురించి చర్చించుకోవాలి.

MR. SPEAKER: Your point is well taken.
ఉ. 8.50

శ్రీ ఆర్. చెంగారెడ్డి: అధ్యక్షా,

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, గవర్నమెంట్‌ను చెప్పమనండి.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

MR.SPEAKER: It is not good. How can the Government decide what the Chair has to do? I am sorry. The issue is before the Chair. మీరు 15 నిముషాలు మాట్లాడారు. ఫ్లోర్ లీడర్స్ అందరూ మాట్లాడిన తరువాత టైమ్ నిర్ణయం చేద్దామని అన్నారు. We will decide then.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి (నాగర్‌కర్నూలు): ఫ్లోర్ లీడర్స్ చెప్పవలసింది చెప్పారు. గవర్నమెంట్ ఏమి చెప్పదలచుకుందో చెప్పమనండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి: ఇయస్ఐ హాస్పిటల్స్ శాంక్షన్ చేస్తారా అని అడిగాము.

MR.SPEAKER: I am sorry. This is not right. Do you want this to be converted into Floor Leaders' Meeting? No, I don't allow. Please have respect for Floor Leaders meeting and respect for B.A.C. If you do not follow that, things cannot be sorted out. I am sorry. I don't want to subscribe to the view that we have to decide it right here and now. Question Hour is important. ఈ విధంగా సమయం వృధా చేయడంవల్ల ప్రశ్నోత్తరాలు పోతున్నాయి. టీ బ్రేక్‌లో ఫ్లోర్ లీడర్స్‌ను పిలుస్తామని చెప్పాను.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: గవర్నమెంట్ చెప్పాలి.

MR. SPEAKER: The Government is very clear. They are willing. They left it to the Chair. I sought your opinion. I will convene a meeting during Tea Break. మధ్యలో మరలా ఏమి చెప్పారు అని అడిగితే నేను రిపీట్ చేయాలా? టేక్ యువర్ సీట్.

( ఇంటరప్షన్స్ )

I made it very clear. They left the matter to the Chair. మీ అభిప్రాయాలు తీసుకున్నాను. టీ బ్రేక్‌లో మాట్లాడదాము. కైండ్లీ టేక్ యువర్ సీట్.

( ఇంటరప్షన్స్ )

మీరు మాట్లాడిన తరువాత ఛాంబర్స్‌లో మాట్లాడదామని చెప్పాను. దయచేసి మీ స్థానాలలో కూర్చోండి. I said that for fixing time I would call for a meeting. Why should there be any confusion? I will sort out the matter. Adjournment motion has been disallowed. The Government left the matter to the Chair. ఎప్పుడు సమయం యిస్తే అప్పుడు మేము ముందుకు వస్తామని చెప్పారు. ఎప్పుడు చర్చించాలనే దానికి సంబంధించి మీ అభిప్రాయం తీసుకున్నాను. ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో టైమ్ డిసైడ్ చేయండని చెప్పారు. I agreed for that also. They have given the opinion. I said that I would call for a meeting to fix the time.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: గవర్నమెంట్‌ను చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్: సమయం చైర్ నిర్ణయం చేస్తుంది. How can the Government fix the time? You should be aware of that.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: ఈ గవర్నమెంట్ సమస్యల నుండి పారిపోతోంది. నిస్సహాయంగా వుంది ఈ గవర్నమెంట్.

MR. SPEAKER: What is that you want? It is not proper. I am sorry. Let us not waste time. మీ అభిప్రాయం మీరు చెప్పారు. మీకు ఎందుకు కన్‌ఫ్యూజన్? What is the problem on this Janardhan Reddy Garu? They left the matter to the Chair. Why should there be so much of confusion? What is that you want to achieve? The matter is before the Chair. I have to take a decision.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: మా ఒపీనియన్ మేము చెప్పాము.

మిస్టర్ స్పీకర్: ఎస్, మీ ఒపీనియన్ చెప్పారు. ఇక మీ స్థానాలలో మీరు కూర్చోండి.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా I would like to draw the attention of the House to page No.511 of Kaul and Shakdhar. "A matter is not sub judice until the legal proceedings actually start." శాసనసభా సమావేశాలు ప్రారంభం కాకముందే ఈ మ్యాటర్ కోర్టులో వుంది. అందుకని ఎక్సయిజ్ పాలసీ పెట్టలేదు. వారు 3, 4 ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ యిచ్చారు. "But the moment a complaint is filed or a petition is launched involving jurisdiction of any of the Courts in India, the Court is seized of the matter and to that extent the jurisdiction of the House to discuss the matter is barred. An adjournment motion to the moving of which leave of the House has been granted cannot be proceeded with, if at the time appointed for taking up the motion, the matter has become sub judice. A matter which is appealable cannot be discussed by the House."

Sir, here the matter is appealable. But still the Government is ready to discuss the matter. అంతకంటే ఏమి కావాలి? "Although it may be the unanimous desire of the House to discuss a matter which is sub judice, the Speaker is bound to forbid it." Here the judgment has come. The excise policy has been set aside. But still we are ready to discuss it in any form. Although rules are clear that we should not discuss, we are ready to discuss.

MR.SPEAKER: What is the confusion in this? They are ready to discuss.

శ్రీ వై. రామకృష్ణుడు: మాకు కన్‌ఫ్యూజన్ లేదు. గవర్నమెంట్ ఏదో చెప్పి కన్‌ఫ్యూజన్ చేయాలని చూస్తోంది.

MR.SPEAKER: Can you be clear enough? Let me understand. Where is the confusion?

SRI Y.RAMAKRISHNUDU: I am answering Mr.Kiran Kumar Reddy. It does not come under sub judice. ఇటువంటి మ్యాటర్స్ ఎన్నో మనం శాసనసభలో డిస్కస్ చేశాము. నేను మెరిట్స్ అండ్ డిమెరిట్స్‌లోకి పోవడం లేదు. ఫ్యాక్ట్స్ డిస్కస్ చేయవలసిన అవసరం వుంది. అధ్యక్షా, తమకు తెలుసు. ఇది ప్రజలకు సంబంధించిన యిస్యూ. పాలసీ స్టేట్‌మెంట్ హౌస్‌లో పెట్టడానికి గవర్నమెంట్ ఎందుకు వెనక్కి పోతోంది? It should be tabled. That is the right of the House. They are denying the right of the House.

MR.SPEAKER: Who is denying? The only way we have to find is bringing it to the House. Rosaiah Garu, please clear the confusion.

శ్రీ వై. రామకృష్ణుడు: హౌస్‌లో పాలసీ స్టేట్‌మెంట్ పెట్టాలి కదా.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వారు రైట్స్ గురించి మాట్లాడుతున్నారు. మేము డిస్‌ప్యూట్ చేయడం లేదు. హక్కులతోబాటు బాధ్యతలు వుంటాయి. ఏజండా ప్రకారం శాసనసభలో ఉదయం ఎనిమిదిన్నర గంటలకు ప్రశ్నోత్తరాలు తీసుకోవాలి. వారు ఒక్కరోజైనా నిబంధనావళికి అనుకూలంగా నడిచే ప్రయత్నం చేస్తున్నారా? వారు అన్నీ తెలిసిన వారు. మేము గవర్నమెంట్ నుండి ఒక మాట చెప్పాము. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఒకటి – తమరు సమయాన్ని నిర్దేశించండి. ఎక్సయిజ్ పాలసీకి సంబంధించి మిత్రులు చెప్పారు. శాసనసభా సమావేశాలు ప్రారంభం కాకుండానే ఒక పాలసీని రూపొందించాము. ఎజండాలో డిమాండ్స్‌మీద చర్చ వుంటుంది. ఎక్సయిజ్ డిమాండ్ మీద చర్చ వచ్చినప్పుడు మేము రూపొందించిన పాలసీ, జడ్జిమెంట్ పక్కన పెడదాము. ఈవెన్ అదర్‌వైజ్ డిస్కస్ చేయడానికి ఆస్కారం వుంటుంది. ఆ విధానం ఎంచుకోకుండా, డిమాండ్‌పై చర్చకు ఆస్కారం లేని విధంగా ప్రవర్తిస్తున్నారు. '' మీరు మోషన్ పెట్టలేదు. చర్చ రావడం లేదు. స్టేట్‌మెంట్ రావడం లేదు '' అంటూ ఇదంతా ఏమిటి?

( శ్రీ ఇ. దయాకరరావు నుండి యింటరప్షన్స్ )

అదే వద్దంటున్నాను. అదే వద్దంటున్నాను. చూస్తున్నారా అధ్యక్షా? వారు మాట్లాడుతున్నప్పుడు మేము సైలెంట్‌గా కూర్చుంటున్నాము. రామకృష్ణుడు ఒక మాట, జనార్దన రెడ్డి మరొక మాట . ఎక్కువ మంది ఒకేసారి లేచి నిలబడి వారి యిష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. వారిలో వారికి ఏకాభిప్రాయం లేదు. ఒకరి మాట మరొకరు వినడానికి తయారుగా లేరు. ఎవరి వాదన వారిది. గవర్నమెంట్‌కు సంబంధించి మరొకసారి మనవిచేస్తున్నాను. మీరు సమయం నిర్దేశించండి. ఏ రూల్ క్రింద ఎలా చేయమంటే అలా చేయడానికి మేము తయారుగా వున్నాము. క్వశ్చన్ అవర్ టేకప్ చేసి దీన్ని కొనసాగించిన తరువాత అందరిని పిలిచి మాట్లాడి సలహా తీసుకోండి. ఎప్పుడు ఏ రకంగా స్టేట్‌మెంట్ యివ్వమంటే అట్లా స్టేట్‌మెంట్ యిస్తాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల): గౌరవ అధికార పక్ష సభ్యులు చెప్పింది గాని, గౌరవ శాసనసభా వ్యవహారాల మంత్రి చెప్పింది గాని చూశాము. ఇక్కడ సమస్య టెక్నికల్‌గా ఎక్కడ వున్నామనేది గుర్తిస్తే బాగుంటుంది. మనం శాసనసభలో వున్నాము. ప్రభుత్వం ఒకసారి కాదు రెండుసార్లు ఎక్సయిజ్‌పై తీర్మానం చేసింది.

ఉ.9.00

దానిని సభ ముందు ప్రభుత్వం తమ పాలసీగా పెట్టి, అది సవరించిన పాలసీయా లేక అదే పాలసీయా చెప్పాలి గానీ, బి.ఎ.సి.లో చర్చించడం అంటే అక్కడ సమయ నిర్ణయం చేస్తారు. చర్చించవలసిన అంశం ప్రభుత్వం చెప్పాలి. ఎలా చెబుతారు? అదే పాలసీ అని చెబుతారా, సవరించిన పాలసీ అని చెబుతారా? బిఎసిలో టైము నిర్ణయించండి. సమయ పాలన చేద్దాము.

ప్రభుత్వం తరపున మీరు అనుసరించే విధాన ప్రకటన ఇక్కడ చేయండి. అడగటం మా విద్యుక్త ధర్మం. పట్టు బట్టడం మా ధర్మం. వదలి పెట్టకుండా మాట్లాడటం అవసరం. దయచేసి, గవర్నమెంటు స్టేట్‌మెంట్ ఇప్పుడు చేస్తారా, మధ్యాహ్నం చేస్తారా, రేపు చేస్తారా చెప్పండి. We want the statement of the Government on this subject. అది లేకుండా చర్చ అంటే ఎట్లా? What is the policy of the Government?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, పరిస్థితి నాకు అర్థం కావడం లేదు. ఒక్క నిముషం కూడా ఆలస్యం చేయకుండా మీరు రిజెక్టు చేసిన వెంటనే ప్రభుత్వం తరపున మేము చాలా స్పష్టంగా చెప్పాము. స్పీకరు గారు ఎప్పుడు సమయం నిర్ణయిస్తే అప్పుడు, ఏ విధంగా అంటే ఆ విధంగా ముందుకు రావడానికి తయారుగా ఉన్నాం. ఈ రోజు పదే పదే ఒక్కొక్కరూ ఒక మాట చెబుతున్నారు. వారిలో కోఆర్డినేషను లేదు. కాలికేస్తే వేలికి, వేలికేస్తే కాలికి. నాకనిపిస్తుంది, టిడిఎల్‌పి అంటే 'తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీ ' అని కాదు, 'తెలుగుదేశం లిటిగేషను పార్టీ ' అనిపిస్తుంది. ప్రతీదీ కాలికేస్తే వేలికి, వేలికేస్తే కాలికి. అర్థం కావడం లేదు. జనం చూస్తున్నారు. ఈ రోజు కోర్టు మేము తీసుకున్న పాలసీలో కొంత భాగాన్ని ఇది సరైనని కాదని అన్నది--not the entire policy. కొంత అంది. అదేమిటో తెలుసుకునే హక్కు వారికి ఉంది. జనానికి కూడా ఆ హక్కు ఉంది. పూర్తి జడ్జిమెంటు రావాలి. దాని మీద డిస్కషను ఎందుకు? పాలసీ మీదనే కదా? అది చెబుతారా లేదా అని. మీరు రాసి ఇవ్వండి. అధ్యక్షా, ఈ రోజు మీరు చెప్పేక, మీరు ఒప్పుకున్నాక, మిగిలిన పార్టీలన్నీ మీ మీద వదలివేశాక, వారికి విశ్వాసం లేకుండా మిమ్మల్ని అగౌరవ పరిచే విధం గా మీరు తీసుకున్న నిర్ణయాన్ని ఛాలెంజి చేసే విధంగా అరగంట నుంచి ప్రశ్నోత్తరాల టైము వేస్టు చేయడం సమంజసం కాదు. అప్పుడే చెప్పాము, మీరు ఏ విధంగా చెబితే ఆ విధంగా నడుచుకోవడానికి సిద్ధంగా ఈ ప్రభుత్వం ఉంది. ఏ పేపర్సు పెట్టమంటే ఆ పేపర్సును, అవే కాదు గతంలో వందల కోట్ల రూపాయలను మహానుభావులు ఎలా దిగమింగారో ఆ కాగితాలను కూడా పెట్టడానికి అభ్యంతరం లేదు.

(Interruptions from Telugu Desam Party members)

MR. SPEAKER: That is enough. No more on this. The matter is before the House. Now Chenga Reddy Garu.

శ్రీ పై. రామకృష్ణుడు : ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడవచ్చా అధ్యక్షా?

డా. నాగం జనార్దన రెడ్డి : టిడిఎల్‌పి అంటే దానికి మేము సమాధానం చెప్పకూడదా? ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారా?

MR. SPEAKER: Do you want me to convert this into a debate now? Let us close it.

డా. నాగం జనార్దన రెడ్డి : వాళ్లేం తిట్టినా మేము కూర్చోవాలి. ఇదెక్కడి న్యాయం అధ్యక్షా? You have to come to our rescue Sir.

శ్రీ పై. రామకృష్ణుడు : అధ్యక్షా, మేము అడిగింది చాలా క్లియర్‌గా ఉంది. మీరు మా రెస్క్యూకి రావాలి. ఇక్కడ స్టేట్‌మెంటు పెట్టాలి. మేము ఎలిగేషన్ ఏదీ చేయలేదు. రఘువీరారెడ్డి గారు టిడిఎల్‌పి అంటే కొత్త నిర్వచనం చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఉంది. అది ప్రజలకు టోపీ పెట్టే పార్టీ అని. మేము అది మాట్లాడటం లేదు. అలా చాలా మాట్లాడవచ్చును. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. ముఖ్యమంత్రి గారు స్వయంగా లేచి చెప్పవచ్చు. పాలసీ స్టేట్‌మెంటు హౌసులో పెడతామని చెప్పమనండి. హౌసు హక్కులను కాపాడతామని చెప్పమనండి సిఎం గారిని.

MR.SPEAKER: I will call the Floor Leaders during Tea Break. Chenga Reddy Garu.

డా. నాగం జనార్దన రెడ్డి : ఎట్లా సార్?

MR. SPEAKER: Let the matter be decided by the Chair. How can you direct the Chair? Please take your seats. I am sorry. This is not a good attitude. When the matter is before the Chair and when I assured that I would call all of you during Tea Break, you will have to leave it. Please take your seats.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : అధ్యక్షా, నగరి చుట్టు పక్కల ఇండస్ట్రీస్ ఉన్నాయా అంటే అవునండీ అన్నారు. నగరి పరిసర ప్రాంతాలలో ఇండస్ట్రీస్ యూనిట్సు మొత్తం 35 వరకూ ఉన్నాయి. పవర్‌లూమ్సు, స్పిన్నింగ్ మిల్సు, షుగర్ ఫ్యాక్టరీస్, గ్రెనైట్ ఫ్యాక్టరీస్ ఉన్నాయి. ఈ ఫ్యాక్టరీస్ అన్నీ కూడా ..

మిస్టర్ స్పీకర్ : చెంగారెడ్డి గారూ, వన్ మినిట్. (ప్రతిపక్ష సభ్యుల నుద్దేశించి) ఇంత సేపు మాట్లాడేక, Government left the matter to the Chair. ఎప్పుడు చెబితే అపుడు, we are willing to give a statement, they said. Now the question is when to make it. I made it very clear that I will call you during Tea Break and fix the time for it. In spite of my repeated appeals that the matter is before the Chair, do you want to insist it?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం ) : అధ్యక్షా, మా ఆవేదనను అర్థం చేసుకోవాలి. ఇదే హౌసులో ఇరిగేషను ప్రాజెక్టుల గురించి వస్తే పోస్టుపోన్ అవుతున్నాయి. మీరు చూశారు. మూడు సార్లు పోస్ట్‌పోన్ అయ్యాయి. మీరు చెప్పినప్పటికీ ఇదే పరిస్థితి.

MR. SPEAKER: Can you tell me what has been postponed?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ఇరిగేషను ప్రాజెక్టుల విషయంలో చాలా స్పష్టంగా బిగినింగ్ నుంచి అడుగుతున్నాము. ఇప్పటి వరకూ రాలేదు. వస్తుందని నమ్మకం లేదు. ఏదైనా ఒక ఇష్యూ కోసం మేము ఎన్నిసార్లు ఫైట్ చేయాలి? మీరు ఒకటే ఆలోచించాలి. ఎక్సైజు పాలసీ ఎప్పుడైనా తీసుకున్నపుడు దానిని హౌసులో పెట్టడం ఆనవాయితీ. దానికి కూడా ఫ్లోర్ లీడర్సును పెట్టి డిసైడ్ చేయాలా? మేము ఒక విషయం అడిగేము. మీరు ఎక్సైజు పాలసీ బయట ఎనౌన్సు చేశారు. దీనిని హౌసులో పెట్టమన్నాం. అది కూడా బిఏసిలో డిస్కస్ చేసి గవర్నమెంటుకి డైరెక్టు చేస్తారా? ఎజెండాలో నిర్ణయిస్తారా? పాలసీ పెట్టడానికి కూడా మీరు డైరెక్టు చేయడం కరెక్టు కాదు. మేము మూడు సార్లు అడిగేము. మేము ఆరోపణలు చేయడం లేదు. కొత్త ఎక్సైజు పాలసీ రేపటి నుంచి వస్తుంది. ఏ పాలసీ పెడుతున్నారు? అది ఇక్కడ పెట్టండి. సుప్రీం కోర్టుకు అపీల్‌కు పోయే పరిస్థితి అంటున్నారు. అపీల్‌కు పోతాము కాబట్టి డిస్కస్ చేయకూడదని అంటున్నారు. మీరేం చేస్తారో చెప్పండి. ఆ విషయం అడుగుతున్నాము. కనీసం ఆ అధికారం లేదా మాకు? మరి ఈ హౌసు ఎందుకు?

మాది ఒక అపీల్. ఇక్కడ కూర్చోడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఇంకా ఉండేది 6 రోజులు. రెండు రోజులు అప్రొప్రియేషనుకు పోతుంది. ఆఖరి రోజు ప్రైవేటు మెంబర్సుడే . ఇక ఈ రోజుతో కలిపి 4 రోజులే. మిమ్మల్ని కోరేది, మేము ప్రిపేర్డు గా ఉన్నాము. ఎక్కువ సమయం కూర్చుందాము. కనీసం ఈ 4 రోజులలో ఈ ముఖ్యమైన సమస్యలు చర్చించుదాం. ఆ విధంగా చేస్తే న్యాయం జరుగుతుంది. అది చేయమని రిక్వెస్టు చేస్తున్నాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు గారికి ఆవేదనో లేక ఫ్రస్ట్రేషనో మాకు తెలియదు గానీ, పాపం అధికారం పోయినప్పటి నుంచి నిద్ర పట్టడం లేదంట. అధికారంలో ఉండి ఉండి అలవాటైపోయిందో ఏమో, ఈ హౌసులో నేను కనీసం 20, 10 సార్లు విన్నాను. నేను 9 సంవత్సరాలు సిఎం గా ఉన్నాను అని చెప్పేడు. అధ్యక్షా, ఆయన 9 సంవత్సరాలు

ముఖ్యమంత్రి గా ఉన్నట్లు మాకు తెలియదా? విషయమల్లా, వారికి ప్రతిపక్షంలో ఉండటం ఇప్పటి వరకూ అలవాటు కాలేదు. వాళ్లంటారు, మేము అధికారంలో ఉండటం అలవాటు కాలేదంటారు. ఫైన్. ఒప్పుకున్నాం .

**ఉ 9 . 10**

అధ్యక్షా, టైం మేనేజ్‌మెంట్ సక్రమంగా చేసుకుని ఉంటే అన్ని సబ్జక్టులు ఇప్పటివరకు డిస్కస్ చేయవచ్చు . వారికి టైం మేనేజ్‌మెంట్ చేసుకోవడం అసలు చేతకావడంలేదు . మీరు కావాలంటే రండి ట్యూషన్లు చెబుతాము . ఒకటి చంద్రబాబు నాయుడుగారూ మీకు మైండ్‌సెట్ మారాలి . మీకు టైం మేనేజ్‌మెంట్ చేసుకోవడం తెలియాలి . ఇంతకుముందు మేము అక్కడ కూర్చుంటే చూశారు . మీరు ఇక్కడ వున్నారు, మేము అక్క డున్నాము . ఎంత చక్కగా ప్రతిరోజు ఒక సబ్జక్టు తీసుకుని వచ్చేవాళ్లం . ఇంత అన్యాయంగా ఫెయిలయిన ఆపోజిషన్‌ను ......

( అంతరాయం )

78 వ సంవత్సరం నుండి ఆంధ్రరాష్ట్ర అసెంబ్లీని చూస్తున్నాను . ఇంత అన్యాయంగా ఫెయిలయిన అపోజిషన్‌ను నేను చూడనే చూడలేదు . ఒకటి ఈ రోజు విషయం ఏమిటి అంటే ఎక్సయిజ్ పాలసీకి సంబంధించి ఒక పర్టిక్యులర్ పేరాగ్రాఫ్ కోర్టు కొట్టివేసింది . దానికి సంబంధించిన చర్చ కావాలని అడిగారు . లేదు ఇంకా కావాలంటే మాకు ఎటువంటి అభ్యంతరం లేదు . ఇంతకుముందు ఇదే హౌస్‌లో మీరు ఇక్కడ కూర్చున్నారు, మీ రాష్ట్రప్రభుత్వం అపాయింట్ చేసిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమీషనర్ కనీసం రు . 250 కోట్లు అధికంగా ఐ ఎం ఎఫ్ ఎల్ సరఫరాకు పేసిన విషయం మాట్లాడుదాము అంటే మాకు ఎటువంటి అభ్యంతరం లేదు, అన్నీ మాట్లాడుదాము . మీరు ఎప్పుడు అవకాశం, అనుమతి ఇస్తే అప్పుడు మాట్లాడడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు . మీరు ఒక పాలసీ చేశారని వారు అంటున్నారు . ఆ పాలసీ కాపీలు హౌస్‌లో టేబుల్ మీద ఎందుకు పెట్టలేదు అన్నారు . పాలసీ ఈ హౌస్ సమావేశాల కంటే ముందే పాలసీ చేశాము . ఇదేకాదు ఎక్సయిజ్ పాలసీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించిన పాలసీ చేశాము . ఇండస్ట్రీకి సంబంధించిన పాలసీ ఈ మధ్యకాలంలో ఎప్పుడో చేశాము . ఇంతకుముందు వాళ్లు ఏ విధమైన పద్ధతులలో పెట్టారో వాళ్లు ఎటువంటి పాలసీలు ఎప్పుడు అవసరం అయితే అప్పుడు హౌస్‌లో పెట్టారో అదేవిధంగా మేము పెడుతున్నాము . పాలసీ ఎప్పుడు చేశాము ? చేసిన రోజు మొత్తం ఆంధ్రప్రదేశ్‌కే కాదు . భారతదేశంలో ప్రతి న్యూస్‌పేపర్లో వచ్చేట్లు పాలసీ ఓపెన్‌గా పబ్లిష్ చేశాము . అసెంబ్లీ సమావేశాలు ఉన్నపుడు అటువంటి పాలసీలు ఉంటే టేబుల్ పైన పెట్టాలి . బయట ప్రెస్‌కు ఎనౌన్స్ చేయకూడదనే ఆనవాయితీ ఉంది . అసెంబ్లీ సమావేశాలు లేనప్పుడు పాలసీ డిక్లేర్ చేస్తే వార్తాపత్రికలలో , మీడియా ద్వారా మొత్తం ప్రపంచానికి తెలిసినప్పుడు అది ఇప్పుడు ఎందుకు పెట్టలేదు అని అడుగుతున్నారు . ఎందుకు పెట్టలేదు అని అడగడానికి 45 నిముషాలు అయింది . నేను చిన్న మనవిచేస్తున్నాను . ఎప్పుడయినా ఈ సభలో మీరు ఇచ్చిన రూలింగ్‌కు వ్యతిరేకంగా మేము గానీ, వాళ్లు గానీ ఒక మాట మాట్లాడినా కూడా ......వూరుకోండి, వూరుకోండి అని చెప్పి గంటలు గంటలు చెప్పాల్సిన అవసరం మీకు లేదు . 8 . 30 కి హౌస్ ప్రారంభం అయితే, వాళ్లు గొడవ సృష్టించాలని ప్రయత్నం చేస్తే గొడవ సృష్టించితే మాకు ఎటువంటి అభ్యంతరం లేదు . They are bent upon obstructing the House. ఏదో ఒక విధంగా హౌస్ స్థంభింపచేశామని అనుకోవాలని వారు అనుకుంటారు . ఆ విధంగా వారు హౌస్‌ను స్థంభింపజేయాలని అనుకుంటే 5 నిముషాల కంటే ఎక్కువ చూడడం అనవసరం అని సవినయంగా మనవిచేస్తున్నాను . 5 నిముషాలు చూడండి, సక్రమంగా మార్గానికి రాకపోతే హౌస్ ఎడ్జర్న్ చేయండి . మా పనులు చూసుకుంటాము . మీరు ఎప్పుడు పెడితే అప్పుడు డిస్కస్

చేయడానికి మేము సిద్ధం . టైం మేనేజ్‌మెంట్ చేసుకోకుండా ఎక్కువ ఇస్యూలు రెయిజ్ చేయడం కాకుండా కేవలం గాలరీ కోసం వాళ్లు చూస్తున్నారు. ఇంకా అదృష్టం టివి ఒకటే ఐపోయింది . రెండు టివిలు వారికి కావలసిన టివి ఉంటే ఇంకా ఎక్కువ గొడవ చేసేవారు. టివిలు తీసివేసిన దానికి 2, 3 రోజులు ఇదే హౌస్‌లో , ఆ టివి కెమెరా ఆంధ్రప్రదేశ్‌లో ఎలా వచ్చిందో ఎవరికీ తెలియదు. అటువంటి కెమెరా తీసివేస్తే మీరు అనుమతించిన ఒక కెమెరా ఉండాలి, ఏదో ఒక్క మీడియాకు సంబంధించిన టివి కెమెరా ఉండాలి , రెండవది ఉండకూడదు అని తీసివేస్తే మూడురోజులు హౌస్ సమయం వృధాచేశారు . మేము చెప్పేది మీరు ఎప్పుడు చెబితే అప్పుడు దీనిపై చర్చించడానికి సిద్ధంగా వున్నాము . కానీ హౌస్ ఆర్డరులో లేనప్పుడు మీరు ఇంతసేపు 40 నిముషాలు చూడవద్దు . హౌస్ ఆర్డరులో లేకపోతే 5 నిముషాలు చూచి హౌస్ ఎడ్జర్న్ చేయండి . మేము పనులైనా చేసుకుంటాము .

శ్రీ ఆర్ చెంగారెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సమాధానం చెబుతూ,

( అంతరాయం )

MR. SPEAKER : I have called Chenga Reddy garu.

( తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

శ్రీ ఆర్ చెంగారెడ్డి : అధ్యక్షా, మినిస్టరుగారు సమాధానం చెబుతూ, తడకులో ఇండస్ట్రియల్ యూనిట్స్ 142 మంది, పుత్తూరు వద్ద 792 మంది ఉద్యోగులతో ఉన్నారని చెప్పారు . ఇది వాస్తవం కాదు . నేను అడిగింది నగరి పట్టణంలో ఎన్ని ఫాక్టరీలు ఉన్నాయి ? ఎంతమంది కార్మికులు వున్నారు . వారికి మెడికల్ ఎయిడ్‌కు ఒక హాస్పటల్‌లో పెట్టమని చెప్పాము . నగరి పట్టణంలో స్పిన్నింగ్‌మిల్స్ ఉన్నాయి, సుగర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి, గ్రానైట్ ఫాక్టరీలు వున్నాయి పవర్‌లూం ఇండస్ట్రీలు వున్నాయి . అక్కడ పనిచేసే కార్మికులకు మెడికల్ ఎయిడ్ లేకుండా తమిళనాడు చెన్నయికి పోతున్నారు . లేకపోతే తిరుపతికి పోతున్నారు . అవి చాలా దూరంగా ఉంటున్నాయి . అందుకని ఇ ఎస్ ఐ హాస్పిటల్ పెట్టాలని కోరుతున్నాము . అక్కడ పది వేల మంది కార్మికులు ఉన్నారు .

( తెలుగుదేశం పార్టీ గౌరసభ్యులు శ్రీ నిమ్మల కిష్టప్ప తదితర సభ్యులు ఒక్కసారిగా పోడియం దగ్గరకు రావడానికి ప్రయత్నించారు )

Mr. Speaker The House is adjourned for Tea Break for Ten minutes.

(The House adjourned for Tea Break at 9.18)

## ( సభ ఉదయం 9.35 గంటలకు తిరిగి సమావేశమైనది )

### ( మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు )

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

శ్రీ ఆర్. చెంగారెడ్డి ః అధ్యక్షా, మేము ఎన్నో ప్రశ్నలు వేస్తే ........

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: I will call you during the tea break and sort it out.

( తిరిగి అంతరాయం )

I have made it very clear that I will call you in the tea break and sort it out. No more discussion on this now.

శ్రీ ఆర్. చెంగారెడ్డి ః సర్, మేము ఎన్నో ప్రశ్నలు వేసాము. రాక రాక మాది ఒక ప్రశ్న వచ్చింది. ప్రతిపక్ష నాయకులు అధికారంలో వుండగా మమ్మల్ని వేధించారు. ఇప్పుడు ప్రతిపక్షంలో వుండి కూడా మా ప్రశ్న రాకుండా అల్లరి చేస్తున్నారు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, నగరి ప్రాంతంలో ఒక ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ పెట్టమని నేను ప్రశ్న వేశాను. కాని డిస్పెన్సరీ వుంది సరిపోతుందని చెప్పారు. 10000 మంది నగరి పరిసర ప్రాంతాలలో వున్న ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులు వున్నారు. వారికి వైద్య సదుపాయం లేకుండా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: I have said very clearly that I will call you during the tea break. Please take your seats. I cannot allow a debate either this side or that side.

శ్రీ ఆర్. చెంగారెడ్డి ః సర్, మీకందరికీ తెలుసు, ఆ కార్మికులందరికీ కూడా ఇన్సూరెన్స్ స్కీమ్‌లో కవర్ చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలి. కేవలం 800 మంది కార్మికులకు మాత్రమే ఇన్సూరెన్స్ స్కీమ్‌లో కవరేజ్ ఇవ్వడం జరిగింది. ఇన్సూరెన్స్ కవరేజ్ చేయడానికి ప్రీ ఇంప్లిమెంటేషన్ సర్వే చేయిస్తారా ?

( తిరిగి అంతరాయం )

MR. SPEAKER: Yes, the Chief Minister has spoken because it necessitated him to speak. It cannot be allowed like this.

శ్రీ ఆర్. చెంగారెడ్డి ః అధ్యక్షా, హౌజ్‌ని ఆర్డర్‌లో వుంచమని రిక్వెస్ట్ చేస్తున్నాను లేకపోతే ఎంతసేపు ఈ విధంగా నించోవాలి ?

( తిరిగి అంతరాయం )

అధ్యక్షా, కార్మికులందరూ ఇ.ఎస్.ఐ.కి కంట్రిబ్యూట్ చేస్తున్నారు, ఎంప్లాయీస్ కంట్రిబ్యూట్ చేస్తున్నారు, స్టేట్ గవర్నమెంట్ గ్రాంట్స్ ఇస్తున్నది, సెంట్రల్ గవర్నమెంట్ కూడా గ్రాంట్ ఇస్తున్నది. ఇన్సూరెన్స్ కవరేజ్ క్రింద ఎవరైతే రాలేదో, వారినందరినీ ఇన్సూరెన్స్ కవరేజ్ క్రింద పెట్టి, వారికి మెడికల్ ఎయిడ్ సదుపాయం కల్పించే ఆలోచనను ప్రభుత్వం చేస్తుందా ?

ఇక రెండో విషయం ఏమిటంటే, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సీలింగ్‌ను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ? ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీలు చాలా చోట్ల సరిగ్గా పని చేయడం లేదు. నగరిలో ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ వున్నట్లుగా మాకు అనిపించడం లేదు. కార్మికులందరూ వేరే దూర ప్రాంతాలకు వెళ్లి మెడికల్ ట్రీట్‌మెంట్ తీసుకునే పరిస్థితి ఏర్పడుతోంది కాబట్టి వారికి ప్రత్యేకంగా ఇ.ఎస్.ఐ. ఆసుపత్రిని ఇచ్చే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర వుందా ? ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీలో మెడిసిన్స్ కూడా చాలా తక్కువగా వున్నాయి. ప్రభుత్వం సరిపడా మందులను సరఫరా చేయించే ఆలోచన చేస్తుందా ?

నగరి నియోజక వర్గంలో ఇండస్ట్రీస్ మారు మూల ప్రాంతాలలో వున్నాయి. అందువల్ల ఎక్కడో రిమోట్ ఏరియాలలో వున్న ఆ ప్రాంతాలకు మొబైల్ ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీలు ఏర్పాటు చేసి ప్రభుత్వం వారికి మెడికల్ ఎయిడ్ కల్పిస్తుందా ? హెల్త్ క్యాంపెయిన్ క్యాంప్స్, అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేస్తారా ? దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

నగరిలో ప్రభుత్వ ఆసుపత్రిని 1994వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడు మంజూరు చేయడం జరిగింది. కాని తెలుగుదేశం 9 ఏళ్ల పరిపాలలో ఆ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయమని మేము అడిగితే దానికి ప్రారంభోత్సవం మాత్రమే చేసారు కాని ఎటువంటి సదుపాయాలు కాని, సౌకర్యాలు కాని కల్పించలేదు. తరువాత ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, మొన్న ముఖ్యమంత్రి గారికి రిప్రజెంట్ చేసి, దానికి కావలసిన సదుపాయాలను కల్పించమని కోరాము. అదే విధంగా ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ ఒకటి పెడితే అక్కడ వుండే 10000 మంది కార్మికులకే కాకుండా పవర్‌లూమ్ కార్మికులకు కూడా ఉపయోగపడుతుంది. కాబట్టి ప్రభుత్వం ఆ విషయంలో ఏమైనా ఆలోచనలు చేస్తుందా అనేది చెప్పాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.
ఉ.9.40

SRI G. VINOD: Speaker sir, there is a regulation set up by the E.S.I., Corporation. The corporation has got certain guidelines according to which atleast fifteen thousand workmen is required to set up a ESI hospital in a particular area. Nagari does not have fifteen thousand population. The Hon'ble Member has mentioned that Nagari has got ten thousand workmen. We will certainly look into it and examine the request made by the Hon'ble Member. At the moment all the employees are going to Tirupathi and Chittoor to take medical treatment. Keeping the Hon'ble Member's suggestion in view, we will request the E.S.I., authorities to visit the place and if necessary we will arrange another mobile van. We will see that appropriate medical facilities are provided to the workmen.

Regarding the maintenance and providing of medicines, I would like to inform the House that these two steps are been actively taken at the PHC. All the medicines are available in Tirupathi and Chittoor. In Tirupathi, there is a super speciality hospital called S.V.I.M.S., which is taking care of the super speciality needs. As far as Nagari is concerned, we are willing to send team to get inspection and ensure that workmen will get proper medical aid.

శ్రీ ఆర్ చెంగారెడ్డి : సర్, కేంద్ర ప్రభుత్వం, ఇ.ఎస్.ఐ. కార్పొరేషన్, స్టేట్ గవర్నమెంట్, గ్రాంట్స్ ఇస్తున్నాయి. ఆ సీలింగ్‌ను ఇంకా ఎక్కువగా పెంచడానికి మన ప్రభుత్వం ఏమైనా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించిందా ? అట్లాగే మొబైల్ డిస్పెన్సరీలను స్కాటర్డ్ ఇండస్ట్రీస్‌కు ఏర్పాటు చేస్తారా ? ఎందుకంటే వారు మెడికల్ ఫెసిలిటీస్ కోసం తిరుపతి, చిత్తూరు, చెన్నై వంటి ప్రదేశాలకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు కాబట్టి మొబైల్ డిస్పెన్సరీలను ఏర్పాటు చేస్తారా ?

SRI G. VINOD: We are certainly sending the inspection team and the team will go and inspect Nagari. If necessary, another mobile van will be deputed to cater to the needs of the workmen. We have already raised the matter before the central government authorities. As far as the medical benefit is concerned, today the money that is being provided for the employees is of lower volume. In fact, the number of patients, which are being treated in Nagari Hospital in 2004-05, is 7719 as compared to only 300 patients' worth of money that was released by the central government. The central government has released Rs.2.3 crores, whereas the pending bills are to the tune of Rs.11 crores. The matter is taken up with the Government of India because the money allotted for the super speciality hospital is very

less. We have made a request to the central government to release more funds. We have made a request to the department and it is under the active consideration of the E.S.I. Corporation.

## కృష్ణా, గోదావరి నదులలో నీటి లభ్యత

ప్రశ్న నెం.84(2502)

Sri T. Devender Goud (Medchal), Dr. N. Janardhan Reddy, Sri Devineni Uma Maheswara Rao(Nandigama), Sri K. Srivenkateswara Rao (Gudivada), Sri K. Balarama Krishna Murthy (Addanki), Sri E. Dayakar Rao, Sri V. Narender Reddy (Mahaboobabad), Smt. A. Sridevi (Asifnagar) and Sri K. Harishwar Reddy (Pargi) - Will the Hon'ble Minister for Major Irrigation be pleased to state:

(a) Whether it is a fact that the availability of water in Godavari and Krishna rivers has decreased considerably;
(b) If so, the quantum of water available as per the current estimates; and
(c) The quantum of water proposed to be allocated to those projects, which are going to be constructed?

**MINISTER FOR MAJOR IRRIGATION ( SRI PONNALA LAKSHMIAH):**

(a) In case of Godavari there is no significant decrease in main Godavari up to Pranahitha flowing into main Godavari where as lower Godavari below Pranahitha there is marginal increase in inflows.

Whereas in case of Krishna there is marginal decrease in flows, particularly below NSP and Prakasam Barrage.

(b) A statement showing in average inflows at various points on Godavari and Krishna is placed on the House of table.

(1) Godavari:-

(a) Mancherial
Below (SRSP)

Average in last 35 years (1966-2000) : 464 TMC
Average in last 11 years (1999-2000)
% Decrease : 26.5%

(b) Polavaram
Last 34 years Average (1967-2000) : 3082 TMC

Last 11 years Average (1990-2000)
Increase % : 4.15%

(2) Krishna:-

(a) Below NSP

Average of 35 years (1965-1999) : 1026 TMC

Average of 10 years (1990-1999)
% Decrease : 9.6%

(b) Below Prakasam Barrage

Average of 35 years (1965-1999) : 920 TMC

Average of 10 years (1990-1999)
% Decrease : 17.1%

(c) No changes have been contemplated as the variations in the flow series is marginal.

SRI T. DEVENDER GOUD: Before asking any supplementary to the answer given by the Hon'ble Minister, I want to register my protest on behalf of my party. Kindly give me one-minute time. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఒక అపోజిషన్ పార్టీని ' మీరు ఫెయిల్ అయ్యారు, మీకు ట్యూషన్లు చెబుతానని ' చెప్పిన తరువాత ఒక్క నిమిషం మా అభిప్రాయం చెప్పుకోడానికి మాకు మైకు దొరకలేదు. మేము చాలా బాధ పడుతున్నాము. ఎందుకంటే ఒక మేజర్ అపోజిషన్ పార్టీని పట్టుకుని ' మీరు ఫెయిల్ అయ్యారు, మీకు ట్యూషన్లు చెబుతానని ' ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. ఈ 9 నెలల్లో ఇంత దరిద్రంగా, ఈ విధంగా ఫెయిల్ అయిపోయిన గవర్నమెంట్‌ను ఎవరూ చూడలేదు. మా అభిప్రాయాలు మాకున్నాయి.

ఇంత ఇర్రెస్పాన్సిబుల్‌గా పనిచేస్తున్న ప్రభుత్వం, ఏ విధంగా ముఖ్యమంత్రిగారు ఇర్రెస్పాన్సిబుల్‌గా బిహేవ్ చేస్తున్నారో, ఏ విధంగా అపోజిషన్ పార్టీని ఇన్‌సల్ట్ చేయడానికి ప్రయత్నం చేసారో మనం చూస్తున్నాము. This is most unfair on his part. ఇది ఆయన స్థాయికి తగినది కాదు. వ్యక్తి ఎవరైనా పరవాలేదు కాని, ఆయన ఈ రాష్ట్రానికి బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి.

ఇక ప్రశ్నకు సంబంధించి, తమరికి ఒక రిక్వెస్ట్ చేసాము. గతంలో కూడా రిక్వెస్ట్ చేసాము. దీని మీద ఒక లెటర్ కూడా ఇచ్చాము. It is a postponed question and it is a very important question relating to water availability in the state. ఎందుకంటే మేజర్ ప్రాజెక్ట్స్ టేకప్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్స్ టేకప్ చేస్తున్నపుడు కృష్ణా నదిలో, గోదావరి బేసిన్‌లో వాటర్ అవైలబిలిటీపై క్వశ్చన్ వేసాము. అప్పుడు సింగిల్ సప్లిమెంటరీ వస్తుందంటే దానిని పోస్ట్‌పోన్ చేయమని రిక్వెస్ట్ చేస్తే అది ఇప్పుడు వచ్చింది. అదే విధంగా ఈ ఆన్సర్ చూడగానే మేము ఒక లెటర్ కూడా ఇచ్చాము. మేము అడిగిన క్వశ్చన్ చూడండి. "(a) Whether it is a fact that availability of water in Godavari and Krishna river has decreased considerably;

(b) If so, the quantum of water available as per the current estimates;

(c) The quantum of water proposed to be allotted to those projects, which are going to be constructed"

We are very specific about it. I have raised a specific question to the Hon'ble Minister. కాని వారు మాత్రం దానికి సంబంధించి ఆన్సర్ ఇవ్వలేదు. అయినా వారి దగ్గర సమాచారం వున్నట్లయితే నేను స్పష్టంగా అడగదలచుకున్నాను. కృష్ణాలో 811 టి.ఎం.సి.ల నీరు బచావత్ అవార్డ్ ప్రకారం ఇచ్చారు. ఆ 811టి.ఎం.సి.లు మనం కంప్లీట్‌గా వాడుకున్నాము. అదే కాకుండా ఇంకా మనకు సర్‌ప్లస్ వాటర్ వాడుకోవడానికి హక్కుంది కాబట్టి అందులో 450 టి.ఎం.సి.లకు సంబంధించి ప్రాజక్టలను టేకప్ చేసాము. మీరూ చేసారు, మేమూ చేసాము. అందులో కొన్ని ప్రపోజ్డ్ ప్రాజక్ట్‌లు వున్నాయి, కొన్ని ఆన్‌గోయింగ్ ప్రాజక్ట్‌లు వున్నాయి. అయితే ఆ 450 టి.ఎం.సి.ల రిమెయినింగ్ వాటర్‌కు సంబంధించిన ఎలొకేషన్ విషయంలో మీరు చేస్తున్న ప్రయత్నమేమిటి ? ఇది కృష్ణా వాటర్స్‌కు సంబంధించిన విషయం.

ఇంక గోదావరిలో 1480 టి.ఎం.సి.ల ఎలొకేటెడ్ వాటర్ వుంది. ఈ వాటర్‌లో రమారమి 700 టి.ఎం.సి.లకు పైన ఈ రోజు మనం వాడుకుంటున్నాము. మిగిలిన నీటికి సంబంధించి ఆన్‌గోయింగ్ ప్రాజక్ట్‌లకు, పోలవరం ప్రాజక్ట్, ఇంకా ప్రపోజ్డ్ ప్రాజక్ట్, – ఇవన్నీ కలుపుకుంటే, 1480 టి.ఎం.సి.ల నీరు ఎలొకేట్ అయి వుంది కాబట్టి మనం ఎలొకేట్ చేసిన ప్రకారంగా మీరు

ప్రాజక్ట్‌లను తీసుకోవాలనుకుంటున్నారా ? లేకపోతే, దానికి తగినట్లుగా దుమ్ముగూడెం నుంచి 198 టి.ఎం.సి.లు డైవర్ట్ చేస్తామని, పోలవరం నుంచి 80 టి.ఎం.సి.లు డైవర్ట్ చేస్తామని మీరు ప్రకటనలు చేస్తున్నారు.

ముఖ్యమంత్రిగారు అనంతపురం జిల్లాలో ఒక ప్రకటన చేసారు. ' కృష్ణా బేసిన్ నుంచి కె.సి. కెనాల్‌కు నీరు తీసుకెళతాము, తుంగభద్ర నుంచి వాటర్ మళ్లించాలనుకుంటున్నాము ' అని అతి కీలకమైన పాలసీ స్టేట్‌మెంట్స్‌కు సంబంధించి వారు సభ వెలుపల ప్రకటన చేసారు.

ఉ.9.50

కాబట్టి ఓవరాల్‌గా వారి దగ్గర స్పెసిఫిక్‌గా అడిగాను. ప్రాజెక్ట్ వరకూ అలొకేటెడ్ వాటర్ ఎంత ఉంది? ఆ ప్రాజెక్ట్‌కి వారి వద్ద అలొకేటెడ్ వాటర్ సమాచారం లేకుంటే, మా దగ్గర ఉంది. కావాలంటే మేము చెబుతాము. ఆ విధంగా అలొకేట్ ఉంటే, ముఖ్యమంత్రిగారు ఎక్కడకి వెళ్లినా స్వయంగా ప్రకటన చేస్తున్నారు. డిపార్ట్‌మెంట్‌వారు మూడు రోజులకు ఒక కొత్త ప్రపోజల్ ఏదో పెడుతున్నారు. వాటర్ మీద వీరి పాలసి ఏమిటి? Is there any proposal before the Government for re-allocating? ఏమైనా రీఅలొకేషన్ చేయడానికి ప్రపోజల్ ఉందా? This is the most important question. Kindly let him answer. If he is not having proper answer, కనీసం ఒక షార్ట్ డిస్కషన్, ఎస్.ఎన్.క్యూని వినియోగించుకొని దయచేసి ఏదైనా రేపో, ఎల్లుండో పోస్ట్ చేసి దీని మీద స్పెసిఫిక్ ఆన్సర్ ప్రభుత్వంతో ఇప్పించాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇది రాష్ట్రానికి సంబంధించింది. అతి కీలకమైన ప్రశ్న కాబట్టి చెబుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: చాలా స్పెసిఫిక్‌గా అడిగామని అన్నారు. నేను కూడా నా సమాధానంలో I am even more specific than what the specific question was. The reason to answer 'c' is because the marginal increases and decreases in Krishna and Godavari will not change the total allocation as per the Award of the River Water Dispute Tribunals. So these marginal changes are not going to effect or are not going to change anything that we have contemplated. ఇందులో దాచవలసిన అవసరం లేదు. ఒక్కటే అడుగుతున్నాను. నా దగ్గర సమాచారం లేకుంటే, వారి దగ్గర ఉందని చెబుతున్నారు. వాస్తవమే. 9 సంవత్సరాలు పరిపాలన చేశారు. వారి దగ్గర లేకుంటే ఈ పునాది రాళ్లు వచ్చాయాఅని అంటున్నాను. It is very specific. No changes have been contemplated and the variations in the flow series is marginal. I think one must understand the answer. ఇప్పటివరకూ మనం అనుకున్న విధానంలో మార్పులు లేవుఅనే మాట చాలా స్పష్టంగా చెబుతున్నాము. ఇది ఎందుకు చెబుతున్నానో అర్థం చేసుకోవాలి. Krishna Water Tribunal is formed again. The matter is before the Tribunal. We have lot of issues to be discussed with regard to the Inter State problems. We have already allocated and are using to the extent of the allocated water and some more contemplated projects are coming. It is not proper on the Floor of this House that I go into the details of the order. I am sure, you will understand that. Not only that, it is *sub judice* also అని కూడా చెబుతున్నాను. ఇందులో దాచవలసిన అవసరం లేదు. గతంలో మనం అనుకున్న విధంగా ఏ ఏ ప్రాజెక్టుకు మనం అనుకున్నామో, అదే విధంగా ఉంది. దానిలో మార్పులు ఉండవుఅని నా సమాధానంలో స్పష్టంగా చెప్పాను.ట్రిబ్యునల్‌కన్నా ముందు వారే ఉన్నారు. ఈ సమాధానంలో ఇంకొక మాట చెబుతున్నాను. ప్రశ్న అడుగుతున్నారు. చాలా సంతోషం. ఈ తుంగభద్ర డ్యామ్ కే.సి. కెనాల్ మాట మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రిగారు అనంతపురం వెళ్లి కొత్త మాట మాట్లాడినట్లు చెబుతున్నారు. 1991లో తుంగభద్ర డ్యామ్‌లో బోర్డ్ మీటింగ్‌లో 141, 147వ సమావేశాలలో మాట్లాడుకున్నది ఉంది. ఎన్నికల ముందు, 2004వ సంవత్సరం ముందు ఏమి జీ.వో ఇచ్చారు. వారు ఏ జి.వో ఇచ్చారు? అదే స్టేట్‌మెంట్ మళ్లీ చెబితే కొత్త మాట మాట్లాడుతున్నారని అంటున్నారు. ఇది ఇరు రాష్ట్రాలకు సంబంధించిన విషయం. ట్రిబ్యునల్ ముందు ఉంది. సర్‌ప్లస్ వాటర్ మీద ఈ రాష్ట్రానికి గతంలో హక్కు ఉందన్నారు. దానికి అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టడం జరిగింది.

( అంతరాయం )

వారికి దమ్ము ఉంటే, వినమంటున్నాను. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన సమస్య. వెలిగొండ ప్రాజెక్ట్‌కి 1996లో పునాదిరాయి వేశారు. హంద్రీనివకి 1996-97లో, గాలేరునగరికి 1996లో, కల్వకుర్తికి 1999లో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్‌కి 1983లో, తెలుగుగంగకి 1983లో పునాదిరాళ్లు వేశారు. ఈ వివరాలు తెలియకుండా వేశారా? ఇది మంచిది కాదు. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన సమస్య. సబ్ జ్యుడీస్ అవుతుంది. కాబట్టి మన రాష్ట్రానికి సంబంధించిన హక్కులు కాపాడుకునే విషయంలో అందరం కలిసి మాట్లాడుదాము. ట్రిబ్యునల్‌కి పోయే ముందు అన్ని పార్టీల నాయకులను పిలుద్దాము. వారి అమూల్యమైన సలహాలు తీసుకుందాము. ఆ విధంగా అవసరమైన చర్యలు తీసుకునే విధంగా సమాధానం ఉంది. అవన్నీ కూడా గుర్తించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్‌: అధ్యక్షా, తమరు బహుశా, వేరే కాన్వొకేషన్‌లో ఉంటే, మంత్రిగారి సమాధానం వినకపోవచ్చు. లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ ఉన్నారు. మధ్య మధ్యలో క్లారిఫికేషన్స్ చాలా ఇస్తూ ఉంటారు. ప్రశ్నలో నిర్మించబోయే ప్రాజెక్టులకు కేటాయించదలచిన నీటి పరిమాణం ఎంత అని క్లారిటి ఉంటుందని తెలుగులో చదువుతున్నాను. దానికి జవాబు ప్రాపర్‌గా రాలేదు. ఏదో రకంగా మాట్లాడి తప్పించుకుంటారు. నిన్న ఒక లెటర్ కూడా వ్రాసాము. Kindly get prepared answer from the Minister. ఆ విధంగా చెప్పకుండా, అప్పుడు కోర్ట్‌లో వేశారు, ఇప్పుడు కోర్ట్‌లో వేశారు. ట్రిబ్యునల్ కాన్‌స్టిట్యూట్ చేశారు. ట్రిబ్యునల్ కాన్‌స్టిట్యూట్ చేసినప్పుడు మనం ఇవన్నీ మాట్లాడవద్దనే దోరణిలో మాట్లాడారు. ట్రిబ్యునల్ కాన్‌స్టిట్యూట్ అయిందని తెలుసు కదా. గోదావరి వాటర్‌ని కృష్ణాకి మళ్లిస్తాము, ఆ ప్రాజెక్టులు అంతవరకూ మారుస్తామని ఉత్తర్వులు ఇష్యూ చేస్తూ ఉన్నారు. నావద్ద కె.డబ్ల్యు.టి. అవార్డ్ క్లియర్‌కట్‌గా ఉంది. బచావత్ అవార్డ్‌లో క్లియర్‌కట్‌గా ఏమి వ్రాశారో తెలియదా? Are they running the Government or anything? ప్రభుత్వంలో ఏమి జరుగుతుందో వారికి తెలియదా? కావాలంటే ఆపరేషనల్ పోర్షన్ ఆఫ్‌ది ఆర్డర్ చదువుతాను. In the event of augmentation of water of the Krishna river by the diversion of water from any other river, no State shall be debarred from claiming before any Authority or Tribunal even before 31st March, 2000. That it is entitled to a greater share in the water of the river Krishna on account of such augmentation nor should any State be debarred from disputing such a claim. ఎవరైనా, ఏ బేసిన్ నుండైనా కృష్ణా బేసిన్‌కి ఎటువంటి నీరు మళ్లించినా, ఖచ్చితంగా పైన ఉన్న స్టేట్‌కి ఆటోమ్యాటిక్‌గా హక్కు వస్తుందని ట్రిబ్యునల్‌లో చెప్పారు. అప్పుడున్న ముఖ్యమంత్రులు చెన్నారెడ్డిగారు, దేవరాజ్‌అర్స్‌గారు సంతకాలు పెట్టి ఆ రోజు డిక్లేర్ చేశారు. ట్రిబ్యునల్ అవార్డ్ వచ్చిన తరువాత ముఖ్యమంత్రి శాసనసభలో చర్చించి, ఎక్స్‌పర్ట్స్‌తో, లీగల్ ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడారు. ఏమి జరిగిందో తెలియదా? పబ్లిక్ మీటింగ్‌లలో ఫాల్స్ పాలసీ స్టేట్‌మెంట్స్, ప్రకటనలు చేసుకుంటూ ఉన్నారు. అక్కడ కూడా మాట్లాడడానికి వీలు లేదు. ట్రిబ్యునల్ కాన్‌స్టిట్యూట్ అయిందని ముఖ్యమంత్రికి తెలియదా? మేము ఈ రోజు క్వాంటిటి అడుగుతున్నాము. మా భయం ఏమంటే, నీరు ప్రాజెక్టులు తీసుకువస్తే ఆల్‌రెడి ఉన్న ప్రాజెక్ట్స్ ఎలొకేషన్స్ కూడా మారుతోంది. ఎక్స్‌ట్రాక్ట్ చేస్తున్నారు. నిజమా, కాదా? ఉన్న గోదావరి మీద అంతో, ఇంతో ఆశతో జిల్లాలో ముఖ్యంగా బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌లో గోదావరిపైన చూస్తున్నాము. ఈ రోజు ఉన్న గోదావరి నీరు డైవర్ట్ చేస్తామంటున్నారు. అయితే మా పరిస్థితి ఏమిటి? బాక్‌వర్డ్ ఏరియాస్ పరిస్థితి ఏమిటి? ఏమి చెబుతున్నారో తెలియదా? పోలవరం తీసుకుంటున్నారు. మేము సపోర్ట్ చేస్తున్నాము. మంచి ప్రాజెక్ట్. వయబుల్ ప్రాజెక్ట్. 325 టియంసికి కడుతున్నారు. మరి తెలంగాణా మాట ఏమిటి? యల్లంపల్లి 637 టియంసి ప్రపోజ్ చేశారు. సిఎలిసి సక్రమంగా లేదు. ఈనాడు నీరు ఉన్న చోట ప్రాజెక్ట్ లేదు. ప్రాజెక్ట్ ఉన్న చోట నీరు లేదు. ఆ విధంగా కడుతున్నారు.

ఉ.10.00

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ వారు గోదావరి వాటర్ యుటిలైజేషన్‌పై సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఎమ్.ఎల్.ఏ.లందర్ని పిలిచి చాలా స్పెసిఫిక్‌గా ఎక్స్‌ప్లేన్ చేశారు. ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకువచ్చారు. మీ ద్వారా ప్రభుత్వానికి ఆ నివేదిక ఇస్తాను.

ఈ ప్రాజెక్టుని యింప్లిమెంట్ చేయాలి. వెనుకబడిన ప్రాంతాలకు గోదావరి జలాలను తీసుకు వెళ్లాలి. ఈ ప్రాతిపదిక ప్రాంతములో పూర్తిగా అలకేట్ చేయడం, వాటర్ కంప్లీట్ అయ్యే వరకు ఈ ప్రాంతంలోని ఒక్క చుక్క నీరు కూడా వేరే ప్రాంతాలకు తీసకువెళ్లడానికి వీల్లేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :-అధ్యక్షా, వారు అడిగిన 'సి' ప్రశ్నకు సమాధానంగా, ప్రవాహాలలో వ్యత్యాసాలు స్వల్పంగా వున్నందున మార్పులను ఉద్దేశించలేదని స్పష్టంగా చెప్పాము. గోదావరి పైన నీరు అడుగుతున్నారు. ఎల్లంపల్లి 63, జి.ఎల్.ఎస్., 50 అని కేటాయించాము. దానికి సెకండ్ ఫేజ్ , థర్డ్ ఫేజ్ ఆలోచిస్తాము. 50టి.ఎమ్.సి.ల నీటి విషయం మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఆలోచించారని గుర్తు ఉంచుకోవాలి. తెలంగాణా ప్రాంతానికి గానీ, తెలంగాణా పరీవాహక ప్రాంతంలో మొదట ఇచ్చిన తరువాత మిగతా ప్రాంతాలకు వెళతామని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

చాలా మంది ఎక్స్‌పర్ట్స్ అయ్యారు. గోదావరి బేసిన్‌లో, అలీ సాగర్ 2.96, గుప్తా2.04, తాడిపూడి 12.14,పుష్కర 11.8, గోదావరి 50 టి.ఎమ్.సి ఈ రకంగా చేయబడింది. ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 2, 40.28, ఫ్లడ్‌ఫ్లో కెనాల్ 19.99, పోలవరం ప్రాజెక్టు 301.38, దుమ్ముగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకి 20 టి.ఎమ్.సి., ఎల్లంపల్లి బ్యారేజీ ప్రాజెక్టుకి 63, గతంలో ఇచ్ఛంపల్లి దగ్గర మాత్రం 140 టి.ఎమ్.సి. ఉందని గుర్తించింది. ఈ రెండు సంవత్సరాల్లో 8 ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ఉంది. దీంట్లో 79.94 టి.ఎమ్.సి.లు, 5 సంవత్సరాల్లో 18 ప్రాజెక్టులు గోదావరిలో ఉన్న వాటికి 62.26, other projects కి 534 మొత్తం 674.2 టి.ఎమ్.సి. ల నీటిని, అందుకు రెండు సంవత్సరాలు, 5 సంవత్సరాలుదీంట్లో యూజ్ చేయబడుతుంది. సర్‌ప్లస్ వాటర్ విషయంలో ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. ఇది చట్ట సభ. ఈ ఫోరం నుండి ఏ సంకేతాలు పంపించకుండా ఉంటేనే మంచింది. ప్రభుత్వం కృష్ణా వాటర్ ట్రిబ్యూనల్‌కివెళ్లే ముందు తప్పనిసరిగా అన్ని రాజకీయ పక్షాలను, ఫ్లోర్ లీడర్లను సంప్రతించిన తరువాత ఈ కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ ముందు మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడానికి అందరితో కలిసి మూకుమ్మడిగా వత్తిడి తీసుకు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని, ఇందులో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER : He has made it very clear. you must appreciate the sensitiveness of it.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, ప్రాజెక్టుల వారీగా డీటేల్స్ అడిగాము. But he has not furnished the details. గోదావరి గురించి చెపుతున్నారు. కృష్ణా బేసిన్‌కి సంబంధించి ట్రిబ్యునల్ కాన్‌స్టిట్యూట్ అయింది. గోదావరి షేర్‌లో 1480 టి.ఎమ్.సి. వాటర్ అలకేట్ అయిన దాంట్లో మన స్టేట్ కూడా ఉంది. 1480 టి.ఎమ్.సి. ల నీటిని వాడుకోలేదు. ఏ ప్రాజెక్టుకి ఏ విధంగా వాడుకోవాలి, మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడే స్పష్టంగా ఫైనల్ చేశాము. ఈనాడు తెలంగాణా ప్రాంతంలో 778 టి.ఎమ్.సి.లు, కోస్టల్ ఏరియాలకు 600 టి.ఎమ్.సి.లు including ఇప్పుడు ఉన్న పోలవరం కూడా కోరుకొంటున్నాము. దీంట్లో 670 టి.ఎమ్.సి.ల దాకా పెట్టుకోవాలని యునానిమిటి ఉంది. ఇచ్చంపల్లి డ్రాప్ చేశారు. దీని గురించి మాట్లాడడం లేదు. 85టి.ఎమ్.సి.ల సంగతి తెలియడం లేదు. పైన ఉన్న ప్రాజెక్టు ఎల్లంపల్లి గురించి ఇప్పుడే మంత్రి గారు మాట్లాడారు. ఎల్లంపల్లి, గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ , దుమ్ముగూడెం ఈ మూడూ కలిసి 700 టి.ఎమ్.సి.లని స్పష్టంగా చూపిస్తున్నాము. దీని పేరు చెప్పుకొని అలకేటెడ్ వాటర్‌ని డైవర్ట్ చేస్తున్నారు. ఇది దుర్మార్గమని, ఈ విధంగా చేయవద్దని చెప్పాను. ప్రాజెక్టుల వారీగా స్పెసిఫిక్‌గా చెప్పాను. 1480 టి.ఎమ్.సి.ల నీటిని ఖచ్చితంగా without discussing with anybody రీ అలకేషన్ చేయడానికి వీలులేదు. ఎలా చేస్తారో చెప్పాలి. ఈ ప్రభుత్వ పాలసీని స్పష్టంగా చెప్పాలి. రాత్రికి రాత్రే జి.ఓ.లు జారీ చేస్తున్నారు. అలా కాకుండా,

గోదావరిపైన ఏ పరీవాహక ప్రాంతమైనా, అలకేటెడ్ వాటర్, ఇది అయిపోయిన తరువాతే సర్ప్లస్ వాటర్ గురించి మాట్లాడాలి. అలకేటెడ్ వాటర్ ఉపయోగించుకొంటే ప్రాజెక్టులు కట్టకుండా మాట్లాడుతున్నారు.

MR.SPEAKER : You can send the details. Minister Garu, do you have anything more to add?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- అధ్యక్షా, ఇదేదో అలకేటెడ్ వాటర్ వాడుకోకుండా, ఇంకేదో డైవర్షన్ చేస్తున్నామనే తప్పుడు సమాచారాన్ని, తప్పుడు సంకేతాలను వారు పంపిస్తున్నారు. ఇది మంచిది కాదు. ప్రజలు మాకు ఇచ్చిన అవకాశం ద్వారా, ఆమోదంతో రెస్పాన్సిబిలిటి ఫీల్ అవుతున్నామని గుర్తించాలి. ఇందులో దాచుకోవాల్సిన అవసరం లేదు. తప్పుడు సమాచారం ప్రజలకు ఇచ్చే పద్ధతి మంచిది కాదు. గోదావరిలో మేజర్ ప్రాజెక్టులు 12కిగాను యుటిలైజేషన్514 టి.ఎమ్.సి.లు.. మీడియం ప్రాజక్టులు 22కి 44 టి.ఎమ్.సి.లు, మైనర్ ప్రాజెక్టులు టోటల్ 2958 అలాగే, పంచాయితీరాజ్వి 19193 చెరువులు, గుంటలకు మొత్తం అన్ని కలిపి 790 టి.ఎమ్.సి.ల నీరు వాడబడుతుంది. మిగతా అలకేషన్స్ అలాగే చేశాము. సభ్యులు ఏదైతే ఆందోళన, ఆవేదన వ్యక్తం చేశారో ఆ ప్రాంతాలకు ఈ నీరు పోకుండా డెవర్షన్ చేస్తామని గతంలో ముఖ్యమంత్రిగారు నేను స్పష్టం చేసిన సంగతి గుర్తుంచుకోవాలి. ఎల్లంపల్లికి కేవలం 63 టి.ఎమ్.సి. లు, దేవాదుల 50 టిఎమ్సిలు మాత్రమే ఉందని చెప్పారు. ప్రాణహిత నుండి ఎల్లంపల్లి అక్కడ నుండి తెలంగాణా మెట్ట ప్రాంతాల్లో ఎగువ ప్రాంతాలకు నీరు అందించే కార్యక్రమానికి సర్వేని ఆర్డర్ చేసింది. దానికి అనుగుణంగా వాటుకొనే అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాలు చేస్తున్నాము. ఆందోళన అవసరం లేదు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నా, అలకేటే చేసిని నీటిని, తప్పకుండా ఎగువ ప్రాంతాలు వాడుకొనే సందర్భంలో, ఈ వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ ఉంది, కాబట్టి మిగతా విషయా లు ఫ్లోర్లీడర్స్తో, ఆల్పార్టీల వారిని పిలిచి కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ ముందు మన వాదనను వినిపిద్దామని తెలియజేస్తున్నాను.

(అంతరాయం )

MR.SPEAKER: The Minister has said that he will convey a meeting before going to the Tribunal. On Godavari, he has mentioned about the availability of water. That is enough.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు మాట్లడుతూ, ట్రిబ్యునల్ ఉంది కాబట్టి మాట్లాడవద్దని చెప్పారు. ఎందుకు ఆందోళన చేస్తున్నారో ముఖ్యమంత్రి గారు ప్రకటన చేశారు. దీనిపై క్లారిఫికేషన్ ఇవ్వండి. దీనిపైన మీరు పిలవండి, మేము మాట్లాడతాము, నాకు తెలిసినంత వరకు నేరుగా వాటర్ అవేలబిలిటీ లేదు. అనంతపూర్లో ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు స్టేట్మెంట్ ఇచ్చారు. ఇంతకు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, పి.ఎ.బి.ఆర్.కి 5 టి.ఎమ్.సి.ల నీరు ఇస్తామని చెప్పారు. ఎప్పటి నుండి ఇస్తారో తెలియదు. గోదావరి జలాలు, కృష్ణా డెల్టాకి, గోదావరి జలాలు నాగార్జునసాగర్ ఆయకట్టకి డైవర్ట్ చేసి, వీలైనంత వరకు కృష్ణా నీటిని శ్రీశైలం ద్వారా దక్షిణ తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు మరియు ముఖ్యంగా కె.సి. కెనాల్ ప్రాజెక్టులకు ఇచ్చి అక్కడ వదిలే నీళ్లను ప్రస్తుతం తుంగభద్రకి ఇది ఎంత పెద్ద స్టేట్మెంట్ అంటే.. మేజర్ పాలసీ స్టేట్మెంట్.

ఉ. 10.10

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, కరువు ప్రాంతాలకు, దుర్భిక్ష ప్రాంతాలకు త్రాగు నీటికి, సాగనీటికి నోచుకోని ప్రాంతాలకు నీటిని ఇచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నామని చెప్పడం తప్పా? తప్పా అధ్యక్షా ! అది కూడా జీర్ణించుకోలేక పోతున్నారు తప్ప మరొకటి కాదు.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారిని రిప్లై ఇవ్వనీయండి. మీరు ప్రశ్న అడిగితే మినిస్టరు గారు జవాబు చెప్పాలి కదా? Let him reply. Please take your seat. This is a bad habit.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: సార్ , ఆల్‌మట్టి విషయంలో, దయచేసి మీరు కూడా సావధానంగా విని సభ్యులకు తెలియజేయాలి. సభలో ప్రశ్నలు అడిగితే సమాధానలు చెప్పే ప్రయత్నం చేస్తాం . కొన్ని సందర్భాలలో నివారణ చేయడానికి ప్రయత్నం చేస్తాం సమాచారం లేకపోతే తెప్పించుకుని ఇస్తామని చెబుతాం . కానీ వారు ఏదో రకంగా ప్రభుత్వాన్ని తప్పు పట్టేట్లు చేసి, అపవాదు వేసి, అప్రతిష్టపాలు చేస్తే ఊరుకునేది లేదు. అందుకనే నేను చెబుతున్నాను. అయితే ఆల్‌మట్టి విషయంలో సుప్రీం కోర్టు ఏమంది అండీ? ఈ రోజు వారు చాలా గట్టిగా మాట్లాడుతున్నారు. You have failed to protect the interests of Andhra people.

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రశ్న అడిగారు మినిస్టరు గారు సమాధానం చెప్పారు. అయాం సారీ. Minister Garu, would you like to convene a meeting with all the Floor Leaders?

SRI PONNALALAXMAIAH: Yes, I will convene a meeting with all the Floor Leaders. And then we will discuss it. Only then, we will be putting our argument before the Tribunal.

## ఎన్.జి.ఓ.లకు నిధుల విడుదల

ప్రశ్న నెం .118(2282)

శ్రీ డి.ఎల్. రవీంద్రా రెడ్డి (మైదుకూరు), శ్రీమతి కె. ప్రభావతమ్మ (రాజంపేట) – గౌ. ఆర్థిక శాఖా మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రం వివిధ ఎన్‌జీఓలకు నిధులను విడుదల చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) ఈ ఎన్‌జీఓలు ఇట్టి వ్యయానికి జమా ఖర్చులు చూపడం లేదన్న విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

**శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి ( శ్రీ కె. రోశయ్య ) :**

అ ) అవునండీ .
ఆ) అట్టి సంఘటనలు ఏవీ ప్రభుత్వం దృష్టికి రాలేదు.
ఇ )ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డిఎల్. రవీంద్రా రెడ్డి : గత తెలుగు దేశం ప్రభుత్వంలో పెద్ద ఎత్తున పత్రికలు ప్రకటనలు వచ్చిన విషయం వాస్తవమేనా? అలాగే స్వచ్ఛంద సంస్థలకు రూ. 100 కోట్లు నిధులు ఇచ్చారు. అలాగే సిఎమ్ గారి రిలీఫ్ ఫండు నుంచి పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగం అయ్యాయి. దాని మీద ఎంక్వయిరీ జరిపించారా? అలాగే ఆర్థిక శాఖ ప్రతి సంవత్సరం వివిధ ప్రభుత్వ శాఖలకు నిధులు కేటాయిస్తుంది. ఈ ప్రభుత్వ శాఖలు వాటిని స్వచ్ఛంద సంస్థలకు నిధులు ఇచ్చిన విషయం వాస్తవమేనా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. రెండవ విషయం ముఖ్యంగా విద్య, వైద్య, శాఖలలో గ్రామీణ అభివృద్ధి శాఖలలో పెద్ద మొత్తంలో కోట్ల రూపాయలు నందీ ఫౌండేషన్, ఎమ్.బి ఫౌండేషన్ అని ఇలా స్వచ్ఛంద సంస్థలకు కోట్ల రూపాంలు చెక్స్ ఇష్యూ చేశారు గత తెలుగు దేశం ప్రభుత్వం వారు. దాని మీద ఆడిట్ జరిగిందా? జమ ఖర్చుల వివరాలు తెలుపుతారా అని మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే నిధులు గానీ, వాటిని వార్తా పత్రికలకు ఇచ్చే ప్రకటనలకు, ప్రచారానికి సెంట్రలైజ్డ్ లేదా డిపార్ట్మెంట్ వైజ్ గా నిధులు రిలీజ్ చేశారాని మంత్రి గారిని అడుగుతున్నాను. గతంలో జరిగిన అవకతవకల వల్ల దీని మీద మంత్రి గారిని ఒక సీనియర్ ఫైనాన్స్ డిపార్టుమెంట్ ఐఎఎస్ ఆఫీసరుతో ఏదైనా

ఎంక్వయిరీ జరిపించి, స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చిన పత్రికా ప్రకటనల గురించి గానీ, ప్రకటనల గురించి గానీ విచారణ జరిపించి రిపోర్టు తెప్పించి దానిని సభ ముందు ఉంచుతారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ప్రభుత్వం వద్ద ఉన్నటువంటి పద్ధతి ఏమిటంటే ఫైనాన్స్ డిపార్టుమెంటు నేరుగా స్వచ్ఛంద సంస్థలకు నిధులు కేటాయించే ఆచారం కానీ, పద్ధతి గానీ లేదు. కానీ ప్రభుత్వం బడ్జెటు ద్వారా వివిధ శాఖలకు డబ్బు కేటాయిస్తే ఆ బడ్జెటు నుంచి ఆ శాఖలలో కొన్ని కొన్ని స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక తోడ్పాటు ఇచ్చే సందర్భాలు ఉన్నాయి. అయితే వీటన్నింటి మీదా ఫైనాన్సు డిపార్టమెంట్ చేసే రెగ్యులర్ ఆడిట్ ఉంటుంది. ఇప్పుడు స్కూల్ ఎడ్యుకేషన్ లేక మొత్తం ఎడ్యుకేషన్ కానివ్వండి, లేకపోతే సోషల్ వెల్ఫేర్ లోగానీ అన్నింటికీ సహాయం జరిగితే వఅది రెగ్యులర్ ఆడిట్ ద్వారా స్క్రూటినీ జరుగుతుంది. ఆడిట్ రిపోర్టులు వస్తే , ఎప్పుడైనా తప్పులు జరిగితే వాటిపై ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. ఇక్కడ మరొక మాట మాట స్కీములు అన్నిటికీ కూడా ప్రచారం చేసేప్పుడు సెంట్రలైజ్డ్ పద్ధతిలో చేస్తున్నారా అని ఆ శాఖకు ఆ వ్యక్తి అని ఇన్ఫర్మేషన్ పబ్లిసిటీ వింగ్ ఉనాట్న అది కాకుండా డిపార్టుమెంట్ కూడా వాటంటత అవే వారి వారి నిధుల నుంచి కొన్ని ప్రచారాలు, ప్రకటనలు చేసుకోవడం కోసం ఖర్చు పెట్టే సందర్భాలు ఉంటాయి. వాటన్నింటికీ ఫైనాన్స్ డిపార్టుమెంట్ సమాచారం ఏమీ లేదు. మిత్రులు కోరినట్లు మీరు ఎన్‌జిఓ కి ఏ శాఖ నుంచి ఎంత మేరకు గత రెండు మూడు సంవత్సరాలలో డబ్బుకలు తోడ్పాటు ఇచ్చారన్న విషయంలో వివరాలు తెప్పించి సభకు తెలియజేస్తాను.

శ్రీ డిఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు రెండు మూడు సంవత్సరాలు అంటున్నారు. నేను గత 9 సంవత్సరాలుగా ఈ విషయాన్ని గురించి అడుగుతున్నాను. ఎందుకంటే నందీ ఫౌండేషన్‌కి పెద్ద ఎత్తున ప్రచారం జరపడానికి కోట్లాది రూపాయలు డబ్బు గతంలో ఇచ్చారు. దానితో అది ప్రారంభించబడింది. ఈ డబ్బులు ఏమయ్యాయి? గత 9 సంవత్సరాలుగా జరిగిన అవకతవకలు గురించి విచారణ జరిపించమని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అలాగే వివరాలు తెప్పిస్తాము.

## జంటనగరాలలోని మున్సిపల్ కమ్యూనిటీ హాళ్లలోగల దుకాణాలను లీజుకిచ్చుట

ప్రశ్న : 131 (2180)

శ్రీ టి. పద్మారావు (సికింద్రాబాద్) – గౌ. మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) సికింద్రాబదు, హైదరాబాదులోని మునిసిపలు కమ్యూనిటీ హాళ్ల ఆవరణ లోని దుకాణాలను నిరుద్యోగ యువతకు కౌలుకిచ్చే ప్రతిపాదన ఉందా?

ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

ఇ) ఈ ప్రతిపాదనలను ఎప్పటిలోగా అమలు పరచడమవుతుంది?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు (శ్రీ కోనేరు రంగారావు ):**

అ) లేదండీ. హైదరాబాదు సికిందరాబాదు జంట నగరాలలో మునిసిపలు కమ్యూనిటీ హాళ్ల ఆవరణలో ఎటువంటి దుకాణాలు నిర్మించలేదు.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ టి. పద్మారావు : అధ్యక్షా, ముఖ్యంగా కొన్ని మురికి వాడలలో, కొన్ని కాలనీలలో ఈ కమ్యూనిటీ హాల్సు ఉన్నాయి. వాటికి మెయిన్టెనెన్సు లేక తలుపులు కిటికీలు లేక, గోడలు బీటలు బారి నిర్వహణ సరిగా లేక అవి శిథిలావస్తలో ఉన్నాయి. అటువంటి కమ్యూనిటీ హాల్సును స్థానికులు కొందరు తమ వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటున్నారు. ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ, రాత్రిళ్లు వాటిని పేకాటకు, సాంఘిక వ్యతిరేక కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారు. కాబట్టి ప్రభుత్వం ఈ శిథిలావస్తలో ఉన్న కమ్యూనిటీ హాల్సుకు నిధులు మంజూరు చేసి పరిరక్షించ వలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసేదేమంటే కమ్యూనిటీ హాల్స్ స్థలాలలో మడిగల నిర్మాణం చేపట్టి నిరుద్యోగులైన యువకులకు వాటిని కేటాయించి, వారి నుండి స్వల్ప బాడుగను వసూలు చేసి వాటితో కమ్యూనిటీ హాల్సును మెయిన్టెనెన్స్ చేపట్టవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగా రావు : అధ్యక్షా, జంటనగరాలలో ఉన్నటువంటి కమ్యూనిటీ హాల్సు, అంగన్ వాడీలు 185, బాల్‌వాడీ సెంటర్స్ 12, కుట్టుపని కేంద్రాలు 24, అక్షర జ్యోతి, బాల జ్యోతి కేంద్రాలు 169 , జిమ్‌లు, వెయిట్ లిఫ్టింగ్ సెంటర్స్ 14 రం కమ్యూనిటీ హాల్స్ ఆవరణలలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కమ్యూనిటీ హాల్సు శిథిలావస్తలో ఉన్న విషయం గౌరవ సభ్యులకు తెలిసి ఉంటే వాటిని గూర్చి మాకు తెలియజేస్తే అక్కడ నుంచి సమాచారం తెప్పించుకుని వాటిని రెన్నోవేట్ చేయడానికి ప్రయత్నిస్తాం . అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. స్పెసిఫిక్‌గా దాని గురించి చెబితే ఎక్కడ ఆ విధంగా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయో అవి జరుగకుండా తగిన చర్యలు తీసుకుని వాటిని నిరోధించడానికి ప్రయత్నం చేస్తాము.
ఉ.10.20

ఈ కమ్యునిటి హాల్సు ఆవరణలో కొట్లుకట్టి నిరుద్యోగులైన యువతకు ఇవ్వాలని అందరు కూడా అభ్యర్ధించారు. ఆ విధంగా ఏదైనా అవకాశం వుంటే ఆలోచిస్తామని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెం.58 (1978).............

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, ఎవరికి ఫిష్ , ప్రాన్ పైన ఇష్టం వున్నదో మాకు అయితే అర్ధం కావడం లేదు. ఈ సెషన్‌లోనే, ఈ నెలలోనే ఇది రెండవ మారు వచ్చినటువంటి ప్రశ్న. వారికి ఫిష్, ప్రాన్ పైన ఉన్నటువంటి అభిమానాన్ని ప్రేమను వ్యక్త పరుస్తుందని అనుకుంటూ........

## చేపలు, రొయ్యలపై మార్కెట్ ఫీజు ఎగవేత

ప్రశ్న నెం .58(1974)

Sri Anam Vivekananda Reddy (Nellore), Anam Ramanarayana Reddy (Rapur), Sri Adala Prabhakar Reddy (Sarvepally) and Smt.V.Sunitha Laxma Reddy (Narsapur) - Will the Chief Minister be pleased to state:

a) Whether it is a fact that thre is a large scale evasion of market fees on fish and prawn in the State:
b) Whether the Market Committee Funds and C.M.F.Funds have been diverted to Fisheries Department; and
c) If so, the purpose for which they have been diverted?

MINISTER FOR PANCHAYAT RAJ (ON BEHALF OF THE CHIEF MINISTER)(SRI J.C.DIWAKAR REDDY):

a) No Sir.
b) Yes Sir.
c) Development of fish markets.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, ఇది రెండవ మారు వచ్చింది అంటున్నారు. నిజమే ఇది రెండవ మారు వచ్చింది పోస్టుపోన్డు క్వొశ్చన్ ఇది. గతం ప్రభుత్వంలో చాలా అన్యాయాలు జరిగాయి. వాళ్లు తీసుకున్నటువంటి స్వార్ధపూరిత నిర్ణయాలవల్ల రొయ్యలు, చేపలు రైతులు చాల తీవ్రంగా నష్టపోయిన మాట వాస్తవం . వాళ్ల నిర్ణయాల వల్ల పెట్టుబడిదారి వర్గాలకు, గుత్తాది పత్యం వాళ్లకి కొమ్ముకాసే విధంగా వుండి దానివల్ల రైతులకు ఉపయోగ పడలవలసిన ఈనిధులు అన్ని కూడా దారి మళ్లించి జరిగిన మాట వాస్తవం . మార్కెట్ కమిటి నిధుల నుంచి ఎంత మేర ఇతర శాఖలకు మళ్లించిందో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. ఈ మార్కెట్ సెస్‌ని వసూలు చేసి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో ఎగ్జంప్షన్సు మనీ రీ బ్యాక్ చేసింది వాస్తవం కాదా? మార్కెట్ కమిటి నిధులు దుర్వినియోగం చేసిన వాళ్లపైన జరిగిన విజిలెన్సు ఎంక్వైరీ నిజమా ? కాదా? నిజం అయివుంటే దాని రిపోర్టు ఏమైంది. సేల్సు ట్యాక్సీ సైతం ఎగ్జంప్షన్సు ఇచ్చి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో మళ్లీ రిటర్న్ చేసిన మాట వాస్తవమేనా? మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, గత ప్రభుత్వం 1-2-2004లో మార్కెట్ ఫీ వీటిపైన 2 సంవత్సరాలు ఎగ్జంప్షన్సు ఇచ్చిన మాట వాస్తవం . ఇప్పుడు వసూలు దుర్వినియోగ పర్చే మాటలేదు. 30 కోట్ల రూపాయలు రిలీజ్ చేయమని గత ప్రభుత్వం ఆర్డర్సు ఇచ్చింది. కాని ఈ నాటివరకు అమలు కాలేదు, ఎక్కడ కూడా దుర్వినియోగం పర్చినటువంటి సంఘటన లేదు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, విజిలెన్సు కమిటి రిపోర్టు అడిగాను అది చెప్పలేదు, ఒ.కె. చేపలు, రొయ్యలు పేరుకే కాని రైతులకు న్యాయం జరగలేదు. ఎగ్జంప్షన్సు ఇచ్చింది కూడా బయ్యర్సుకు తప్ప రైతులకు కాదు. రైతుల దగ్గర ఎవరు కొనుగోలు చేస్తారో వాళ్ల దగ్గర మాత్రం వాళ్లకి రిటర్ను చేశారు. రొయ్యలు, చేపలు, రైతులకు ఈ ధనం చేరలేదు. వాళ్ల కి ఎటువంటి ఎగ్జంప్షన్సు రాలేదు. వాళ్ల దగ్గర కలక్టు చేసిన సెస్‌లో వాళ్లకి అన్ని కూడా సదుపాయలుఏర్పాటు చేయాలనే అటువంటి ఆశయాలతోనే ఈ మార్కెట్ సెస్ కలక్టు చేశారు. రైతుల దగ్గర ఉండేది కాదు అందుకే ఈ సెస్ పేరుతో బయ్యర్సు కొనుగోలు చేసి రైతుల దగ్గర కిలోకి 10 రూపాయలు తగ్గించి తీసుకుంటున్నారు. నెల్లూరులో దాదాపు 2 కోట్ల రూపాయలు టార్గెట్ పెట్టారంటే దాని ద్వారా ఏమేమి రైతులకు కావలసిన మంచి పనులు నిర్వహించారో కూడా ప్రభుత్వం ద్వారా నేను అడుగుతున్నాను. నేను కూడా ఇవి అన్ని మంత్రిగారికి మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఎంపెడ్ వారు నిధులు ఇస్తున్నారు రైతులకు రావలసినటువంటి షేర్సు వాళ్లకి చేరడం లేదనేది వాస్తవం . ఆ రైతులకు చేరే షేర్సును మీరు తీసుకొని ఎలక్ట్రిసిటి బోర్డు వాళ్లకి కడితే వాళ్ల అందరికి ఫ్రీ కరెంటు వస్తుంది. ఈ బయ్యర్సే తీసేసుకుంటున్నారు తప్ప వారు చేయడంలేదు అనే మాట

వాస్తవం . మార్కెట్ సెస్ ఎగ్జంప్షన్సు చేసిన దానివల్ల రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో వెనుకకు ఇచ్చి ఎంత డబ్బులు ఇచ్చారో మళ్లీ అడుగుతున్నాను. వాళ్లు వెనక్కు ఇచ్చారు, అంత ఎవరికి ఇచ్చారు? కలక్టు చేసింది రైతుల దగ్గర లాభపడింది బయర్సు అవునా? కాదా? అడుగుతున్నాను. దీంట్లో నుంచి నిధులను మళ్లీంచారు, గతంలో మార్కెట్ కమిటి నుంచి నిధులు మళ్లించారు. మళ్లించినటువంటి శాఖలు మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. "నీరు – మీరు" పేరుతో డైవర్టు చేశారు. నీళ్లు రావాలని అంటే రాష్ట్రంలోనే జలం కనబడకుండా పోయింది. అదే విధంగా చేనేతకు చేయుత ఇవ్వాలని మళ్లీంచారు. మార్కెట్ కమిటికి చేనేతకు ఏమి సంబంధం, ఆకలి చావులు మిగిలినీయండి. అదే విధంగా మిర్చి రైతుల కోసం మళ్లీ డైవర్టు చేశారు. దానివల్ల రైతులకు కంట్లో కారం తప్ప ఇంకా ఏమి వదలలేదు. లింక్‌రోడ్లు అన్నారు. లింక్ రోడ్డు లేదు. అదే విధంగా జన్మభూమికి డైవర్టు చేశారు. జన్మభూమిలో భూమి జానెడు మిగల్చకుండా అయిపోయింది. ఇటువంటి పరిస్థితులు ఉన్నాయి. దాదాపు 35 కోట్ల రూపాయలు డైవర్టు చేశారని మాట తెలుసు. ఇప్పుడు 80 కోట్ల రూపాయలు అంటున్నారు సభ్యులు. గతంలో ఏదో జరిగిపోయింది. అది కూడా ఒక స్వర్ణయుగం హ్యాపీగా తిన్నారు. హ్యాపీగా మీ ఇళ్ల దగ్గర రోడ్లు వేసుకున్నారు. హ్యాపీగా మీరు రొయ్యలు తోలుకున్నారు. బాగా ఉండింది. గతంలో ఎట్లాగు అయిపోయింది కనీసం ఇప్పుడైనా నేను మంత్రిగారిని అడిగేది ఎంపెడ్ వాళ్లు ఇచ్చేటటువంటి నిధులను ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంటు వారు ఇచ్చేటటువంటి వాటిని రైతుయొక్క పేరున మీరు వెంటనే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి వాళ్ల పేరుని విద్యుత్‌బోర్డుకు కట్టినట్లయితే రొయ్యలు, చేపల రైతులకు అందరికి కూడా కరెంటు ఫ్రీ వచ్చే టటువంటి అవకాశం ఉంటుంది. ఆ షేర్‌ను తీసుకొనవలసిందిగా నేను కోరుతున్నాను. ఒక్క నీరు మీరుకే 80 కోట్ల రూపాయలు డైవర్టు చేశారు. మళ్లీ వాళ్లు కేకలు పెడుతున్నారు. రైతులను దగా, మోసం చేయడం అన్యాయం అని చెప్పి మనవిచేస్తున్నాను. మార్కెటింగ్ కమిటిలు రైతుల యొక్క భవిష్యత్తు కోసం, అభ్యుదయంకోసం , అయినా దాంట్లో మన రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం నిరూపణ చేయవలసిన అవసరం వున్నది మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి: అధ్యక్షా, వాళ్లు చాలా ప్రశ్నలు అడిగారు. ఇప్పుడు ఆక్వాకల్చర్ ప్రమోట్ చేయడానికి ఒక రెండు కోట్ల రూపాయల ఖర్చు పెట్టిన మాట వాస్తవమే. ఎంపెడా ఇది గవర్నమెంటు ఆఫ్ ఇండియా కు సంబంధించినది. మనకు ఎలాంటి సంబంధం లేదు. మార్కెటింగ్ ఫండ్సు రెండు సంవత్సరాలలో 2002-03, 2003-04 మొత్తం ఖర్చు 541 కోట్ల 16 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. వాటిలో 2002-03లో 100 కోట్ల రూపాయలు లింక్ రోడ్లకు పంచాయితీరాజ్‌కు ఇచ్చారు. 2003-04లో procurement and distribution of seed, subsidy to seed ఇవి అన్ని ఈ రకంగా ఉన్నాయి. వారికి పంపించమంటే పంపించడానికి సిద్ధంగా ఉన్నాను.

ఉ.10.30

## తీవ్రవాద ప్రభావిత గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక గ్రాంట్లు

ప్రశ్న నెం.191(2425)

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు)– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?ః

అ) గిరిజన ప్రాంతాలలో సాంఘిక, ఆర్థిక వెనుకబాటుతనం తీవ్రవాద సమస్యకు దోహదపడుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసా?

ఆ) ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలలోని గిరిజన ప్రాంతాలను తీవ్రవాదపీడిత ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందా? వార్షికంగా రూ.20 కోట్లను ప్రత్యేక గ్రాంటుగా కేటాయించటం జరుగుతోందా?

ఇ) అయితే, విశాఖపట్నం జిల్లాకు చెందిన గిరిజన ప్రాంతాలకు అట్టి ప్రత్యేక కేటాయింపుచేసేందుకు ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

**సాంఘికసంక్షేమశాఖా మంత్రి (ముఖ్యమంత్రిగారి తరపున)(శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్):**

అ) తీవ్రవాదం వైపుకు మొగ్గుచూపుతున్న కారణాలలో సాంఘిక, ఆర్థిక వెనుకబాటుతనం ఒకటి
ఆ) తీవ్రవాద బాధిత ప్రాంతాలకు ప్రత్యేక గ్రాంట్లను సమకూర్చే పథకం ఏదీ గిరిజన సంక్షేమశాఖలో లేదు. ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలకు రాష్ట్రీయ సమ వికాస యోజనక్రింద ప్రతి జిల్లాకు రూ.15 కోట్ల వంతున నిధులు అందుతున్నాయి. ఈ పథకం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికోసం ఉద్దేశించబడిన కేంద్ర పథకం.
ఇ) లేదండీ. అయితే ప్రతి సంవత్సరం వివిధ కొనసాగుతున్న పథకాలక్రింద విశాఖపట్నం జిల్లాకు నిధులు విడుదలచేయటం జరుగుతున్నది.

శ్రీ ఎల్. రాజారావు: అధ్యక్షా, గిరిజన ప్రాంతాల్లో సాంఘిక, ఆర్థిక వెనుకబాటుతనం తీవ్రవాద సమస్యకు దోహదపడుతుందనే విషయాన్ని మంత్రిగారు అంగీకరించారు, సంతోషం. సాంఘిక ఆర్థిక సమస్యలను కూడా సమస్యలుగా గుర్తించిన ఈ ప్రభుత్వం ఆ సమస్యలను పరిష్కరించటానికి ఎటువంటి ఆలోచనలు చేస్తోంది? దీనిని రూపుమాపటానికి ప్రత్యేకంగా ఏదైనా గ్రాంట్ మంజూరుచేస్తుందా? ప్రత్యేకమైన పథకాలను పెట్టకుండా ఈ సాంఘిక, ఆర్థిక తారతమ్యాలను ఏవిధంగా రూపుమాపాలని ప్రభుత్వం అనుకుంటోంది? ఏ రకమైన చర్యలు తీసుకుంటే ఇవి రూపుమాపటానికి అవకాశం ఉన్నది? అందుకు సంబంధించిన విధివిధానాలు ప్రభుత్వంవద్ద ఉన్నాయా?

'బి' ప్రశ్నకు సంబంధించి తీవ్రవాదబాధిత ప్రాంతాలకు ప్రత్యేకమైన గ్రాంట్‌లను సమకూర్చే పథకం ఏదీ గిరిజన సంక్షేమశాఖలో లేదని జవాబులో చెప్పారు. ప్రత్యేక గ్రాంట్ ఏదీ లేనప్పుడు తీవ్రవాద బాధిత ప్రాంతాలుగా గుర్తించి ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలకు రాష్ట్రీయ సమ వికాస యోజన క్రింద ప్రతి జిల్లాకు రూ.10.50 కోట్లు చొప్పున ఏవిధంగా మంజూరుచేశారు? విశాఖపట్నం జిల్లా నక్సల్స్ బాధిత ప్రాంతం. అన్ని గిరిజన ప్రాంతాలు ఇంచుమించు నక్సల్స్ బాధిత ప్రాంతాలే. అట్లయినప్పుడు ఈ పథకాన్ని ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలకు మాత్రమే ఎందుకు పరిమితం చేశారు? మిగిలిన గిరిజన ప్రాంతాలకు, నక్సల్స్ బాధిత ప్రాంతాలకు ఈ పథకాన్ని ఎందుకు వర్తింపచేయటంలేదు? నిధులు ఎందుకు విడుదలచేయటంలేదు? ఏ పథకంద్వారా అయితే ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలకు నిధులు మంజూరుచేస్తున్నారో అదే పథకంద్వారా విశాఖపట్నం జిల్లా మరియు ఇతర నక్సల్స్ ప్రభావిత గిరిజన ప్రాంతాలన్నింటికీ ఈ రాష్ట్రీయ సమ వికాస యోజన పథకంక్రింద రూ.10.50 కోట్ల చొప్పున చెల్లిస్తారా, లేదా? 'సి ' ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రతి సంవత్సరం వివిధ పథకాల క్రింద నిధులు విడుదలచేస్తున్నామని చెప్పారు. విశాఖపట్నం జిల్లాలో ఇప్పటివరకు ఏ పథకం క్రింద ఎన్ని నిధులు విడుదలచేశారో తెలియచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవసభ్యులకు జవాబు చెప్పేప్పుడు వెనుకబాటుతనం తీవ్రవాద సమస్యకు ఒక కారణం కావచ్చని అన్నానుగాని అదే కారణమని అనలేదు. గౌరవసభ్యులు అర్థంచేసుకోవాలి. వెనుకబడిన ప్రాంతాలకొరకు ఎన్నో కార్యక్రమాలు తీసుకుంటున్నాము. 1975లో రాష్ట్రంలోని 9 జిల్లాల్లో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థను ఏర్పాటుచేయటం జరిగింది. తద్వారా ఎన్నో కార్యక్రమాలను చేస్తున్నాము. అదంతా చెప్పాలంటే చాలా విషయాలు ఉన్నాయి. మీరు అనుమతిస్తే చెబుతాను. రాష్ట్రీయ సమ వికాస యోజన రాష్ట్రంలో ఆదిలాబాద్, వరం గల్, చిత్తూరు, కరీంనగర్ మరియు ఖమ్మం జిల్లాలలో అమలుచేయబడుతోంది. సంవత్సరానికి రూ.15 కోట్ల చొప్పున ప్రతి సంవత్సరం ప్రతి జిల్లాకు కేంద్రప్రభుత్వం నిధులు విడుదలచేస్తోంది. ఇప్పటికి మొదట విడతగా రూ.10.50 కోట్లు ప్రతి జిల్లాకు విడుదలచేయటం జరిగింది. భారతప్రభుత్వ ప్లానింగ్ కమీషన్‌వారు 2002 నుండి 2007 వరకు ఉన్న 10వ పంచవర్ష ప్రణాళిక కాలంలో దేశంలో వెనుకబడిన జిల్లాలను అభివృద్ధిపరచటానికిగాను రాష్ట్రీయ సమ వికాస యోజన పథకం ప్రారంభించారు. తీవ్రవాద సమస్య ఉన్నదని ఈ పథకం ప్రారంభించబడలేదు. ఈ విషయం గౌరవసభ్యులు అర్థంచేసుకోవాలి. ఖమ్మం జిల్లాలో ఈ రాష్ట్రీయ సమ వికాస యోజనక్రింద మౌళిక సదుపాయాల కల్పనకోసం రూ.38.97 కోట్లకు ప్రతిపాదనలు పంపించటం జరిగింది. ఆదాయకల్పన పథకాల కోసం

అంటే ఎకనమిక్ సపోర్ట్ స్కీమ్స్‌కొరకు రూ.6.3 కోట్లు ప్రతిపాదించటం జరిగింది. ఖమ్మం జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో చేపట్టిన స్కీమ్స్ ఈవిధంగా ఉన్నాయి. రహదార్లు వేయటానికి రూ.6.6 కోట్లు ఖర్చువుతున్నాయి. దీనివలన 10,170 మంది గిరిజన ప్రజలకు లబ్ది దొరుకుతుంది. ఇప్పటివరకు రూ.1.70 కోట్లు దీనిపైన ఖర్చుపెట్టటం జరిగింది. ఖమ్మం జిల్లాలోనే చిన్న నీటి పారుదల కోసం, అంటే క్రొత్త కుంటలుగాని, చెక్‌డ్యామ్స్‌గాని నిర్మించటానికి 61 పనులను రూ.5.97 కోట్ల అంచనాతో 4,153… ………

MR. SPEAKER: Ministergaru, one minute.

శ్రీ ఎల్. రాజారావు: నేను అడిగిన ప్రశ్న మంత్రిగారు' సి' ప్రశ్నకు చెప్పిన జవాబులో విశాఖపట్నం జిల్లాకు వివిధ పథకాలక్రింద నిధులు మంజూరుచేస్తున్నామని అంటున్నారు. మంత్రిగారు ఇప్పుడు ఖమ్మం జిల్లాగురించి చెబుతున్నారు. విశాఖపట్నానికి ఏ నిధులు ఏ పథకంక్రింద మంజూరుచేశారో తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: గౌరవసభ్యులు ఖమ్మం, ఆదిలాబాద్‌గురించి అడిగారు కాబట్టి అది కూడా చెబుతున్నాను. విశాఖపట్నం విషయానికి వస్తే ఈ జిల్లాలో ఐ.టి.డి.ఎ. ఏరియాలో గిరిజన ప్రాంతం ఇప్పటివరకు 6,293 కిలోమీటర్ల పరిధి ఉన్నది. ఇది మొత్తం విస్తీర్ణంలో 56%గా ఉన్నది. ఇక్కడ 5,03,074 మంది గిరిజనులు నివసిస్తున్నారు. ఇది జిల్లా జనాభాలో 15%. ఇక్కడ గిరిజన జనావాసాలు 3,399 ఉన్నాయి. జనాభా లెక్క1,25,121. గ్రామపంచాయితీలు 244 ఉన్నాయి. తీవ్రవాద సమస్య ఈ జిల్లాలో 7 మండలాల్లో ఉన్నది. 28 గ్రామపంచాయితీలు, 395 గ్రామాలు ఈ సమస్యకు లోనవుతున్నాయని గుర్తించటం జరిగింది. 83 గ్రామాల్లో సమస్య చాలా తీవ్రంగా ఉన్నది. సాంఘిక అభివృద్ధి కోసం ఐ.టి.డి.ఎ.ద్వారా పాడేరు గిరిజన ప్రాంతాల్లో గిరిజన సంక్షేమశాఖ ఇప్పటికి 36 హాస్పటల్స్‌ను ఏర్పాటుచేయటం జరిగింది. అవి నడుస్తున్నాయి. 78 ఆశ్రమ పాఠశాలలను నిర్వహించటం జరుగుతోంది. వీటిల్లో 32,062 మంది విద్యార్థులకు ఉచిత నివాసం, భోజన వసతి, తద్వారా విద్యా సౌకర్యాలు ఏర్పాటుచేయటం జరుగుతోంది. ఈ ప్రాంతంలో 741 జి.వి.కె. ప్రాథమిక పాఠశాలలు నిర్వహించటం జరుగుతోంది. అదేవిధంగా ఈ జి.వి.కె. పాఠశాలల్లో 15,771 విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి: గౌరవసభ్యులు అడిగింది ఒకటి, వారు చెప్పేది మరొకటి.

శ్రీ జి. దేముడు (చింతపల్లి): అధ్యక్షా, వారేమి చెబుతున్నారు?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, అన్నీ వస్తాయి. వారిని వినమనండి. ఈ జిల్లాలో 9 గురుకుల పాఠశాలలు ఉన్నాయి. ఉ.10.40

ఇంగ్లీష్ మీడియం స్కూళ్లలో చదువుకోవడం ద్వారా 6286 మంది గిరిజన విద్యార్థులు లబ్ది పొందుతున్నారు. బెస్ట్‌అవైలబుల్ స్కూల్స్ స్కీం క్రింద నాలుగు పాఠశాలలున్నాయి. మొత్తం 768 మంది గిరిజన విద్యార్థులు ఆయా స్కూళ్లలో విద్యనభ్యసిస్తున్నారు. రు.78.65 లక్షలు ఇప్పటివరకు విడుదల చేయడం జరిగింది. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులను 5641 మంది గిరిజన విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. దీని కోసం రు. నాలుగు కోట్ల 20 లక్షలు రిలీజ్ చేయడం జరిగింది. గిరిజన ప్రాంతాలలో సర్వ శిక్షా అభియాన్ పథకాన్ని విద్యార్థులకు అందుబాటులో వుంచడానికి రు. 16.33 కోట్లతో ఒక ప్రణాళికను ఏర్పాటు చేయడం జరిగింది.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః మంత్రి గారు ఇదంతా ఎకనామిక్ యాక్టివిటీస్..... ఇవి కాకుండా అడిషనల్‌గా ఏవైనా ఫండ్స్ వున్నాయా అని అడుగుతున్నారు.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వం ఏయే యాక్టివిటీస్ చేపడుతున్నదో ఆ కార్యక్రమాల గురించి వివరిస్తున్నాను. రాష్ట్రీయ సమ వికాస యోజనను వారి జిల్లాకు వర్తింపచేయడం లేదు. దానిని వర్తింపచేయాలని గౌరవ సభ్యులు అడుగుతున్నారు కాబట్టి ఆ జిల్లాను కూడా రాష్ట్రీయ సమ వికాస యోజన పరిధి క్రిందకు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ః రాజారావ్‌గారూ విశాఖజిల్లాను కూడా ఆ స్కీం పరిధిలోకి తీసుకురావడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రెకమెండ్ చేస్తామని మంత్రి గారు చెబుతున్నారు. ఎనిథింగ్ మోర్......?

శ్రీ ఎల్. రాజారావ్ః అధ్యక్షా, నేనడిగింది మూడు ప్రశ్నలు. ఒకటి తీవ్రవాద సమస్యను సామాజిక, ఆర్థిక సమస్యగా ప్రభుత్వం పరిగణిస్తుందా లేదా అని. రెండు. ఈ సామాజిక, ఆర్థిక సమస్య పరిష్కారానికి ప్రత్యేక నిధులు ఏమైనా కేటాయిస్తారా లేదా అని. మూడవది ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం రు. 10.50 కోట్ల చొప్పున నిధులిచ్చినట్లు విశాఖపట్నం జిల్లా కూడా నక్సల్స్ ప్రభావిత ప్రాంతం కాబట్టి ఆ ప్రాంతానికి, అదే విధంగా ఇతర నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలకు కూడా ఆ రకమైన నిధులిస్తారా? వీటికి జవాబు చెప్పాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యా నాయక్ః తీవ్రవాద సమస్య వున్నదన్న కారణంగా ప్రత్యేక నిధులు కేటాయించడం జరగలేదు. అయితే రాష్ట్రీయ సమ వికాస్ యోజన క్రింద ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలలో సంవత్సరానికి రు. 15 కోట్ల చొప్పున కేటాయిస్తారని చెప్పాను. అయితే విశాఖపట్నం జిల్లాలో ఈపథకం వర్తింపచేయమని కేంద్ర ప్రభుత్వానికి రెకమెండ్ చేయడానికి మాకు ఇబ్బంది లేదని క్లియర్‌గా చెప్పాను.

## విద్యాసంవత్సరం ప్రారంభం కాకమునుపే అకాడమీ పుస్తకాల విడుదల

ప్రశ్న నెం. 127(1947)

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు)– గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సూచారం తెలియజేస్తారాః

అ. ఒక ప్రైవేట్ ప్రచురణను ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పాఠ్య పుస్తకాలుగా నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే ఆ వివరాలేమిటి?

ఇ. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అకాడమీ పుస్తకాల విడుదలకు తీసుకుంటున్న చర్యలేమిటి?

**ఉన్నత విద్యా శాఖ మంత్రి( శ్రీ పి. వెంకటేశ్వర రావు):**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. విద్యా సంవత్సరం ప్రారంభానికి చాలా ముందే ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరానికి మార్కెట్‌లోపాఠ్యపుస్తకాల విడుదలకు తెలుగు అకాడమీ, ఇంటర్మీడియట్ విద్యా మండలి ఇదివరకే చర్యలు తీసుకున్నాయి.

శ్రీ డి. రాజశేఖర్: అధ్యక్షా, "ఇంటర్ బోర్డుకు టోకరా" అని ఈనాడులో వచ్చింది. కాని మంత్రి గారేమో లేదని చెబుతున్నారు. అధ్యక్షా, బోర్డులో కోర్స్ రైటర్‌గా వున్న డి. ప్రకాశరావు అనే వ్యక్తి బోర్డు ఫార్మట్‌ను వుపయోగించి ఒక ప్రైవేట్ సంస్థతో కలిసి strengthen your English అనే పుస్తకాన్ని రిలీజ్ చేసిన విషయం వాస్తవమేనా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అదే కాకుండా ఇంటర్ రెండవ సంవత్సరానికి సంబంధించిన ఆంగ్ల వ్యాకరణ పాఠ్యపుస్తకాన్ని జూలైనెలలోనే ప్రైవేట్ సంస్థ మార్కెట్‌లో రిలీజ్ చేసిన విషయం కూడా వాస్తవమేనా? అదేవిధంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి చెందిన పప్పు రామకృష్ణ ఆధ్వర్యంలోని బృందం ఇంటర్మీడియట్ బోర్డ్ కొరకు నిర్ణయించిన పాఠ్యపుస్తకంలోని పాఠ్యాంశాలు ఈ ప్రైవేట్ పుస్తకంలో వుండటం కూడా వాస్తవమేనా? అదే కాదు. ఈపుస్తకంపై బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సిలబస్ ప్రకారం అని ముద్రించారు. దీనిని మార్కెట్‌లో మార్కెటింగ్ చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా? అదేవిధంగా జూలై దరిదాపుల్లో రిలీజైన ఈ ప్రైవేట్ పుస్తకాన్ని అధికారిక పుస్తకంగా భావించి స్టూడెంట్స్ అందరూ కొనుగోలు చేయడం జరిగింది. ఇంటర్మీడియట్ బోర్డు ముద్రించిన పుస్తకమేమో అక్టోబర్‌లో రిలీజ్ కావడం వల్ల బోర్డుకు బోలెడంత నష్టం వచ్చింది. అందువల్ల ఈ పుస్తకాన్ని ముద్రించిన ప్రకాశ రావు అనే అతని మీద ఎటువంటి యాక్షన్ తీసుకున్నారు? బోర్డ్ ఆఫ్ ఇండర్మీడియట్ వారు ఈ పుస్తకాన్ని అఫీషియల్ పుస్తకంగానే రిలీజ్ చేయాలని తెలుగు అకాడమీకి సూచిస్తే వారు ఈ పుస్తకాన్ని అక్టోబర్‌లో రిలీజ్ చేయడం వల్ల బోర్డుకు ఎంత నష్టం జరిగిందన్న విషయాన్ని దయచేసి మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర రావు: అధ్యక్షా, పాఠ్యపుస్తకాలను రూపొందించడానికి ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీ వుంటుంది. ఈ కమిటీ వారు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు గ్రామర్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ కు సంబంధించిన పాఠ్యాంశాలు అవసరం లేదని చెప్పడం జరిగింది. అయితే ప్రకాశ రావు కూడా ఆ కమిటీలో ఒక మెంబర్. ఆయన తనంతట తానుగా గవర్నమెంటు పర్మిషన్ లేకుండానే ఇంగ్లీష్ గ్రామర్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్‌కు సంబంధించిన పుస్తకాలను ప్రింట్ చేయించి అమ్మిన మాట యధార్థం . అయితే ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిన వెంటనే సదరు పుస్తకాలను తెలుగు అకాడమి ద్వారా సెప్టెంబర్ నెలలో ప్రింట్ చేయించి రిలీజ్ చేయించడం జరిగింది. ఈ తప్పు చేసిన ప్రకాశ రావు పై తగు చర్య తీసుకునే నిమిత్తం అతనికి ఛార్జ్ మెమో ఇస్యూ చేయడం జరిగింది. అయితే ఆయన ఆ ఛార్జ్ మెమో అందుకోకుండానే ఎలాంటి పర్మిషన్ లేకుండా కెనడా వెళ్లి పోయారు. అయితే ఆయన ఈ మధ్యనే కెనడా నుండి వచ్చినట్లు తెలిసిన వెంటనే ఆ ఛార్జ్ మెమాను అందుకొని దానికి సమాధానం కూడా ఇవ్వడం జరిగింది. ఆయనిచ్చిన సమాధానం ప్రస్తుతం ఇంటర్మీడియట్ కమీషనర్ ఎగ్జామ్ చేస్తున్నారు. ఆయన ఎగ్జామినేషన్ చేసిన అనంతరం ఏ చర్యలు తీసుకోవాలనేది ప్రభుత్వం నిర్ణయించడం జరుగుతుంది. అప్పుడు ఆయనపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ డి.రాజశేఖర్: అధ్యక్షా, ఆ ప్రకాశరావు చేసింది ఫ్రాడ్ కాబట్టి అతనిపై క్రిమినల్ యాక్షన్ ఎ ందుకు తీసుకోలేదని మీ ద్వారా మంత్రి గారిని నేను అడుగుతున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర రావుః అధ్యక్షా, ఆయన ఈ మధ్యనే కెనడా నుండి వచ్చిన అనంతరం మేమిచ్చిన ఛార్జ్ మెమోకు సమాధానం ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఆ సమాధానం విషయంలో ఇంటర్మీడియట్ కమీషనర్ పరిశీలించి అతనిపై ఏ చర్యలు తీసుకోవాలో సూచించిన అనంతరం ప్రభుత్వం దానిపై తగు నిర్ణయం తీసుకొని అమలు జరుపుతుందని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను.

## హైదరాబాదులోని కాచిగూడలో ఎలక్ట్రిక్ సబ్ –స్టేషను

ప్రశ్న నెం.192(2953)

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. హైదరాబాద్ నగరంలో కాచిగూడ ప్రాంతంలోని ప్రజలు ఆ ప్రాంతంలో ఎలక్ట్రిక్ సబ్ స్టేషను లేకపోవడం వల్ల లో ఓల్టేజి సమస్య వల్ల రాబోయే రోజులలో తీవ్ర ఇబ్బందులకు లోనవుతారనే విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఆ ప్రాంతంలో లభ్యంగా ఉన్న ప్రభుత్వ భూమిలో వెంటనే ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్‌ను నెలకొల్పడమవుతుందా?

ఇ. భూమిని ఎప్పటిలోగా సేకరించి, సబ్‌స్టేషన్‌ను నెలకొల్పడమవుతుంది?

**ఆర్థిక శాఖామంత్రి (ముఖ్యమంత్రి గారి తరపున )(శ్రీ కె. రోశయ్య)ః**

అ. లేదండీ. హైదరాబాద్ నగరం, కాచిగూడ ప్రాంతంలో లో ఓల్టేజీ సమస్య లేదు. మలక్‌పేట, విఎస్‌టి సమీపంలోని పారిశ్రామిక ప్రాంతం, అంబర్‌పేటలలోని 33/11 కె.వి. సబ్ స్టేషన్ల నుండి కాచిగూడ ప్రాంతానికి ప్రస్తుతం విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం జరుగుతుంది. ఏమైనప్పటికీ, ఆ ప్రాంతంలో భవిష్యత్తులో పెరిగే లోడును భరించడానికి కాచిగూడ రైల్వేస్టేషను సమీపంలో ఒక ఇండోర్ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేయడం జరిగింది.

ఆ. కాచీగూడ రైల్వే స్టేషను సమీపంలో మునిసిపాలిటీకి చెందిన భూమిని కేటాయించవలసినదిగా హైదరాబాద్ మున్సిపలు కార్పొరేషన్‌ను కోరడమయ్యింది. మున్సిపలు కార్పొరేషన్ భూమిని కేటాయించవలసి ఉంది.

ఇ. హైదరాబాద్ మున్సిపలు కార్పొరేషన్ భూమిని కేటాయించిన తరువాత, సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టి 6 నెలల గడువు లోపల పూర్తి చేయడమవుతుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, కాచిగూడ చుట్టుపక్కల దాదాపు ఆరేడు కిలోమీటర్ల పరిధిలో ఒక్క ఎలక్ట్రిసిటీ సబ్ స్టేషన్ కూడా లేదు. దీని కారణంగా తరచుగా ఎలక్ట్రిసిటీ లో ఓల్టేజి వల్ల బ్రేక్ డౌన్ అయ్యి ఆ ప్రాంతంలోని ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు......

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు శాంక్షన్ అయ్యిందని మంత్రి గారు చెబుతున్నారు కదా?

శ్రీ జి.కిషన్ రెడ్డిః వచ్చిన ఇబ్బందంతా అదే కదా అధ్యక్షా. శాంక్షన్ అయ్యింది. కాని అది కట్టడానికి అసలు ల్యాండే లేదు. గత రెండున్నర సంవత్సరాల నుంచి తగిన చోట ల్యాండ్ దొరకని కారణంగా సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టని కారణంగా

అక్కడ ఏదైనా ఎలక్ట్రిసిటీ ప్రాబ్లం వచ్చినప్పుడు దానిని రెస్టోర్ చెయ్యడానికి చాలా ప్రాబ్లం అవుతుంది. మలక్‌పేట సబ్‌స్టేషన్ చాలా దూరం అవుతుంది కాబట్టి కాచీగూడ ప్రాంతంలోని బర్కత్‌పూరా నల్లకుంట, నింబోలి అడ్డ, చెప్పల్ బజార్, ఫీవర్ హాస్పిటల్ తదితర ప్రాంతాలలో పాపులేషన్ విపరీతంగా పెరిగిపోవడం వల్ల ఆ ప్రాంతాలలో అనేక అపార్ట్‌మెంట్స్ రావడం వల్ల ఎలక్ట్రిసిటీకి సంబంధించి లోడ్ విపరీతంగా పెరిగిపోయిన కారణంగా తరచుగా బ్రేక్ డౌన్ అవుతున్నది. ఈ ఏరియాలో వర్టికల్ గ్రోత్ బాగా ఉంది.

ఉ 10.50

అక్కడ వెర్టికల్ గ్రోత్ బాగా వుంది. అంతరాయాల కారణంగా మీటర్లు కాలిపోతున్నాయి. సాయంకాలం పూట ఇళ్లల్లో ట్యూబులైట్లు వెలగడం లేదు. ఆ ప్రాంతంలో స్విచ్ వేస్తే బల్బులు తెల్లగా రావు, ఎర్రగా వస్తాయి. అక్కడ స్లమ్ ఏరియా కూడా బాగా వుంది. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. లో ఓల్టేజీ వల్ల సరఫరాలో అంతరాయం కలుగకుండా నాణ్యమైన విద్యుత్‌ను రెగ్యులర్‌గా సప్లై చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఫీవర్ హాస్పిటల్–ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ మధ్య ఒక సబ్ స్టేషన్, కాచిగూడ ఏరియాలో రెండు సబ్‌స్టేషన్లు శాంక్షనై వున్నాయి. డబ్బులు కూడా కేటాయించారు, కాని సమస్య ఏమంటే నా ఏరియాలో ల్యాండ్ లేదు. నా ఏరియాలో ల్యాండ్ సమస్య ఏ రకంగా వుందో ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. మాదగ్గర 28 ప్రైమరీ గవర్నమెంటు స్కూల్స్ వుంటే అందులో మూడు మాత్రమే గవర్నమెంటు బిల్డింగుల్లో వున్నాయి, మిగతావన్నీ రెంటల్ బిల్డింగుల్లో వున్నాయి, ఎందుకంటే ల్యాండ్ లేదు . నేను ఎన్నికైన తర్వాత ఈ విషయం గురించి కలెక్టర్ల చుట్టూ, ఎంఆర్ఓ ల చుట్టూ విపరీతంగా తిరిగాను. Out of 28 Primary Govt. Schools, we have only three Schools in Govt. buildings and the remaining are in rented buildings.

అధ్యక్షా, ఈ ఎలక్ట్రిసిటీ సబ్‌స్టేషన్స్‌కు కావలసిన ల్యాండ్ విషయంపై నేను పర్సనల్ కేంద్ర రైల్వే మినిష్టర్‌ను కలిశాను. ఆయన దీనిపై మన రైల్వే జి.ఎం . కు లెటర్ వ్రాశారు, మార్కెట్ రేటు ప్రకారం డబ్బులు చెల్లిస్తే ల్యాండ్ ఇస్తామంటూ జి.ఎం . నాకు లెటర్ వ్రాశారు. తర్వాత నేను ఆర్‌టిసి వాళ్లను కలిశాను, వాళ్లు కూడా మార్కెట్ రేటు ప్రకారం డబ్బులు ఇస్తే ల్యాండ్ ఇస్తామంటూ మాకు లెటర్ వ్రాశారు. మున్సిపల్ కార్పోరేషన్ వాళ్లు ఇండోర్ స్టేడియంలో పెడతామంటున్నారు, కాని ప్రజలేమో దాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఫీవర్ హాస్పిటల్ దగ్గర కొంత ల్యాండు వుంది. హెల్త్ డిపార్టుమెంటు, రైల్వే డిపార్టుమెంటు, ఆర్‌టిసి నుంచి ఏదో రకంగా ల్యాండును తీసుకుని కాచిగూడ ఏరియాలో రెండు సబ్‌స్టేషన్స్ కట్టాలి. అన్ని డిపార్టుమెంట్ల వాళ్లు డబ్బులు అడుగుతున్నారు ల్యాండ్ ఇవ్వడానికి. ఎలక్ట్రిసిటీ వాళ్లు ఎక్కడి నుంచి తెస్తారు డబ్బులు? ల్యాండ్ లేదు, డబ్బులు కట్టలేరు. ఈ రకంగా రెండున్నర సంవత్సరాల నుంచి ఈ విషయం నడుస్తోంది. ఈ సబ్‌స్టేషన్ల విషయంలో ఏళ్ల తరబడి తాత్సారం చేయకుండా వెంటనే వాటిని ఏర్పాటు చేయాలి. దీనికి సంబంధించిన ఫైలు ఆర్‌టిసి నుంచి రైల్వేకు, రైల్వే నుంచి హెల్త్‌కు, హెల్త్ నుంచి మున్సిపల్ కార్పోరేషన్‌కు తిరుగుతోందే గాని ఎలక్ట్రిసిటీ సబ్‌స్టేషన్స్ మాత్రం రావడం లేదు. ఆర్థిక శాఖా మంత్రి రోశయ్యగారు చాలా పెద్ద మనిషి . ఈ డిపార్టుమెంట్స్‌ను కోఆర్డినేట్ చేయడానికి ఒక కమిటీ వేసి తగు చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే నా నియోజకవర్గ పరిధి హైదరాబాదు సెంట్రల్ ఏరియా అంతా వుంది, రాజధాని కేంద్రమైన సెంట్రల్ ఏరియాకు సంబంధించి రెండు సబ్‌స్టేషన్స్ ఆల్‌రెడీ శాంక్షనై వున్నాయి, వాటి నిర్మాణం కోసం ఏ రకంగానైనా ల్యాండును ఏర్పాటు చేయాలని మీద్వారా మంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, మిత్రులు కిషన్‌రెడ్డి గారు ప్రజాప్రతినిధిగా వారి నియోజకవర్గ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ల్యాండ్ కోసం చేస్తున్న కృషిని నేను అభినందిస్తున్నాను. ఆ కృషిని గట్టిగా కొనసాగించండి. దీనికి సబ్‌కమిటీ అవసరం లేదు. మా డిపార్టుమెంటు అధికారులకు, ట్రాన్స్‌కో వాళ్లకు చెబుతాం, మీరు కోఆర్డినేట్ చేసి సైట్ ఫైనలైజ్ చేయండి. డబ్బుకు సంబంధించి ప్రాబ్లం లేదు. అక్కడ మెయిన్ ప్రాబ్లం ఏమంటే కాచిగూడ ఏరియా అంతా కూడా అన్ని ఫీడర్స్ నుంచీ టెయిలెండ్ అయిపోయింది. అందుకు ఎప్పుడు ఎక్కడ బ్రేక్ డౌన్ అయినా, బ్రేక్ డౌన్ అయిన తర్వాత లాస్ట్‌కు వచ్చేది కాచిగూడ

అవుతుంది. ఈ ప్రాబ్లంను డిపార్టుమెంటు అర్థం చేసుకుంది. మేము కోరేదేమంటే, మీరూ ఆలోచన చేయండి, కృషి చేయండి, కలిసి చేద్దాం, తప్పకుండా సాధ్యమైనంత త్వరగా దీన్ని పరిష్కారం చేద్దాం . సెంట్రల్ డిస్కమ్‌కు హైదరాబాదులో విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒక మ్యాసివ్ ప్రోగ్రాము వుంది. 33/11 కెవి సబ్‌స్టేషన్స్ 49 శాంక్షన్ అయి వున్నాయి. రూ. 362.25 కోట్లతో హైదరాబాదు సిటీలో విద్యుత్ మెరుగుపరచడం కోసం ఒక ప్రణాళిక వుంది. దీంట్లో ఇప్పటికే 14 సబ్‌స్టేషన్స్ కమిషన్ అయ్యాయి. మిగిలిన 35 సబ్‌స్టేషన్స్ డిఫరెంట్ స్టేజెస్‌లో వున్నాయి. వాటిని కూడా త్వరలో పూర్తి చేస్తామనే మాట మనవి చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, చాలా సంతోషం . కాని ఇక్కడ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వాళ్లు ల్యాండ్ కోసం ప్రయత్నం చేస్తున్నారు, కాని వేరే డిపార్టుమెంటు వాళ్లు డబ్బులు అడుగుతున్నారు ల్యాండ్ కోసం . ల్యాండ్ విషయంలో ఏమి చేస్తారో చెప్పాలి. ఆర్‌టిసి వాళ్లు, రైల్వే వాళ్లు, హెల్త్ డిపార్టుమెంటు వాళ్లు ల్యాండ్ ఇవ్వడానికి డబ్బులు అడుగుతున్నారు. హెల్త్ డిపార్టుమెంటును కూడా రోశయ్య గారే చూస్తున్నారు కాబట్టి ఈవిషయంలో వారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నా ఏరియాలో ఈ సబ్‌స్టేషన్స్ ఏర్పాటు చేయాలన్నా ఇంకొక ఆరు మాసాల సమయం పడుతుందని రిపోర్టులో చెప్పారు. అప్పటి వరకు నా ఏరియాలో లో ఓల్టేజీ సమస్యను పరిష్కారం చేయడానికి డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను పెట్టాలని కోరుతున్నాను. కెపాసిటర్ బ్యాంక్స్ అక్కడక్కడ ఏర్పాటు చేయాలి. ఇంతవరకూ వాటిని మా ప్రాంతంలో ఎక్కడా పెట్టలేదు. కావున ఈ కెపాసిటర్ బ్యాంక్స్‌ను పెట్టాలని మంత్రిగారిని మీద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఆ ఏరియాలో 59 డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్స్ వున్నాయి. మొత్తం కెపాసిటీ 9906 కెవిఏ. వీటిపై మామూలుగా మనకున్న స్టాండర్డ్స్ ప్రకారం ఓవర్‌లోడ్ లేదు. అయినా సరే మరొకసారి చెబుతాం . రెండోది- సైట్‌కు సంబంధించి దాన్ని ఐడెంటిఫై చేసిన తర్వాత , నేను పర్సనల్‌గా ఆర్‌టిసి గాని, హెల్త్ డిపార్టుమెంటు అధికారులతో నేను మాట్లాడుతాను. ఇవన్నీ కూడా గవర్నమెంటుకు సంబంధించిన ప్రాపర్టీస్. కాకపోతే ఒక్కొక్క హెడ్ క్రింద వుంటాయి. వారితో అవసరమైన నెగోషియేషన్స్ చేసి దీన్ని సాధ్యమైనంత వరకు expedite చేద్దాం .

MR. SPEAKER : The Question No.2012(47) is postponed at the request of the Member.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## విజయవాడ హైవేపై ఆటోనగర్ వద్ద ఉన్న పార్కు భూమి విక్రయం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .1( 2725-జి.)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట) - గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థకు చెందిన ఎల్.బి.నగర్‌లోని ఆటోనగర్ వద్ద విజయవాడ జాతీయ రహదారిపై గల దాదాపు 5000 చదరపు గజాల పార్క్ భూమిని పెట్రోలు బంక్ ఏర్పాటు చేయడం కోసం విక్రయించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ ప్రయోజనం కోసం అవలంబించిన ప్రమాణాలు ఏమిటి?

ఇ) నియమ, నిబంధనలకు విరుద్ధంగా విలువైన భూమిని విక్రయించడానికి గల కారణాలేమిటి?

**భారీ పరిశ్రమ శాఖ మంత్రి(శ్రీ బొత్సా సత్యనారాయణ):**

అ) అవునండీ. హైదరాబాదు, ఆటోనగర్‌లో గల ఉమ్మడి సదుపాయాలు ప్రాంతంలో ని 4857 చదరపు మీటర్ల(5805 చదరపు గజాలు) భూమిని భారత పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) పెట్రోలు, డీసిల్ విక్రయ కేంద్రాన్ని నెలకొల్పడం కోసం 01.10.2001 తేదీన మహిళా పారిశ్రామికవేత్త అయిన శ్రీమతి ఎన్. రేణుక కు కేటాయించడమైంది.

ఆ) ఒకేసారి చెల్లింపు ప్రాతిపదికపై చదరపు మీటరు ఒక్కొంటికి రూ. 2500/- చొప్పున కేటాయింపును చేయడమైంది.

ఇ) నిబంధనలను అనుసరించే ఈ భూమిని విక్రయించడమైంది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : థ్యాంక్యూ సార్. నల్లు రేణుక ఒక మహిళా పారిశ్రామికవేత్త . నల్లు రేణుక అనే మహిళా పారిశ్రామికవేత్త ఎక్కడ వుందో తెలియదు గాని అక్కడ పరిస్థితి వేరుగా వుంది. ఈ నల్లు రేణుకనే మహిళా పారిశ్రామిక వేత్త ఈ భుమి ఎలాట్‌మెంటు సమయంలో తండ్రి లక్ష్మారెడ్డి పేరు చెప్పడం జరిగింది . కాని ఈ నల్లు రేణుక ఎవరైతే ఉన్నారో ఆమె భారతీయ జనతా పార్టీకి సంబంధించి ఒక రాష్ట్ర శాఖ అధ్యక్షుని భార్య . అధ్యక్షా, దురదృష్టం ఏమిటో అర్థం కావడం లేదు, భార్య ఎప్పుడైనాగాని తన పేరు ప్రక్కన భర్త పేరు పెట్టుకుంటుంది. కాని ఇక్కడ భర్తను ప్రక్కన బెట్టి, తండ్రి పేరు పెట్టుకున్నారు . భర్త బ్రతికుండగానే ........

(బిజెపి సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి నుంచి అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డి : (మైకు లేకుండా) అధ్యక్షా, ఇది పద్ధతేనా? హిందూ సాంప్రదాయం ప్రకారం ఆయన ఆ విధంగా మాట్లాడడం సబబేనా? ' బ్రతికుండగానే ' అనే మాట మాట్లాడుతున్నారు . కావాలంటే ఆరోపణలు చేయండి గాని 'భర్త బ్రతికుండగానే ' అనే పదం వాడకూడదని చెబుతున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, మహిళలను అగౌరపరిచే వ్యక్తి గురించే నేను చెబుతున్నాను. మహిళలను అగౌరపరిస్తే బాగుంటుందా? భర్త చనిపోయినా, మిస్ అయినా, , ఎక్కడికైనా లేచిపోయినా, ఎక్కడకన్నా పోయినా, భర్త లేకున్నా సరే ఒక మహిళా సోదరీమణి తన పేరు ప్రక్కన భర్త పేరే పెట్టుకుంటుంది. కాని ఇక్కడ అలా జరుగలేదు.

ఉ.11.00

ఈ రాష్ట్రానికి సంబంధించిన ఒక జాతీయ పార్టీకి సంబంధించిన అధ్యక్షుడు ఇందులో గోల్‌మాల్ భూకబ్జా చేయడం జరిగింది. ఆయన ఈ రాష్ట్రాన్ని ఎంత అథోగతి పాలు చేశారో, పార్టీ అధ్యక్షుడిగా ఉండి రాష్ట్రాన్ని, మా నియోజక వర్గాన్ని ఇలా చేయడం చాలా బాధగా ఉంది.

/అంతరాయం/

దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్టుగా ఉంది.

మిస్టర్ స్పీకర్: మీరు నేరుగా ప్రశ్నలు వేయండి. దానికి సంబంధం ఉన్న ప్రశ్నలు వేయండి.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: చాలా క్లియర్‌గా చెబుతున్నాను. ఇది చాలా ఇంపార్టెంట్. మంత్రిగారూ, ఇది అర్థం చేసుకొని జవాబు చెప్పండి. నల్లు రేణుక అనే మహిళా పారిశ్రామిక వేత్త పేరుతో దాదాపు రు.25 కోట్ల విలువ గల ఒక ఎకరం ఇరవై కుంటల భూమి ఎపిఐఐసికి సంబంధించిన పార్క్, గ్రీన్‌బెల్ట్ కేవలం ఒక కోటి రూపాయలు ఎపిఐఐసి అధికారులు అలాట్ చేయడంలో ఏ పెద్ద మనుష్యుల హస్తం ఉంది? నల్లు రేణుక అప్లికేషన్ ఏ తేది నాడు ఇచ్చింది? ఆమె ఎపిఐఐసిలో అలాట్‌మెంట్ ఇచ్చిన తేది ఏమిటి? ఆమె పెట్టుకున్న అప్లికేషన్‌ను ఎపిఐఐసి వారి అనుమతి ఇవ్వని మాట వాస్తవమా? రేణుక అనే మహిళా పారిశ్రామిక వేత్త ఒక తండ్రికి బిడ్డగా మాత్రమే తెలుసా? ఆమెకు పెండ్లై భర్త ఉన్నటువంటి మాట ఎపిఐఐసికి తెలుసా? ఎవరి ప్రోద్భలంతో తిరిగి ఆమె అప్లికేషన్ కన్సిడర్ చేశారు? రు.25 కోట్లు విలువ చేసే ఒక ఎకరం ఇరవై కుంటల భూమిని కేవలం కోటి రూపాయలకు దారాదత్తం చేయడంలో ఎవరి హస్తం ఉంది? ఆ పార్కును ధారాదత్తం చేయడానికి హుడా లేఅవుట్ రివిజన్ మొదటిసారిగా మీరు ఎప్పుడు పెట్టుకున్నారు? ఇట్టి అప్లికేషన్‌ను హుడా తిరస్కరించి, రిజెక్ట్ చేసిన మాట వాస్తవమా, కాదా? అప్లికేషన్‌ను తిరస్కరించిన తరువాత తిరిగి ఎవరి ప్రోద్భలంతో, ఎవరు పెట్టుకోమంటే తిరిగి హుడాకు రివిజన్ ప్లాన్‌లో పెట్టారు. అక్కడ సంజయ్‌గాంధీ మెమోరియల్ పాలిటెక్నిక్ కాలేజి స్థలం ఉంది. ఇంద్రసేనారెడ్డిగారి మిసెస్ పేరుతో అలాట్ చేయడం కోసం పాలిటెక్నిక్ కాలేజిని స్థలాన్ని పార్కుగా చూపించి , రివిజన్ ప్లాన్‌లో పంపారు. అది ఎందుకు, ఎక్కడ, ఎప్పుడు, ఏ తేదిన పంపారు? ఇది నిజం కాదా? వాస్తవం కాదా? ఇది పెద్ద చరిత్ర. జాతీయ పార్టీకి చెందిన రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు. జాతీయ పార్టీని ముంచితే ముంచాడేమో కాని , రాష్ట్ర ప్రజలను , నా నియోజక వర్గ ప్రజలను ముంచితే ఊరుకునేది లేదు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. హుడా అధికారులు ఎపిఐఐసి పెట్టుకున్న రివైజ్డ్ ప్లాన్‌ను తిరిగి అప్రై చేశారా? ముందు రిజెక్ట్ చేసిన తరువాత ఎవరి ప్రోద్భలంతో చేశారు? ఆటోనగర్‌లో 200 ఎకరాలు పై చిలుకు ఉన్న భూమి. అందులో చాలామందికి ప్లాట్స్ అలాట్ చేశారు. 200 ఎకరాల భూమికి సంబంధించిన ప్లాట్సును తే.30.9.2000 వరకు ఓపెన్ ఆక్షన్ పద్ధతిలో వాటిని అలాట్ చేశారు. తరువాత కూడా ఓపెన్ ఆక్షన్‌లో అమ్మారు. కాని తే.1.10.2001 నాడు రేణుక పేరుతో అలాట్ చేశారు. తే.30.9.2001 వరకు దాదాపు 200 ఎకరాల భూమిని కేవలం వీళ్లు ఓపెన్ ఆక్షన్ పద్ధతిలో ఇచ్చారు. తే.1.10.2001 నాడు మాత్రం ఓపెన్ ఆక్షన్ పెట్టలేదు. కేవలం ఇందులో ఎవరెవరు ఎంత పెద్ద మనుష్యుల హస్తాలున్నాయో తెలియదు. ................

/అంతరాయం/

2001నాడు భూమిని వారికి అలాట్ చేసినట్టు చెప్పారు. మరల పది రోజులలో ఈ నిబంధనలు నిర్వర్తించవని ఎక్స్‌టెండ్ చేశారు. కాని ఈ పది రోజుల ముందు రేణుకకు అలాట్ చేశారు. మరల అక్కడ అలాట్ చేయాలంటే జి.ఒ. కావాలి. ప్రభుత్వం తప్పకుండా జి.ఒ. ఇవ్వాలి. జిఒ ఇస్తే అలాట్ చేయడానికి వీలుంది. లేకపోతే అది కేవలం ఓపెన్ ఆక్షన్ ద్వారా అమ్మాలని నిబంధన ఉంది. తరువాత ఇంకొక ప్లాట్ అమ్మారు. అక్కడ ఓపెన్ ఆక్షన్ చేశారు. దీనికి సంబందించి పర్టిక్యులర్ జిఒ ఇచ్చారో లేదో మంత్రిగారు చెప్పాలి. ఇది ఆక్షన్ జోన్‌లో ఉన్న స్థలం . ఆక్షన్ జోన్‌లో జిఒ లేకుండా ఇవ్వడానికి వీలు లేదు. దీనిని తిరిగి తొమ్మిది రోజులకే ఓపెన్ ఆక్షన్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చేయడంలో ఎంతమంది బడా నేతల హస్తం ఉంది? ఇది కేవలం పెట్రోల్ భూమి కోసమని ఇచ్చారు. అలాట్‌మెంట్ చేసిన దానిలో సుప్రీంకోర్టు ఒక మాట చెప్పింది. పెట్రోల్ పంపులను అన్యాయంగా, అక్రమంగా, అవినీతిపరులకు, అడ్డదారులలో ఇచ్చిందని, ఈ లైసెన్సులను అన్నింటిని క్యాన్సిల్ చేయడం జరిగింది. అప్లికేషన్ ఇచ్చిన నాటి నుండి అధికారులు ............

/అంతరాయం/

ఇందులో ఏమి మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందో తెలియదు...........

/అంతరాయం/

శ్రీ బొత్సా సత్యనారాయణః గౌరవ సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి ఈ ప్రశ్న అడిగారు. దానికి సమాధానం చెప్పడం జరిగింది. అయితే వారు చాలా ఇన్ఫర్మేషన్ అడిగారు. నా దగ్గర ఉంది, చెబుతాను. వారు ఎప్పుడు అలాట్ చేశారు? తండ్రి పేరు మీద ఇచ్చారు. భర్త పేరు గురించి అడిగారు. ఆ రోజు అప్లై చేసిన దానిలో భర్త పేరుతో అప్లికేషన్ పెట్టలేదు. శ్రీమతి ఎన్.రేణుక, డాటర్ ఆఫ్ లక్ష్మారెడ్డి అనే పేరున ఎపిఐఐసికి అప్లికేషన్ పెట్టడం జరిగింది. ఆ ప్రకారం వారు ఆ ల్యాండ్ కేటాయించడం జరిగింది.

ఉ 11.10

అధ్యక్షా, ఇంకొక విషయాన్ని వారు అడిగారు. అప్లికేషన్ ఎప్పుడు పెట్టారనే దానికి సంబంధించి, 18.4.2001వ సంవత్సరములో వారు అప్లికేషన్‌ను పెట్టడం జరిగింది. అయితే అప్లికేషన్‌ను రిజెక్ట్ చేశారా, ముందే ఇచ్చారా అని అడిగారు. అయితే మొదటిసారిగా అప్లికేషన్ పెట్టినప్పుడు ఆ దరఖాస్తును ఏపిఐయస్‌సి., వారు దానిని ఇవ్వడానికి వీలుపడదు అని కూడా వారికి చెప్పడం జరిగింది. అలాగే మొట్టమొదటిసారి వారు అప్లికేషన్ పెట్టినప్పుడు దానిని వారు కన్సిడర్ చేయలేదు, నాట్ కన్సిడర్డ్ అని పెట్టడం జరిగింది. రెండవసారి మరలా అప్లికేషన్‌ను పెట్టారా అని వారు అడిగారు. రెండవసారి డైరెక్ట్‌గా మంత్రిగారికి అప్లికేషన్‌ను పెట్టారు. అప్పుడు వున్న ఇండస్ట్రీస్ మినిస్టరు గారికి అప్లికేషన్‌ను ఇవ్వడం జరిగింది. అయితే మంత్రి గారికి వద్దకు ఎవరైనా, ఏ అప్లికేషన్ వచ్చినా దానిని కన్సిడర్ చేయమని ఎండార్స్‌మెంట్ చేయడం గాని, ప్లీజ్ ఎగ్జామిన్ అని వ్రాయడం అనేది ఆనవాయితీ. ఆ ప్రకారంగా అప్పుడు వున్న మంత్రి గారు కూడా ప్లీజ్ ఎగ్జామిన్ అండ్ కన్సిడర్ అని వ్రాయడం జరిగింది. తరువాత ఆ అప్లికేషన్‌ను ఏపిఐయస్‌సి., వారు ఎగ్జామిన్ చేయడం జరిగింది. అధ్యక్షా, ఈ ఇస్యూలో ఎవరినీ కూడా రక్షించవలసిన అవసరం, వెనకేసుకొని రావలసిన అవసరం ఈ ప్రభుత్వానికి లేదని చెప్పి తమ ద్వారా తెలియజేస్తున్నాను. మీరు అడిగిన అన్ని విషయాలకు సమాధానం చెబుతాను. దయచేసి గౌరవ సభ్యులను రెండు నిమిషాల పాటు ఓపికతో వుండమని కోరుతున్నాను. అంతేగాకుండా రెండవసారి ఆవిడ ఇచ్చిన అప్లికేషన్ కూడా మంత్రిగారు కన్సిడరేషన్‌లో రాసిన తరువాత, దానిని ఏపిఐయస్‌సి., వారు మరలా ఎగ్జామిన్ చేయడం, ఎగ్జామిన్ చేసిన తరువాత ఏదైతే వారు అడిగిన స్థలం వుందో, దానిని వారికి కేటాయించడానికి ఏపిఐయస్‌సి., వారికి అనుమతి ఇవ్వడం జరిగింది. ఏపిఐయస్‌సి., వారు అనుమతించిన పిదప అక్కడ లోకల్‌గా వున్న కొంతమంది వ్యక్తులు కోర్టుకు వెళ్లడం జరిగింది. కోర్టుకు వెళ్లినప్పుడు మొదట అక్కడ దానిని స్టే చేయమని చెప్పి ఇంటీరియమ్ ఆర్డర్ ఇచ్చారు. తదుపరి మరలా కోర్టే, కాదు, వారికి కేటాయించడం సబబని చెప్పడం జరిగింది. అయితే ఈ మధ్యలో కొంత వరకూ ఒక విషయం జరిగింది. అది పబ్లిక్ పర్పస్ కొరకు, పార్క్ స్థలం కొరకు దానిని కేటాయించారని గౌరవసభ్యులు అన్నారు. అది వాస్తవమే. పార్కు కొరకు కేటాయించడం అనేది వాస్తవము. అందులో పార్కు కూడా వుండేది. దాని తరువాత మరలా ఆ పార్కుగా వున్న దానిని ఏ కమిటీలో పెట్టి దానిని తొలగించారని వారు అడిగారు. యస్ఐపిసి.,లో పెట్టి అంటే స్టేట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కౌన్సిల్ అనేది వుంటుంది. ఆఫీసర్స్‌తో కమిటీ వుంటుంది. దీనికి చీఫ్ సెక్రటరీ గారు అధ్యక్షులుగా వుంటారు. వారి అధ్యక్షతన దీనిని ప్లేస్ చేసి, దానిలో రికమెండ్ చేసి అక్కడ వున్న పబ్లిక్ పర్పస్ కొరకు వున్న స్థలాన్ని తొలగించి, వారికి కేటాయించాలని చెప్పి వారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయం మేరకు మరలా ఏపిఐయస్‌సి., వారు ఆ స్థలాన్ని రేణుక గారికి కేటాయించడం జరిగిందని చెప్పి ఈ సందర్భముగా వారికి మనవి చేస్తున్నాను. ఈసందర్భములో ఇందులో నిబంధనలకు విరుద్ధముగా చేశారా? నిబంధనల పరంగా చేశారా అంటే ఇక్కడ ఒక చిన్న తప్పు కూడా దొర్లిన వాస్తవాన్ని అంగీకరించాలి. నిబంధనల ప్రకారమే చేసినప్పటికీ కూడా ఏదైనా కేటాయింపులు జరుపుతున్నప్పుడు, ఏపిఐయస్‌సి., వారు ఏదైనా స్థలాన్ని ఇచ్చినప్పుడు ఆ స్థలాన్ని వారికి కేటాయించడం అనేది నిబంధనల ప్రకారం ఏపిఐయస్‌సి., వారు అన్నిటికీ ఆక్షన్ ప్రకారమే చేసినప్పటికీ కూడా ప్రత్యేకంగా ఎవరైనా కోరుకుంటే దాని తాలూకా పర్పస్‌ని, దాని తాలూకా పరిస్థితులను చూసుకొని కేటాయించే అవకాశం ఏపిఐయస్‌సి., వారికి వున్నది. అయితే వారు ఒక విషయం అడిగారు. ఎన్ని స్థలాలను మీరు ఇచ్చారు, ఎన్ని స్థలాలను బహిరంగముగా ఆక్షన్ వేశారు అనే విషయాన్ని వారు అడగడం జరిగింది. అక్కడ వున్న స్థలంలో సుమారు ఈ ఒక్క స్థలం సుమారు రెండు వందల ఎకరాల పైచిలుకులో ప్లాట్లు వున్నాయి. అక్కడ వున్న ప్లాట్లు అన్నీ కూడా పబ్లిక్ ఆక్షన్ వేయడం

జరిగింది. ఈ స్థలాన్ని ఇచ్చే ముందు 30.9.01వ తారీఖు నాడు కూడా ఒక స్థలాన్ని 2500 రూపాయలకు పబ్లిక్ ఆక్షన్ వేయడం జరిగింది. వచ్చిన ధరకు ఈ స్థలాన్ని కేటాయించడం జరిగింది. దాని తరువాత 1.10.01న, మరలా పది రోజుల తరువాత మరలా ఎవరో దరఖాస్తు చేసుకుంటే అందరికీ ఆక్షన్ వేయడం జరిగింది. ఈ ఒక్క స్థలాన్ని మాత్రమే ఈ రెండు వందల ఎకరాలలో ఆవిడకు కేటాయించడం జరిగిందని చెప్పి మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు ఏమి చెబుతున్నారంటే ఏదో ప్రభుత్వం ఇచ్చింది. అది నిబంధనలో, కాదో? ఈ ఇస్యూలో ఆనాడు మ్యాచ్ ఫిక్సింగ్ అయిందో,లేదో నాకు అయితే తెలియదు కాని, ఆ మ్యాచ్ ఫిక్సింగ్‌లో ఎవరెవరు వున్నారో కూడా నేను చెప్పాను. చెప్పిన తరువాత కూడా అందులో చాలా క్లియర్‌గా 1939 నుండి 2001 నాటి వరకు కూడా ఆక్షన్ చేశారు. ఆక్షన్ చేసిన తరువాత కేవలం ఇంద్రసేనా రెడ్డి భార్య రేణుక పేరుతో మాత్రమే దీనిని అలాట్ చేశారు. మరలా పది రోజులకు మరలా ఆక్షన్ చేశారు. ఈయన ఒక్కరికే ఆక్షన్ చేయకుండా వుండడానికి మీరు ప్రభుత్వ పరంగా ఏమైనా నిబంధనలను సడలించి, ఏమైనా జీవో ఇచ్చారా? ఆ విషయం గురించి మీరు క్లియర్‌గా చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ : రంగారెడ్డి గారూ, మీరు ఆవేశం తగ్గించి, ప్రశ్నలు వేయండి.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, ఈ విషయంలో మాకు చాలా బాధగా వుంది. 2001లో మీరు ఇచ్చిన స్థలం జీవో ప్రకారం ఇచ్చారా? జీవో లేకుంటే మీరు ఏ నిబంధనల ప్రకారం ఇచ్చారు? అందరికేమో 200 ఎకరాల పైచిలుకు స్థలాన్ని వేలం వేసి, వాళ్లకి ఆక్షన్‌లో ఇచ్చి, మరలా వీరికి ఒక్కరికీ ఇవ్వడానికి కారణం ఏమిటి? అలాంటి మోసం చేసినటువంటి భార్య పేరు పక్కన భర్త పేరు లేకుండా మోసం చేసి, దగా చేసి ఇలా అప్లికేషన్ పెట్టుకున్నప్పుడు ప్రభుత్వమును మోసం చేసిన ప్రజాప్రతినిధి, ఆనాడు మలక్‌పేట నియోజక వర్గమునకు శాసన సభ్యుడు. భారతీయ జనతా పార్టీకి అధ్యక్షుడు. ఈ విధంగా ప్రజా ప్రతినిధి మోసం చేసినప్పుడు ప్రభుత్వం కనీసం నీ భార్య పేరు పక్కన నీ పేరు ఎందుకు లేదని అడగవచ్చు కదా? ఎందుకు అడగలేదు? వీళ్లు, వాళ్లు అనగా చంద్రబాబు నాయుడు, ఇంద్రసేనా రెడ్డి ఏమైనా మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకొని ఇది తీసుకున్నారా? చెప్పమనండి సార్?

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా,

( అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : He is entitled.

శ్రీ జి. కిషన్ రెడ్డి : మీరు మాట్లాడేటప్పుడు నేను లేవలేదు. కాబట్టి నన్ను కూడా కొంచెం మాట్లాడేదానికి అవకాశం ఇవ్వండి. నేను ఎవరి మీదా ఆరోపణలు చేయలేదు. ఈ ల్యాండ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వారిది. ఈ ల్యాండ్‌లో అలాట్‌మెంట్ చేయాలంటే వారే చేస్తారు. ఇది కామన్ ఫెసిలిటీ ఏరియాగా గుర్తించి, డీమార్క్ చేస్తూ ఈ ల్యాండ్ ఇచ్చారు. అదే విధంగా ఈ ల్యాండ్ ను ప్రభుత్వం ఫ్రీగా ఇవ్వలేదు. గజం 2,500 రూపాయల చొప్పున ఒక కోటీ ఏడు లక్షల రూపాయలకు ప్రభుత్వం దగ్గర కొన్నారు. అదే విధంగా ఇంకొక విషయం ఏమిటంటే ఆ ఏరియాలో ఏదైతే ఓపెన్ ఆక్షన్ అయిందో, అందులో ఇది హైయస్ట్. ఆ తరువాత కూడా మరలా ఒక ల్యాండ్ ఓపెన్ ఆక్షన్‌కు ఇచ్చారు. అదే ఏరియాలో గజం 2,100 రూపాయల చొప్పున అమ్ముడుపోయింది. కాబట్టి దీనికి సంబంధించి ప్రభుత్వానికి అన్యాయం జరిగింది 25 లక్షల్లో, 25 కోట్ల రూపాయలో కాదు. ఇది హైయస్ట్‌గా 2,500 రూపాయల చొప్పున ఒక కోటీ ఏడు లక్షల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించారు. మరలా పది రోజుల తరువాత ఇదే ఏపిఐయస్‌సి., వారు ఈ ల్యాండ్‌ను వారు మరలా వేలం వేస్తే చాలా తక్కువ రేటు వచ్చింది. ఈ రోజుల్లో పెట్రోల్ పంపులకు మిలటరీ డిపార్టుమెంట్ వారి భూములను ఇస్తారు, టిటిడి., వారి భూములను ఇస్తారు. ఇది భారత ప్రభుత్వానికి

సంబంధించినటువంటి పెట్రోలియం డిపార్టుమెంట్ భూములను ఇవ్వవచ్చు అనేటటువంటి గైడ్‌లైన్స్‌కు అనుకూలంగా ఇచ్చారు తప్ప ఇది వేరే కాదు. అన్ని ఇండస్ట్రియల్ ఏరియాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ వారు పెట్రోలియం పంపులకు ల్యాండ్‌ను డీమార్క్ చేసి ఇచ్చినటువంటిది. ఇందులో ఏమీ జరగలేదు. అందులో రెండు కేసులు హైకోర్టులో వేశారు. ఒకటి సింగిల్ బెంచ్, రెండవది డబుల్ బెంచ్. ఈ రెండు బెంచ్‌లలో కూడా కేసులు కొట్టివేశారు. ఇంకొక విషయం ఏమిటంటే ఈ ల్యాండ్‌ను ఆక్షన్ వేసేటప్పుడు మల్‌రెడ్డి రంగారెడ్డి గారు తెలుగుదేశం పార్టీలోనే వున్నారు.

శ్రీ బొత్సా సత్యనారాయణ ః అధ్యక్షా, గౌరవ సభ్యులకు ఇంతకు ముందే చెప్పాను, మరలా అడిగారు. ఈ ఇష్యూలో 30.9.2000 వరకు కూడా ఓపెన్ ఆక్షన్ వేసిన తరువాత మరలా దీనిని ఓపెన్ ఆక్షన్‌లో కాకుండా, కేటాయింపు ఎందుకు జరిగింది అనే విషయాన్ని అడిగారు. ఈ ల్యాండ్‌ను వారికి ఆక్షన్‌లో కాకుండా ప్రత్యేకంగా దీనిని కేటాయించడం జరిగింది అనే విషయాన్ని కూడా మరలా నేను ధృవీకరిస్తున్నాను.

ఉ. 11.20

అధ్యక్షా, దాని తరువాత మళ్లీ జరిగిన ప్లాట్స్ అన్నింటికీ అక్షన్ వెయ్యడం జరిగింది. ఇది ఒక్కటి మాత్రమే ఆయనకు ప్రత్యేకంగా ఇవ్వడం జరిగింది. దీనికి ప్రభుత్వం ఏమైనా జి.ఓ ఇచ్చిందా అని అడిగారు. ఏదైనా సరే ప్రత్యేకంగా ఇవ్వాలనుకున్నప్పుడు, ప్రత్యేక పరిస్థితులలో కేటాయింపులు చెయ్యాలనుకున్నప్పుడు, దానిని ప్రభుత్వానికి పంపించడం, ప్రభుత్వం నుండి ప్రత్యేకమైన ఒక ఆర్డర్‌ను తీసుకొని వారికి ఇవ్వడం అనేది జరుగుతుంది. అది జరగవలసిన విషయం. ఈ విషయానికి వచ్చే సరికి ఎందుకు జరగలేదన్న విషయాన్ని .. ఆ రోజు ప్రభుత్వానికి ఏ విధమైన సంబంధం లేకుండా, ప్రభుత్వ దృష్టికి రాకుండా , జి.ఓలు ఇష్యూ చెయ్యకుండా ఏపిఐబి లెవల్‌లో నిర్ణయాలు తీసుకొని దానిని కేటాయించడం జరిగిందనే విషయాన్ని తమ ద్వారా సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

MR. SPEAKER: Ranga Reddy garu, it has been answered adequately. You spoke twice. What is your demand now? మళ్లీ రిపిటీషన్ కాకుండా ఫర్దర్ డిమాండ్స్ అడగండి.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, ఒక్కటే ! వాళ్లు వెనుకాల ఉన్నటువంటి ప్లాట్స్ గురించి చెప్పారు. ఈరోజు అక్కడ పాతిక వేల పైచిలుకు గజం ఉంది. పాతిక వేల పైచిలుకు ఉన్నదానికి రెండు వేల అయిదు వందల రూపాయలకు గజం అమ్మి మార్కెట్ వాల్యూ అంటున్నారు. అలాంటి మార్కెట్ వాల్యూ ఉందని మీరు అనుకుంటే, ఓపెన్ అక్షన్ ఎందుకు చెయ్యలేదు? కేవలం అలాట్‌మెంటే ఎందుకు చేశారు? దొంగదారిన, దొడ్డిదారిన అలాట్‌మెంట్ ఎందుకు చేశారు?

MR. SPEAKER: What is your demand?

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : పద్ధతి ప్రకారం అందరికీ చేసినట్లు ఆక్షన్ వేసివుంటే ఇరవై అయిదు వేలు కాదు, ముప్పై వేలు వచ్చేది. నిబంధనలకు విరుద్ధంగా, జి.ఓ ఇవ్వకుండా అడ్డదారిన, దొడ్డిదారిన ఒక పార్టీ అధ్యక్షునికి మీరు కట్టబెట్టారు కాబట్టి

వెంటనే అది క్యాన్సిల్ చెయ్యండి, దాని మీద దర్యాప్తు జరిపించండి, నిజానిజాలు అక్కడ 2500 రూపాయలుంటే 25 వేలుందో, ముప్పై వేలుందో తెలుస్తుంది. దీని మీద హౌస్ కమిటీ వేసి దర్యాప్తు జరిపించి .....

(మైక్ కట్ చేసారు)

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, వారికి కావలసిన పూర్తి ఇన్ఫర్మేషన్‌ను ఇవ్వడం జరిగింది. ఒక వేళ నిబంధనలకు అనుగుణంగా లేకుండా ఏదైనా తప్పు జరిగినట్లయితే ప్రభుత్వంలో ....

(ఈ సంధర్బంగా హౌస్ కమిటీ వెయ్యాలని కాంగ్రెస్ సభ్యులు డిమాండ్ చేశారు)

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారిని చెప్పనివ్వండి. It is not proper. The Government said that they would examine it. Let him complete.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, నిబంధనలకు వ్యతిరేకంగా, నిబంధనలకు లోబడి లేకపోతే దాని మీద తగు చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాము, పరిశీలిస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం. 2735 ....

(హౌస్ కమిటీ వెయ్యాలని కాంగ్రెస్ సభ్యులు డిమాండ్ చేస్తూనే ఉన్నారు )

మిస్టర్ స్పీకర్ : ప్రభుత్వం మళ్లీ రీ ఎగ్జామిన్ చేస్తామన్నారు కదా ! Take your seats now. This is not proper. The Government will re-examine the issue అని చెప్పారు.

(ఇంటరప్షన్స్ )

ఒప్పుకోలేదండి ! Please take your seats. This is not proper.

(ఇంటరప్షన్స్ )

Minister garu, anything more on this?

శ్రీ బొత్సా సత్యనారాయణ: సార్ నేను ఇందాక చెప్పాను. మళ్లీ ఇంకొక సారి తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఏదైనా సరే, నిబంధనలకు లోబడి, ప్రభుత్వ ఇచ్చిన ఉత్తర్వులకు, ఆదేశాలకు అనుగుణంగా లేకపోతే దాని మీద తగు చర్యలు తీసుకుంటామని వారికి తెలియజేస్తున్నాను.

( ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్: మీరు ప్రభుత్వానికి అవకాశం ఇవ్వండి. Give an opportunity to the Government. వాళ్లు ఎగ్జామిన్ చేస్తామని చెప్పారు కదా! మీరు కూర్చోండి.

( ఇంటరప్షన్స్)

Take your seats. This is not proper.

( ఇంటరప్షన్స్)

Minister garu, do you to want to add anything more?

శ్రీ బొత్సా సత్యనారాయణ: అధ్యక్షా, సమస్య తాలుకు తీవ్రతను, సభ్యుల ఆందోళనను ప్రభుత్వం అర్థం చేసుకుంటుంది. అందుకే, ఇంకొక్క సారి ....

(ఇంటరప్షన్స్)

MR. SPEAKER: The Government wants to re-examine the whole issue again.

శ్రీ బొత్సా సత్యనారాయణ: అధ్యక్షా, వాళ్లు హౌస్ కమిటీ అడుగుతున్నారు. ప్రత్యేకంగా హౌస్ కమిటీ దీనికి అక్కరలేదని అనుకుంటున్నాను. ఇంతకు ముందు సభలో కూడా ..

(ఇంటరప్షన్స్)

MR. SPEAKER: Let him explain.

శ్రీ బొత్సా సత్యనారాయణ: ఇంతకు ముందు గత ప్రభుత్వంలో జరిగిన చాలా అవకతవకల మీద అదే విధంగా హైదరాబాద్ సిటీకి సంబంధించి ఇంతకు ముందు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చాలా కార్యక్రమాలు చేసిన వాటి మీద ముఖ్యంగా ఐ-మ్యాక్స్ థియేటర్ మీద ఒక హౌస్ కమిటీ వెయ్యడం జరిగింది. దాంట్లో రెండు విషయాలను రెఫరెన్స్‌లో పెట్టడం జరిగింది. హౌస్ కమిటీ కావాలనుకున్నప్పుడు ప్రత్యేకంగా కాకుండా ఆ హౌస్ కమిటీకే ఈ విషయాన్ని రిఫర్ చేస్తామని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

MR. SPEAKER: You have to understand. The House is supreme. This matter will be referred to the House Committee, which is looking after the subject relating to Hyderabad City

## ఏజన్సీ ప్రాంతాలలో రోడ్లను వెడల్పు చేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. II (2735-డి)

సర్వశ్రీ జి. దేముడు, చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి), ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ), షేక్ నాజర్ వలీ(విజయవాడ పశ్చిమ) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. ఏజెన్సీ ప్రాంతాలలో ఘాట్‌రోడ్లు చాలా ఇరుకుగా ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఈ రోడ్లను ఎప్పటిలోగా వెడల్పు చేయడమవుతుంది?

ఇ. ఈ రోడ్లపై మినీ ఆర్.టి.సి బస్సులను నడపడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉందా?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు)ః**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. లేదండీ.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, ఏజెన్సీ ప్రాంతాలలో ఘాట్‌రోడ్లు చాలా ఇరుకుగా ఉన్న విషయం వాస్తవమేనా అని అన్నప్పుడు మంత్రి గారు ఈ విధంగా సమాధానం చెబుతారని అనుకోలేదు. మంత్రి గారు ఎప్పుడూ ఘాట్ రోడ్‌లో

ప్రయాణించారో లేదో నాకు తెలియదు. అధికారులు ఎవరైతే దీనికి సమాధానమిచ్చారో వాళ్లు కూడా ఘాట్ రోడ్‌లలో తిరిగారో, లేదో కూడా నాకు తెలియదు. నా నియోజక వర్గానికి సంబంధించి నర్సీపట్నం నుండి సీలేరు వెళ్లే రూటు ఉంది. ఇది నూట పది కి.మి దూరం ఉంటుంది. ఈ రూటు గుండా విశాఖపట్నం జిల్లా హెడ్‌క్వార్టర్స్ నుండి భద్రాచలం , హైదరాబాదు అలాగే మోతుగూడెం, కొత్తగూడెం, అప్పర్ సీలేరు, ఒరిస్సాలకు కూడా బస్సులు వెళ్తున్నాయి. ఇది బ్రిటీష్ కాలంలో వేసిన రోడ్డు. అప్పుడు అల్లూరి సీతారామ రాజు గారు నడవడానికి ఈ రోడ్డును వేసారు. ఇక్కడ చాలా నేరాలు జరుగుతాయి. బస్సులు యాక్సిడెంట్స్ జరుగుతాయి. విశాఖపట్నం నుండి హైదరాబాదు రావాలంటే ఎంత దూరం ఉంటుందో తమకు తెలుసు. ఆర్ అండ్ బి మినిస్టర్ గారికి కూడా తెలుసు. వారు మా జిల్లా ఇంఛార్జ్ మంత్రి గారు. ఈ రూటు చాలా ప్రమాదమైన రూటు. ఇది వాస్తవమా, కాదా? నర్సీపట్నం టు సీలేరు రూటు. ఇక్కడ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయా లేదా? అని మంత్రి గారిని అడుగుతున్నాను. రెండవది, ఈ ఘాట్‌లో పెద్ద బస్సులు వెళ్లినప్పుడు టర్న్ తీసుకునేటప్పుడు ఇబ్బంది అవుతుంది. అందువల్ల మినీ బస్సులు వేసే ప్రతిపాదన ఏదైనా ఉందా అని అడుగుతున్నాను.

ఉ 11.30

ఈ మారు మూల ప్రాంతాలకు వెళ్లే బస్సులలో రెండవ ఇబ్బంది ఉంది. కొన్ని చోట్ల లోపల తక్కువ గ్రామాలు ఉంటాయి. 10 మంది 20 మంది జనం ఉన్న చోట పెద్ద బస్‌లు నిండకపోతే జనం ఎక్కువగా ఎక్కక పోతే రద్దు చేస్తున్నారు. మారు మూల ఉన్న గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించవలసిన అవసరం ప్రభుత్వ బాధ్యత కాదా? కనీసం మారు మూల గ్రామాలకు మినీ బస్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్:- ఇది గిరిజన ప్రాంతాలకు సంబంధించిన ప్రశ్న. దేవరకొండ నియోజక వర్గంలో మారుమూల ప్రాంతాలకు సాగర్ కట్టినప్పుడు కొన్ని గ్రామాలు ముంపుకు గురయ్యాయి. వాటిని నల్లమల అడవుల గుట్టల మీద చెన్నపేట, బియ్యంపేట అని రెండు మండలాలు ఉన్నాయి. అవి పూర్తిగా బ్యాక్‌వర్డ్‌గా ఉన్న గుట్టల మీద ఆవాసం ఏర్పాటు చేశారు. ఆర్ అండ్ బి కి సంబంధించిన రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. వర్షాలు పడితే రోడ్లు గుంతలు పడి తిరగడానికి వీలు లేని పరిస్థితులు ఉన్నాయి. వాటిని బిటి రోడ్లుగా మార్చే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా? అన్ని నియోజక వర్గాలకు సమానంగా పంచే ఆర్ అండ్ బి నిధులు కాకుండా ఈ గిరిజన ప్రాంతాలలో ఘాట్ రోడ్లు బాగు చేయడానికి ప్రత్యేకమైన నిధులు గిరిజన ప్రాంతాలకు ఇస్తారా, లేదా?

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):- ఏజెన్సీ ప్రాంతంలో మారు మూల ప్రాంతాలలో రహదారులు, ఘాట్ రోడ్స్ విషయానికి వస్తే నా నియోజక వర్గం భద్రాచలంలో చింతూరు మీదుగా రాజమండ్రి పోవాలంటే 70, 80 కి. మీ ఘాడ్ రోడ్డు మీదుగా ప్రయాణించవలసి ఉంటుంది. 2002 లో తులసిపాక, చింతూరు మండలంలో రోడ్డు ఇరుకుగా ఉండడం వల్ల ముగ్గురు కూలీలు చనిపోయారు. ఆ రోడ్డును వెడల్పు చేస్తారా, లేదా? ఇరుకుగా ఉన్న రోడ్లు వెడల్పు చేస్తేనే రహదారికి సులువుగా ఉంటుంది. వాటికి నిధులు ఇస్తున్నారా, లేదా? నా నియోజక వర్గంలో భద్రాచలంలో సింగిల్ రోడ్ 150 కి. మీ ఉంది. భద్రాచలం నుంచి చింతూరు మీదుగా మధ్యప్రదేశ్ ఛత్తీస్‌ఘడ్ పోవాలంటే ఆ సింగిల్ రోడ్డు మీదుగా పోవాలి. దీనికి ఏమైనా నిధులు ఇస్తున్నారా లేదా? ఇంతకు ముందు నిధులు శాంక్షన్ అయిన రు.5.00 కోట్లు నిలిపివేసినట్లుగా చెబుతున్నారు. అది వాస్తవం ఔనో, కాదో మంత్రి గారు చెప్పాలి.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు:- సింగిల్ రోడ్స్‌ను ఘాట్ రోడ్స్‌గా వెడల్పు చేయడానికి టెక్నికల్‌గా కష్టమైన కార్యక్రమం. అయినప్పటికీ కూడా ఆర్.టి.సి వారు మినీ బస్‌ల నిర్వహణ కోసం కిందటి సారి కొంతవరకు కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. నిర్వహణకు అనువుగా లేని చోట్ల మినీ బస్‌లలో 38 ప్లస్ 2 సీటింగ్ కెపాసిటీతో నిర్వహించాలని 2004 లో కొన్ని

బస్‌లు తీసుకున్నారు. తదనుసారంగా 8 జిల్లాల్లో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, అనంతపురం, కర్నూలు, చిత్తూరు, హైదరాబాదు నగరంలో, కరీంనగర్‌లో వివిధ రోడ్లలో 68 బస్‌లు నిర్వహించారు. 2005–2006 రాబోయే ఆర్థిక సంవత్సరంలో వివిధ రోడ్లలో 50 మినీ బస్‌లు నడపాలని ఉద్దేశించారు. రాజయ్య గారు తదితర సభ్యులు కోరిన విధంగా ఎన్నడూ లేని విధంగా ఏజెన్సీ ఏరియాలో ప్రత్యేకంగా ఇప్పుడు రు. 50 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు ఆర్ అండ్ బి టేకప్ చేస్తున్నది. ఆ వివరాలు కూడా చెబుతాను. అసీఫాబాద్, ఖానాపూర్, ములుగు, బూర్గంపాడు, ఎల్లవరం, ఇల్లెందు, భద్రాచలం, మాడ్గుల, సాలూరు, చింతపల్లి, పాడేరు, పార్వతీపురం తదితర ప్రాంతాలలో ఖర్చుపెట్టబోతున్నాము. ఇప్పుడు భద్రాచలం నియోజక వర్గం తీసుకుంటే రు.3.72 కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఈ సంవత్సరం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాము. ఎల్లవరం నియోజక వర్గానికి రు.11 కోట్లు ఖర్చు పెడుతున్నాము. పార్వతీ పురంలో రు.3.82 కోట్లు ఖర్చు పెడుతున్నాము. సాలూరులో రు.3.34 కోట్లు ఖర్చు పెడుతున్నాము. గతంలో 5 సంవత్సరాలలో నాబార్డ్ నుంచి కానీ అటు ప్రభుత్వం నిధుల నుంచీ కానీ ఖర్చుపెట్టిన ఖర్చు ఈ ఒక్క సంవత్సరంలో రు.625 కోట్లు నాబార్డ్ నిధులను హయ్యస్ట్ ఎమౌంట్ 5 సంవత్సరాలలో ఎంత ఖర్చు పెట్టబడిందో అంత రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత రు.625 కోట్లు నాబార్డ్‌తో పర్స్యూ చేస్తున్నాము. అందులో ఏజెన్సీ ఏరియాలో ప్రత్యేకమైన ఇంటరెస్టుతో రు.50 కోట్లతో పనులు చేపడుతున్నాము. ఇంకా చేయవలసి ఉంది. ఈ సంవత్సరం టేకప్ చేస్తాము.

మిస్టర్ స్పీకర్:– ఇంకా వివరాలు కావాలంటే ఈ రోజు డిమాండ్స్ ఉన్నాయి. అప్పుడు మాట్లాడుకోవచ్చు. ఇప్పుడు జీరో అవర్.

## జీరో అవర్

శ్రీ కె. హరీశ్వర రెడ్డి:– అధ్యక్షా, ఇది హోమ్ మినిస్టర్ గారికి సంబంధించిన విషయం. బాల కార్మికుల వ్యవస్థకు సంబంధించినది. శ్యామప్ప అనే బాల కార్మికుని మైలావరం గ్రామం, బషీరాబాద్ మండలం లో సికిందర్‌ఖాన్ అనే వ్యక్తి జీతానికి పెట్టుకున్నాడు. అతను దొంగతనం చేశాడని ఆరోపించి అతనిని కొట్టి చంపేశాడు. కొట్టి చంపాడని కంప్లయింట్ ఇస్తే కలక్టర్ గారు, సెక్రటరీ గారు చూడడానికి వెళ్లే లోపు అతనిని పూడిపించేశాడు. అక్కడ సికిందర్‌ఖాన్ కాంగ్రెస్ నాయకుడు. రౌడీషటర్. గ్రామస్తులను బెదిరించి అధికారులు వస్తే నోరు విప్పి చెప్పకూడదని భయపెట్టాడు. అతనిని కొట్టి చంపాడని కేసు నమోదు అయింది. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. బాల కార్మికుని చంపిన విషయం రోజూ పేపర్లో సీరియల్‌గా వస్తున్నది. కానీ ప్రభుత్వం దీనిపైన ఏమీ చర్య తీసుకోలేదు. ఎస్. పి గారు వెళ్లారు. సెక్రటరీ గారు, కలక్టర్ గారు వెళ్లారు. సికిందర్‌ఖాన్ రాజకీయ నాయకుడు. రౌడీషీటర్. అతని మీద ఎన్నో మర్డర్ కేసులు ఉన్నాయి. శ్యామప్పను జీతానికి పెట్టుకుని దొంగతనం చేశాడని కొట్టి చంపి పాతి పెట్టించాడు. దీని పైన సమగ్రమైన విచారణ జరిపించాలి. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ప్రభుత్వం వారు చర్యలు తీసుకుంటున్నారు. కానీ ఈ కేసులో ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇతను నాయకులతో చెప్పించుకుని కేసు లేకుండా చేయాలని చేస్తున్నాడు. నీవు చెప్పావంటే నిన్ను కూడా చంపేస్తామని అతని తండ్రిని భయపెట్టి బెదిరిస్తున్నాడు. ప్రభుత్వం దీనికి సమగ్రమైన విచారణ జరిపించి దీని మీద కేసు బుక్ చేయాలని కోరుతున్నాను. ఇతను 10 సంవత్సరాల నుంచీ రౌడీగా ఉన్నాడు. బాల కార్మికుని చంపిన విషయం పై ప్రభుత్వం స్పందించి వెంటనే చర్య తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:– గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. దానిని హోమ్ మినిస్టర్ గారికి పంపుతాను.

శ్రీ ఎమ్. నర్సింహ (ఇబ్రహీంపట్నం):– అధ్యక్షా, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు నగరం చుట్టుపక్కల పది మునిసిపాలిటీలు ఉన్నాయి. ఈ మునిసిపాలిటీలలో జనాభా అధికంగా పెరుగుతోంది. ఇతర రాష్ట్రాల నుంచీ, ఇతర జిల్లాల నుంచీ

వేలకొద్దీ జనం వచ్చి ఈ మునిసిపాలిటీలలో గత 15, 20 సంవత్సరాల నుంచీ స్థిరపడిన పరిస్థితి ఉంది. ఈ మునిసిపాలిటీలలో రాజీవ్ గృహకల్ప కార్యక్రమం ఏ రకంగా ఉందీ అని మా పార్టీ ఆధ్వర్యంలో 15 రోజులనుంచీ పాదయాత్ర చేసి అన్ని బస్తీలలో పర్యటించి సమస్యలు వెలికితీయడం జరిగింది. రాజీవ్ గృహకల్ప పథకం పెట్టడం చాలా సంతోషకరమైన విషయం. గత కొన్ని సంవత్సరాల నుంచీ పేదలకు ఇళ్లు కావాలని బాగా పోరాటం చేస్తున్నాము. అందులో భాగంగా ప్రభుత్వం రాజీవ్ గృహపథకం పెట్టింది. మధ్యతరగతి ప్రజలకు మాత్రమే ఇది వర్తిస్తున్నది. పేద వారికి, నగరంలో ఉండే దళితులకు, బలహీన వర్గాలకు ఇది చాలా ఇబ్బందికరంగా ఉంది. రాజీవ్ గృహకల్ప పథకంలో రు.10 వేలు కడితే రు.60 వేలు బ్యాంక్ రుణం ద్వారా ఇప్పిస్తుంది అని ప్రభుత్వం చెబుతోంది. అదే రకంగా పేదలు 20 సంవత్సరాలు నెలకు రు.500 లు కడితే రు.1.20 లక్షలు వస్తుంది. ఇది మామూలుగా పేదలకు, దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న ఎన్నో కుటుంబాలకు చాలా ఇబ్బంది కరంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆవాస్ యోజన స్కీమ్ క్రింద ప్రస్తుతం రు.20 వేలు ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ గృహకల్పకు ఆ రకంగా ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము.
ఉ.11.40

అదే రకంగా మురుగు కాల్వల దగ్గర వుండే పేదలకు ఈ స్కీమ్ బాగా ఉపయోగపడుతుంది. వాంబే స్కీమ్‌ను , రాజీవ్ గృహకల్పకు అనుసంధానం చేస్తే బాగా ఉపయోగపడుతుందని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు కావాలని ఈనాడు 15 వేలమంది ఇందిరా పార్క్ దగ్గర సభ నిర్వహిస్తున్నారు. 1985 – 2000 మధ్య కాలంలో 79 వేల 418 ఇళ్లు కట్టించారు. రాజీవ్ గృహకల్ప క్రిందనే కాకుండా , ఈ ఇళ్లు దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారికి ఇవ్వాలని కోరుతున్నాను. విడిగా రాజీవ్ గృహకల్ప క్రింద యిస్తున్నవి కూడా యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలిస్తాను.

శ్రీ జి.దేముడు: అధ్యక్షా, నేను ప్రస్తావించదలచిన అంశం బ్యాంకులకు సంబంధించింది. నిన్న అవకాశం రాకపోవడం వల్ల ప్రస్తావించలేకపోయాను. బ్యాంకులను పరిరక్షించాలని కోరుతూ నిన్న దేశ వ్యాప్తంగా పది లక్షల మంది బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేశారు. రాష్ట్రంలోని లక్షలాది మంది మధ్యతరగతి ప్రజలు తమ కష్టార్జితాన్ని బ్యాంకులలో దాచుకుంటున్నారు. ఈ ధనం నుండి పెట్టుబడిదారులు, కోటీశ్వరులు, రాజకీయ నేతలు కోట్లాది రూపాయలు అప్పు తీసుకొని యిప్పటివరకు కట్టని కారణంగా బ్యాంకుల పరిస్థితి ఎలా వుందో తమకు తెలుసు. మన రాష్ట్రంలో చార్మినార్ బ్యాంక్, కృషి బ్యాంక్, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్ మొదలైనవి మూతపడ్డాయి. ఇంకా చాలా బ్యాంకులు మూతపడే ప్రమాదం వుంది.భారత దేశంలో బ్యాంకుల ద్వారా కోటి రూపాయల పైన అప్పు తీసుకున్న వారి సంఖ్య 13,022 . ఇందులో యంపిలు వున్నారు. పెద్ద పెద్ద రాజకీయనేతలు వున్నారు. మాగంటి శ్రీనివాసులు రెడ్డి, రాయపాటి శ్రీనివాసరావు, అల్లాడి రాజకుమార్, మాగంటి సుబ్బిరామిరెడ్డి, ఇతరులు వున్నారు. కొంతమంది స్టాండింగ్ కమిటీలో మెంబర్స్‌గా కూడా ఒక దశలో వున్నారు. పెద్దవారు తీసుకున్న అప్పులు కట్టకపోతే ఏమీ అనరు. చిన్న ఉద్యోగస్థులు, రైతులు తమ పట్టాలను బ్యాంకులో పెట్టి అప్పు తీసుకుంటే , వారి ఆస్థులను జప్తు చేయడం , వస్తువులను పట్టుకువెళ్లడం మొదలైనవి చేస్తున్నారు. కానీ పెద్దవారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఎక్కువ మొత్తంలో అప్పులు తీసుకొని ఎగ్గొట్టిన వారి ఆస్థులను జప్తు చేసి,వారిపై క్రిమినల్ కేసులు పెట్టవలసి వుంటుంది. డబ్బు వసూలు చేసి బ్యాంకులను పరిరక్షించవలసిందిగా కోరుతున్నాను. పెద్దలకు ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయం వుండకూడదు.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. ఇది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశం.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సాధ్యమైనంతవరకు మేము యాక్షన్ యినిషియేట్ చేస్తాము.

جناب ممتاز احمد خان ۔ محترم اسپیکر صاحب میں آپ کے ذریعہ حکومت سے یہ مطالبہ کرتا ہوں کہ شہر حیدرآباد کو A-I Status City کا درجہ ملنا چاہیئے کیونکہ 2001ء کی مردوم شماری کے لحاظ سے شہر حیدرآباد کی آبادی 57 لاکھ ہوگئی ہے ۔ اس سے پہلے بھی جیسے چینائی اور کلکتہ شہروں کو سن 1998ء میں اے۔ون ۔ اسٹاٹس کا درجہ دیا گیا ۔ چینائی میں صرف پچاس ہزار کی آبادی تھی لیکن وہاں کی اسمبلی میں متفقہ طور پر ایک resoultion پاس کرکے سنٹرل گورنمنٹ کو بھیجا گیا تھا ۔ تب سنٹرل گورنمنٹ نے چینائی شہر کو اے ۔ون ۔ اسٹاٹس کا درجہ دیا گیا ۔ اسی طریقہ سے کلکتہ کے چیف منسٹر مسٹر جیوتی باسو کے زمانے میں ایوان اسمبلی میں متفقہ طور پر ایک resoultion پاس کرکے سنٹرل گورنمنٹ کو بھیجا گیا تھا ۔ سنٹرل گورنمنٹ کلکتہ شہر کو اے۔ون ۔ اسٹاٹس کا درجہ دے دی ۔ میں آپ کے ذریعہ چیف منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ اس ایوان میں بھی شہر حیدرآباد کو اے ۔ ون ۔ اسٹاٹس کا درجہ دینے کیلئے ایک قرارداد پاس کرکے سنٹرل گورنمنٹ کو دے دیں ۔ جس سے ہمارے شہر حیدرآباد کو اے ۔ ون ۔ سٹی کا درجہ مل سکے ۔ یہاں پر below poverty line' slums میں زندگی بسر کرنے والوں کو housing and aminities وغیرہ کیلئے سنٹرل گورنمنٹ سے اضافہ فنڈ مل سکتا ہے ۔ سنٹرل گورنمنٹ میں 1.25 ہزار ملازمین ہیں اُن کے ہاوزنگ الاؤنس میں اضافہ ہوسکتا ہے اور گرانٹ بھی مل سکتا ہے ۔ میں حکومت سے درخواست کرتا ہوں کہ شہر حیدرآباد کو اے۔ون ۔ اسٹاٹس کا موقف دلانے کیلئے اس ایوان میں ایک قرارداد پاس کرکے سنٹرل گورنمنٹ کو بھیجیں تو مناسب رہے گا ۔

---

శ్రీ కోనేరు రంగారావు: విషయం నోట్ చేసుకున్నాము. పరిశీలన చేస్తాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, గత ఎన్నికల సందర్భంగా యువకులకు అనేక ఆశలు కల్పించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత చదువుకున్న యువతీయువకులకు ఉపాధి కల్పన కోసం సియంఇన్ఫై ప్లేస్‌లో ఏర్పాటు చేసిన రాజీవ్ యువశక్తి పథకం ఈనాడు నిరుద్యోగ యువతీయువకులకు రుణాలు అందిస్తున్నదని ఎంతో ఆర్భాటంగా , అట్టహాసంగా ప్రచారం ప్రారంభించారు. దరఖాస్తులు యిచ్చినప్పటికీ గత ఆరు నెలల నుండి యిప్పటివరకు ఆయొక్క నిరుద్యోగ యువతకు ఉపాధికి సంబంధించి బ్యాంకుల నుండి రుణాలు అందడంలేదు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ప్రభుత్వ కార్యాలయాల చుట్టు, బ్యాంకుల చుట్టు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. హైదరాబాదులో దరఖాస్తులను స్వీకరించే రోజున పెద్ద ఎత్తున ట్రాఫిక్ జాం, పోలీసులు లాఠీ ఛార్జ్ చేయవలసిన పరిస్థితి వచ్చింది. అంత పెద్ద ఎత్తున పబ్లిసిటీ చేశారు. ఈనాడు ప్రభుత్వం శాంక్షన్స్ కూడా యిస్తున్నది. శాంక్షన్ లెటర్ తీసుకొని బ్యాంకులకు వెడితే ఏ బ్యాంకు కూడా లోన్ యివ్వడం లేదు. ఒక్కొక్క బ్యాంకుకు 20, 30 శాంక్షన్ లెటర్స్ పంపుతే యిద్దరు, ముగ్గురికి లోన్స్ యిస్తున్నారు. బ్యాంకులతో గతంలో లావాదేవీలు వున్నవారికి, బ్యాంకులో ఎకౌంట్ వున్నవారికి, ఎంఎల్ఏలకు సంబంధించిన వారికి , అదీ యిద్దరు, ముగ్గురికి మాత్రమే యిస్తున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచన చేయాలి. యువతకు ఎన్నో ఆశలు కల్పించారు. వారు మీకు వ్యతిరేకంగా ఆలోచన చేస్తున్నారు. రాజీవ్ యువశక్తి పథకం సక్రమంగా నడవాలని, బ్యాంకుల మెడలు వంచయినా సరే నిరుద్యోగయువతకు అప్పు యిచ్చే విధంగా

చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ మధ్య కలెక్టర్‌గారు మీటింగ్ పెట్టి 30 బ్యాంకులను పిలుస్తే కొంతమంది మాత్రమే అటెండ్ అయినట్లుగా చెప్పారు. కలెక్టర్ చెప్పిన మాటలు బ్యాంక్ ఆఫీసర్స్ వినడం లేదు.

శ్రీ టి.హరీష్‌రావు: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్): అధ్యక్షా, నేను ప్రస్థావించే అంశానికి సంబధించి ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకోవలసిన అవసరం వుంది. మనిషికి గాలి, నీరు ఎంత అవసరమో పవర్ (విద్యుచ్ఛక్తి) కూడా అంతే అవసరం . మెదక్, ఆందోల్ నియోజకవర్గాలలో సంధ్య కోఆపరేటివ్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ వుంది. అది తొమ్మిది మండలాలకు విస్తరించి వుంది. గత 15, 20 రోజులుగా నాలుగు గంటలు, మూడు గంటలు, రెండు గంటలు, ఒకే ఒక గంట ఈ విధంగా పవర్ యిస్తున్నారు. ఈ తొమ్మిది మండలాల్లో 50 వేల ఎకరాల విస్తీర్ణంలో వేసిన పంటలను కాపాడడం కోసం టు స్పెల్స్‌లో కరెంట్ యివ్వవలసి వున్నది. ఉదయం 11.30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఒక స్పెల్, తెల్లవారు జామున 4.00 గంటల నుండి 11 గంటల వరకు రెండవ స్పెల్ కరెంట్ యివ్వాలి. ఈ 'స్కోర్' ను ట్రాన్స్‌కోకు బదిలీ చేస్తామని అన్నారు. కానీ యిప్పటివరకు బదిలీ చేయలేదు. ఆరు నెలలు గడుస్తోంది. ఇందులో 78మంది ఉద్యోగస్థులు వున్నారు. వారిని ట్రాన్స్‌కోలో ఆబ్జార్బ్ చేసుకొని ' స్కోర్ ' క్రింద వున్న తొమ్మిది మండలాల రైతులను కాపాడవలసిందిగా కోరుతున్నాను. ఆరు నెలలుగా 'స్కోర్' ద్వారా ట్రాన్స్‌ఫార్మర్లు, బోల్ట్స్, నట్లు ఏవి కూడా లెక్క ప్రకారం రైతులకు అందడం లేదు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకోవాలి. గతంలో కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాము. ఈ స్కోర్‌ను తక్షణమే ట్రాన్స్‌కోలో విలీనం చేసి అందులో పనిచేసే 78 మంది ఉద్యోగులను ఆబ్జార్బ్ చేసి పని పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను.
ఉ.11.50

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. ప్రతాపరెడ్డి (చేర్యాల): అధ్యక్షా, ఈరోజున గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నా, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు జరగాలన్నా, గ్రామ కార్యదర్శుల పోస్టులు చాలా కీలకమైనవి. గ్రామ కార్యదర్శులు అటు రెవిన్యూ డిపార్టుమెంట్ మరియు ఇటు పంచాయితీరాజ్ డిపార్టుమెంట్ విధులను కూడా నిర్వహిస్తున్నారు. ఈ మధ్య కరవు జిల్లాల్లో నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ కూడా అమలు జరుపుతున్నారు. ఈ పనులను కూడా వారే చూస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో దాదాపు 60 నుండి 70 శాతం వరకు గ్రామ కార్యదర్శుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీని వల్ల గ్రామ సమస్యలు పరిష్కరించబడటం లేదు, అభివృద్ధి కుంటుపడుతున్నది. కాబట్టి, రెవిన్యూ శాఖ మంత్రిగారు వెంటనే గ్రామ కార్యదర్శుల పోస్టులను భర్తీ చేయించవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా కొన్ని గ్రామాల గ్రామ కార్యదర్శులు స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధులతో కలిసిపోయి పనిచేయక, ప్రజలకు ఇబ్బందులు పెడుతున్నారు. కాబట్టి గ్రామ కార్యదర్శులు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసిమెలసి పని చేసే విధంగా మంత్రిగారు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి (కందుకూరు): అధ్యక్షా, ఇది గనుల శాఖకు సంబంధించినది. ప్రకాశం జిల్లాలో అపారమైన నిక్షేపాలున్నాయి. వీటిని కొల్లగొట్టేందుకు ఎ.పి.ఎం.డి.సి. వారి యొక్క సహాయ సహకారాలతో ఒక రంగాన్ని సిద్ధం చేసి పెడుతున్నారు.

చీమకుర్తి గురించి మీ అందరికీ తెలుసు. గెలాక్సీ గ్రానైట్‌కు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ ఆర్.ఎల్.పురం గ్రామంలో సర్వే నంబరు 55/5 లో 86.6 ఎకరాల భూమి ఉంది. ఇంతవరకు ఈ భూమికి సంబంధించి surface rights ఎవరికి ఉన్నాయి అన్నది ఎవరికీ తెలియదు. కాని ప్రభుత్వం వారు ఈ మొత్తం భూమిని పి.ఓ.బి. కింద ఎంటర్ చేసి, విక్టోరియా గ్రానైట్ సంస్థకు 25 ఎకరాలను లీజుకు ఇవ్వడం జరిగింది. దీనికి జిల్లా కలెక్టరు కూడా ఎన్.ఓ.సి. ఇవ్వడం జరిగింది. అంటే ప్రభుత్వ అనుమతి లేకుండానే పి.ఓ.బి. కింద ఎంటర్ అయిన భూమిని లీజుకు ఇచ్చేందుకు వారికి ఎట్లా పర్మిషన్ ఇచ్చారో అర్థం కావడం లేదు.

అధ్యక్షా, గత 8 సంవత్సరాల నుండి దాదాపు 60 అడుగుల లోతు వరకు మైనింగ్ చేసి, కొన్ని వేల క్యూబిక్ మీటర్ల రాయిని బయటకు తీయడం జరిగింది. తద్వారా కొన్ని వేల కోట్ల రూ.ల వ్యాపారాన్ని ఈ గ్రానైట్ సంస్థ వారు చేయడం జరిగింది. కాని ఇప్పుడు కొత్తగా ఎపిఎండిసి వారు మిగిలిన భూమిని గనుల శాఖకు 45 ఎకరాల ప్రభుత్వ భూమిని లీజుకు ఇవ్వడం జరిగింది. ఈ లీజుకు ఇచ్చిన భూమిని విక్టోరియా సంస్థకు ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎందుకంటే వీరికి ఇచ్చిన రెండు బిట్లుగా ఉంది. దాంతో మిగతా భూములకు ఇబ్బందికరంగా ఉందనే సాకుతో, మైనింగ్ జరిగిపోయిన అంటే వట్టిపోయిన పాడెగేదెలాగా తయారయిన ఈ భూమిని తిరిగి ఎ.పి. ఎం.డి.సి. వారు ఎలాగైనా తీసుకుని, ప్రక్కనే ఇంకా ఒక్క క్యూబిక్ మీటర్ రాయి కూడా బయటకు తీయని భూమిని ప్రయివేట్ సంస్థ వారికి ధారాదత్తం చేసి, వేల కోట్ల రూపాయలను స్వాహా చేసే దానికి ఈ రోజు రంగం సిద్ధం చేసి, ఫైల్ మూవ్ చేసి, ప్రభుత్వ నేతలకు కూడా తెలియకుండా నిక్షేపాలతో కూడిన భూమిని ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. కాబట్టి ఈ దోపిడీని నిలువరించాలని సంబంధిత మంత్రిగారికి, అధికారులకు తెలియపరుస్తున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీమతి మాగుంట పార్వతమ్మ (కావలి) : గౌరవధ్యక్షా! నమస్కారము. ఇది కావలి పట్టణ అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యకు సంబంధించినది.

కావలి పట్టణం నెల్లూరు జిల్లా రెవిన్యూ డివిజన్‌లో ముఖ్య స్థానంగా ఉంది. ఇక్కడ ప్రతిష్ఠాత్మకమైన జవహర్ భారతి విద్యా సంస్థలు, వేంకటేశ్వర యూనివర్సిటీ పి.జి. సెంటర్, బి.ఇ డి కాలేజీ, ఇంకా ఇతర ప్రముఖమైన విద్యాసంస్థలు ఉంటూ, నెల్లూరు జిల్లాలో ప్రముఖ స్థానం ఆక్రమించుకుంది. ఈ పట్టణం విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో ఉంది. అంతేకాకుండా నేషనల్ హైవే మీద ముఖ్యమైన పట్టణం ఇది. ఈ పట్టణం నిత్యం వస్త్ర వ్యాపారులతోనూ, ఆయిల్ మిల్ వ్యాపారులతోను, ప్రయాణీకులతోనూ రద్దీగా ఉంటుంది. 1967లోనే ఈ పట్టణం మున్సిపాల్టీగా ఉన్నా కూడా ఇక్కడ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్య చాలా క్లిష్టంగా మారింది. వర్షపు నీరు, గృహాల నుండి వచ్చే వృధా నీరు, మురుగు నీరు చాలా చోట్ల నిలిచిపోవడం జరుగుతున్నది. దీనివల్ల పట్టణమంతా అపరిశుభ్రంగా ఉంటున్నది. దాని వల్ల పందులు, దోమల బెడద ఎక్కువై, అనారోగ్య వాతావరణంలో రకరకాల వ్యాధులు ప్రబలి, ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. స్కిన్ డిసీజ్, అతిసార, కండ్ల కలక మొదలైన అంటు వ్యాధులు ముఖ్యంగా హాస్టళ్లో ఉండే పిల్లలకు అంటుకుంటున్నాయి. కాబట్టి వర్షాకాలం ప్రారంభం కాక ముందే ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్య గురించి కావలి మున్సిపాల్టీ పబ్లిక్ హెల్త్ ఇంజనీరు ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించడం జరిగింది.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన విషయాన్ని తప్పకుండా పరిశీలన చేయిస్తాను.

## అర్జీల సమర్పణ

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, విశాఖపట్టణం జిల్లాలోని నర్సీపట్నం రెవిన్యూ డివిజన్‌లో ప్రభుత్వ ఆస్థులు అన్యాక్రాంతం అయిపోతున్నాయి. వాటిని రక్షించవలసిందిగా కోరుతూ ఈ పిటీషన్‌ను తగు చర్య నిమిత్తం తమరికి పంపుతున్నాను.

(పిటీషన్ అందచేయబడింది)

MR. SPEAKER: All the papers are deemed to have been laid on the Table.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

A copy of the Report and Accounts of the Andhra Pradesh State Minorities Finance Corporation Limited for the year 1999, in compliance with Section 619-A of the Companies Act, 1956, along with the reasons for delay.

## 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. **XII** | **(12)** | - | పాఠశాల విద్య |
| అభ్యర్థన నెం. **XIII** | **(13)** | - | ఉన్నత విద్య |
| అభ్యర్థన నెం. **XV** | **(15)** | - | క్రీడలు, యువజన సేవల |
| అభ్యర్థన నెం. **XIV** | **(14)** | - | సాంకేతిక విద్య |
| అభ్యర్థన నెం. **XVI** | **(16)** | - | వైద్య, ఆరోగ్యం (ప్రతిపాదించబడినవి) |

SMT. N. RAJYA LAKSHMI (MINISTER FOR SCHOOL EDUCATION): Sir, I beg to move:

"that the Government be granted a sum not exceeding Rs. 4504,60,59,000/- under Demand No. XII(12) - School Education."

SRI PINAMANENI VENKATESHWARA RAO (MINISTER FOR HIGHER EDUCATION0: Sir, I beg to move:

"that the Government be granted a sum not exceeding Rs.1006,81,16,000/- under Demand No. XIII (13) - Higher Education."

SRI T. HARISH RAO (MINISTER FOR YOUTH SERVICES, PRINTING AND STATIONERY): Sir, I beg to move:

"that the Government be granted a sum not exceeding Rs.192,20,67,000/- under Demand No. XV (15) - Sports and Youth Services."

SRI NAYINI NARASIMHA REDDY (MINISTER FOR TECHNICAL EDUCATION): Sir, I beg to move:

"that the Government be granted a sum not exceeding Rs.163,84,12,000/- under Demand No. XIV (14) - Technical Education"

SRI K. ROSHAIAH (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTISING THE CHIEF MINISTER): Sir, I beg to move:

"that the Governmentbe granted a sum not exceeding Rs.1824,47,54,000/- under Demand No. XVI (16) - Medical and Health".

MR. SPEAKER: Demands Moved. Cut Motions 1251 to 1452 are deemed to have been moved.

Now Tea Break for ten minutes.

(The House then adjourned at 10.48 AM for Tea)

( తేనీటి విరామం తర్వాత సభ తిరిగి మ.**12.10** గంటలకు ప్రారంభమైంది)

( శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

### **304**వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

### జి.వొ.సెం. **610** గురించి

(కొనసాగింపు)

•శ్రీ ఎం. సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ): అధ్యక్షా, ఇది నిన్న ప్రారంభించబడిన చర్చ. అయితే నేను ఒక్క వాక్యం కూడా మాట్లాడకుండానే చర్చ వాయిదా పడింది. అధ్యక్షా, నిన్న మాట్లాడిన తర్వాత, ఈ రోజు మిగిలింది మాట్లాడతానని అనుకోవద్దు. మళ్లీ అ, ఆ లతో మొదలు పెడతాను. ఎందుకంటే, ఇది చాలా విస్తృతమైన సమస్య . రాష్ట్ర ప్రజలందరూ సభలో ఏం

• An asterisk before the name indicates confirmation by the Member.

జరుగుతోంది, గిర్‌గ్లాని కమిషను రిపోర్టు గురించి గాని, 610 జీవో గురించి గాని ఆంధ్రప్రదేశ్ శాసన సభలో ఏం చేయబోతోంది అని ప్రతి వ్యక్తి వెయ్యి కళ్లతో చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అంతా, ముఖ్యంగా తెలంగాణా ప్రజలంతా చూస్తున్నారు. దయచేసి, ఈ చర్చకు ప్రతిపాదించడానికి నాకు కనీసం ఒక గంట టైము కావాలని ప్రారంభంలోనే నేను వేడుకుంటున్నాను.

ఛైర్మన్ : మీరే గంట అంటే ఇంకా ఎక్కువ టైము పడుతుంది. టైము చూసుకుని త్వరగా ముగించండి.

శ్రీ ఎం. సత్యనారాయణ రెడ్డి : సమస్య ప్రాధాన్యత అటువంటిది. ఆషామాషీ సమస్య కాదు. మొక్కుబడిగా జరిపే చర్చ కాదు. ఒక గంటలో ముగించే ప్రయత్నం చేస్తాను. మధ్యలో ఎవరైనా ఆపితే, ఎక్కువ టైము అవుతుంది.

ఈ సభలో 11 పార్టీలకు సంబంధించిన వాళ్లు 58 మంది గౌరవ సభ్యులు ఈ 304 చర్చ ప్రస్తావన పత్రం మీద సంతకాలు చేశారు. అన్ని పార్టీలు గుమ్మడి నరసయ్య గారి న్యూ డెమోక్రసీ పార్టీతో సహా, స్వతంత్ర పార్టీ సభ్యులతో సహా, ఆ చివరి నుంచి ఈ చివరి వరకూ గిర్‌గ్లానీ కమిషను రిపోర్టు అమలు చేయాలని, 610 జీవో అమలు కావాలని ముక్త కంఠంతో కోరుతూ ఇక్కడ పెట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ సభకు ఇచ్చిన వివరణ పత్రంలో వారు ఈ జీవోను సభ ముందు పెట్టిన పత్రంలో ప్రభుత్వం రాష్ట్రపతి ఉత్తర్వును 30 డిసెంబరు, 1985 ప్రధాన పరిపాలన శాఖ జీవో ఎంఎస్ నెం. 610 ను చిత్తశుద్ధితో అమలు చేయడానికి కట్టుబడి ఉంది, ఏదైనా అవకతవకలు, వ్యత్యాసాలు ఉంటే వాటిని సరిదిద్దుతుందని సభకు ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. అన్ని పార్టీల వారు కోరుకున్న తర్వాత, ఇన్ని పార్టీల వారు కోరుకున్న తర్వాత, ఇంతమంది సభలో పెట్టిన తర్వాత దీనిలో ఇక ఏముంది? ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానం చేయాలి. గిర్‌గ్లాని రిపోర్టును తు.చ. తప్పకుండా ఆసాంతం అమలు జరపడానికి 610 జీవో అంతర్గతంగా ఇంకా ఏ శాఖల నుంచి పూర్తి సమాచారం రాలేదో, వాటి నుంచి ఖచ్చితంగా 10, 15 రోజులలో గడువు పెట్టి, ఆయా శాఖల నుంచి పూర్తి వివరాలు తెప్పించుకుని ఏకగ్రీవంగా ఇది అమలు చేస్తామని ఆ అమలు రేపటి నుంచే శ్రీకారం చుట్టాలని, ప్రారంభించాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఇది ఒక విచిత్రమైన సమస్య. అన్ని పార్టీలూ కోరి, రాష్ట్ర ముఖ్యమంత్రి కూడాసంసిద్ధత వ్యక్తం చేశాక, ఇది అమలు కాక, మేధా సంపత్తిని అడ్డు పెట్టి, అడ్డతాకట్లతో, కుంటిసాకులతో, తమ భాషా పాండిత్యంతో, వక్ర భాష్యాలు చెప్పి, కాలం దాటవేసి, డిలేయింగ్ టాక్టిక్స్ చేస్తే చరిత్ర క్షమించదు. ఈ సభ మీద మాకు విశ్వాసం లేదు, ఈ వ్యవస్థ మీద మాకు విశ్వాసం లేదు అని తరిమెల నాగిరెడ్డిని అనుసరించి తుపాకులతో అడవులు పట్టిపోయారు కొందరు. 3 మాసాలలో అమలు కావలసిన ఈ జీవో 20 ఏళ్ల తర్వాత కూడా ఇంకా అమలుకు నోచుకోకపోతే ఈ వ్యవస్థ మీద ఎవరికి నమ్మకం ఉంటుంది? నమ్మకం లేదని, అడవులు పాలయిన వారికి ఏం విశ్వాసం కల్పిస్తాము? జనం ఏమనుకుంటారు? 3 మాసాలలో అమలు కావలసినది 20 ఏళ్ల తర్వాత కూడా కాలేదు. కేవలం డిబేట్ అవుతోంది. వేదిక మీద ఒక చర్చనీయాంశంగా ఉపయోగపడుతోంది. ఎవరు అన్యాయానికి గురయ్యారో, ఎవరు అవకాశాలు కోల్పోయారో వారికి సమాధానం ఏం చెబుతారు? ఎప్పుడు న్యాయం చేస్తారు? క్షమించరాని ఆలస్యం జరిగింది. నేను, ఈ పార్టీ ఆ పార్టీ అని చెప్పడం లేదు. 1985లో ఈ జీవో వచ్చింది. మనం ఇప్పుడు 2005లో ఉన్నాం.

అధ్యక్షా, ఇంత ముఖ్యమైన సమస్య మీద చర్చ జరుగుతున్న ఈ సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఉంటే చాలా గౌరవప్రదంగా ఉంటుంది, దయచేసి వారిని పిలిపిస్తే బాగుంటుంది. ఫ్లోర్ లీడర్సు ఎవరూ లేరు సభలో అధ్యక్షా. ఎంత ముఖ్యమైన సమస్య ఇది? మా టిఆర్ఎస్ ఫ్లోర్ లీడరు విజయ రామారావు గారు ఒక్కరే కనిపిస్తున్నారు. He is a Minister -At the same time he is our floor leader.

( టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ. సభ్యులందరూ లేచి ఫ్లోర్ లీడర్నును సభకు పిలిపించాలని ఒక్కుమ్మడిగా అభ్యర్థించారు. అంతరాయం)

ఛైర్మన్ : సత్యనారాయణ రెడ్డి గారూ మీరు మాట్లాడండి. శ్రీనివాసు గారూ, పద్మ గారూ మీరు కూర్చోండి.

శ్రీ ఎం. సత్యనారాయణ రెడ్డి : నేను విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి ఇంత ముఖ్యమైన సమస్య మీద చర్చ జరుగుతున్న క్రమంలో అన్ని పార్టీలకు చెందిన గౌరవ నాయకులు, గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ఉంటే బాగుంటుందని మీ ద్వారా వేడుకుంటున్నాను. దయచేసి, మీ పలుకుబడిని ఉపయోగించి, వాళ్లందరినీ సభకు రప్పించండి. 20 ఏళ్ల తర్వాత కూడా ఈ జీవో అమలు చేయాల్సిన సర్కారు, ప్రభుత్వాలకు ఈ జీవో అనేది ఒకటి ఉందని, ఇది అమలు కాకుండా చెత్త బుట్టలో పడిందనే స్పృహ కూడా లేని స్థితిలో 2001లో కెసిఆర్ రంగ ప్రవేశం చేసి, తెలంగాణా ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేవదీసి, ఆనాడు ప్రజలందరినీ కదిలించి, ఆనాటి ప్రభుత్వాన్ని నిలదీసి అడిగిన తర్వాత ఒక్కడే ఒక్కడు తెలంగాణా ప్రతినిధిగా ఆనాడు తెలంగాణా వాదిగా ఉంటే 180 TDP వారు మంది ఆయనను చుట్టుముట్టేరు. అభాసు పాలు చేశారు. ఇన్ని ఉద్యోగాలు లేవని, అంతా అబద్ధమని అన్నారు. కాని తర్వాత గిర్‌గ్లాని కమిషను ఏం చెప్పింది? ఆయనకు ఇచ్చిన కొద్దిపాటి సమాచారం మేరకు దీనిలో వేల మంది దొంగలు దొరికేరు. నాన్‌లోకల్సు దొరికారు. అక్రమంగా ఉద్యోగాలలో నియామకం కాబడిన వాళ్లు దొరికేరు. కొద్దిపాటి సమాచారం ఉన్నదానికే ఇంతమంది దొరికితే, ఆనాడు ఏమన్నారు? కెసిఆర్‌ది అబద్ధమని, ఇంతమంది లేరని అన్నారు. అక్రమంగా చొరబడలేదన్నారు. కాకమ్మ కథలు చెబుతున్నా డన్నారు. ఉత్తదే అని ఆయనను ఈ సభలో కౌరవుల మధ్య చిక్కిన పాండవులు, అభిమన్యున్ని చుట్టుముట్టినట్లు KCR ను తిట్టిపోశారు మాదిరి తిట్టినట్టు తిట్టేరు. ఆనాడు అభిమన్యుడు కౌరవుల ముట్టడికి బలైపోయాడు. ఇక్కడ కెసిఆర్ అభిమన్యుడిలా చిక్కినప్పటికి చివరకు వ్యవహరించి, కౌరవులను చిత్తుచేసి, విజయం సాధించాడు. దాని వల్లనే ప్రభుత్వం గిర్‌గ్లాని కమిషనును ఏర్పాటు చేయవలసి వచ్చింది.

మ . 12 . 20

దాని తరువాత సభా సంఘం వచ్చింది . ఆ సభా సంఘం ఇచ్చిన నివేదిక ఏమిటి ? మొదటి నివేదిక లో ఈ సమాచారం ఉన్న శాఖల వరకే ఇంతమందికి అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణాలో ఉద్యోగాలు ఇప్పించారు . వారందరినీ బయటకు పంపాలని సభా సంఘం మొదటి నివేదిక ఇస్తే రెండవ నివేదిక సభా సంఘం అధ్యక్షులు ఇచ్చారు, సభాసంఘంలో సభ్యులుగా ఎవరయితే ఉన్నారో వారు వ్యతిరేకించారు . కాని ఆయన ఏకపక్షంగా ఇచ్చారు . ఏమని ఇచ్చారు . రాసింది రద్దు, దస్తూరి ఖుద్దు, అయిందేదో అయింది ఇకనుండి ప్రారంభం చేద్దాము అన్నారు . ఇక జరిగిందేదో జరిగింది, తరువాత జొరబడ్డారు, రాసింది రద్దయింది, ఇకనుండి మొదలు పెడదాము అన్నాడు . రెడ్డొచ్చె, మొదలాయె నన్నట్లుగా . తెలంగాణా కన్నును తెలంగాణా వ్రేలుతోనే పొడిపించే కుట్రలో ఇది భాగం కాదా ? మా కండ్లు పొడిచింది రేపూరే . కానీ మా కన్నుల్లో రేపూరితో పొడిపించినాయనది ఏ వూరు మీకు తెలుసు! ఎవరిని పొడిపించారు ? ఈ జివో కు గండి కొట్టించారు . మిత్రులారా , సార్, ఈ గిర్ గ్లానీ కమీషన్ రిపోర్టు అమలుమీద చర్చ చేయవలసి వస్తే దీనికి నేపథ్యం అయిన 610 జివోకు నేపథ్యం ఏమిటి ? రాష్ట్రపతి ఆదేశాలు దాని తరువాత జోనల్ వర్గీకరణ చేశారు . దాని ప్రాతిపదిక ఏమిటి ?

(ఇంటరప్షన్)

సిక్స్ పాయింట్స్ ఫార్ములా . ..... నరేంద్రగారూ దయచేసి రన్నింగ్ కామెంటరీ చేయకండి . మేము కడుపు మంటతో ఉన్నాము . ఇక్కడ మందాడి సత్యనారాయణ రెడ్డి మాట్లాడడం లేదు . మూడు కోట్ల మంది ప్రజల ఆర్తి వినిపిస్తున్నాను . తమాషా చేయకండి, డ్రామా చేయకండి, అడ్డం తగలకండి . ఇంటరప్ట్ చేయకండి . మీకు బాగా

అలవాటు అయింది . నేను చెప్పేది తప్పా ? అధ్యక్షా, సిక్స్ పాయింట్స్ ఫార్ములాను ఆలోచించారు . దానికి ఆధారం ఏమిటి ? దానికి నేపథ్యం ఏమిటి ? జై ఆంధ్ర మూమెంట్, జై ఆంధ్ర మూమెంట్ ఎందుకు వచ్చింది ? సుప్రీంకోర్టు ముల్కీ నిబంధనలు రాజ్యాంగ బద్ధమే చెల్లుతాయి అని చారిత్రాత్మకమైన తీర్పు ఇస్తే ఆ తీర్పును హర్షించి ఆనాటి ముఖ్యమంత్రి పివి నరసింహా రావుగారు అమలుచేస్తానని అంటే ఈనాడు సమైక్యతారాగం ఆలాపిస్తున్న వెంకయ్యనాయుడుగారు, ఈనాటి ప్రతిపక్ష నాయకుడు జై ఆంధ్ర ఉద్యమం పెట్టారు . ఎందుకు ? తెలంగాణాను దోపిడీ చేసుకునే అవకాశం మాకు లేనపుడు మాకు ఈ తెలంగాణా ఎందుకు ? అంటే ఇద్దుం దొరికిన్నాడు ఇద్దరు పెండ్లాలు, ఇరుస దొరికిన్నాడు ఇడుపుకాయిదం. తెలంగాణాను బంచరాయి లెక్క దున్నుకోనిస్తే సమైక్య నినాదం . ముల్కీ నింబంధన రక్షణ మాకుంది, మా రక్షణ మాకు ఇవ్వాలి అంటే జైఆంధ్ర రాగం! ఏమిటండీ ? ఏమి జరుగుతున్నది . ఇక్కడ ఒక విషయం చెప్పాలి . సుప్రీంకోర్టు ముల్కీ నింబంధనలు చట్టబద్ధం అని చెప్పడానికి ప్రాతిపదిక ఏమిటి ? జివో 36, ఆనాడు బ్రహ్మానంద రెడ్డిగారి కాలంలో 1956 నుండి 1969 తెలంగాణా ఉద్యమానికి కారణం ఏమిటి ? నిబంధనలకు విరుద్ధంగా ముల్కీ రూల్స్ తుంగలో తొక్కి ఆంధ్రవాళ్లు వచ్చి 28 వేల మంది అక్రమంగా తెలంగాణా వారి ఉద్యోగాలు కాజేస్తే, బ్రహ్మానంద రెడ్డిగారు ఈ ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకుని జివో 36 తీశారు . ఆనాటి ఎ ఐ సిసి ప్రెసిడెంట్ దామోదరం సంజీవయ్యగారు ఏమయ్యా ఏమన్నా కూరగాయలు అనుకుంటున్నావా , వంకాయలా, బెండకాయలా ? మూటగట్టి లారీలకెత్తి పంపిస్తావా ? అంటే జై ఆంధ్ర మూమెంట్ ప్రారంభం అయింది . ఈ రోజు కూడా 610 జివో అమలుచేయడానికి గౌరవ ముఖమంత్రిగారు సభలో హామీఇచ్చారు బయట కూడా అన్నారు . గిర్ గ్లానీ కమీషన్ రిపోర్టు అమలుచేస్తానన్నారు అంటే ఆయన ఎవరో, యలమంచిలి శివాజీ, అది కనుక అమలుచేస్తే మేము జై ఆంధ్ర ఉద్యమం చేస్తానని అన్నాడు . పెడితే పెండ్లి పాట లేకపోతే చావుపాట ఎంత తెలంగాణాకు అన్యాయం చేస్తూనేపొండి, మా నెత్తిన ఎక్కి సవారిచేస్తూనే పొండి, మేము ముల్కీ అంటే మీరు విడిపోతాము అంటారు . మేము కూడా అదే చూస్తున్నాము , మీరు ఎప్పుడు విడిపోతారా అని , ఈ ఉద్యమం మీ దగ్గర వస్తే మాకు ఇంకా సంబరం . అటువైపు నుండి కూడా రావాలని చూస్తున్నాము . ఈ ఉద్యమం ఎందుకు వచ్చింది . తెలంగాణా ఉద్యమం ప్రపంచ చరిత్రలో ఎంతో ఉజ్వలమైన ఉద్యమంగా పేరు గడించింది . 1, 2 పొరబాట్లు జరగవచ్చు, 99 పేజీలు, తెలంగాణా ఉద్యమం, 69లో త్యాగాలతో కూడుకున్న ఉద్యమం . 400 మంది మా పిల్లలు ఆనాడు, పోలీసుల తుపాకులకు జై తెలంగాణా అని బలైనారు ఉంటే, ఏమి రక్షణలండీ ? తెలంగాణా సేఫ్‌గార్డ్స్ అంటే ఏమిటి ? దేనికి ? దేశానికి సరిహద్దు రక్షణ దళాలు ఉంటాయి ? దేనికొరకు అవి ఉంటాయి ? పక్కదేశం చైనా, పాకిస్థాన్ వంటి శత్రుదేశాల నుండి మన దేశాన్ని కాపాడడానికి వుంటే దేశం నడిబొడ్డున ఉన్న తెలంగాణా ప్రజల కు తెలంగాణాకు సేఫ్‌గార్స్ ఏమిటి ? రక్షణ ఎవరి నుండి ? ఆనాడు నెహ్రూ చెప్పాడు, మొదటి ఎస్‌ఆర్‌సి రిపోర్టు చెప్పింది . చెప్పి అమాయకులు తెలంగాణా వారు, చదువు తక్కువ ఉన్నవాళ్లు, గోవుల లాంటివాళ్లు, వాళ్లను మిగతా ఆంధ్రప్రదేశ్‌తో కలిపితే వాళ్లకు అన్యాయం జరిగే అవకాశం ఉంది . అంటే అందుకే తెలంగాణాకు సేఫ్‌గార్డులు ఇస్తున్నాము అన్నారు . పెద్దమనుషుల ఒప్పందం అని రాసి ఇచ్చారు . మీ ముల్కీ రూల్స్, మీకు అథారిటీ ఉంటుంది . అందులోకి మేము రాము అన్నారు . ముల్కీ రూల్స్ ఎక్కడివి ? ఎవరి దయ, దాక్షిణ్యంతో వచ్చినవి ? ఆ రోజయితే నిజాం నిరంకుశ రాజు అన్నాము . ఆ నిరంకుశ రాజు నిజాం ప్రభుత్వంలో తెలంగాణా ప్రజలు తమ హక్కులను సాధించుకుని ఆ ప్రభుత్వం మెడలు వంచి 1919 లో నిజాం తన ఇష్టం వచ్చినట్లు ఇతర రాష్ట్రాల నుండి ఉద్యోగాలు ఇవ్వకుండా స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని తెలంగాణా స్టేట్ ముస్లింలు, హిందువులు అందరూ కలిసి నిజాం మీద ఉద్యమిస్తే చివరకు తెలంగాణా ప్రజల కోరిక మన్నించి తలవొగ్గి నిజాంరాజు 1919 లో ఈ ముల్కీ రక్షణ మాకు ఇచ్చారు . 100 పర్సంట్ ఇక్కడ ఉద్యోగాలు మాకు దక్కాలి . స్టేట్ లెవెల్ ఉద్యోగాలు ఉన్నత ఉద్యోగాలు ఎవరికైనా ఇవ్వవచ్చు, వారి సామర్థ్యాన్ని బట్టి అన్నారు . ఒక లెవెల్ ఉద్యోగాలు నూరు శాతం స్థానికులకే ఇవ్వాలనీ, 12 సంవత్సరాలు ఇక్కడ స్థిరనివాసం ఉంటే తెలంగాణా వాడు, లోకల్‌గా ఉంటాడు . అది వారి నిర్వచనం . 1956 లో ఆంధ్రప్రదేశ్‌లో, తెలంగాణా బలవంతంగా కలుపబడినపుడు నాడు పెద్దమనుషుల ఒప్పందంలో రాసుకుంది . ఒరిజినల్ ముల్కీ నిబంధన

రూల్స్ ఏమిటంటే, నాకు ఉద్యోగం కావాలంటే మా తండ్రి ఈ తెలంగాణాలో 15 సంవత్సరాలు స్థిరనివాసం ఉంటేనే నాకు ఉద్యోగం వచ్చే రూల్స్ ఆనాడు ఉండేవి . ఆంధ్రప్రదేశ్‌లో విలీనం అయినప్పుడు 15 సంవత్సరాలు కాదు గానీ 12 సంవత్సరాలు స్థిరనివాసం ఉంటే ఫరవాలేదు అన్నారు . దీనిని 8కి కుదించారు . తరువాత జై ఆంధ్ర మూమెంట్ వచ్చి సిక్స్ పాయింట్స్ ఫార్ములా రాసుకుంటూ దానిని 4 సంవత్సరాలకు చేశారు . తరువాత ఉద్యోగాల మీద, వ్యాపారాల మీద వచ్చినవారు 4 సంవత్సరాలు ఇక్కడ భార్యా పిల్లలతో కాపురం ఉంటే వాడు ముల్కీ ఐపోయాడు . నెల్లూరు జిల్లాకు చెందిన వెంకయ్యనాయుడి గారి కొడుకు, బిడ్డ ఈ హైదరాబాద్‌లో ముల్కీ, ఆయన స్టేట్ ప్రెసెడెంట్ కాబట్టి ఇక్కడ ఉన్నాడు, ఆయన ముల్కీ, నేను కూడా అదేపార్టీలో వైస్ ప్రెసెడింట్‌గా వు న్నాను . కానీ నాకు హైద్రాబాదులో ఉండటం చేతగాక నా పెండ్లాం పిల్లలను ఊరిలోనే బెట్టి నేను పనిచేశాను కాబట్టి నా కొడుకు నాన్ ముల్కీ, వెంకయ్య నాయుడు కొడుకు ఇక్కడ ముల్కీ .

మ.12.30

వెంకయ్య నాయుడు కొడుకు ఇక్కడ ముల్కీ.. ఏమి అన్యాయం ? ఎంత టోకరా వేసారు ? మా ముల్కీ నిబంధనలను మీరు టోకరా చేస్తున్నారా లేదా ? ఏ నిజాం రాజునైతే మనం నిరంకుశ రాజని అన్నామో, అదే నిరంకుశ నిజాం రాజుతో మనం పోట్లాడి సాధించుకోగా మనకు వచ్చిన హక్కును 1956లో ఆంధ్ర ప్రదేశ్‌లో విలీనమైనపుడు ముందు 12 సంవత్సరాలకు, తరువాత 8 సంవత్సరాలకు, అటు తరువాత 4 సంవత్సరాలకూ కుదించారు. పంచ పాండవులంటే మంచం కోళ్లలాగా ముగ్గురని రెండు వేళ్లు చూపించబోయి ఒకటే వేలు చూపించాడట. అట్లా వుంది ఇది కూడా.

అయ్యా, నేను ఒక్కటే ఒకటడుగుతాను. పెద్ద మనుషుల ఒప్పందమన్నారు. మీ రక్షణ మీకే వుంటుందన్నారు. తెలంగాణాకు ప్రత్యేకంగా ఆదాయ వ్యయాలు మెయిన్టెయిన్ చేస్తామని అన్నారు. మా నౌకరీలు మాకే అన్నారు. ఏమయ్యాయి ఇవన్నీ అని అడుగుతున్నాను. రాష్ట్రం మొత్తం మీద వచ్చిన ఆదాయంలో, తెలంగాణా నుంచి వచ్చిన అమౌంట్‌లో 40 శాతం మాకే ఇవ్వాలి. 40 శాతం కంటే ఎక్కువ నిధులు వచ్చినపుడు తెలంగాణా అభివృద్ధికి మాత్రమే ఖర్చు చేస్తామని పెద్ద మనుషుల ఒప్పందంలో వ్రాసారు. ఎక్కడకు పోయింది ఈ ఒప్పందం ? అది ఏమైపోయింది ?

ఒకటా, రెండా. ఆఖరికి 610 జి.ఒ. మీద నియమించబడ్డ సభా సంఘానికి అధ్యక్షులైన రేవూరి ప్రకాష్‌రెడ్డి గారు కూడా ఏకపక్షంగా రిపోర్ట్ ఇచ్చారు. జరిగిందేదో జరిగింది, పాత వాటిని వదిలేసి ఇక ముందు జరగకుండా చూద్దామని అన్నారు. 36 జి.ఒ.లో 28000 మందిని పంపించాలని అన్నారు. సిక్స్ పాయింట్ ఫార్ములా తీసుకొచ్చి దానిని రద్దు చేసారు. ఆ తరువాత కనీసం సిక్స్ పాయింట్ ఫార్ములా అమలైన తరువాతనైనా న్యాయం జరిగిందా అంటే, చచ్చిపోయి ఎక్కడున్నాడో కాని, ఆ మహానుభావుడు ఎన్.టి.రామారావు గారు నిజమే, మీకు అన్యాయం జరిగిందని ఒప్పుకుంటూ, దానిని సరి చేస్తూ 610 జి.ఒ.ను ఇవ్వడం జరిగింది. ఆ జి.ఒ. ఇచ్చి 20 ఏళ్లయింది. ఇంకా మనం డిబేట్ చేస్తూనే వున్నాము, సాగదీస్తూనే వున్నాము. మన మేధా సంపత్తిని ఉపయోగించి అది ముందుకు పోకుండా చూస్తున్నాము. ఇది న్యాయమా, ఇది ధర్మమా ? ఆలోచించండి.

రేవూరి ప్రకాష్ రెడ్డి గారు చాలా చాలా చెప్పారు. ఆ జి.ఒ. అన్నారు, ఈ జి.ఒ. అన్నారు, అట్లా చేస్తామన్నారు, ఇట్లా చేస్తామన్నారు, కాని చివరకి జరిగిందేదో జరిగింది, ఇక రేపటి నుంచే మనకు లెక్క అని చావు కబురు చల్లగా చెప్పారు. ఒకాయన బావ మరదికి యాక్సిడెంట్ జరిగిందని చెబితే లావశన్నాడని అడిగాడట. ఒక చెయ్యి ఊడిపోయి, కనుగుడ్లు బయటకు వచ్చి, కాళ్లు విరిగిపోయి పడి వున్నాడని చెప్పాడు. ఇంత జరిగిన తరువాత ఆ పెద్ద మనిషి అయ్యో పాపం, చచ్చినా బాగుండును అన్నాడట. దానికి కాయన ఆ పని కూడా అయిందని అన్నాడట. చావు కబురు చల్లగా చెప్పడమంటే అదేనన్న మాట.

అయ్యా, ఈ విధంగా మాకు అన్యాయం జరిగింది. నేను మీకందరికీ దండం పెట్టి చెబుతాను. వరుసగా అందరకీ కాళ్లు మొక్కమంటే మొక్కుతాను. ఇక్కడున్న అన్ని పార్టీల వారూ సంతకాలు పెట్టారు. దీనిని మనం నిజాయితీగా అమలు చేద్దామా వద్దా అనేది మనస్ఫూర్తిగా ఆలోచించండి. అదిగో, మా కోరికను మన్నించి మన గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా వస్తున్నారు. వారు 610 జి.ఒ.ను అమలు చేస్తామని వ్రాతపూర్వకంగా సభకు తెలిపారు. అట్లాగే మన హోమ్ మంత్రి జానారెడ్డి గారికి కూడా ధన్యవాదాలు చెప్పాలి.

కొద్దిపాటి రిపోర్టులోనే, వారి శాఖకు సంబంధించిన పోలీసులను హైదరాబాదు సిటీ నుంచి వారి వారి స్వస్థలాలకు పంపించడానికి ఆర్డర్స్ ఇచ్చారు. ఆ ఆర్డర్ కాస్తా డి.జి.పి. ఆఫీసులో ఆగిపోయింది. పాత ఆదేశాలు ఏ రకంగా కొట్టుకుపోయాయో, వీటికి కూడా అదే దుర్గతి పట్టకుండా అమలుకు నోచుకోవాలని కోరుతున్నాను. అట్లాగే మా పెద్దలు దేవేందర్ గౌడ్ గారు ఈ విషయం మీద ఈసభలో ఆనాడు మాట్లాడుతూ తెలంగాణాకు ఉద్యోగాల విషయంలో అన్యాయం జరిగితే నా మెడకాయ కోసుకుంటానని అన్నాడు. నేను ఇప్పుడు కోసుకొమ్మని అనడం లేదు. ఆయన బ్రతికుండాలి. ఎన్ని అన్యాయాలు జరిగాయో, వాటిని సరి చేయడానికి దేవేందర్ గౌడ్ గారు కూడా మాకు తోడుగా రావాలని కోరుతున్నాను. ఇస్యూకు అడ్డం పడవద్దని కోరుతున్నాను.

చివరికి నేను ఒక్కటే అడగదలచుకున్నాను. ఇన్ని విధాలుగా జరిగింది, ఆఖరికి ఏమి చేయదలచుకున్నారు ? నేను ముఖ్యమంత్రి గారు వున్నపుడూ చెప్పాను, ఇప్పుడు మళ్లీ చెబుతున్నాను. ఈ వ్యవస్థలో 3 నెలల్లో అమలు కావలసిన ఒక జి.ఒ., ఈ ప్రజాతంత్ర వ్యవస్థలో 20 ఏళ్లు దాటిన తరువాత కూడా అమలు కాలేదంటే, ఎవరైతే ఈ వ్యవస్థ మీద మాకు నమ్మకం లేదని ఆయుధాలు పట్టుకుని, మా సొంత వ్యవస్థ ఏర్పాటు చేసుకుంటామని అన్నారో, వారిని మీరు తుపాకులు వదిలిపెట్టి రండి, జనజీవన స్రవంతిలో కలవండి అని ఏ ముఖం పెట్టుకుని అడగగలం ? ఇప్పటికైనా తమకు న్యాయం జరుగుతుందా లేదా అని తెలంగాణా ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురు చూస్తున్నారు.

మాకు 2 లక్షల ఉద్యోగాలు పోయాయి. మా ఉద్యోగాలు మాకు రావాలి. ఇప్పుడు అక్రమంగా చొరబడ్డ వారిని ఇంటికి పంపిస్తున్నామా ? లేదే. వారిని వారి సొంత జిల్లాలకే పంపుతున్నాము. ఒకవేళ అక్కడ పోస్టులు లేకపోతే సూపర్ న్యూమరరీ పోస్టులను క్రియేట్ చేసి మరీ ఇస్తున్నాము కదా. మరి అక్కడకు వెళ్లడానికి ఏమి బాధ ? నా దగ్గర ఒక కాగితం వుంది. మీకు పంపిస్తాను. భువనగిరికి చెందిన, 6వ జోన్‌లో పనిచేసే శివరాజు హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్‌లో ఎ.డి.ఒ. గా పనిచేస్తున్నాడు. ఆయన నాకు వద్దు మొర్రో అన్నా సరే వినకుండా తీసుకెళ్లి 2వ జోన్‌లోని పాలకొల్లులో వేసారు. ఆయనను ఎవరి కోసం వేసారంటే, రాము అనే వ్యక్తి కోసం. ఆయన ఏ మంత్రికి దగ్గరో మనకు తెలియదు. రాము గారు రాజధానికి రావడం కోసం ఆ విధంగా చేయవలసి వచ్చింది. శివరాజు గత ముఖ్యమంత్రికీ, ప్రస్తుత ముఖ్య మంత్రికీ, చీఫ్ సెక్రటరీ గారికీ, గిర్‌గ్లానీ గారికీ హైదరాబాదు రావడానికి పిటిషన్ పెట్టుకున్నాడు. చివరకు గిర్‌గ్లానీ గారు రికమండ్ చేసారు, ఆయన రిక్వెస్ట్‌ను అంగీకరించి 6వ జోన్‌కు బదిలీ చేయమని. కాని అది అమలు కాలేదు.

అదొక్కటే కేసు కాదు, అటువంటివి నా దగ్గర కొన్ని వందలకు పైగా వున్నాయి. అవన్నీ చెప్పాలంటే టైమ్ చాలదు. ఇప్పుడున్న డి.జి.పి. గారు అప్పుడు హోం డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీగా వుండి ఒక ఆర్డర్ వేసారు. గిర్‌గ్లానీ కమిషన్ రిపోర్టుకు అనుగుణంగా, 610 జి.ఒ.కు అనుగుణంగా 6 గురు ఎస్.ఐ.లు మేము జోన్-2కు వెళతాము, మాకు పోస్టింగ్ ఇవ్వండని, వారంతట వారు అప్లికేషను పెట్టుకుంటే, అది డి.జి.పి. ఆఫీసులో నానుతోంది. వారిని ఎందుకు పంపించడం లేదు ? వారి మిత్రులు కొంత మంది అన్నారట, " ఇప్పుడు మీరు వెళితే మార్గం సుగమమై, మేము కూడా వెళ్లాల్సి వస్తుంది కాబట్టి మీరు కూడా వెళ్లవద్దని " అన్నారట.

ఇన్ని అన్యాయాలు జరుగుతున్నాయి. చేసుకున్న బాసలు, ఒప్పందాలు, జి.ఒ.లు, ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్, – ఇట్లా ఎన్ని చేసినా అనడమే తప్ప అమలే లేదు. ఒకతను తనకు ఇవ్వాల్సిన 100 రూపాయలు ఇవ్వమని ఎన్నోసార్లు ఆబాకీ దారున్ని అడిగాడట. అందుకు అతను 100రూపాయలు ఇవ్వలేను – '' సౌమేసాఠ్ దేవూంగా'' (వందలో అరవై రూపాయలిస్తా నని ) అన్నాడట. పోనీ అని 60/–లకు ఒప్పుకుని అది యినా ఇవ్వంటే '' ఆదాకాట్'' అందులో సగం ఇస్తానన్నాడట. అంటే 60 సగం 30 మాత్రమే ఇస్తానంటే దానికి కూడా ఒప్పుకుని ఆముప్పై ఇవ్వమంటే '' దస్‌దేవూంగా – దస్ దిలావూంగా – అబీ కిత్‌నా దేనా బాకీ హై దస్! దస్ దియేతో క్యా! – దస్ నహీ దియేతో క్యా! చల్–చలేజావో '' (అంటే 30లో పది ఇప్పిస్తాను – పది ఇస్తాను – ఇంకా పది ఇవ్వాలి కదా – ఆ పది ఇస్తే ఏమైతది? ఇవ్వకుంటే ఏమైతది?) మొత్తానికి మొత్తం ఎగ్గొట్టినాడట.

''సౌమే సాఠ్ – ఆదా కాట్
దస్ దేవూంగా – దస్ దిలావూంగా
దస్ దియేతో క్యా హై – నహీ దియేతో క్యా హై
చల్ చల్ చలేజావో ''

అంటే ఒప్పందాలు – అష్టసూత్రాలు – పంచసూత్రాలు – ఆరు సూత్రాలు – ముల్కి నిబంధనలు – జివొ. 36 – జివొ 610 ఏఒక్కటి అమలు కాలేదు. అమలు చేస్తామని మభ్యపెట్టడమే తప్ప

---

– [illegible]

[illegible]
ను.12.40

10 వదిలేస్తే, 10 ఇప్పిస్తాం.

جناب ستیا نارائنا ریڈی ۔ کتنا دینا رے ابھی تک ؟ جاؤ جاؤ دس دیئے تو کیا نہیں دیئے تو کیا ۔

మాకు అన్యాయం జరిగింది. ఈ జి.వోకి ఇన్ని తూట్లా? స్టేట్ లెవెల్ పోస్టులలో ఈక్విటబుల్ షేర్. అంటే రాష్ట్ర జనాభాలో 40 శాతం తెలంగాణావారు ఉన్నారు. రాష్ట్ర స్థాయి ఉద్యోగులు సెక్రటేరియట్‌లో, యూనివర్సిటీలలో , కార్యాలయాల్లో 40 శాతం ఉన్నారా? ఆ విధంగా ఎక్కడైనా దొరుకుతారా? ఇది ఏమి అన్యాయం. జె.ఎన్.టి.యు 1972లో మొదలయింది. అంటే 33 సంవత్సరాలు అయింది. 9 మంది వైస్ ఛాన్సిలర్‌లు మారారు. అందులో ఒక్కరే ఒక్కరు తెలంగాణావారు అది కూడా 2 ఏండ్లు మాత్రమే . ఇది ఏమి అన్యాయం. వెంకటరామరెడ్డిగారున్నారు. ఒక టర్మ్ అయింది, రెండవ టర్మ్ అయింది. ఏ చట్టం ఒప్పుకుందో, అంటిల్ ఫర్‌దర్ ఆర్డర్స్ కంటిన్యూ అవ్వమని చెప్పారు. ఎందుకు ఇలా చేస్తున్నారు. ఇదొక ఉదాహరణ. ఇలా ఎన్ని అయినా చెప్పవచ్చు. ఈ వక్రభాష్యాలు కాదు. రాష్ట్రపతి ఉత్తర్వులను తప్పుదారి పట్టించారు. హైదరాబాదు ఫ్రీ జోన్ అంటారు. ఎక్కడుంది. హైదరాబాదు పార్ట్ అండ్ పార్సల్ ఆఫ్ సిక్స్త్ జోన్. ఎవరో నెత్తి మాసిన వారు కోర్ట్‌కి వెళితే , వారు సుప్రీం కోర్ట్‌కి వెళ్లారు. వాజ్యం జరుగుతోంది. ఎంత వరకు జరుగుతుంది. ఈ లిటిగేషన్స్‌లో మమ్ములను చంపుతారా? తెలంగాణావారు హైకోర్ట్‌లో అడ్వకేట్ జనరల్ ఎవరయినా అయ్యారా, ఎవరూ దిక్కు లేదా? ఎవరికీ సామర్థ్యం లేదా? ఈవిధంగా జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలి. ముల్కీ నిబంధనలో 100 శాతం జిల్లా లెవెల్ ఉద్యోగాలుంటే, ఆరు సూత్రాలు పథకమని, 80 శాతం, 70 శాతం, 60 శాతంఅని, మిగిలినవి 20 శాతం, 30 శాతం, 40 శాతం అని ఉంది. ఓపెన్ కాంపిటీషన్అని నాకు తెలిసినంతవరకూ ఇంగ్లీష్‌లో అలా ఉంది. కానీ దానిని ఏమి చేశారంటే, లోకల్ నాన్ లోకల్అని అన్నారు. స్థానికేతరులనే పదజాలం లేదు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో, ఆరు సూత్రాల పథకంలో కూడా జోనల్ సిస్టం నోటీస్ చేసినప్పుడు, నాన్ లోకల్ అనే పదజాలం ఎవరూ మాట్లాడలేదు. 20 శాతం ఓపెన్ కాంపిటీషన్‌లో ఎవరయినా రావచ్చు. ఎవరికి సామర్థ్యం తెలివితేటలు ఉంటే వారు రావచ్చు. ఓపెన్ కాంపిటీషన్ ఎలా గుర్తించారంటే, ఉదాహరణకు ఈ రోజు ఉదయం ఒక పోలీస్ ఆఫీసర్ వచ్చారు. ఆయన కూడా మాట్లాడుతూ, నాన్ లోకల్అని అన్నారు. నాన్ లోకల్ కాదు. ఓపెన్ కాంపిటీషన్. ఓపెన్ కాంపిటీషన్‌ని నాన్ లోకల్ అన్నట్లుగా చిత్రీకరించారు. అన్యాయం జరిగింది. ఈ జి.వోని అమలు చేయమనండి. మా టి.ఆర్.ఎస్ డిమాండ్స్ ఏమంటే, రాష్ట్రపతి ఉత్తర్వులను 126 సందర్భాలలో ఉల్లంఘించిన అధికారులపై కఠిన చర్యలు గైకొనాలి. గిర్‌గ్లానీ కమీషన్ అడిగిన రిపోర్ట్స్ 1/3వ వంతు మాత్రమే వచ్చాయి. మిగతా 152 డిపార్ట్‌మెంట్స్ నుండి వివరాలు ఇవ్వాలి. అవి ఇవ్వకుండా తొక్కిపెట్టిన అధికారులమీద కఠిన చర్యలు తీసుకోవాలి. ఏ డిపార్ట్‌మెంట్‌లో ఈ రోజు వరకూ సమాచారం ఇవ్వలేదో సదరు డిపార్ట్‌మెంట్స్‌కి 10 రోజులు గడువు పెట్టి ఆ లోపల పూర్తి సమాచారాన్ని తెప్పించి 610 ఉత్తర్వును అమలు చేయాలని కోరుతున్నాను. ఏదో షుమారుగా రెండు లక్షల మంది ఉన్నారని అంచనా. పూర్తి సమాచారం వస్తే దానికి అది కరెక్ట్ అవుతుంది. 5,000, 10,000 అటూ, ఇటూ ఉండవచ్చు. స్థానికేతరులు తక్షణం వారి వారి సొంత జిల్లాలకు సూపర్‌న్యూమరి పోస్టులలో పంపించి ఆ ఖాళీలలో తెలంగాణాలో నిరుద్యోగులను, మేధావులను, అర్హులైన వారితో భర్తీ చేయించాలి. తెలంగాణా ప్రాంతానికి ఈ ఉద్యోగ నియామకాలలో ఎంతో కాలంగా భారత రాష్ట్రపతి ఉత్తర్వు ఉన్నా కూడా ఉల్లంఘించిన వారు ఉన్నారు కాబట్టి తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ని ఏర్పాటు చేయాలి. ఆర్టికల్ 371‘డి’ లో చెప్పినట్లుగా ఇది జనాభా ప్రాతిపదిక కూడా. సచివాలయంలో, రాష్ట్ర స్థాయి ఉద్యోగాలలో శాఖాధిపతులలో 40 శాతం తెలంగాణావారికి ఇవ్వాలి. ఖాళీ లేకుంటే, ఖాళీ చేయించి వారితో భర్తీ చేయాలి. ఆరు సూత్రాల పథకం వచ్చిన రోజు రాష్ట్రంలో 54 డిపార్ట్‌మెంట్స్ ఉంటే, ఆరు సూత్రాల పథకం నుండి తప్పించుకోవడానికి 204 శాఖలను పెట్టారు. ఇందులో అంతా మినహాయించడానికి ప్రభుత్వం ఇచ్చే ప్రతి పైసా డిపార్ట్‌మెంట్, కార్పొరేషన్, బోర్డ్‌కానీ ప్రభుత్వ శాఖ కానీ యూనివర్సిటి ఏదైనా ప్రభుత్వ ఖజానా నుండి ఒక్కపైసా పెట్టినా అన్నింటిలో జోనల్ సిస్టం ఉందో అది ఖచ్చితంగా అమలుచేసి అందులో స్థానికులకు 80, 70, 60 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో, హైదరాబాదులో ఆర్.టి.సిలో, టూరిజం కార్పొరేషన్‌లో, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అంతా కూడా వేరే జిల్లాల నుండి పెట్టారు. ఇక్కడ వారిని పెట్టాలి. ఇక్కడ లోకల్ స్థానిక అభ్యర్థులను భర్తీ చేయరా? ఇటువంటి వాటన్నింటినీ సరిచేయాలి. వెంటనే మాకు రావలసినవి జనాభా ప్రాతిపదిక మీద ఇవ్వాలి. ఎక్కడెక్కడ మాకు రాలేదో అక్కడ ఇప్పించాలని కోరుతున్నాము. గిర్‌గ్లానీ కమీషన్ స్వయంగా చెప్పడం జరిగింది. 204 డిపార్ట్‌మెంట్స్ దండగఅని చెప్పింది. అనవసరమైన వాటిని కుదించి , లేదా అన్ని డిపార్ట్‌మెంట్స్‌ని సిక్స్ పాయింట్ ఫార్ములాకి అనుగుణంగా మార్పు చేసి ఆ పరిధిలో తెచ్చి అందులో జోనల్ సిస్టం, లోకల్ సిస్టం ఇంప్లిమెంట్ చేసి స్థానిక అభ్యర్థులకు, మిగతా

శాఖలకు, ఇంతకుముందు చెప్పినట్లు తక్షణమే సర్వే పూర్తి చేయించి అంటే 10 రోజుల గడువు పెట్టి మొత్తం సమాచారాన్ని తెప్పించుకొని మిగిలిన అన్ని శాఖలలోనూ సంబంధిత బదిలీలు వెంటనే చేపట్టి చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారి మీద, ఈ ప్రభుత్వం మీద ప్రజలకు ఇంకా నమ్మకం ఉంది. టి.ఆర్.ఎస్‌తో పొత్తు పెట్టుకున్న రోజే తెలంగాణాకి ఏదో న్యాయం జరుగుతుందనే నమ్మకంతో ప్రజలు ఉన్నారు, ఆ నమ్మకాన్ని వమ్ము చెయవద్దనీ, దీనిని వెంటనే అమలుచేయాలని కోరుతూ నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.50

•శ్రీ గాదె వెంకటరెడ్డి (బాపట్ల):- అధ్యక్షా, చాలా ప్రధానమైన అంశంపై చర్చ జరుగుతోంది. సత్యనారాయణ రెడ్డి గారు చాలా గంభీరమైన ఉపన్యాసం చేశారు. ఇది సంతోషకరమైన విషయం. దీని విషయంలో అభ్యంతరం లేదు. 610 జి.ఓ. ఎట్లా వచ్చింది, దాని పూర్వ చరిత్ర కూడా ఆలోచించాలి. 6 పాయింట్ ఫార్ములాకి ఆరిజిన్ ఏమిటి? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉభయ ప్రాంతాల నాయకులకు ఒడంబడిక ప్రధానమైన అంశంగా పరిగణించాల్సి ఉంది. దీనికి గాను 1973వ సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ నాయకులు కలిసి ఒక ఒడంబడిక చేసుకోవడం జరిగింది. ఈ ఒడంబడిక Second October, 1973లో జరిగిందని అందరికీ తెలుసు. రెండు ఉద్యమాలు వచ్చాయి. తెలంగాణా ఉద్యమం వచ్చిందని చెప్పారు, దాని పూర్వాపరాలలోకి వెళ్లదలచుకోలేదు. ఆంధ్రా ఉద్యమం వచ్చింది. దాని పూర్వాపరాల్లోకి కూడా వెళ్ల దలచుకోలేదు. దురుదృష్ట వశాత్తు, రెండు ప్రాంతాల మధ్య కొన్ని అపోహలు వచ్చాయి. అన్యాయం జరిగిందని కొందరి వాదన. ఆనాడు ఉన్నటువంటి.......

(అంతరాయం)

ఆ విషయాలు వద్దు. నేను సౌమ్యంగా మాట్లాడదలచుకొన్నాను. నన్ను అనవసరంగా రెచ్చకొట్టవద్దు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉభయ ప్రాంతాలు విడిపోతాయా? విడిపోయే విషయం గురించి నేను ఇప్పుడు మాట్లాడడం లేదు. ఉన్నంతకాలమైన మీ అభిప్రాయం ప్రకారం, పరస్పర అనురాగం, ప్రేమ, అభిమానం ఉండాలి. ద్వేషం లేకుండా బ్రతకాలి అన్నదే నా ఉద్దేశ్యం. ఇవన్నీ కూడా I request you not to comment. ప్రధానమైన అంశాలు అయిన తరువాత 22 అక్టోబరు 1973వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ నాయకులు అందరూ కలిసిఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. దీంట్లోప్రధానమైన అంశం Development of backward areas in all regions and special development, special assessment to development of Hyderabad City--ప్రధానమైన అంశమని మనవి చేస్తున్నాను.

రెండవ విషయమేమంటే, ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి సంబంధించినంత వరకు అన్ని ప్రాంతాల వారికి న్యాయం జరగాలి. తెలంగాణా ప్రాంతంలో ఉన్న వారికి హైదరాబాద్‌లో ఉన్న వారికి న్యాయం జరగలేదని చెప్పారు. ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రెండవ సమస్య. అసలు సమస్య ఈ సర్వీసెస్‌కి సంబంధించింది. తగాదా రాష్ట్రంలో అక్కడే వస్తోంది. రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం సర్వీస్ మ్యాటర్స్‌లో తగాదాలు వస్తుందనే అంశాలు జ్ఞాపకం పెట్టుకోవాలి. ఈ ఒడంబడిక పెద్ద మనుషుల స్టేట్‌మెంట్ అయిపోయిన తరువాత ఒక ముఖ్య విషయం చెపుతాను. In regard to services basic approach formula, the people of different areas should have equitable employment and career prospects. The concepts of local candidate and local areas are inter-related because local candidates should be identified with reference to local area. In specifying any areas, it should not be necessary to go below the level of district for recruitment of Class IV posts and posts of L.D.C. and district officer and with reference to local area for other category posts, it will be debatable to continue divisions. We, however, the State as the whole may consist if V or VI divisions in the twin cities including the Cantonment being constituted as a separate division. This is an important factor which we would like to press upon అనే మాట

• An asterisk before the name indicates confirmation by the Member.

చెపుతున్నాను. In regard to recruitment of posts entrusted to Sate Public Service Commission they may continue with the Commission and it will no doubt require separate consideration whether any special measures are called for in regard to the scope to enable the Commission to discharge its responsibility. These are the basic points of agreement that were entered between all the leaders. They accepted it. They announced it also. Subsequently, some doubts have arisen. Clarifications have also been issued immediately by the leaders. That is another point which we have to think over. The point for consideration at this juncture is only the question of employment- అనే పాయింట్‌పైనే ప్రధానమైన చర్చ. తగాదా ఏమి వచ్చినా దీనిపైన వచ్చిన విషయంగా మనవి చేయదలచుకొన్నాను. దీని ఆధారంగా చేసుకొని సిక్స్‌పాయింట్ ఫార్ములా అన్నది ఆనాడు ఉన్నటువంటి శ్రీమతి ఇందిరాగాంధీ గారు పార్లమెంట్‌లో అనౌన్స్ చేయడం జరిగింది. ఆ సిక్స్‌పాయింట్ ఫార్ములాలో ప్రధానమైన అంశం ఏమంటే, సేవింగ్ క్లాజ్ ఒకటి ఉంది. అదేమంటే, సిక్స్‌పాయింట్ ఫార్మ్యులా తరువాత కాన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ వచ్చింది. అది వచ్చిన తరువాత ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వచ్చింది. ఈ మూడింటిని దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తే, ఈ సిక్స్ పాయింట్ ఫార్మ్యులా లోకల్ కండిడేషన్స్ అనుకోండి, హైదరాబాద్ సిటీలో ఉన్న డైరెక్టరేట్లు కానీయండి, సెక్రటేరియట్‌లు కానీయండి స్టేట్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో కానీయండి, హైదరాబాద్ సిటీ పోలీసు ఎగ్జంప్షన్స్ అనే విషయం నేను ఊరకే ఎన్‌లైటెన్ చేయడానికి మాట్లాడుతూ how far it is tenable and how far it is not tenable, that is not the question which we have to think over. ఆ విషయం దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంది. కానీ 32nd Constitutional amendment ప్రకారం ఒక మాట జ్ఞాపకం చేయదలచుకొన్నాను. దీని ప్రకారం ఒక ట్రిబ్యునల్‌ని ఏర్పాటుచేయాలని అభిప్రాయం ఏర్పడింది. సర్వీస్ మ్యాటర్స్‌లో ఏర్పడే తగాదాలకు ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలనే మాట ఒకటి వచ్చింది. ఆ ట్రిబ్యునల్‌కి సంబంధించినంత వరకు I would like to read out one or two portions of para-7 of Presidential Order. This is Constitutional amendment. "The High Court for the State shall not have any power and superintendence over the existing Tribunal. No Court other than Supreme Court or Tribunal shall exercise jurisdiction or authority in respect of the matter subject to the jurisdiction, power or authority relating to Administrative Tribunal." అది కూడా దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఇంకోమాట ఏమన్నారంటే, "Notwithstanding judgment, decree or order of the Court, Tribunal or otherwise, no appointment, promotion, transfer...." These are the conditions laid down in the Constitutional amendment. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది. జి.ఓ. ఇష్యూ చేయడం జరిగింది. దాని ప్రకారం Andhra Pradesh Public Employment, Local Cadres and Regulations of Direct Recruitment" లో Local cadre ఇవ్వడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. ఆర్టికల్ 14 కి సంబంధించినంతవరకు దీంట్లో క్లాజ్ 14లో సేవింగ్ క్లాజ్ ఒకటి ఉంది. ఈ సేవింగ్ క్లాజ్ వరకు చదివి వినిపించాల్సిన అవసరం ఉంది. లోకల్ క్యాండిడేట్ డెఫినిషన్ వచ్చింది.

మ. 1.00

Local definition is there. This is saving clause. "Nothing in this order shall apply to any post in the Secretariat in the State Government, any post in the office of the Head of the Department, any post in the specific office or establishment or any post in the Secretariat office or institution or any post other than the post belonging to any of the N.G.Os. in the ministerial or technical services in major development project or any post of Police Department as defined in Clause-b of Section 3 of Hyderabad City Police Act." These are the savings. These are the exemptions. This is the Presidential Order. This is the Constitutional amendment. So whatever you say we have to think over the matter keeping in view these things-- అనే మాట తమరు దృష్టిలో పెట్టుకోవాలి. ఏవయితే anomalies ఉన్నాయో వాటిని తొలగించడానికి ఆనాడు 1985 లో 610 జిఓ ఏర్పాటు చేయడం జరిగింది. దానిని నేను వ్యతిరేకించడం లేదు. 610 జిఓను అమలు పరచడంలో ప్రప్రథమం మేము. మేం దానికి వ్యతిరేకం కాదు. సిక్స్ పాయింట్ ఫార్ములాస్ ఉన్నాయో అవి అమలు పరచడాన్ని we are not opposed to G.O.610. We have to implement it if there is anomaly and if there is injustice to anybody, subject to the provisions of Six Point Formula and Presidential Order. This is our outlook. We are for it. We are not going to oppose G.O.610 అనే మాట మీ దృష్టికి తెస్తున్నాను. ఏది

ఏమైనప్పటికీ 610 జిఓ ప్రకారం ప్రధానమైన అంశమని దానిపై హౌస్ కమిటీ వేశారు. అందులో నాలుగు, అయిదు పాయింట్స్‌తో హౌస్ కమిటీలో అందరం చర్చించడం జరిగింది. ఒకసారి ఆ విషయాన్ని మనం జ్ఞాపకం తెచ్చుకోవాలి. సత్యనారాయణ రెడ్డి గారు ఇక్కడ ఉన్నారు. చంద్రశేఖర్ రావు ఇక్కడకు రారు. వారి తరఫున సభలో సభ్యులు ఉన్నారు.

( అంతరాయం )

ఇక్కడ ఉన్న రిపోర్టు ఏదయితే ఉందో అది యునానిమస్‌గా తీసుకున్న రిపోర్టు అన్న విషయాన్ని ఒకసారి గుర్తు పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. This is a unanimous report. There is no dissent- అన్న విషయాన్ని మనవి చేస్తున్నాను దీనిలో ప్రధానంగా పోలీసు డిపార్టుమెంట్‌కు సంబంధించిన స్టాటిస్టిక్స్ , వాళ్లు ఇచ్చిన ఇన్ఫర్మేషన్ లెక్కలు తీసుకుంటే ..... This is G.O. 610. On 14.11.2003 interim report has been given.

( అంతరాయం )

తొందర పడవద్దు . రెడీ రిపోర్టు ఉంది. Total strength of employees... This is the report I am reading out. Total strength of employees in the Government is 6,74,665. Total strength of employees who are falling under Six Point Formula is 5,83,026. These are all the figures given. తెలంగాణా పోలీసు ఆఫీసర్సు 6th జోన్ 11054, 9207 టోటల్‌గా 27,345 గాను సిక్స్ పాయింట్ ఫార్ములా, 610 జిఓ పర్టెయినింగ్ ఒన్లీ 5 మరియు 6 జోన్స్ అనే విషయం ఒకసారి జ్ఞాపకం పెట్టుకోవాలి . దాని తర్వాత ....

( అంతరాయం )

దాని తర్వాత ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో ....... తొందర పడకండి . Alleged violation in the implementation of Six Point Formula in Zones V and VI...

( అంతరాయం )

నేను చెప్పేది వినండి. మీరు చెప్పింది నేను విన్నాను. నేను ఆ విషయాలను గురించే చెబుతున్నాను. కాబట్టి మీరు ఎక్కువ తొందర పడకండి. 610 జిఓ విషయం గురించి చెబుతాను. గిర్‌గ్లానీ రిపోర్టు గురించి చెబుతాను. According to Presidential Order we must keep one thing in mind. Local and non-local point is in every district. ఇది ప్రతి జిల్లాలో ఉంది. మొత్తం రాష్ట్రంలో ఉంది. 80 శాతం జూనియర్ అసిస్టెంట్స్ కేడర్ ఫోర్త్ క్లాస్‌కి సంబంధించింది 80 పర్సెంట్. 20 పర్సెంట్ నాన్ లోకల్. ఇది ప్రతి జిల్లాలోనూ ఉంది

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్ రెడ్డి (రామాయంపేట): అధ్యక్షా, .....

శ్రీ గాదె. వెంకట రెడ్డి : ఇలా చేస్తే ఎలాగండీ. ఎందుకు తొందర పడతారు. All right. You call it open category. Why do you bother about all these things? I am driving a point. Please keep quiet for some time. అందువల్ల 80 పర్సెంట్ ఆల్ రెడీ మీరు చెప్పిన ప్రకారం ఓపెన్ అనుకుందాం . 80 పర్సెంట్ ఖచ్చితంగా లోకల్స్‌కు ఇవ్వాలి అన్నారు. 40 పర్సెంట్ జూనియర్ అసిస్టెంట్ కేడర్ నుంచి గెజిటెడ్ వరకూ 70 పర్సెంట్, 30 పర్సెంట్ .....

( టిఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం )

మీ అభిప్రాయం వేరేగా ఉంది. నేను చెబుతున్న విషయాలలో 60 పర్సెంట్ 40 పర్సెంట్ గెజిటెడ్‌కు సంబంధించినంతవరకూ ఉంది. మీరు ఏదైతే నాన్ లోకల్ అంటున్నారో, అది నల్గొండ , వరంగల్, మహబూబ్ నగర్ నుండి ఇక్కడకు వచ్చి పని చేస్తే పనికి రాదా? Should we send them out? I am coming to Girglani Report also. సెటిల్డ్ ఆఫ్ తెలంగాణా ......

ఆంధ్ర జిల్లాకు సంబంధించింది. నేను ఫిగర్స్ ఇస్తున్నాను. అందువల్ల మీరు తొందర పడకండి. లోకల్ నాన్ లోకల్ ఇచ్చినప్పుడు లోకల్ 20 పర్సెంట్ అన్నాను.

( అంతరాయం )

పోనీ నాన్ లోకల్ కాకపోతే రిజర్వుడ్ అనండి. I will give figures and percentages also.

( అంతరాయం )

ఎందుకు బాధ పడతారు. అంటే మీరు పెద్దవాళ్లు అయితే, మీరు చెప్పిందే నేను వినాలంటారా? నేను ఫ్యాక్ట్స్ చెబుతున్నాను. ఈ రిపోర్టులోని ఫ్యాక్ట్స్ చెబుతున్నాను. Regular employees in Srikakulam district--10354. Non-locals in open quota- 445. Total--10799. It is 4.12%.... I am reading out from Girglani's report. Vizianagaram (5.97%), Visakhapatnam (12.6%). In zone-I (10.79%). East Godavari (5.83%), West Godavari (4.83%) and Krishna (8.19%).

( అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు మనం 610 జీఓ గురించి మాట్లాడుతున్నాం . ఇంతమందిమి ముఖ్యమంత్రి గారు అందరం కూర్చుని ఇక్కడ దాని గురించి మాట్లాడుతున్నాం . ఎంత డబ్బు ఖర్చు పెడుతున్నాం . అసలు తెలంగాణా వస్తున్నప్పుడు ఇంకా ఈ 610 జిఓ ఎందుకు? తెలంగాణా వచ్చేస్తుంది కదా ఒక నెల రోజులలో .

( టిఆర్ఎస్ సభ్యులంతా నిలబడి సభకు అంతరాయం కల్పించారు. )

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్ రెడ్డి : అధ్యక్షా, కిషన్ రెడ్డి గారు అన్నారు కాబట్టి అందరం కలసి ఈ రోజు ఇక్కడ తెలంగాణా సెపరేట్ అయ్యేందుకు గాను ఒక తీర్మానం చేద్దాం . కిషన్ రెడ్డి గారు అన్నారు కాబట్టి మనం ఇక్కడ ఒక తీర్మానం చేద్దాము. దానికి అందరూ ఆమోదం తెలుపండి.

మ.1.10

(అంతరాయం)

శ్రీ పి.శశిధరరెడ్డి: అధ్యక్షా, భారతీయ జనతా పార్టీ తెలంగాణా గురించి మాట్లాడే హక్కు లేదు. రాష్ట్రాన్ని నిలువునా ముంచి మొత్తం నాశనం చేశారు. కసాయివాడి కత్తి కి కనికరం వుండవచ్చు. ఒక ఓటు వేస్తే రెండు రాష్ట్రాలు ఇస్తామని చెప్పి మొత్తం తెలంగాణాపైన నిలువనా ముంచిన వాళ్లు ఈరోజు తెలంగాణా గురించి అపహాస్యం చేయడం కరక్టు కాదు. భారతీయ జనతాపార్టీ వాళ్లు అన్న వ్యాఖ్యలను వాపస్ తీసుకోవాలని మీ ద్వారా నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, గతంలో తెలుగుదేశం పార్టీలో మంత్రి పదవుల్లో ఉన్నారు. మంత్రి పదవి పోగానే ప్రత్యేక తెలంగాణా మాట వచ్చింది. ఇప్పుడు కేంద్రంలో మంత్రి పదవి రాగానే తెలంగాణా గురించి మర్చిపోయారు. ఢిల్లీ నుంచి రావడంలేదు. ఇవాళ మమ్ములను ఎట్లా అంటారు. ఇప్పుడు కూడా తెలంగాణా పేరు మీద ఓట్లు వేసుకొని, మొన్నటి నుంచి పెద్దమనిషి వెంకటరెడ్డిగారు ఏమి మాట్లాడుతున్నారు. ఎందుకు వాళ్ల ప్రక్కన కూర్చొన్నారు మీరు బయటకు రండి. 610 జిఓ పూర్తిగా అమలు చేయాలని కోరుతున్నాను.

చైర్మన్: మీరు కూర్చొండి దయచేసి.

శ్రీమతి ఎం .పద్మాదేవేందర్‌రెడ్డి: అద్యక్షా, కిషన్‌రెడ్డిగారు కావాలని కుట్రకొద్ది ఈ సబ్జెక్టు డివియేట్ చేయాలని చేస్తూ తెలంగాణా వారికి ఉద్యోగాలు రాకుండా చేయాలనే కుట్రతోను వారు ఈ విధంగా సబ్జెక్టు తారుమారు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇది తెలంగాణా బాధ,వేదన, ఆవేదన ఇది తప్పకుండా చర్చ జరగాలని మేము అంటుంటే ప్రొద్దున తెలుగుదేశం వాళ్లు ఈ సబ్జెక్టు డివియేట్ చేయడం కోసం ఎడ్జెర్నమెంటు మోషన్ ఇచ్చి సబ్జెక్టును డివేయేట్ చేయాలనే ప్రయత్నం కుట్ర జరుగుతుంది. ఇది పూర్తి చర్చ జరగాలి.

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ): అధ్యక్షా, చాలా ఇంటరెస్టు డిబేట్ ఈ హౌస్‌లో జరుగుతున్నది. చాలా సున్నితమైన అంశం , నేను తెలుగుదేశం, అందరు కూడా చాల ఎటెంటివ్‌గా సీరియస్‌గా వింటున్నాము. టి.ఆర్.ఎస్ సభ్యురాలు పద్మగారికి ప్రభుత్వంతో విబేదాలు వస్తే ఇక్కడ పరిష్కరించుకోవడం, ఢిల్లీలో పరిష్కరించుకోవడం చెయ్యాలి తెలుగుదేశం పార్టీ తెలంగాణా పట్ల ఏ వైఖరి అవలంబించింది? ఈ 610 జిఒను ఇచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమే అని వారు స్పష్టంగా చెబుతూ మళ్లీ ఎందుకు ఎలిగేషన్సు? తెలుగుదేశం పార్టీ తప్పుదోవపెట్టిందని చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ వైఖరి చాలా స్పష్టంగా వున్నది. వాళ్ల ప్రభుత్వంతో పరిష్కరించుకోడానికి చేతకాని పరిస్థితిలో ఇంకొకరి మీద దుమ్మెత్తి పోసే అటువంటి పరిస్థితి సరైంది కాదు. వారిని ఆ అంశం మీద చర్చించమనండి,కొయిలేషన్ గవర్నమెంటులో వారు భాగస్వాములుగా ఉన్నటువంటి గవర్నమెంటులో వారు జి.ఒ.ను ఇంప్లిమెంటు చేసుకోవడం చేతకాకుండా తెలుగుదేశం పార్టీ మీద ఎందుకు పడడం? అది సరైనది కాదు.

శ్రీ సి.నర్సిరెడ్డి (మక్తల్):అధ్యక్షా, ఈ సభలో సృహృద్భావమైన వాతావరణం రావలసిన అవసరం వున్నది. జి.ఒ. 610 అమలుచేయవలసిన అవసరం వున్నది. మాట్లాడాలని అనుకుంటే డివియేట్ చేస్తున్నారు. ఈ జి.ఒ.ను 1985లో ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమలులోకి తేవాలని పెట్టినారు. రామారావుగారి ప్రభుత్వం పోయిన తరువాత వీళ్లు 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. ఎందుకు దాని గురించి ఒక రోజు కూడా ఆలోచించలేదు. ఇప్పుడు చర్చ జరిగేది తెలంగాణా సబ్జెక్టు కానే కాదు కేవలం జి.ఒ. 610 ఉద్యోగాల్లో ఎక్కడైనా ఒక మంచి వాతావరణం సభలో రావాలి తప్పులు ఒప్పులు జరిగితే సరిదిద్దుకోవాలి ఆ వాతావరణం సభలో రావాలి మాట్లాడుకోవాలి అది వదిలిపెట్టి ఎందుకు రేకెత్తించే విధంగా మాట్లాడితే సమంజసం కాదు, తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి: శ్రీకాకుళంలో 4.12 శాతం నాన్ లోకల్ ఓపెన్ కోటా, విజయనగరం 5.97 శాతం, విశాఖపట్టణం 10.79 శాతం, విశాఖపట్టణం కాస్మోపాల్టిన్ సిటి కాబట్టి 10.79 శాతం ఉన్నారు. ఈస్టు గోదావరి 5.82 శాతం, వెస్టు గోదావరి 4.63 శాతం, కృష్ణ 8.52 శాతం, జోన్ 2 అయిపోయింది. జోన్ 3. గుంటూరు 5.19 శాతం, ప్రకాశం 5.38 శాతం, నెల్లూరు 5.51 శాతం . జోన్ 4, చిత్తూరు 4.81 శాతం, కడప 3.47 శాతం, అనంతపురం 3.42 శాతం,కర్నూలు3.79 శాతం, జోన్ 5, అదిలాబాద్ 11.03 శాతం, కరీంమ్‌నగర్ 3.89 శాతం, వరంగల్ 4.81 శాతం, ఖమ్మం 8.88 శాతం, జోన్ 6, మహబూబ్‌నగర్ 5.16 శాతం, రంగారెడ్డి 11.63 శాతం, హైద్రాబాదు 18.06 శాతం, మెదక్ 5.99 శాతం, నల్గొండ 9.87 శాతం, నిజామాబాద్ 10.77 శాతం .

**మ.1.20**

Sir, then I come regular local body employees. Srikakularm 5.4%, Vizianagaram 5.56%, Visakhaptanam 16.60%, East Godavari 7.21%, West Godavari 7.30%, Kurnool 7%, Guntur

3.93%, Prakasam 4.85%, Nellore 4.56%, Chittoor 4.49%, Kadapa 4.88%, Ananthapur 6.59%. Sir, again with regard to Zone-IV. Adilabad 8.67%, Karimnagar 5.47%, Warangal 4.39%, Khammam 7.07%, Mahaboobnagar 3.92%, Rangareddy 15.33%, Hyderabad 13.16%, Nalgonda 3.38%, Nizamabad 4.8% and Medak 9.43%. This is only local body employees. I am reading IVth category, regular urban local body employees. Srikakulam 2.94%, Vizianagaram 2.39%, Visakhapatnam 3.96%, East Godavari 2.12%, West Godavari 4.82%, Kurnool 3.19%, Guntur 1.67%, Prakasam 2.62%, Nellore 2.03%, Chittoor 4.29%, Kadapa 52.38%, Ananthapur 3.92%, Karimnagar .72%, Adilabad .55%, Warangal Nil, Mahaboobgnagar 0.22%, Rangareddy 7.6%, Hyderabad 3.85%, Medak Nil, Nalgonda .98%, Nizamabad .27%. Sir, this is regular urban local body employees. Government NGOs + Class-IV+ others, Srikakulam 3.11%, Vizainagaram 13.19%...

శ్రీ ఎస్. రామలింగారెడ్డి: సర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

CHAIRMAN: What is your Point of Order?

శ్రీ ఎస్. రామలింగారెడ్డి (దొమ్మాట): గౌరవసభ్యులు వెంకటరెడ్డిగారు చదువుతున్న రిపోర్ట్ తెలంగాణాకు ఉద్దేశ్యపూర్వకంగా అన్యాయం చేయాలనుకునేవారు తయారుచేసిన రిపోర్ట్‌గా నాకు అన్పిస్తోంది. 1, 2, 3, 4 జోన్‌లలో తెలంగాణావారు ఉన్నారా అనేది ఒకటి స్పష్టంచేయాలి. 5, 6 జోన్‌లలో తెలంగాణేతరులు లేరా అనేది స్పష్టం చేయాలి.

SRI GADE VENKATA REDDY: We are asking for 610 G.O. I am telling it very seriously. I am placing before the House the facts. Facts should be known to everybody. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే ఏదో ఆంధ్రులు అంతా వచ్చి మీకు రావలసిన ఉద్యోగాలను తీసేసుకుంటున్నారని అనుకుంటున్నారు. గిర్‌గ్లాని రిపోర్ట్‌లోనే ఇవన్నీ ఉన్నాయి. తరువాత East Godavari 2.12%, West Godavari 4.82%, Guntur 1.69%, Prakasam 2.62%, Chittore 4.29%, Kadapa 15.38%, like that I am reading out all this. That is one category of employees. Let us come to the conclusion. Who are all these non-locals? తెలంగాణాలో అంతా ఆంధ్రులే ఉన్నారా? ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలనుండి వచ్చినవారే ఉన్నారా? లేకపోతే నల్గొండ, మెదక్, రంగారెడ్డి మొదలగు జిల్లాలనుండి వచ్చినవారందరూ కూడా నాన్‌లోకల్ కేటగిరీలో, ఓపెన్ కేట గిరీలో వచ్చారా? ఈ విషయాలు మీరు కొంచెం ఆలోచించుకోవాలి. నేను వేరే ఉద్దేశ్యంతో మాట్లాడటంలేదు, మీరు ఆలోచించండి. ఒక ప్రాంతంవారు వచ్చి హైదరాబాద్ జిల్లాలోనో, మరొక జిల్లాలోనో వచ్చి ఉద్యోగాలు చేస్తే వారు తెలంగాణా ప్రాంతంవారు కాదని మనం అనుకోవటానికి అవకాశం ఉందా, లేదా అనేది చెబుతున్నాను. మీరు కన్‌క్లూజన్‌కు రావలసిన అవసరం లేదు. Let us have patience. I am only talking on 610 GO. These

anomalies are there and they should be rectified. The facts should be known to one and all. That is what I am trying to explain to you.

Sir, East Godavari 2.12%, West Godavari 4.82%, Guntur 1.67%, Prakasam 2.62%, Chittoor 4.29%, Kadapa 52.38%. Sir, that is one category of employees. Srikakulam 3.11%, Vizianagaram 13.19%, East Godavari 9.72%, West Godavari 4.47%, Kurnool 5.95%, Guntur 8.72%, Prakasam 4.27%, Nellore 7.26%, Chittoor 3.2%, Kadapa 11.02%, Ananthapur 3.61%, Karimnagar 5.3%, Adilabad 3.02%, Warangal 1.24%, Khammam 3.92%, Mahaboobnagar 2.79%, Rangareddy 11.8%, Hyderabad 24.66%, Medak 1.13%, Nizamabad 3.13%. Sir, that is another category of employees. Sir, then Government employees in zone-V and VI. Mahaboobnagar 5.02%, Rangareddy 10.26%, Hyderabad 13.67%, Nizamabad 10.55%, Adilabad 2.7%, Khammam 8.55%, Nalgonda9.44%, Now, let us come to the question as to who are non-locals.

శ్రీ ఎమ్. సత్యనారాయణరెడ్డి: గౌరవనీయులు వెంకటరెడ్డిగారు చాలా వివరాలు మనకు చెప్పారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. గిర్‌గ్లాని కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ తప్పని చెప్పదలచుకున్నారా లేదా దానిని అమలుచేయాలని వారు అనుకుంటున్నారా? గుంటూరువారు కృష్ణాలో ఉంటే దీని ప్రకారం నాన్‌లోకల్స్ కావచ్చు. ఒక జోన్‌వారు మరొక జోన్‌కు వస్తే నాన్‌లోకల్స్ కావచ్చు. తెలంగాణా ప్రాంతంవారు తెలంగాణాలో నాన్‌లోకల్స్‌గా ఎట్లా అవుతారు? అది మా దురదృష్టం. మీరు తెచ్చి మా నెత్తిన రుద్దిన దురదృష్టం ఏమంటే మా ముల్కీ నిబంధనల ప్రకారం తెలంగాణావాడు ఎక్కడ ఉన్నప్పటికీ మొత్తం తెలంగాణా ప్రాంతానికి వాడు లోకల్, వాడు ముల్కీనే. దానిని రద్దుచేసి దాని స్థానంలో సిక్స్ పాయింట్ ఫార్ములా, జోనల్ సిస్టమ్ మా నెత్తిన రుద్దారు. కిషన్‌రెడ్డిగారు చెప్పారు…………..

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి: ఆరోజు ముల్కీ నిబంధనలు ఏమిటి, యాజిటేషన్స్ ఏమిటి అనే వివరాలు తెలుసు. We should not make it a controversial issue. It is a very sensitive issue.

మ.1.30

I request you to keep all the facts in view. Let us enlighten, let us know the situations, let us know the facts and let us know what is what. I told in the beginning of my speech that I am not attributing motives to any body. I am not blaming any body. I will come to the point. ఆంధ్రదేశంలోని పొలిటికల్ పార్టీస్ కి సంబంధించి ఇద్దరి మధ్య ఇల్ ఫీలింగ్స్ క్రియేట్ చేసి ఒకరి పై ఒకరికి ద్వేష భావం కలిగించే విధంగా మీరు వచ్చి మమ్మల్ని దోచుకున్నారని వాళ్లు వచ్చి మిమ్మల్ని దోచుకున్నారని, మా ఆస్తులంతా కాజేసారని, మా ఉద్యోగాలన్నీ కాజేసారని.... ఇలాంటి ఇల్ ఫీలింగ్స్ మంచిది కాదని చెబుతున్నాను. అందుకే నేను అంటున్నాను, అయ్యా గిర్‌గ్లాని గారు! we are not opposing the report.

(తెరాస సభ్యులచే అంతరాయం)

మీరు మాట్లాడే దానికి నేను మాట్లాడే దానికి తేడా ఉంది. ఈ గిర్‌గ్లాని కమిటి రిపోర్టుకి సంబంధించి డీటెయిల్స్‌లోకి ఇంకా పోవలసిన అవసరం ఉంది. నేను చదివి వినిపిస్తాను.

(తెరాసకు చెందిన శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డిచే అంతరాయం)

ఛైర్మన్: ఇది ఆర్గ్యుమెంట్ కాదు. దయచేసి కూర్చోండి.

శ్రీ గాదె వెంకట రెడ్డి: ఇదిగో మేడమ్! మాకు తెలుసు మేమేమి చెప్పాలనేది. మీరు చెప్పిన ప్రకారం నేను చెప్పేవాడిని కాదు. దయచేసి కూర్చోండి. నేను చెప్పేది వినండి. మీరు ఏదైతే హైదరాబాద్‌కు సంబంధించి మూడు వేల మంది పోలీసులను పంపించాలని అంటున్నారో అందులో తెలంగాణా వాళ్లే దాదాపు 15, 16 వందల మంది ఉన్నారు. Are you sending them out? అది మంచి పద్ధతి కాదు కదా? ఇది మంచి వ్యవహారం కాదు. ఆలోచిద్దాము. తొందరపడతారేమి? గిర్‌గ్లాని కమిటీ రిపోర్ట్‌లో ఏదైనా పొరపాటు ఉందేమో అనామలీస్ ఉన్నాయో చూద్దాము. అందుకని, I am supporting 610 G.O. 610 GO అమలుపరిచే దానిలో బేదాభిప్రాయాలు లేవు. కాని అన్ని విషయాలు కూడా అందరికీ తెలియజెయ్యాలి. పరిస్థితులు ఇట్లా ఉన్నాయని తెలియజెయ్యవలసిన అవసరం ఉంది. అందరి మధ్య ఏవైతే మిస్ అండర్‌స్టాండింగ్స్ ప్రివెయిల్ అయి ఉన్నాయో దానిని తొలగించాలనే భావనతోనే నేను మాట్లాడుతున్నాను తప్పితే వేరే ఉద్దేశ్యం కాదు. అంత కంటే 610 GO కి సంబంధించి గిర్‌గ్లాని కమిటీ నిజంగా ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కి వ్యతిరేకంగా ఏదైనా పొరపాట్లు జరిగితే we are for it. గిర్‌గ్లాని కమిటీ 59 వేల ఉద్యోగాలని పబ్లిక్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. We don't find it anywhere in the report. 59 వేల ఎంప్లాయిస్ అని ఎక్కడా లేదు. Let us not come to that conclusion. ప్రెస్‌లో ఆయన టివి ఇంటర్వ్యూ ఇచ్చి ఈ విధంగా ఫాల్స్ స్టేట్‌మెంట్ ఇస్తారేమిటండీ? That is a different matter. అందుకని, గిర్‌గ్లాని కమిటీ ఏదైతే అన్యాయం జరిగిందని అంటున్నారో దాన్ని ఖచ్చితంగా అమలుపరచవలసిందే. I am also not opposing the suggestion made by them. But we have to keep in the mind the facts. Our stand is that any report, any suggestion, any argument should be subject to the provisions of the Presidential Order and Six Point Formula. That is our stand. దానికి ఏ విధమైన అన్యాయం జరిగితే we will stand behind you.

సార్, ఇంకా డీటెయిల్స్ మాట్లాడాలి. I require further half-an-hour or one hour more. I would like to read so many provisions of the law andreport. అంతా చదవకపోతే చాలా కష్టం అవుతుంది. I request you to allot me another half an hour or one hour time.

ఛైర్మన్: ఇది 610 జి.ఒ మీద 304. ఇంకా పదకొండు మంది మాట్లాడవలసిన పేర్లున్నాయి.

శ్రీ గాదె వెంకట రెడ్డి: మరి మాకు సమయం ఇవ్వకపోతే ఎట్లా?

CHAIRMAN: We will continue the discussion tomorrow. Now, the House is adjourned to meet at 4.30 p.m., today.

{Then the House adjourned at 1.34 p.m., to meet again at 4.30 p.m., today, i.e., Wednesday the 23rd March, 2005}

(మధ్యాహ్న భోజన విరామం అనంతరం సభ సాయంత్రం 4.30 గంటలకు పునఃప్రారంభమైనది.)
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2005, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు

(పరిశీలన - ఆమోదించబడినది)

MR. SPEAKER: Minister for Municipal Administration will now move the Motion for taking into consideration of the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2004.

SRI KONERU RANGA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION): Sir, I beg to move:

"that the Andhra pradesh Municipal Laws (Amendment) Bill, 2004 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Now discussion on the Bill.

శ్రీ కె. కళావెంకట్రావు (ఉణుకూరు): సార్, మంత్రిగారు Objects and Reasons చెబితే, ఆ తర్వాత మేము డిస్కషన్ మొదలు పెడతాం .

MR. SPEAKER : Objects and Reasons are there in the Bill . You are well aware of it. అయినా చెప్పమంటే మంత్రిగారు చెబుతారు.

శ్రీ కె. కళా వెంకట్రావు : సార్, ఆవిధంగా చెప్పడం సాంప్రదాయం, సభా సాంప్రదాయాలను గౌరవించాలి కదా .

MR. SPEAKER : Statement of Objects and Reasons is given in the Bill itself. మినిష్టర్‌గారూ, బిల్లుకు సంబంధించి Objects and Reasons చెబుతారా?

శ్రీ కోనేరు రంగారావు : సాంప్రదాయం ప్రకారం మీరు బిల్లు మూవ్ చేస్తే మాట్లాడే వారు మాట్లాడడం జరుగుతుంది, that is the tradition in the Assembly as far as my knowledge goes. మరి కళా వెంకట్రావు గారేమో దీన్ని ఎక్స్‌ప్లెయిన్ చేయమని కోరుతున్నారు. ట్రెడిషన్‌ను బ్రేక్ చేయకూడదని చెబుతున్నాను, మీరు మాట్లాడిన తర్వాత దాని నుంచి నేను నేర్చుకోవలసి వుంటుంది. So, kindly initiate the discussion, I will try to learn something.

శ్రీ కె. కళా వెంకట్రావు : సార్, సాంప్రదాయం ప్రకారం అడిగాము. చెబితే ఫర్వాలేదు, లేకపోతే డిస్‌కషన్ స్టార్ట్ చేస్తాం .

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, మూడు పాత కార్పోరేషన్స్‌కు సంబంధించి మూడు రకాల చట్టాలున్నాయి. ఆ చట్టాలలో తేడా ఏమీ లేదు. – 1955 లో చేసిన హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ చట్టం ఒకటి వుంది, అదే విధంగా 1979 లో చేసిన విశాఖపట్నం మున్సిపల్ కార్పోరేషన్ చట్టమొకటి వుంది, అలాగే 1981లో చేసిన విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ చట్టం వుంది. వీటిల్లో డిఫరెన్స్ ఏమీ లేదు, ఫీచర్స్ అన్నీ ఒకటే వున్నాయి. అయితే వీటిల్లో డీలిమిటేషన్ లేదు. According to Census, Reservations లేవు, అదే విధంగా dis-qualification లేదు. ఇద్దరు పిల్లలు పుట్టిన తర్వాత మూడో పిల్లను కంటే వారిని disqualify చేసే విషయం ఆ చట్టాలలో లేనందున, ఇప్పుడు సమగ్రంగా అమెండ్ చేసి ఈ బిల్లును పాస్ చేయాలన్నదే ఉద్దేశ్యం . ఈ బిల్లు చాలా చిన్నది. పెద్దలకు కూడా తెలుసు, ఇది వారి టైములోనే జరగాల్సి వుంది, కాని జరగలేదు . స్థానిక సంస్థలకు ఎలక్షన్స్ జరిగేకంటె ముందే ఈ సవరణ చేయాలని ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన అడ్వయిజ్ ప్రకారం ఇవన్నీ చేస్తున్నాం . అందుచేత ఈ బిల్లును తమరి కన్సిడరేషన్‌లో పెట్టాం, దీన్ని చర్చించి పాస్ చేయాలన్నదే మా ఉద్దేశ్యం .

శ్రీ కె. కళా వెంకట్రావు : అధ్యక్షా, హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ యాక్ట్, విశాఖపట్నం, వరంగల్, విజయవాడ కార్పోరేషన్ల యాక్టులన్నింటిని కలిపి ఒకే దాని క్రింద తీసుకొస్తామంటున్నారు, మంచిదే . 2001 సెన్సెస్ ప్రకారం ఈ మున్సిపల్ కార్పోరేషన్స్‌లో డీలిమిటేషన్ తీసుకరావాలని మంత్రిగారు Objects and Reasons లో చెప్పారు. అన్‌అఫీషియల్‌గా ఈ కార్పోరేషన్స్‌లోనే గాదు మున్సిపాలిటీస్‌లో కూడా ఇది కొంత చేపట్టినట్లుగా పేపర్లలో అక్కడక్కడ చూశాం . డీలిమిటేషన్ చేయడానికి సంబంధించి ఏదైనా సైంటిఫిక్ మెథడ్ వుందా? MLAs, M.Ps. కు సంబంధించి డీలిమిటేషన్ చేసేటపుడు గవర్నమెంటు ఆఫ్ ఇండియా వాళ్లు కొంత సైంటిఫిక్ మెథడ్ ఫాలో అవుతున్నారు, ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వాళ్లు కూడా కొన్ని గైడ్ లైన్స్ ఇష్యూ చేస్తున్నారు. ఆవిధంగా మనం కూడా ఏమైనా ఫాలో అవుతున్నామా లేదా అనే విషయాన్ని మంత్రిగారు క్లారిఫై చేయవలసిన అవసరం వుంది. రెండవది – హైదరాబాదులో 100, విశాఖపట్నంలో 50, విజయవాడలో ఎన్ని వున్నాయో నాకు తెలియదు గాని ఈవిధంగా వుండే వార్డ్స్ అన్నింటినీ ఏమైనా enhance చేస్తున్నారా? లేక పాత వాటికే డీలిమిటేషన్ వర్తింపజేస్తున్నారా? అంటే పెరిగినటువంటి జనాభాను ఆ యాభై వార్డ్సుకే సరిపోయేలా చేసేటపుడు సైంటిఫిక్‌గా లేకపోతే ఏమవుతుందంటే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వుమెన్ రిజర్వేషన్స్ విషయంలో న్యాయబద్ధంగా జరగవలసింది జరగదు. కాబట్టి దాన్ని సైంటిఫిక్‌గా తీసుకోవాలని కోరడానికి కారణమది అని మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

2004 డిసెంబర్ 17 నాడు ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ఇప్పుడు అమెండ్‌మెంట్ చేసిన తర్వాత, దీన్ని అమెండ్‌మెంట్-2004 అని అంటారా లేక అమెండ్‌మెంట్-2005 అని అంటారా? టెక్నికల్‌గా ఇక్కడ flaw వుంది కాబట్టి దాన్ని కూడా క్లారిఫై చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. మిగతా వాటిల్లో డిస్‌క్వాలిఫికేషన్ వుంది, హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్‌లో మేయర్‌కు, మిగతా వారికి లేదు దాన్ని కూడా కొత్తగా తీసుకొస్తున్నాం ఈ అమెండ్‌మెంటులో అని చెప్పారు. ఈ డిస్‌క్వాలిఫికేషన్ టెక్నికల్‌గా ఎలా వుంటుందో చెప్పవలసిన అవసరం వుంది. ఎందుకంటే, ఈ యాక్ట్ అమెండ్ అయ్యేసరికి ఐదుగురు, ఆరుగురు పిల్లలుంటే వారికి ఇది వర్తించదా? ఇద్దరు పిల్లలు అన్నది అమెండ్‌మెంటు అమలులోకి వచ్చిన తర్వాతా లేక ఎలక్షన్స్ డిక్లేర్ అయి న తర్వాతా? ఇది ఏవిధంగా వుంటుందనేది టెక్నికల్‌గా ఇందులో ఏమీ చెప్పలేదు. యాక్ట్‌ను అమెండ్ చేసేటపుడు దాన్ని ఎలా టెక్నికల్‌గా తీసుకోబోతున్నారో మినిష్టర్‌గారు చెప్పవలసిన అవసరం వుంది. ఇక్కడ మేయర్‌కు సంబంధించిన విషయం ఒక్కటే చెప్పారు, ఇంతకు ముందు కార్పోరేటర్స్‌ను ఈ యాక్ట్ కింద తీసుకొచ్చారా? లేకపోతే మేయర్, కార్పోరేటర్స్ అందరికి ఈ యాక్ట్ వర్తిస్తుందా? చెప్పవలసిన అవసరం వుంది. డిసెంబర్‌లో పెట్టిన బిల్లును ఇప్పుడు నెమ్మదిగా తాజాగా తీసుకొస్తున్నారు. మొన్న వ్యాట్‌కు సంబంధించిన బిల్లును హౌస్ అడ్జోర్న్ అవుతోందనంగా పెట్టి పాస్ చేసుకుని పోయారు. ఎలక్షన్స్ వస్తున్నాయన్నపుడు ప్రజలకు సంబంధించిన సమస్యలను వెనక్కి నెట్టేయడం జరుగుతోంది. RAFT తీసుకొచ్చారు, నిన్న మొన్న మనం ఇక్కడ మాట్లాడాం. 74వ సవరణ ప్రకారం ఈ మున్సిపాలిటీలను ఏమి చేస్తారన్నది వేరే విషయం . కార్పోరేషన్స్‌కు స్పెషల్ ఆఫీసర్స్ వచ్చారు. లాస్ట్ మంత్ తొమ్మిదో తేదీకే టైము అయిపోందనుకుంటాను అన్ని కార్పోరేషన్స్‌కు , వెనక ఎలక్షన్స్ అయిన రాజమండ్రి లాంటివి ఒకటో రెండో వుంటే వుండాలి తప్ప . ఈ కార్పోరేషన్స్ అన్నింటికీ కూడా ర్యాఫ్ట్ తీసుకొచ్చారు. విశాఖపట్నంకు సంబంధించి స్పెషల్ ఆఫీసర్‌ను వేసి పెట్టారు. ఈ ఎలక్షన్స్ ఎప్పుడు పెడతారన్నది ప్రభుత్వం చెప్పవలసిన అవసరం వుంది. ముఖ్యంగా ఈ డిస్‌క్వాలిఫికేషన్ ఏదైతే హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్‌లో పెడుతున్నారో దాన్ని మేయర్‌కు, అదే విధంగా కార్పోరేటర్స్‌కు వర్తించే విధంగా చేస్తున్నారా? ప్రాస్‌పెక్టివ్ ఎఫెక్ట్‌తో ఇది వస్తుంది, రెట్రోస్పెక్టివ్ ఎఫెక్ట్ దీనికి వుండదు. ప్రాస్‌పెక్టివ్ ఎఫెక్ట్‌లో టెక్నికాలిటీస్ ఏవిధంగా ఉంటాయో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం .ఏ . గఫూర్ (కర్నూలు)ః అధ్యక్షా, ఈ బిల్లు ఉద్దేశ్యాన్ని మేము బలపరుస్తున్నాం . అయితే ఈ బిల్లు ఒక మూడు మాసాల ముందు గతంలో సమావేశమైనపుడు పాస్ చేసి ఉన్నట్లయితే బాగుండేది. ప్రధాన ప్రతిపక్షం మాటిమాటికి ప్రభుత్వాన్ని ఎన్నికలు వాయిదా వేస్తున్నారు, ఎన్నికలు వాయిదా వేస్తున్నారని అంటున్నారు . వాయిదా వేయడానికి కారణం ఇవన్నీ ఫైనలైజ్ కావాలని ప్రభుత్వం అంటోంది. మూడు మాసాల క్రిందట ఈ బిల్లును పాస్ చేసుకుని ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు, గవర్నమెంటుకు కూడా మంచి పేరు వచ్చేది. ఇప్పుడున్న బాడీ పోయిన తర్వాత షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరిగేవి. ఏమైనప్పటికీ ఆలస్యమైనా సరే ఈ కార్యక్రమాలు తలబెట్టడం మంచిదే.

సా.4.40

ఈ బిల్లు పాస్ అయిన తరువాత శాసనసభ మీకు అధికారం ఇస్తుంది. ఆలస్యం కాకుండా ఎన్నికలు జరిపితే బాగుంటుంది. ప్రజాస్వామ్యబద్ధంగా చేస్తే బాగుంటుంది. వార్డ్స్ ఇర్రెగ్యులర్‌గా ఉన్నాయి. కర్నూలు చిన్న కార్పోరేషన్. ఒక వార్డులో నాలుగు వేల మంది, ఇంకొక వార్డులో 30 వేల మంది జనాభా ఉన్నారు. టౌన్ ఎక్స్‌పాన్షన్ అవుతుంటే ఇర్రెగ్యులర్‌గా అవుతుంది. అన్ని వార్డులకు ఒకే పవర్సు ఉంటాయి. దీనిని డీలిమిటేషన్ చేసి జనాభా ప్రాతిపదిక ప్రకారం చేస్తే బాగుంటుంది. పూర్వం వార్డ్స్ ఏమిటి? వార్డ్స్ పెంచుతున్నారా? పాత కార్పోరేషన్లలో అనేక గ్రామాలను ఇతర ఏరియాలకు కలపడం జరిగింది. ఎక్స్‌పాన్షన్ అయింది. జనాభా ఏరియా పెరిగింది. ఉదాహరణకు కర్నూలు కార్పోరేషన్‌లో ఇంకొక గ్రామం కల్లూరును కలిపారు. అక్కడ లక్ష జనాభా ఉంది. పోయినసారి వారికి రిప్రజంటేషన్ లేదు. 44 వార్డులలో అడ్జస్ట్ చేస్తారా? పెరిగిన జనాభాను దృష్టిలో

పెట్టుకొని వార్డ్సు పెంచుతారా, లేదా? స్పష్టం చేయాలని కోరుతున్నాను. రిజర్వేషన్ ఆఫ్ మేయర్ అండ్ రిజర్వేషన్ ఆఫ్ వార్డ్స్‌కు సంబందించినంత వరకు ట్రాన్స్‌పరెంట్‌గా ఉండవలసిన అవసరం ఉంది. గతంలో చాలా అనుమానాలున్నాయి. ఎవరికి ఎంత కావాలంటే అంత మానిప్యులేట్ చేసుకున్నారని ఉంది. ఆ చెడ్డ పేరు రాకుండా చేస్తే మంచిది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి రిజర్వేషన్ చేస్తే మంచిది. బిసి రిజర్వేషన్ పెట్టారు. గతంలో లాటరీ వేసేవారు. అందువల్ల మైనారిటీ ఏరియాలలో ప్రధానంగా వార్డుల్లో వేరే వాళ్ళ రావడం, లేదా బి.సి. లు ఎక్కువుగా ఉండే వార్డుల్లో బిసిలకు రిప్రజంటేషన్ లేకుండా పోయే ప్రమాదం ఉంది. ఒక ఏరియాలో కాన్‌సంట్రేట్ అయి ఉంటారు. అది రిజర్వేషన్ క్రిందకు పోతే బిసి వార్డ్స్ ఏపద్ధతులలో జనాభా లెక్కలు ఉన్నాయి? ఆ పాపులేషన్ ఎలా, ఏమిటి అనేది స్పష్టం చేయాలి. డిజ్‌క్వాలిఫికేషన్‌కు సంబంధించి కార్పోరేటర్సు వరకు అది అమలు చేయడం లేదు. అమలు చేయండి. జనాభాను పరిమితం చేయాలని పెట్టాము. మేయర్ వస్తే వర్తింప చేస్తామని అన్నారు. అది ఖచ్చితంగా వర్తింప చేసే పద్ధతులలో ముందుకు పోవాలి. దీనిని బలపరుస్తాము. మంత్రిగారికి మనవి చేసేదేమంటే, కార్పోరేషన్సు ఫైనాన్షియల్‌గా హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్టణం బాగుండవచ్చు. మిగిలిన కార్పోరేషన్లలో సివిక్ ఎమినిటీస్ సరిగా లేవు. మిగిలినవి సౌండ్‌గా లేవు. ఫండ్సు ఇవ్వాలి. డిఎఫ్ఐడి ఫండ్సు వచ్చాయి. అవి ఖర్చు కాకుండా మురిగిపోతున్నాయి. రు.700కోట్లు మురిగిపోతున్నాయి. పట్టణాలలో ఉపాధి మీద శ్రద్ధ పెట్టి తీసుకుంటే బాగుంటుంది. ఈ బిల్లును బలపరుస్తున్నాము.

శ్రీ మహ్మద్ నాజర్‌వలిః విశాఖపట్టణం, విజయవాడ కార్పోరేషన్‌ల యొక్క యాక్ట్స్‌ను కలిపి ఈనాడు ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. చాలా మంచిది. ఎస్‌సి, ఎస్‌టి యొక్క ప్రాతిపదికన వార్డ్సును విభజించవలసిన అవసరం ఉంది. ఈ వ్యత్యాసాలను, గైడ్‌లైన్స్ ద్వారా నిక్కచ్చుమైన పద్ధతులలో మార్చవలసిన అవసరం ఉంది. విజయవాడ నగరంలో 50 వార్డ్సును 1988లో ఏర్పాటు చేశాము. ఇప్పుడు 60 వార్డ్సుకు తీర్మానం చేశాము. దానిని సవరించాలి. ఆ విధంగా కార్పోరేషన్ తీర్మానం చేశాము. వాటి డివిజన్‌లు పెంచి, వాటిని ఎస్‌సి, ఎస్‌టిలుగా సవరిస్తారా, 50 డివిజన్లను ప్రాతిపదికలుగా తీసుకుంటారా తెలపాలి. మేయర్ ఎన్నిక గత కార్పోరేషన్ నుండి ప్రత్యక్ష ఎన్నిక జరుగుతుంది. పరోక్ష ఎన్నిక పెట్టాలని కనపడుతుంది. అది సరైంది కాదు. మేయర్ ఎన్నిక ప్రత్యక్షంగా ఉండాలని కోరుతున్నాను. 73, 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం మార్చిలో జరగవలసిన ఎన్నికలను వాయిదా వేయడం కరెక్టు కాదు. ఈ సవరణ డిసెంబర్‌లో పెట్టి ఉంటే ఇది వాయిదా పడేది కాదు. కాంగ్రెసు పార్టీని విమర్శించే వారు కాదు. సవరణలో ప్రతిపాదించిన తరువాత ఎన్నికలు ఖచ్చితంగా జరగవలసిన అవకాశం ఉన్నా, వాటిని తొమ్మిది సంవత్సరాలు పొడిగించడానికి అవకాశం కలిగి ఉంది. అలా కాకుండా ఖచ్చితమైన టైమ్‌లో ఎన్నికలు నిర్వహించవలసిన అవసరం ఉంది. దీన్ని పొడిగించడానికి ఖచ్చితమైన పద్ధతులు పాటించాలని కోరుతున్నాను. ఈ బిల్లును మా పార్టీ తరపున ఆమోదిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రిః

جناب سیداحمد پاشاہ قادری ۔ اس بل کے تعلق سے میں یہ کہنا چاہتا ہوں کہ جو نئے حلقوں کی حد بندی کی جارہی ہے اسمیں کئی بے قاعدگیاں ہیں اسکا کوئی معیار نہیں ہے ۔ کوئی رول نہیں ہے سب کو نظر انداز کردیا گیا ۔ جیسے اضلاع میں بودھن ' نظام آباد ' محبوب نگر اور کدری میں حد بندیاں کی گئی اسمیں کئی مقامات پر مسلمانوں کی آبادی زیادہ ہوتی ہے تو اس کو توڑ کر دوسرے حلقہ میں ملادیا جاتا ہے اور ووٹرس کی تعداد میں کوئی یکسانیت نہیں ہے ۔ شہر حیدرآباد میں خود میرے حلقہ میں چارمینار میں راجندر میونسپلٹی ہے اسکا حدود جغرافیائی اعتبار سے جو وارڈ بنایا گیا وہ مناسب طریقہ سے نہیں بنایا گیا ۔ اضلاع جیسے بھینسہ'عادل آباد اور کریم نگر میں حلقوں کی جو حدود بندی کی گئی ہے وہ صحیح اور مناسب ڈھنگ سے نہیں بنائی گئی ہے۔ جہاں پر ہماری آبادی میں اضافہ ہوتا ہے اُس کو توڑ کر مسلمانوں کی آبادی کے حساب سے حد بندی کی جائے ۔ حد بندیاں غیر مناسب طریقہ سے بنانے کی وجہہ سے ہماری اکثریت نہ ہونے کے برابر ہے ۔ اسمبلی ' پارلیمنٹ اور میونسپلٹیز میں ہمارے نمائندے منتخب ہوکر نہں آسکتے کیونکہ جس علاقہ میں مسلمان زیادہ ہوتے ہیں اُن علاقوں کو دوسرے حدود میں تقسیم کر دیئے ہیں۔ اور اکثر یہ بھی دیکھا جاتا ہیکہ مسلمانوں کی جس حلقہ میں زیادہ تعداد رہتی ہے ان حلقوں میں بی ۔سی ' ایس ۔سی ۔ یا خواتین کیلئے مختص کردیتے ہیں' آبادی کے تناسب کےحساب سے حد بندی نہیں کی جاتی ہے ۔ شہر حیدرآباد میں جن حلقوں میں ہماری آبادی زیادہ ہوتی ہے اُن حلقوں کو بی۔سی۔ ' ایس۔سی اور خواتین کیلئے مختص کر دیئے گئے ہیں ۔ ان علاقوں میں ان لوگوں کی آبادی ایک فیصد سے بھی کم رہتی ہے ۔میں حکومت کوتوجہہ دلانا چاہتا ہوں کہ شہر حیدرآباد اور اضلاع میں حدود بندی کا بل وقت سے پہلے لایا جاتا تو الیکشن مقررہ وقت پر کروائے جاسکتے تھے ۔ یہ بل تاخیر سے لایا گیا جس کی وجہہ سے الیکشن کو ملتوی کرنا پڑا ۔آپ اعلان کرتے ہیں کہ 6 مہینے کے اندر الیکشن ہوسکے ' الیکشن مقررہ وقت پرکروایا جائے گا۔ میونسپلٹی کو اختیارات نہیں ہے بلکہ کمشنر کو اختیارات دیئے جاتے ہیں ۔ منتخب نمائندہ کو اختیارات سے محروم رکھا جاتا ہے ۔ شہر حیدرآباد اور میونسپلٹی کامعاملہ ہمارے سامنے ہے تین ' تین مہینوں تک کوئی میٹنگ نہیں ہوتی پھر عوامی مسائل کو کہاں اٹھائیں اور کس مقام پر اٹھائیں ؟ جنرل باڈی کی میٹنگس وقت پر ہونگے تو عوامی مسائل حل ہوسکتے ہیں ۔ کمشنر کو زیادہ اختیارات دیئے گئے ہیں عوام کے منتخب نمائندوں کو اختیارات نہیں دیئے گئے ۔ اسٹانڈنگ کمیٹی کو اختیارات نہیں ہیں ۔ میونسپل کا جو ترمیم بل پیش کیا گیاہے اسمیں مجلس اتحادالمسلمین کی جانب سے یہ تجویز رکھتا ہوں کہ حد بندیاں کرتے وقت سیکولر طریقہ سے حد بندی کی جائے اور آبادی کے تناسب سے اور جغرافیہ حد کی بناء پرکیا جائے تو مناسب ہوگا ۔

---

సా 4.50

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లు వున్నటువంటి పరిస్థితులలో మంచిదే, కాని మంత్రిగారు ఎన్నికల ముందు పెడుతున్న బిల్లు ఈరకంగా వుండకూడదు. సమగ్రంగా వుండవలసిన అవసరం వుందని నేను భావిస్తున్నాను. ప్రధానంగా ఈ రోజు కార్పోరేషన్స్‌కి సంబంధించి మేయర్‌కు ఏ రకమైనటువంటి అధికారాలు లేవు. కమీషనర్‌కు వుంటాయి గాని మేయర్‌కు ఏ విధమైన అధికారాలు వుండవు. 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఎన్నికైన ప్రజాప్రతినిధులకు చాలా ఇంపార్టెన్స్ ఇవ్వవలసిన అవసరం వుంది. అటువంటి పరిస్థితులలో వారికి ఇంపార్టెన్స్ ఇవ్వకుండా మునిసిపల్ కమీషనర్ ద్వారా ఏ ప్రభుత్వం వచ్చినా, ఆ ప్రభుత్వాలే అధికారాలను దగ్గర పెట్టుకొని మేయర్‌ను ఒక కీలుబొమ్మగా వాడుకున్న పరిస్థితులలో ఒక సమగ్రమైన చట్టమును

తీసుకురావలసిన అవసరం వుందని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను. ఈ రోజున రాష్ట్రంలోని ఐదు కార్పోరేషన్స్ గురించి మీరు చెప్పారు. నాకు తెలిసినంత వరకూ అనేక రకాల ఆర్డినెన్స్‌లు కూడా వచ్చాయి. కడపలో వున్న మునిసిపాలిటీని, మునిసిపల్ కౌన్సిల్‌ను డిసాల్వ్ చేశాము. అవి కార్పోరేషన్స్ అయినప్పుడు దానికి సంబంధించిన బిల్స్‌ను పెట్టి వున్నట్లయితే బాగుంటుంది. మరి మీరు ఇప్పటికీ పెట్టకపోతే ఈ నెల 28వ తేదీతో టైం అయిపోతుంది. ఎలక్షన్స్ ఎప్పుడు పెడతారు? అసెంబ్లీలో ఎప్పుడు బిల్లు తీసుకువస్తారు? ఎప్పుడు బిల్లు పెడతారు? ఆర్డినెన్స్ ఎందుకు ఇప్పుడు? మన దగ్గర ఒక చట్టము తీసుకొని వచ్చినప్పుడు మరలా ఆర్డినెన్స్ రూపంలో మనం ఎందుకు ప్రజల ముందుకు వెళతాము? ఆర్డినెన్స్ తీసుకువచ్చి, విధానాలు మార్చి. ఈ రోజున అసెంబ్లీ నడుస్తున్నప్పుడు ఇప్పటికే కడపను కార్పోరేషన్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ఈ రోజున ఐదు కార్పోరేషన్‌లకు సంబంధించి ఇందులో అవకాశం ఇచ్చాము. కడపను కార్పోరేషన్ చేయాలని అనుకుంటున్నాము. ఈ రోజున నిజంగా గందరగోళంలో వున్నాము. రాష్ట్రంలో ఎన్ని కార్పోరేషన్‌లు చేయబోతున్నారు? ఏ బేసిస్‌లో చేయబోతున్నారు? జనాభా ఎంత వుంటే కార్పోరేషన్ వుండాలి? జనాభా ఆధారంగా ఎన్ని డివిజన్స్ వుండాలి? ఈ రకంగా ఎక్కడా లేదు. ఈ రోజున జనాభా ఆధారంగా కార్పోరేషన్స్‌కి సంబంధించి మీరేమైనా లిమిటేషన్స్ పెట్టుకున్నారా? ఆ బేసిస్‌లో చూసినట్లయితే కడప కంటే ముందే ఇంకా అనేక నగరాలు ఈ రోజున కార్పోరేషన్‌లు కావలసిన అవసరం వుంది. మీరు చేయండి, వద్దనడం లేదు, చేయండి. మిగతా పట్టణాల పరిస్థితి ఏమిటి? ఆ పరిస్థితులు వున్నప్పుడు......

( అంతరాయం )

నేను కడపను వద్దు అనడం లేదు, చేయమంటాను కాని మిగతా పట్టణాల పరిస్థితి కూడా చూడవలసిన అవసరం వుంది. ఆ ప్రజలు కూడా సహజంగా ఎక్స్‌పెక్ట్ చేస్తారు. మా పట్టణం కూడా కార్పోరేషన్ అవుతుందేమో అనే ఆలోచనతో ఆ ప్రజలు కూడా ఆశ పడతారు, ఎక్స్‌పెక్ట్ చేస్తారు. కాబట్టి అది కూడా చేయవలసిన అవసరం వుంది. ఈ రోజున వార్డ్స్ కూడా సైంటిఫిక్‌గా డివైడ్ కావడం లేదు. ఈ రోజున హైదరాబాదులో కొన్ని డివిజన్స్‌కు చాలా తక్కువ పాపులేషన్ వుంది, మరికొన్ని డివిజన్స్‌కు ఎక్కువ పాపులేషన్ వుంది. ఈ మధ్య కొంత మార్చారు, ఇంకా మరింతగా, సైంటిఫిక్ సిస్టంలో తీసుకు రావలసిన అవసరం వుంది. రిజర్వేషన్ సిస్టం కూడా ఇంకా సైంటిఫిక్‌గా తీసుకురావలసిన అవసరం వుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇకపోతే మేయర్ ఎలక్షన్స్‌కు సంబంధించి కౌన్సిల్ విషయంలో ఇండైరెక్ట్ ఎలక్షన్ అని అంటున్నారు. పేపర్లో రెగ్యులర్‌గా రకరకాల వార్తలు వస్తున్నాయి. ఎన్నికల ముందు మునిసిపల్ డిపార్టుమెంట్‌కు సంబంధించి ఈ రకమైన పుకార్లు రావడం, ఒక రకమైన చర్చ కావడం ఇది మునిసిపాలిటీలకు సంబంధించి గాని, నగరాల అభివృద్ధికి సంబంధించి గాని ఆరోగ్యప్రదమైన పరిణామం కాదు. కాబట్టి ప్రభుత్వం మునిసిపాలిటీలకు సంబంధించి ఏ విధమైన విధానాలు అవలంబించబోతుంది? ఏవేవి కార్పోరేషన్‌లు చేయబోతున్నారు? ఏవేవి కౌన్సిల్స్ వుండబోతున్నాయి? ఎలక్షన్స్‌కు సంబంధించి డైరెక్ట్ ఎలక్షనా, లేక ఇండైరెక్ట్ ఎలక్షనా? వార్డ్స్‌కి సంబంధించి జనాభా తక్కువగా వుండేవి నలభై ఆరు వరకూ వున్నాయి. కూకట్‌పల్లిలో జనాభా ఎక్కువగా వుంటుంది కాని వార్డ్స్ తక్కువగా వున్నాయి. కాబట్టి సైంటిఫిక్ సిస్టమ్‌లో ఈ యొక్క కౌన్సిల్‌లో వార్డ్స్ డివైడ్ చేయడంలోగాని, కార్పోరేషన్స్ ఏర్పాటు చేయడంలోగాని, లేక కార్పోరేషన్‌కి సంబంధించిన డివిజన్స్‌ను ఏర్పాటు చేయడంలో గాని ప్రభుత్వం ఆలోచన చేసి, ఒక సమగ్రమైన చట్టమును తీసుకొని రావాలి. ఎలక్షన్స్‌కు సంబంధించి ఒక నిర్దిష్టమైన పద్ధతులలో ఎలక్షన్స్ జరిగే విధంగా ఈ చట్టమును తీసుకురావలసిన అవసరం వుంది. ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా ఆ ప్రభుత్వం యొక్క దయాదాక్షిణ్యముల పైన ఆధారపడి ఎలక్షన్స్ జరగకూడదు. నిర్దిష్టమైన కాల పరిమితిలో ఎలక్షన్స్ జరగాలని, ఆ రకంగా చట్టములో మార్పులు తీసుకురావాలని చెప్పి మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ. గోవింద నాయక్ (ఖానాపూర్): ( ముందుగా లంబాడీ భాషలో రెండు నిమిషాల పాటు ప్రసంగించారు.)

(At that time some of the Hon'ble Members pointed out that no translation is available)

MR. SPEAKER: He is speaking in local dialect. Translation is not available. He wants to make known others the spirit of the language.

శ్రీ ఎ. గోవింద నాయక్ ః అధ్యక్షా, తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి ఒక విషయమును తీసుకురావలసిన అవసరమున్నది. భారతదేశంలోనే కాదు, ప్రపంచములోనే ఒకే విధంగా మాట్లాడే లంబాడీ భాష సార్ ఇది. మరాఠీ వారు మరాఠీ మాట్లాడతారు, తమిళనాడు వారు తమిళ్ మాట్లాడతారు, కర్నాటక వారు కన్నడం మాట్లాడతారు. ఇండియాలోని ముస్లిమ్స్ ఉర్దూలో మాట్లాడతారు. ప్రపంచములోని నా జాతి, కమ్యూనిటీ వారందరూ ప్రపంచ దేశాలన్నింటిలో కూడా ఒకేలాగ మాట్లాడే భాష ఇది. ఇంత గొప్ప భాషకు లిపి లేకపోవడం నిజంగా దురదృష్టకరమని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ అవకాశం కలిగిస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ ః అనుమతి వుంది, మాట్లాడండి.

శ్రీ ఎ. గోవింద నాయక్ ః అధ్యక్షా, మీరు అన్నందుకే నేను ఈ విషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విషయాలను ప్రపంచము దృష్టికి తీసుకొని వెళ్లడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను. మునిసిపల్ మంత్రిగారు ఎంతో మంచి బిల్లును ప్రవేశపెట్టారు. 2001 సెన్సస్ ప్రకారం యస్‌సి., యస్‌టి., బిసి.,లకు ఇందులో అవకాశం కల్పించాలి. వారి కొరకు మనస్ఫూర్తిగా ఈ బిల్లును బలపరుస్తున్నాను. ఒక్కొక్క జాగాలో యస్‌టి.,లకు రిజర్వేషన్‌లు చేస్తున్నారు గాని నామినేషన్ వేయడానికి ఒక్క యస్‌టి., క్యాండిడేట్ కూడా లేని పరిస్థితి వుంది. ఏ విధంగా ప్రభుత్వం ఫుల్‌ఫిల్ చేసి, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పూర్తి చేస్తారో మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ అవకాశం కలిగించినందుకు మీకు, ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః అధ్యక్షా, మునిసిపల్ శాఖామాత్యులు శ్రీ కోనేరు రంగారావు గారు తీసుకువచ్చిన ఈ బిల్లును మనమందరమూ ఆమోదించవలసిన మంచి బిల్లు. 1994 అక్టు, 1955 అక్టు, 1979 అక్టు, 1981 అక్టు వీటన్నింటినీ కూడా సమన్వయం చేసి, మేయర్ పదవికి అర్హత కల్పించడం, ఇప్పటివరకూ ఛైర్‌పర్సన్స్ కానీ, వార్డ్స్ కౌన్సిల్ కాని, కార్పోరేషన్స్‌లో కార్పోరేటర్స్ వరకూ ఈ నిబంధన వర్తిస్తూ వచ్చింది. ఈ రోజున మేయర్‌ని కూడా దీనిలో ఇంక్లూడ్ చేయడం, జనాభా నియంత్రణ మీద ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే మనకు మంచిది. వార్డ్‌లలో జనాభాకు సంబంధించి కొన్ని వార్డ్‌లలో జనాభా మూడు వేలు వుంటున్నారు. ఇంకొక వార్డ్‌లో తొమ్మిది వేల మంది ఓటర్లు వుంటున్నారు. ఈ విధంగా వుండడం వలన సరైన న్యాయం వుండాలి. ఫండ్స్ విషయంలో గాని, మిగతా విషయాలలో గాని హెచ్చుతగ్గులు వస్తున్నాయి. వీటన్నింటినీ క్రమబద్ధీకరించేటటువంటి ఉద్దేశ్యముతో ఈ బిల్లును తీసుకొని రావడం జరిగింది. యస్‌సి.,లకు, యస్‌టి.,లకు ఎప్పటి నుండో కూడా ఈ రిజర్వేషన్స్ చేసే దానికి ఒక లైన్ ఆఫ్ యాక్షన్ వుండేది. బిసి.,లను మాత్రం ఇప్పటివరకూ లాటరీ సిస్టంలో తీసుకున్నారు. వీళ్లను కూడా దీనిలో జతచేసి 2001 సంవత్సరములోని జనాభా ఆధారంగా ఈ లెక్కలను పెట్టుకొని, వార్డ్స్ డివిజన్, వార్డ్స్ రిజర్వేషన్ చేయడమనేది చాలా ముదావహం అని మనవి చేస్తున్నాను.
సా. 5.00

గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ రిజర్వేషన్స్ గురించి కాని, స్థానిక సంస్థల వ్యవహారాలను గురించి కాని వారు పట్టించుకోని విషయం అందరికీ తెలుసు. స్థానిక సంస్థల పట్ల సరియైన అవగాహన , పరిపక్వత కావాలని నేను అనుకుంటున్నాను. నేను ఎవరినీ వుద్దేశించి అనలేదు, గత ప్రభుత్వం చెయ్యని ప్రభుత్వం అని అన్నాను. దీనిపట్ల సరియగు అవగాహన లేకపోవడమే కాకుండా, చిన్న చూపు వుండబట్టే ఈ యాక్ట్‌లో యింతవరకు మార్పులు రాలేదు. అందుకే రంగారావుగారు పురపాలక సంఘాలలోని పేదవారిని ఆదుకోవడం కోసం రు. 1200 ఆదాయం లెక్కన,తెల్ల కార్డులు వున్న వారందరికి కుళాయిలు శాంక్షన్

యివ్వడం ఈ గవర్నమెంట్‌లోనే జరిగింది తప్ప మరే గవర్నమెంట్‌లోను జరగలేదు. ర్యాఫ్ట్‌కు సంబంధించి సరియగు అవగాహన లేక దాన్నొక బూచి లాగా చూస్తున్నారు. సరియగు అవగాహన పెంచుకోవలసిందిగా సభాముఖంగా తెలియజేస్తున్నాను. ర్యాఫ్ట్ అనేది పక్కన వుండే అధికారం మాత్రం కాదు. జిల్లా అధికారులందరిని సమన్వయపరచి , అన్ని డిపార్ట్‌మెంట్స్‌ను సమన్వయపరుస్తుంది. పురపాలకసంఘం ఛైర్‌పర్సన్‌కు గాని, కమిషనర్‌కు గాని జిల్లా అధికారులందరినీ కలిసి సమన్వయం చేసుకునే అవకాశం వుండదు. మునిసిపల్ కమిషనర్‌కు కలెక్టర్, ఆర్‌డివో, యుస్‌ఇ, డియంహెచో మొదలైన అధికారులను కలిసే అవకాశం వుండదు. ర్యాఫ్ట్ వీరందరిని సమన్వయం చేస్తుంది. ఆర్ అండ్ బి వారు రోడ్డు వేస్తే , మునిసిపల్ డ్రైనేజ్ వారు తవ్వుతారు. అలా కాకుండా వీరందరినీ కలిపే సమన్వయ శక్తి ర్యాఫ్ట్ . రాజీవ్ నగర బాట ద్వారా పట్టణాలను అభివృద్ధి చేయడం కోసం ర్యాఫ్ట్ వీరందరినీ సమన్వయం చేస్తుంది. ప్రభుత్వం యొక్క ఆశయాన్ని ఈ బిల్లులో పొందుపరచారు కాబట్టి అందరూ ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డిరాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, తమ ద్వారా మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారైన కోనేరు రంగారావు గారిని అభినందిస్తూ ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను.

( మెట్‌పల్లిని మునిసిపల్ కార్పొరేషన్ చేయమనండి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి కామెంట్స్ )

మెట్‌పల్లిని మునిసిపల్ కార్పొరేషన్ చేయండి అంటే రంగారావు గారికి అబ్జెక్షన్ వుండకపోవచ్చు. అపోజిషన్ అంటూ లేని మొట్టమొదటి బిల్లును బహుశా నేను చూస్తున్నాను. అందుకు కోనేరు రంగారావు గారిని అభినందిస్తున్నాను. ప్రధాన ప్రతిపక్షం ఒకటి, రెండు సజెషన్స్ యిచ్చింది తప్ప ఎక్కడా క్రిటిసైజ్ చేయలేదు. కిషన్ రెడ్డిగారు కూడా ఎక్కడా క్రిటిసైజ్ చేయలేదు. ఇంత మంచి బిల్‌ను ప్రతిపాదించినందుకు వారికి మరొక సారి నా అభినందనలు. ముస్లిమ్స్‌కు రిజర్వేషన్స్ లేవు సర్. ఒకసారి ముస్లిమ్స్ రిజర్వేషన్స్ చేయగా హైకోర్ట్ స్ట్రక్‌డౌన్ చేసింది. ముస్లిమ్స్‌కు రిజర్వేషన్స్ కల్పించడానికి అవకాశం వుంటే కనీసం ఐదు శాతం, రెండు శాతం అయినా పెట్టండి. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌లో ముస్లిమ్స్ కనబడతారు. ఊర్లలో ముస్లిమ్ మెంబర్స్ గెలవలేరు. అందువల్ల ముస్లిం రిజర్వేషన్ కల్పించవలసిందిగా కోరుతున్నాను. లాటరీల విధానం వుండకూడదని యిప్పటివరకు చర్చ జరిగింది. యస్‌సి, యస్‌టి, బిసి, వుమెన్ రిజర్వేషన్స్‌కు సంబంధించి లాటరీ తీస్తే బాగుంటుంది. ఎందుకు చెబుతున్నానంటే స్వాతంత్ర్యం వచ్చి యిన్ని సంవత్సరాలు గడిచినా హరిజన బస్తీ నుండి ఒక మెంబర్‌ను, గిరిజన బస్తీ నుండి ఒక మెంబర్‌ను పెట్టడం కాకుండా లాటరీ తీసినట్లయితే వారికి ఎక్కడ వచ్చినా అది రిజర్వ్డ్ సీటు అవుతుంది. లాటరీ విధానంలో వార్డ్స్‌కు ఈక్వల్ ప్రపోర్షన్‌లో డిసైడ్ చేయాలని మనవి చేస్తున్నాను. కరీంనగర్ మునిసిపాలిటీని మునిసిపల్ కార్పొరేషన్‌గా డిక్లేర్ చేస్తామని అన్నారు. వీటితోబాటు అక్కడ కూడా ఎలక్షన్స్ పెట్టవలసిందిగా మనవి చేస్తున్నాను. వార్డ్స్‌లో ఓటర్స్ సంఖ్య కూడా ఈక్వల్‌గా వుండాలి. ఉదాహరణకు ఒక మునిసిపాలిటీలో 10 వార్డులు వుంటే వార్డ్స్ డివైడెడ్ బై టోటల్ ఓటర్స్ చేసి ఆ ప్రకారం రిజర్వేషన్స్ పాటించవలసిందిగా కోరుతున్నాను. ఈ బిల్లును సమర్థిస్తూ, మంత్రిగారిని అభినందిస్తూ, తమకు నమస్కారాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. అధ్యక్షా, మెట్‌పల్లిని మునిసిపాలిటీగా డిక్లేర్ చేసినందుకు కోనేరు రంగారావు గారికి ధన్యవాదాలు, నమస్కారాలు. దేవేందర్ గౌడ్ గారేమో మెట్‌పల్లిని మునిసిపల్ కార్పొరేషన్ చేయాలని అంటున్నారు. వారు రిజొల్యూషన్ పెడితే, ధన్యవాదాలు.

శ్రీ జి. శాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్): అధ్యక్షా, మునిసిపల్ కార్పొరేషన్ యాక్ట్ హైదరాబాద్ మేయర్ గారికి కూడా వర్తిస్తుందా? ఇద్దరిని మించి సంతానం వుండకూడాదనేది ఈ బిల్‌లో నిర్దేశించింది హైదరాబాదు మేయర్ గారికి కూడా వర్తిస్తుందా? 2001 జనాభా ప్రాతిపదికన డిలిమిటేషన్ ఆఫ్ వార్డ్స్ చేసినప్పుడు కొంత కన్‌ఫ్యూజన్ ఏర్పడింది. మొట్టమొదట నవంబర్, డిసెంబర్‌లో చేసినప్పుడు ఆల్వాల్‌లో 28 వార్డులు వుంటే, అవి 24 చేశారు. మాల్కాజ్ గిరిలో 32 వార్డులు వుంటే

వాటిని తగ్గించారు. కుక్కట్‌పల్లిలో కూడా తగ్గించారు. మరలా విభజన చేసినప్పుడు ఆల్వాల్‌లో 28కి గాను 40 చేశారు. మల్కాజ్‌గిరిలో 32 కి 39, కుక్కట్‌పల్లిలో 32కి 46 చేశారు. ఒక కౌన్సిలర్‌కు 5000 మంది ఓటర్స్ వుంటే, మరొక కౌన్సిలర్‌కు 2000 మంది ఓటర్స్, ఈ విధానంలో కన్‌ఫ్యూజన్ ఏర్పడుతోంది. హైదరాబాదు సివారు ప్రాంతాలలో కొందరు కౌన్సిలర్లు 2000 జనాభాకు, కొందరు 5000 జనాభాకు ఈరకంగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కౌన్సిలర్స్‌ను పెంచడం వల్ల నాణ్యత ఏమీ పెరగలేదనే విషయం మనవిచేస్తున్నాను. నగరమేయర్, డెప్యూటీ మేయర్‌లకు యిద్దరిని మించి సంతానం వుండరాదన్నది ఏ సంవత్సరం, ఏ తేదీ నుండి పరిగణనలోనికి తీసుకుంటారు? అంతే కాకుండా హైదరాబాదు నగరంలో మైనారిటీస్ అధికంగా వున్నారు. వారిలో బహుభార్యత్వం కారణంగా సంతానం ఇద్దరికంటే ఎక్కువగా వుండే అవకాశం వుంది. వారు మేయర్ పదవికి పోటీ చేయవచ్చా? ఈ విషయంలో క్లారిఫికేషన్ కావాలి. 74వ ఎమెండ్‌మెంట్ ద్వారా సంక్రమించిన అధికారాలను మేయర్లకు పూర్తిగా యిస్తారా?

శ్రీ యం . సత్యనారాయణ రెడ్డి: మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను సంపూర్ణంగా బలపరుస్తూ వారికి చిన్న సూచన చేయదలచుకున్నాను. వరంగల్ కార్పొరేషన్ నుండి నేను ఎం.ఎల్.ఏగా గెలిచి వచ్చాను సర్. మా కార్పొరేషన్‌ను ఆనుకొని, దాదాపు కలిసిపోయి భీమారం, గోపాల్‌పూర్, ఏనుమాముల , ఈమూడు గ్రామాలు వున్నాయి. కానీ అవి గ్రామ పంచాయతీలు కావు. కాజాపేట్ గ్రామపంచాయతీలో ఓట్లు చాలా తక్కువ . మెట్టుగుట్టలో అన్ని ఓట్లు కలిపి 500 మాత్రమే. ఆ అయిదొందలు ఓట్లు కార్పొరేషన్‌లో కలుస్తాయి. 500 ఓట్లు వున్నా గ్రామ పంచాయతీగా పట్టించుకోరు. కార్పొరేషన్ అంటారు. కార్పొరేషన్‌వారు అక్కడికి పోరు. వారికి యిబ్బ ందులు ఏర్పడుతున్నాయి. భీమారం, గోపాల్‌పూర్, ఏనుమాముల పూర్తిగా మునిసిపల్ కార్పొరేషన్‌లో విలీనమై వున్నాయి. కాబట్టి వాటిని రాబోయే ఎన్నికలలోగా కార్పొరేషన్‌లో కలపాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, బలహీనవర్గాల రిజర్వేషన్‌కు సంబంధించి 2001 సంవత్సరపు జనాభాకు అనుగుణంగా వార్డుల విభజన జరగాలనే ఆలోచనతో ప్రభుత్వం ప్రత్యేకంగా కార్పొరేషన్స్‌కు సంబంధించి ఈ చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

ఇది మునిసిపల్ కౌన్సిల్‌లోకి వస్తుంది.

సా 5.10

ఇది ఆలోచన బాగుంది. అందులో ఎవరికీ ఎటువంటి అభ్యంతరం లేదు. అన్ని రాజకీయ పక్షాలు కూడా సమర్థిస్తున్నట్లు కనిపిస్తున్నది. నేను గౌరవ మంత్రివర్యులను కోరేది 73, 74 వ రాజ్యాంగ సవరణ అమలులోకి వచ్చిన తరువాత ఇంతకు ముందు రెండు ఎన్నికలు జరిగాయి. రేపు జరగబోయేది జరిగితే మూడవది. రిజర్వేషన్ ప్రక్రియ అన్నది రొటేషన్ పద్ధతి ద్వారా అమలు చేయబడుతోంది. గత రెండు పర్యాయాలు ఏ మునిసిపల్ వార్డు కానీ, ఏ మునిసిపల్ కౌన్సిల్ కానీ, ఏ మునిసిపల్ కార్పొరేషన్ కానీ, బలహీన వర్గాలకు కానీ, మహిళలకు కానీ రిజర్వేషన్ కాకుండా ఉండి ఉన్నట్లయితే ఈ పర్యాయం అదే విధంగా బలహీన వర్గాలకు, మహిళలకు రిజర్వేషన్ అయ్యే అవకాశం ఈ రోజు 73, 74 వ రాజ్యాంగ సవరణకు అనుగుణంగా మనం అవకాశం కోల్పోతాము. గతంలో ఏ మునిసిపాలిటీలు కానీ, వార్డులు కానీ, కార్పొరేషన్లు కానీ, మహిళలకు లభింపబడని రిజర్వేషన్ ఇప్పుడు పొందలేకపోతారు. ఇందులో లీగల్ కాంప్లికేషన్ ఇన్వాల్వ్ అయి ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీనిని లీగల్‌గా స్క్రూటినీ చేయించాలి. ఇందులో 73, 74 రాజ్యాంగ సవరణ రొటేషన్ పద్ధతి ద్వారా అమలుపరచవలసిన ప్రక్రియకు ఏ విధమైన విఘాతం లేదు. Please get it examined keeping in view the 73rd and 74th Amendments.

2001 జనాభా రిజర్వేషన్ ప్రక్రియ కోరుకోవడం సమంజసం. బాగుంది. కానీ గత రెండు పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. మా జగిత్యాల నియోజక వర్గానికి సంబంధించి ఒక ఉదాహరణ చెబుతున్నాను. గత రెండు పర్యాయాలు మహిళల రిజర్వేషన్ కాలేదు. ఈసారీ అదే విధంగా మహిళల రిజర్వేషన్ కాకుండా పోయే అవకాశం ఉంది. కరీంనగర్ ఈ సారి కార్పొరేషన్ కాబడుతోంది. అది కానీ, మునిసిపల్ కౌన్సిల్ గానీ ఉన్నట్లయితే గత రెండు పర్యాయాలు అది బలహీన వర్గాలకు రిజర్వేషన్ కాబడలేదు. ఈసారీ అదే విధంగా బలహీన వర్గాలకు రిజర్వేషన్ కాకుండా పోయే అవకాశం ఉంది. మీ ఎమెండ్‌మెంట్ ఏదైతే ఉన్నదో గత రెండు పర్యాయాలు అవకాశం లభింపబడని మునిసిపల్ కౌన్సిల్ కానీ, కార్పొరేషన్ కానీ బలహీన వర్గాలు కానీ మహిళలు కానీ వారు అవకాశం కోల్పేయే అవకాశం ఉన్నదా, లేదా? Please examine. That is only my suggestion,

శ్రీ కోనేరు రంగారావు:– అధ్యక్షా, పెద్దలు చాలా సజెషన్స్ ఇచ్చారు. ముఖ్యంగా గౌరవ సభ్యులు కళా వెంకట్రావు గారు చర్చను ప్రారంభిస్తూ 2004 డిసెంబరులో ఈ బిల్లు ఇక్కడ ఇంట్రడ్యూస్ చేశారు. అప్పడు పాస్ కాలేదు., మళ్లీ మీరు ఇవ్వాళ ఇంట్రడ్యూస్ చేస్తున్నారు. ఈ బిల్లును 2004 అంటారా? 2005 అంటారా అని చెప్పి వారు అడగడం జరిగింది. ఇది 2005 బిల్లుగానే పరిగణించడం జరుగుతుంది. అప్పుడు పాస్ కాలేదు. దానికి కారణాలు కానీ, ఎవరు కారణం అని కానీ నేను చెప్పదలచుకోలేదు. ఆనాడు ఇది సభలో చర్చకు రాలేదు. అందువల్ల పాస్ కావడం కష్టం అయింది. అందుచేత ఇవ్వాళ ఈ బిల్లు పాస్ చేస్తున్నాము. సభ్యులు చెప్పిన అనేక సజెషన్స్ ఉన్నాయి. ఎలక్షన్ కమిషనర్‌ను సజెస్ట్ చేశారు. వార్డ్స్ డీలిమిటేషన్స్ కానీ, డిస్‌క్వాలిఫికేషన్ విషయంలో కానీ అదే విధంగా రిజర్వేషన్స్ విషయంలో కానీ ఇవన్నీ సైంటిఫిక్‌గా జరగాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఈ సవరణ ద్వారా గౌరవసభ్యులు ఎవరూ కూడా అనుమానం పడవలసిన అవసరం లేదు. అది ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన సలహా మేరకు చేస్తున్న చట్టం. ఈ చట్టంలో ఎవరూ డీవియేట్ కావడానికి అవకాశం ఉండదు అని గౌరవ సభ్యులకు వేరే చెప్పవలసిన అవసరం లేదు. చట్టం చేసిన తరువాత ఆ చట్టాన్ని డీవియేట్ అయ్యి భిన్నంగా ఎలక్షన్స్ జరపడం కానీ రిజర్వేషన్ జరపడం కానీ దానికి సంబంధించిన కార్యక్రమం కూడా ఆ విధంగా మరొక పక్కకు డైవర్ట్ కావడం కానీ అవకాశం లేదన్న విషయాన్ని వారికి నేను మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులందరికీ నేను మనవి చేసేది ఈ డిస్‌క్వాలిఫికేషన్ అన్నది మెంబర్స్‌తోబాటు, కార్పొరేటర్స్‌తోబాటు, మేయర్స్‌కి జరిగే అన్ని కార్పొరేషన్స్‌లో ఉంటుంది. అన్ని ప్రాంతాలలో ఉంటుంది అన్న విషయాన్ని వారికి తెలియజేస్తున్నాను. దీనిని గురించి వేరే అనుమానం పడవలసిన అవసరం లేదు. మీరు ఏ ప్రాతిపదికన వార్డ్స్ విభజన చేస్తారని అన్నారు. 40 వేల జనాభా ఉన్న కార్పొరేషన్‌లో 40 వేల పైన ఉన్నటువంటి కార్పొరేషన్స్‌కి 50 మంది సభ్యులు ఉన్నారు. 40 వేలకు పైన ఉంటే ఒక సభ్యుడిని అదనంగా చేర్చవలసిన అవసరం ఉంటుంది. ఆ విధంగా డీ లిమిటేషన్స్ జరిగాయి అని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఇంకో విషయం అధికారాల గురించి చెప్పారు. ఈ అధికారాలు మేయర్‌కి కూడా ఉండడం లేదు. కమిషనర్‌కి అధికారం ఉంటుంది. వీరిని ఎన్నుకోబడినా అధికారే చాలా అధికారాన్ని చెలాయిస్తున్నారు అని చెప్పడం జరిగింది. దీనికి ఒక క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించడం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీలో ఈ విషయాలన్నీ అధికారాల గురించి చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ త్వరలోనే తన రిపోర్టును తయారు చేసి గవర్నమెంట్‌కు సమర్పించడం జరుగుతుంది. దాని ద్వారా అధికారాలు ఎలా ఉండాలి, ఏ విధంగా దీనిని మాడిఫై చేయాలి అని చూడాలి. ఎన్నుకోబడిన మేయర్ కంటే ఇంకో విచిత్రం ఏమంటే స్టాండింగ్ కమిటీ చైర్మన్ కి చాలా ఎక్కువ అధికారాలు ఉన్నాయి. వీటిని అన్నిటినీ కూడా ఏ విధంగా సవరించాలి అన్నది క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చ జరుగుతోంది. త్వరలో కమిటీ ఆఖరి సమావేశం ఏర్పాటు చేసి దీనిలో ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందీ అని నేను మనవి చేస్తున్నాను. ఈ బిల్ పాస్ అయినప్పటికీ ఎమెండ్‌మెంట్ యాక్ట్ పాస్ అయిన తరువాత ఇప్పుడు మనం పాస్ చేస్తున్నాము కాబట్టి దీనిని 2005గానే పరిగణిస్తాము. అందుచేత కళా వెంకట్రావు గారు చెప్పినట్లు ఈ బిల్లు ఎమెండ్‌మెంట్ జరిగిన తరువాత పాస్ అయిన తరువాత జరగవలసిన సవరణలు అన్నీ కూడా సైంటిఫిక్‌గా చేయడం జరుగుతుంది. మైనారిటీస్ విషయంలో కూడా గౌరవ సభ్యులు చెప్పారు. రాములు గారు అడిగిన దానికి కోఆపరేట్ సభ్యులను కూడా కార్పొరేషన్స్‌లో

తీసుకునే ప్రొవిజన్ పెట్టడం జరుగుతుంది అని మనవి చేస్తున్నాను. మీరు ఎన్నికలు జరుపుతారా? సకాలంలో ఎన్నికలు జరుగుతాయా అంటున్నారు. ఎన్నికలు జరపాలనే ఉద్దేశ్యంతోనే ఉన్నాము. తప్పకుండా ఈ సవరణలు చేసి ఎన్నికలు జరపాలనే ఈ బిల్లును త్వరగా పెట్టడం జరిగింది. బిల్ ఎమెండ్‌మెంట్ అయిన తరువాత సైంటిఫిక్‌గా జరగవలసిన కార్యక్రమాలు రూపొందిన తరువాత డీ లిమిటేషన్ కానీ లేక రిజర్వేషన్స్ కానీ తప్పకుండా జనాభా ప్రాతిపదికన జరుగుతాయి. బిసి ల విషయం కూడా చెప్పారు. బిసిల సెన్సెస్ తీసుకోవాలని డోర్ టు డోర్ వెళ్లి తీయాలనే ఉద్దేశ్యంతో ఎలక్షన్ కమిషన్ కానీ ఎలక్షన్ కార్పొరేషన్ కానీ లేక మునిసిపల్ కార్పొరేషన్ కానీ ఈ జనాభా లెక్కలు తీయడానికి వారిని నియమించడం జరిగింది. వారు డోర్ టు డోర్ తిరుగుతారు. తప్పకుండా జనాభా ప్రాతిపదికన బిసి లకు కూడా రిజర్వేషన్ జరుగుతుంది. ఈ కార్యక్రమం రూపొందిన తరువాత ఎలక్షన్ చట్టంలో ఉన్న ప్రకారం 6 మాసాల లోపు కార్యక్రమం రూపొందించి తప్పకుండా సకాలంలో ఎన్నికలు జరుపుతాము అని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.
సా. 5.20

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, జీవన్ రెడ్డి గారు వారి డౌట్లను ఎక్స్‌ప్రెస్ చేశారు. లీగల్ ఒపీనియన్ తీసుకోమన్నారు. తప్పకుండా లీగల్ ఒపీనియన్ తీసుకొని వారికి ఇన్‌జస్టిస్ జరగకుండా న్యాయం జరిగే విషయంలో .....

శ్రీ టి. జీవన్ రెడ్డి: నాకు కాదు సార్.

శ్రీ కోనేరు రంగారావు: వారు సూచించిన కమ్యూనిటీస్‌కి, వారి అభిప్రాయం ఏదైతే చెప్పారో, దానికి భిన్నంగా ఉండదు. లీగల్ ఒపీనియన్ తీసుకొని ఆ వర్గాలకు ఏ విధమైన ఇన్‌జస్టిస్ జరగకుండా మేము చర్యలు తీసుకుంటాము.

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రి గారికి నేను చాలా క్లియర్‌గా సూచించాను. 1973-74 రాజ్యాంగ సవరణ తదుపరి ఇంతవరకు రెండు ఎన్నికలు జరిగాయి. రేపు జరగబోయేది మూడవ ఎన్నిక. ఈ రిజర్వేషన్ ప్రక్రియ రొటేషన్ పద్ధతిలో అమలు జరుగుతుంది. గత రెండు పర్యాయాలలో ఏ వార్డు కాని, మున్సిపాలిటీ కాని, మున్సిపల్ కార్పొరేషన్ గాని బలహీన వర్గాలకు గాని, మహిళలకు గాని రిజర్వేషన్ కాకుండి ఉన్నట్లయితే, ఈసారి విధిగా బలహీన వర్గాలకు, మహిళకు వచ్చే అవకాశం ఉంది. For example జగిత్యాల కోట్ చేసాను. గత రెండు పర్యాయాలు మహిళలకు రిజర్వ్ కాబడ లేదు. ఈసారి రిజర్వ్ కాబడే అవకాశం ఉంది. ఈ పరిస్థితులలో నూతన ప్రక్రియ ఏదైతే ఉందో 2001 జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్స్ చేస్తామంటున్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్‌ను చెయ్యండి. కాని, ఈ రొటేషన్ పద్ధతి ఈ పర్యాయంతో ముగుస్తుంది. రెండు పర్యాయాలు ఎన్నిక ముగిసిన తరువాత మూడవ పర్యాయంలో ఎన్నికలు నిర్వహించబడే తరుణంలో రిజర్వేషన్‌ను పున: సమీక్షిస్తే మళ్లీ రెండు ఎనినకలు పెట్టేస్తారు. మళ్లీ మూడవ ఎన్నికకు రిజర్వేషన్‌ను పున: సమీక్ష చేస్తారు. దాని వల్ల నష్టపోయేటువంటి పరిస్థితి ఎవరికి ఉత్పన్నంగా ఉంటుంది? ఏ మున్సిపాలిటీలలో బలహీన వర్గాలకు ఏ మున్సిపాలిటీలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించబడడం లేదో మళ్లీ వాళ్లకు తిరిగి అన్యాయం జరిగే అవకాశం ఉంది. నేను కాంగ్రెస్ పార్టీ సభ్యుడిని. నేను రూలింగ్ పార్టీ సభ్యుడిని, పద్ధతి ప్రకారంగా ఈ బిల్లును పాస్ కావాలని కోరుకునే వాడిని నేను. దయచేసి పున: సమీక్షించండి.

శ్రీ కె. కళావెంకట్రావు: అధ్యక్షా, వెనుకబడిన తరగతులకు సంబంధించి పార్లమెంట్‌లో మేము ఉన్నప్పుడు మన స్టేట్‌కి సంబంధించి ఏడు క్యాస్ట్‌లను ఒ.బి.సిల క్రింద చేర్చారు. అందులో మా జిల్లాలో కూడా కూరాకుల అనే క్యాస్ట్ ఉంది. ఈ బి.సిస్‌ని తీసుకునేటప్పుడు ఆ ఏడు క్యాస్ట్‌లను ఇన్‌క్లూడ్ చేస్తున్నారా? ఒ.బి.సిస్ లిస్ట్ వేరే ఉంటుందా, స్టేట్ బి.సి లిస్ట్ వేరేగా ఉంటుందా అనేది టెక్నికల్‌గా చూడాలి. అథర్‌వైజ్ మనం అమెండ్‌మెంట్ చేసిన తరువాత ఎవరు కోర్టుకి వెళ్లినా మళ్లీ ఫర్ధర్‌గా డిలే అవుతాయి

కాబట్టి తమ ద్వారా మంత్రి గారిని ఇది క్లారిఫై చెయ్యమని కోరుతున్నాను. రెండవది, డిస్‌క్వాలిఫికేషన్‌కి సంబంధించి నియర్లీ 10 ఇయర్స్ అయిపోతుంది. ఇంతవరకు ఏమైనా కేస్ లా వచ్చిందా? అంటే, ఇద్దరు పిల్లలు ఉన్న తరువాత థర్డ్ ఇష్యూ అనే దాని మీద కొంత కేస్ లా ఉంది. కొంత మంది పిల్లల పేర్లను నామినేషన్ ఫార్మ్‌లో నింపకుండా చేస్తున్నారు. వీటి మీద ఈ 10 ఇయర్స్‌లో కేస్ లా ఏమైనా ఉందా? ఇంకా ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, దానిని ఏ విధంగా చెయ్యబోతున్నారని మంత్రి గారిని కోరుతున్నాను.

సెంట్రల్ గవర్నమెంట్ దగ్గర ఒ.బి.సి లిస్ట్ ఉంది. దానికి మన స్టేట్ గవర్నమెంట్ లిస్ట్‌కి డిఫరెన్స్ ఉంది. 2002లో సెంట్రల్ గవర్నమెంట్ అంటే, సెంట్రల్ ఒబిసి కమీషన్ ద్వారా 7 క్యాస్ట్‌లను ఇన్‌క్లూడ్ చేశారు. వాళ్లకి ఒ.బి.సి సర్టిఫికేట్లు ఇస్తున్నారు కాని, స్టేట్ గవర్నమెంట్ బి.సి సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. ఎలక్షన్స్‌కి వచ్చేసరికి ఆ ఏడు క్యాస్ట్‌లను బి.సిల క్రింద పరిగణిస్తున్నామా లేదా? ఇక్కడ పొజిషన్ కరెక్ట్‌గా క్లారిఫై చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, జీవన్ రెడ్డి గారు చెప్పినట్లు బిల్లు అమెండ్ చేస్తున్నాము. బిల్లు అమెండ్ చేసిన తరువాత ఇప్పుడు ఉన్నటువంటి బిల్లు ఇంటన్షెన్ ప్రకారమే ఈ రిజర్వేషన్లు అమలు జరుగుతాయి తప్ప మరొకటి కాదు. బిల్లు అమెండ్ చెయ్యకపోతే మామూలుగా రోటీన్‌గానే జరుగుతుంది. కాని, బిల్లును మార్చడానికి అవకాశం ఉండదు. ఎక్కడ హరిజనులు రావాలో ఎక్కడ బి.సిలు రావాలో ఎక్కడ గిరిజనులు రావాలో అది జనాభా ప్రాతిపదికన జరుగుతుంది. అందువల్ల లాటరీ పద్ధతి గాని రొటేషన్ పద్ధతి గాని ఉండదు. ఈ బిల్లు అమెండ్ అయిన తరువాత ఇవి తీసెయ్యాలనే ఉద్దేశ్యంతో, సైంటిఫిక్‌గా జరగాలనే ఇది చెయ్యడం జరిగింది. వారు చెప్పిన దానికి, మాకు క్యాబినెట్ సబ్ కమిటీ ఉంది. దానిలో ఆలోచిస్తాము. ఏది ఏమైనా బిల్లు అమెండ్‌మెంట్ జరిగిన తరువాత సవరించబడిన బిల్లు ప్రకారమే రిజర్వేషన్స్ చేయబడతాయని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, వెంకట్రావు గారు చెప్పిన విధంగా బి.సి కార్పొరేషన్, డిపార్ట్‌మెంట్ నుండి తీసుకున్న లిస్టుల ప్రకారం బి.సిల వాటా నిర్ణయం జరుగుతుంది. బి.సి కార్పొరేషన్ ఉంది. వారు వాళ్ల లిస్ట్‌లను దగ్గర పెట్టుకొని డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసి ఎవరు బి.సిలను చెబుతున్నారో ఆ లిస్ట్‌లో ఉన్నారా, లేదా అని చూసి పర్టిక్యులర్‌గా బి.సిల జనాభాను నిర్ణయించడం జరుగుతుంది. It is the suggestion and advice of the Election Commissioner of Andhra Pradesh. దాని ప్రకారమే మేము తీసుకుంటున్నాము. దాని ప్రకారం జరుగుతుంది.

MR. SPEAKER: The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2004 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES 2 TO 5

MR. SPEAKER: The question is:

"That Clauses 2 to 5 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 5 were added to the Bill.

CLAUSE 1

SRI KORENU RANGA RAO: Sir, I beg to move:

"That in Sub-clause (1) of Clause 1 for '2004' substitute '2005'."

MR. SPEAKER: Motion moved. The question is:

"That in Sub-clause (1) of Clause 1 for '2004' substitute '2005'."

(Pause)

The motion was adopted and Clause 1 was amended.

MR. SPEAKER: The question is:

"That Clause 1, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, as amended, was added to the Bill.

ENACTING FORMULA

SRI KONERU RANGA RAO: Sir, I beg to move:

"That in the Enacting Formula for 'Fifty-fifth' substitute 'Fifty-sixth'."

MR. SPEAKER: Motion moved. The question is:

"That in the Enacting Formula for 'Fifty-fifth' substitute 'Fifty-sixth'."

(Pause)

The motion was adopted and the Enacting Formula was amended.

MR. SPEAKER: The question is:

"That the Enacting Formula, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Enacting Formula, as amended, was added to the Bill.

SRI KONERU RANGA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2004 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2004 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## 2. 2005, ఆంధ్రప్రదేశ్ వీడియో క్యాసెట్ రికార్డర్ల ద్వారా టెలివిజన్లలో చలన చిత్రాల ప్రదర్శన (క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు

Dr. J. GITA REDDY (ON BEHALF OF CHIEF MINISTER): Sir, I beg to move:

> "That the Andhra Pradesh Exhibition of Films on Television Screen through Video Cassette Recorders (Regulation) (Amendment) Bill, 2005 be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

Dr. J. GITA REDDY: Sir, can I say a little bit about the preamble?

MR. SPEAKER: I think the statement is very clear.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, 1993 ఫిల్మ్స్, టెలివిజన్ చట్టానికి ఈరోజు అమెండ్‌మెంట్ తీసుకురావడం చాలా మంచి జరుగుతుందని ఆశిస్తున్నాము. స్థూలంగా ఈ బిల్లును తెలుగుదేశం పార్టీ కూడా ఆహ్వానిస్తుంది. ఒకసారి ఈ బిల్లు క్లాజ్‌లోకి వెళ్లే ముందు పరిస్థితిని చూస్తే ....

సా.5.30

అధ్యక్షా, ఈ విషయం మీద గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. బిల్లు రూపంలోకి వచ్చేసరికి ఎలక్షన్లు రావడం వల్ల అది రాలేదు అని సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను.

సార్, ఈ రోజు ఫిలిమ్ ఇండస్ట్రీ అనేది సామాన్య మానవుడికి అందుబాటులో ఉన్నటువంటి ఏకైక ఎంటర్‌టేయిన్‌మెంట్ అని మనం అనుకుంటే, ఆ ఫిల్మ్ ఇండస్ట్రీ మీద ఎన్నో వేలాది కుటుంబాలు ఆధారపడి ఉన్న పరిస్థితులున్నాయి. కార్మికులు అయితేనేమి, ఆర్టిస్టులు అయితేనేమి ఎంతో మంది ఉన్నారు. ఒకవైపు నిర్మాతలు పెట్టుబడులు పెట్టి సినిమాలు తీసే పరిస్థితి ఉంటే, మరో వైపు వాటి ఎగ్జిబిషన్ వరకు థియేటర్స్ మీద కూడా వేలాది మంది కార్మికులు ఆధారపడి ఉన్న పరిస్థితి ఉంది. ఈరోజు వీడియో పైరసీ అనే ఒక భయంకరమైన పెనుభూతం ఈ ఇండస్ట్రీని పట్టుకుని చాలా ఇబ్బందికి గురి చేసే పరిస్థితి ఉంది. ఈరోజు చలనచిత్ర పరిశ్రమకు ఉన్న ప్రధానమైన సమస్య ఈ వీడియో పైరసీ. దాంతో ఈ రోజు దాదాపు ఇండస్ట్రీ కొలాప్స్ అయి, కూనరిల్లే పరిస్థితి ఏర్పడిన తరుణంలో ఈ బిల్లు రావడం చాలా ఆనందంగా ఉంది. అటు ప్రభుత్వానికి గాని, ఇటు పరిశ్రమకు కాని దాదాపు 200 కోట్ల రూ.లు రావలసింది రాకుండా పోతున్నది ఈ వీడియో పైరసీ వల్ల అనేది ప్రధానంగా ఈ రోజు మనమందరం ఆలోచించవలసిన విషయము. ఈ రోజు 10 కోట్ల రూ.లు పెట్టి ప్రొడ్యూసర్స్ సినిమా తీస్తే, కేవలం పది రూ.లతోనే అక్రమ వీడియో సి.డి.లు తయారవుతున్నాయి. వాటిని మార్కెటింగ్ చేయడం ద్వారా మొత్తం ఇండస్ట్రీ కొలాప్స్ అయి, భవిష్యత్తు కూడా ఇలాగే కొనసాగితే సినిమా నిర్మాతలు కానివ్వండి, సినిమా థియేటర్లు కానివ్వండి లేకుండా పోయే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ఈ ఇండస్ట్రీని ప్రొటెక్టు చేయవలసిన బాధ్యత ఉంది. దానికి తగ్గట్లుగా అమెండ్‌మెంట్స్ తీసుకుని రావడం మంచిది. ఇండస్ట్రీలో ఒకవైపు పెరిగినటువంటి రెమ్యూనరేషన్స్, పెరిగిన ఖర్చులతో బాధ పడుతుంటే, అదనంగా ఈ పైరసీ రావడం వల్ల మొత్తం రాబడి తగ్గిపోయింది. ఈ రోజున రాష్ట్రంలో 3500 సినిమా థియేటర్లు ఉంటే, అందులో 450 థియోటర్లను

ఇప్పటికే క్లోజ్ చేసిన పరిస్థితిని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఇంకా 50 సిద్ధంగా ఉన్నాయి. అదే విధంగా మన ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారివి, ఎఫ్.డి.సి. ఛైర్మన్ వారి థియేటర్స్‌ను కూడా క్లోజ్ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లుగా పేపర్లో వచ్చింది. అంటే ఎంత ప్రభావితం చేస్తున్నది ఈ వీడియో పైరసీ అనేది ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఫిలిమ్ ఇండస్ట్రీ రిప్రజెంటేటివ్స్ ఈ మధ్య ముఖ్యమంత్రిగారిని కలిసి చెప్పారు. మేము సమాజంలో ఒక ప్రధానమైన భాగంగా ఉన్నాము. సాంస్కృతిక వారసులుగా, అంబాసిడర్స్‌గా ఉన్నాము, ఈరోజు మా యొక్క ప్రయోజనాలను ప్రొటెక్టు చేయవలసిన అవసరం ఉంది. మేము చాలా సున్నిత మనస్కులము, బయట సమాజంతో మాకు సంబంధాలు చాలా తక్కువుగా ఉంటాయి, అయితే మా మనుగడ కోసం దేనికైనా తెగించడానికి సిద్ధంగా ఉన్నామనే మాట వారు వాడినట్లుగా పత్రికల్లో వచ్చింది. మేము ఎవరమూ క్రిమినల్స్ కాదు, అయితే ఆ పరిస్థితి రాకుండా చూడవలసిందిగా ప్రభుత్వాన్ని వారు కోరుకున్నారంటే ఈ వీడియో పైరసీ ఎంత తీవ్రంగా ఆ రంగాన్ని ప్రభావితం చేసింది అనేది మనం ఆలోచించాలి.

రెండోవది, వీడియో పైరసీకి వెళ్లినపుడు, పది రూపాయలు పెట్టి సి.డి.లను చేసేటటువంటి టెక్నాలజీని మనం మానటరింగ్ చేయలేకపోతున్నాము. దాని గురించి బిల్లులో స్పష్టత లేదు. దాని మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ఇదొక పెద్ద Organised crime అయిపోయింది. ఈరోజున ల్యాండ్ మాఫియా గ్యాంగ్ కన్నా, కేబుల్ ఆపరేటర్స్ మాఫియా చాలా పవర్‌ఫుల్ అయింది. రాష్ట్రంలో ఎన్నో హత్యలు జరిగాయి. అట్లాగే ముంబాయిలో అనేక సంఘటనలు జరిగాయి. ఫిలిమ్ ఇండస్ట్రీ అనేది మాఫియాకు ఒక పెద్ద revenue earning source గా అయిపోయింది. అటు ఫిలిమ్ ఇండస్ట్రీ, ఇటు కేబుల్ ఆపరేటర్స్ మీద దాడులు జరిగినట్లుగా పత్రికల్లో చూస్తున్నాము.

ఒక చిన్న సంఘటనను కనుక మనం ఒకసారి చూస్తే, ఆరు సంవత్సరాల క్రితము ఆరేడు వేల వీడియో సి.డి. లైబ్రరీలు ఉంటే, ఈరోజు దాదాపు 50 వేల వరకు వీడియో సి.డి. సెంటర్స్ వచ్చాయి అంటే ఈ సి.డి. సెంటర్లకు లైసెన్సింగు అనేటువంటిది ఇంతవరకు లేదు. దాని మీద కంట్రోలు లేదు. దాని మీద ఫీజు లేదు. వాటిని నియంత్రించడానికి ఏ రకమైన చట్టం లేకుండా, మనం ఈ వీడియో పైరసీని కంట్రోలు చేయాలనుకుంటే అది అంత సులభమయ్యే పని కాదని చెపుతున్నాను. ఎందుకంటే ప్రభుత్వానికి కాని, పోలీసులకు కాని ఉన్న ప్రయార్టీస్‌లో, ఇది కొంత బ్యాక్ సీటు తీసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ చట్ట సవరణతోనే సరిపెట్టుకుంటూ, ఈ చట్టంలో వి.సి.డి., డి.వి.డి., కేబుల్ ఆపరేటర్స్‌ను చేర్చేసాం, పటిష్టమైన చట్టాన్ని ఇచ్చామనే పద్ధతిలో కాకుండా, ఎందుకంటే ఇప్పటికే చాలా చట్టాలున్నాయి. A.P. Exhibition of Films on Television Screen through Video Cassette Rcords (Regulation) Act, 1993, A.P.C.R. Act ఉన్నాయి. అదే విధంగా Cable T.V. Network Regulation Act ఉంది. దాని మీద ఫర్దర్‌గా అమెండ్‌మెంట్స్ తీసుకుని వచ్చిన సందర్భాలు చాలా ఉన్నాయి. అయితే ఈ పైరసీని నియంత్రించడంలో మనకు అనేక రకాల అనుభవాలు వస్తున్నాయి. వాటిని మనం చూశాము. సినిమా హీరోలు, అభిమానులు కూడా వీడియో సెంటర్ల మీద దాడి చేసిన సంస్కృతి వచ్చిందంటే, వీటిని నిరోధించే ఎటువంటి చట్టం లేకపోవడం, నియంత్రించే వ్యవస్థ లేకపోవడంతో అక్కడక్కడ ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దీని వల్ల భవిష్యత్తుకు సరైన సంకేతాలు పోవు. ఇటీవల చూశాం ప్రముఖ హీరో మహేష్ వీడియో షాప్ మీద దాడి చేస్తే అతని మీద కేసు రిజిష్టర్ చేయడం జరిగింది. అంటే ఈ బిల్లును చాలా మంచి తరుణంలో తీసుకుని వస్తున్నాము. అయితే దీనిని మరింత పకడ్బందీగా ఇంప్లిమెంట్ చేయడానికి ఏమి చేయాలో ఆలోచించాలి. ఈ రోజు ఈ 50 వేల షాపులకు లైసెన్సింగు ఏర్పాటు చేయాలి. దాని మీద మానటరింగు చేయాలి. అయితే ప్రభుత్వానికి ఒక్క దానికే సాధ్యం కాదు కాబట్టి స్టేకు హోల్డర్స్, లబ్దిదారులైనటువంటి ఫిలిమ్ ఇండస్ట్రీని ఇన్‌వాల్వ్ చేయవలసిన అవసరం ఉంది. మీరు కమిటీని వేస్తారా, యాంటీ పైరసీ మానటరింగు సెల్ వేస్తారా అనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించుకోవాలి. స్టేట్ లెవల్‌లో కమిటీలు వేయండి, డిస్ట్రిక్ట్ లెవల్‌లో కమిటీలు వేయండి. ఇందులో ముఖ్యంగా ఇంటలిజెన్స్ చాలా ముఖ్యమైన భాగము. ఎక్కడెక్కడ వీడియో పైరసీ జరుగుతున్నది అనే దాని మీద నిఘా పెట్టాలి. అయితే ప్రభుత్వానికి ఉన్న ప్రయార్టీసీలో తప్పకుండా ఇది వెనక్కి పోతుంది. కాబట్టి ఫిలిమ్

ఇండస్ట్రీనే ఈ ఇంటిలిజెన్స్ కోసం, ఆ సమాచార సేకరణ కోసం వారి అభిమానుల సంఘాల ద్వారా సేకరిస్తారా, ఎగ్జిబిటర్స్ ద్వారా సేకరిస్తారా, డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా సేకరిస్తారా అనే విషయాలను వాళ్లకే వదిలిపెట్టి, ఆ కమిటీలో అటు అధికార యంత్రాంగాన్ని, ఇటు పోలీసు యంత్రాంగాన్ని, ప్రొడ్యూసర్స్‌ను, ఎగ్జిబిటర్స్‌ను, డిస్ట్రిబ్యూటర్స్‌ను వేసి, వారి మధ్య సయోధ్య తీసుకుని వస్తే, ఇన్‌ఫర్మేషన్ ఫ్లో మొత్తం జిల్లా నుండి స్టేట్ లెవల్ వరకు ఉంటుంది. దాని తరువాతే ఏమైనా యాక్ట్ చేయగల్గితే ఈ చట్టం మరింత సమర్థవంతంగా పనిచేసి, ప్రభుత్వ యంత్రాంగాన్ని మనం సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. అట్లాగే బిల్లులోని ఒకటి రెండు అంశాలను మీ దృష్టికి తీసుకుని వస్తాను. ఓవరాల్‌గా బిల్లును మేము యాక్సెప్ట్ చేస్తున్నాము. అయితే, ఇందులో కామన్‌మ్యాన్‌కు నష్టం కల్గించే పరిస్థితులు ఒకటి, రెండు ఉన్నాయి. " No person shall be in possession of VCD or DVD at any given point of time. " This is contrary to the provisions of this Act. ఇది చాలా పవర్‌ఫుల్ క్లాజ్. ఒకవేళ నా దగ్గర సి.డి. ఉంటే అది కాపీ రైట్ పొందిందా లేదా అన్నది తెలుసుకోవడానికి జ్ఞానం సామాన్య ప్రజలకు ఉండకపోవచ్చు. దాని వల్ల అతను శిక్షకు గురయ్యే పరిస్థితి వస్తుంది. రెండవది, "No person shall possess any pirated video cassette" అన్నారు. అంటే ఆ సి.డి. ఒరిజినల్ సి.డి. నా , పైరేటెడ్ సి.డి. నా అనే తేడా ఏ రకంగా గుర్తిస్తాము అనే విషయం బిల్లులో ఎక్కడా లేదు. ఒకటి మాత్రం ఏమి చెపుతున్నారు అంటే " A letter of consent from the person, who is the first owner of the copy right of the recorded video cassette under section 17 of the Video Cassettee Act " అంటున్నారు. ఫిలిమ్ ప్రొడ్యూసర్స్‌కు కాపీ రైట్ ఉంటుంది. లేకపోతే అతను వీడియో సి.డి. హక్కులు ఇచ్చే వారికి లెటర్ ఇవ్వగల్గుతాడు. కాని కామన్‌మ్యాన్ షాపుకు పోయి పర్చేజ్ చేసినపుడు అతను లైసెన్సుడ్ వర్షన్ తీసుకుంటున్నాడా, లేక పైరేటెడ్ వర్షన్ తీసుకుంటున్నాడా అనే differnciation అతని దగ్గర ఉండదు. అతని possession లో ఈ సి.డి. ఉంది కాబట్టి అతన్ని ఈ చట్ట నిబంధనలకు గురి చేస్తే, కామన్‌మ్యాన్ ఇబ్బంది పడే పరిస్థితి ఉంటుంది కాబట్టి, clear distinction అనేది ఏ రకంగా తేవాలి అనే దానిని establish చేసే వరకు ఈ చట్టాన్ని ఇంప్లిమెంట్‌లో చేయడంలో కష్టాలు వస్తాయని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తూ, ఈ బిల్లును మేము ఆహ్వానిస్తూ, కనీసం ఈ బిల్లును మరింత పటిష్టంగా చేసి, ఎఫెక్టివ్ ఇంప్లిమెంట్ చేసి, ఫిలిమ్ ఇండస్ట్రీని ప్రొటెక్టు చేయాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

సా.5.40

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి మంత్రి గారు దీని ఉద్దేశ్యాలను ఎలాబొరేటెడ్‌గా చెప్పి ఉంటే బాగుండేది. వీడియో పైరసీకి సంబంధించి నాకు అర్థం కానిది, సినీ పరిశ్రమ మూతపడుతుందని ఈ ప్రభుత్వం ఎంతో ఆతృతతో తొందరపడి ఈ బిల్లు తెస్తోందని చెబుతున్నాను. ఎందుకంటే గతంలో మన శాసనసభలో సినీ యాక్టర్సు ఉండేవారు. సినీ యాక్టరే మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండేవారు. వారి వారసత్వం ఉండేది. మరి ఇప్పుడు చెబుతున్నట్లు ప్రభుత్వం బిల్లును తెచ్చిపెట్టింది. దీని వల్ల సినీ పరిశ్రమ మూత పడుతుందని ప్రతిపక్షనాయకులు చెబుతున్నారు. మన బాధ్యత దీనిని రక్షించడం. కాదనడం లేదు.

బిల్లుకి సంబంధించి ఆబ్జెక్టివ్స్ చూస్తే చాలా బాధాకరంగా ఉంది. " The Director General of Police in his letter dated 02-11-2004 has requested to bring amendments to the Andhra Pradesh Exhibition of films on Television Screen through Video Cassettee recorders (Regulation) Act, 1993, by incorporating under definitions, 'Cable Operator', VCD & DVD etc., on the lines of the Ordinance promulgated by the Tamil Nadu Government. " తమిళనాడు గవర్నమెంటు ఏదైతే ఆర్డినెన్సును తీసిందో దాని ప్రకారం మన సినిమా పరిశ్రమ మూత పడకుండా ఉండటానికి మనం ప్రయత్నం చేయడం కోసం ఈ బిల్లు పెట్టాలా? I am not against to any state. మన వద్ద పరిస్థితులు ఏమిటి? ఈ పరిస్థితులు ఉత్పన్న కావడానికి కారణాలు ఏమిటి? మీరు అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలేదు. ఈ సంవత్సర కాలంలో ఎన్ని సినిమా టాకీసులు మూత పడ్డాయి? ఈ సంవత్సరంలోనే ఇంత మంది సినిమా యాక్టర్లు బయట

పడ్డారా? ఒక చిన్న పద్యం గుర్తుకు వస్తోంది. '' నొప్పింపక తానొవ్వక తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ '' అని. ఇంతకు ముందు సినీ పరిశ్రమకు అనేక రకాల అడ్వయిజులు ఇచ్చి, ఫైనాన్షియల్‌గా ఆదుకుని వచ్చిన దానిని వదలి వేసి, తొందరపడి చేస్తున్నారు.

మూడు సంవత్సరాల నుంచి పైరసీ కింద అరెస్టులు చేస్తున్నారు. ఎంతమందికి కన్విక్షన్సు పడలేదు? ఎంతమంది అలా ఉన్నారో మీ వద్ద లెక్క ఉందా? అసలు వీడియో ఆపరేటర్సు ఎంతమంది ఉన్నారు? ఎన్ని వేల మంది ఉన్నారు? లెక్క ఉంటే చెప్పండి. 45 వేల దాకా ఉన్నాయని నేను అనుకుంటున్నాను. 3 లక్షల మంది ఈ షాపులలో పని చేస్తున్నారని అనుకుంటున్నాను. అథారిటీగా మీ వద్ద ఉందా? ఈ సినీ పరిశ్రమ మూత పడుతుందని చెబుతున్నారు. మూత పడటానికి నేను చూసినంత వరకూ, పత్రికలలో వచ్చినంత వరకూ 30 శాతం పైరసీ కారణం. మిగిలిన 70 శాతం ఏమి కారణమంటే వాళ్లు చెప్పిన దాని ప్రకారం శ్లాబ్ సిస్టం, హీరోహీరోయిన్సు రెమ్యూనరేషన్, ఇతర అడ్డమైన ఖర్చులు. నేను అడిగేది, థరోగా చర్చిద్దాము. సినీ పరిశ్రమ మూత పడాలని మేము గాని, మా పార్టీ గాని కోరుకోవడం లేదు.

మిస్టర్ స్పీకర్ : Let us make a good beginning అని మంత్రి గారు స్టార్టు చేశారు.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, నేను అనేది ఏమిటంటే, మంత్రి గారు ముఖ్యమంత్రి గారి తరపున చెబుతున్నారు, మంచిదే. దీని వల్ల వచ్చే దుష్ఫలితాలను మాకు తెలియజేయలేకపోతున్నారు. We are not at all clear. క్లియర్‌గా ఉంటే చెప్పండి. అందువల్ల సెలక్టు కమిటీకి పంపించి, ఆల్ పార్టీలతో, సినీ ప్రముఖులతో డిస్‌కస్ చేద్దాము. తమిళనాడులో ఈ రకమైన సెంటర్సు ఎన్ని క్లోజ్ అయి, దాదాపు వీళ్లు ఎంతమంది బికారులై రోడ్ల మీదున్నారు? అమ్మ పెట్టా పెట్టదు, అడుక్కు తినా నివ్వదని, ఈ 3 లక్షల మందిని ఏం చెయ్యబోతున్నారు? వీళ్లు అందరూ ఎంఎలు, బిఎలు చదివిన గ్రాడ్యుయేట్లు. ఇంటర్మీడియెట్, ఎస్ఎస్‌సి చదివిన వాళ్లు కూడా కారు. వీళ్లకు మనం సెల్ఫ్ ఎంప్లాయిమెంటు ఇవ్వలేము. దొంగతనం చెయ్యమని నేను అనడం లేదు. దానిని ప్రోత్సహించమనీ చెప్పడం లేదు. దీనిని రెగ్యులేట్ చేయాలి. ఎప్పుడైనా వీడియో నడిపే వాళ్లతో ఆ సెంటర్సు నడిపే వాళ్లతో మీటింగు కండక్టు చేశారా? దొంగలకు సంబంధించి ఏం పనిష్మెంటు వేస్తారు? పిడి యాక్టా? ఆర్గనైజ్డ్ క్రైమా? లేక దేవేందర్ గౌడ్ గారి పుణ్యమా అని అర్థరాత్రి లొల్లి చేశారనా? తమిళనాడు గవర్నమెంటు ఇంట్రడ్యూస్ చేసినట్లు అనుమానం ఉంది. ఆర్గనైజ్డ్ క్రైమ్సుకి సంబంధించి వాళ్లు వేస్తున్నట్లు అనుమానం ఉంది. పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం వేస్తున్నారు. ఈ దేశంలో ఏం చేస్తున్నారో నేను చెప్పనక్కర లేదు. కోలా వారి లీలలు ఎన్ని ఉన్నాయి? అవన్నీ ఏ రకంగా చేశారు? కంప్యూటరు ద్వారా చేశారు. దయచేసి మీరు తొందర పడకండి. రేపే ఈ రాజ్యం మునిగిపోదు. సెలక్టు కమిటీకి పంపించండి. ఆలోచించండి.

సినీ పరిశ్రమకు నష్టం, నిరుద్యోగులకు నష్టం కలగకుండా ఆలోచించవలసిన అవసరం ఉంది. కంప్యూటరు పెరిగింది. నిజమే. అనేక రకాలుగా డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. రేపు ఈ చట్టం చేశాక గీతారెడ్డి గారి ఇంటికి సంబంధించిన వారే అడ్మిట్ చేయకూడదని ఏమీ లేదు. The Act is very clear. " Every person licensed under this Act, either to sell or to record recorded video cassettes or VCDs or DVDs shall in respect of each recorded video cassette or VCDs or DVDs in his possession, produce when demanded by an officer authorized by the Government in this behalf a letter of consent from the person who is the first owner of the copy right " ఎవరు ఎక్కడ చేస్తారండి? కోనసీమ కంపెనీ, స్పెక్ట్రమ్ కంపెనీకి సంబంధించి ఎవరికి వారే మేము ఓనర్సుగా డిక్లేర్ చేసుకుంటున్నారు. అది పవర్ కంపెనీ. ఇక్కడకు వచ్చేసరికి ఎంత మంది ఇస్తారు? కాపీ రైట్ నావి నావి అని అంటే ఏం చేస్తారు? What is the clarity? తమిళనాడు గవర్నమెంటులో వారు పెట్టిన ఆర్డినెన్సు గురించి ఎవరో లెటర్ రాస్తే మేము చేస్తామంటే అది కరెక్టా? మీరు ఎసర్టెయిన్ చేసుకోండి. ఆలోచించుకోమని చెబుతున్నాను. ఇప్పుడేం మునిగిపోవడం లేదు. మళ్లీ 3 నెలల్లో తిరిగి వస్తాము. అప్పుడు పెట్టండి. దయచేసి, ఆదరాబాదరాగా అనవసరంగా రుద్ది ఒకరకంగా చలనచిత్ర పరిశ్రమ

మూతపడిపోతూ వుంటే, దానికి పట్టిన జబ్బుకి కారణాలు ఏమిటో ఏం చేయాలో ఏం చేయకూడదో చూసి, సినీ పరిశ్రమను అప్‌లిఫ్ట్ చేయడానికి మనం ఏం చేయాలో చట్ట పరంగా అరికట్టాలా? దయచేసి నా రిక్వెస్టు , ఎట్టి పరిస్థితులలో ఆదరాబాదరాగా ఇంట్రడ్యూస్ చేసి, పాస్ చేసుకుంటున్నారు. దీని దుష్పరిణామాలకు సంబంధించిన నాలెడ్జి మంత్రులకు ఉంటుందని నేను అనుకోను. దయచేసి, ఆలోచించండి. తమిళనాడు గవర్నమెంటు తీసుకువస్తే అక్కడ జరిగిన దుష్పరిణామాలు ఏమిటి? ఇవన్నీ చూడండి.

పక్క రాష్ట్రానికి నీళ్లు లేక చచ్చిపోతున్నారు. మంచి నీళ్లివ్వమంటే మనం కొంచెం పంపిస్తున్నాము. కర్ణాటక వారిని అడిగితే ఇవ్వలేదు. వాళ్లకుండే ఇబ్బందులు వాళ్లకున్నాయి. ఇండస్ట్రీస్‌లో బాగా ముందుకు పోయాడు. తమిళనాడులో సినీ పరిశ్రమ అన్ని రకాలుగా ముందుంది. మనం ఎటువైపు పోతున్నాం? ఆలోచించి, తగిన విధంగా ఇంట్రడ్యూస్ చేయడం మంచిది తప్ప, త్వరపడి బిల్లును పాస్ చేసుకుని పోతామంటే మేము చేయగలిగింది ఏమీ లేదు. అధ్యక్షా, తమరు నిన్న లేరు, పాపం మా సోదరుడు కూడా వ్యతిరేకించి, మాతో కలిసి వచ్చారు. ఆలోచించండి. ఈ బిల్లు ను గురించి ఆలోచించండి.

శ్రీ పి. వెంకటరెడ్డి (మునుగోడు): అధ్యక్షా, మన సినీ పరిశ్రమ పైరసీ వల్ల నష్టపోతోందని రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును తెస్తున్న మాట వాస్తవం. పైరసీని అరికట్టవలసిందే, సందేహం లేదు. కాని ఈ పైరసీ అనేది ఈ రోజు వచ్చింది కాదు. దాదాపు 22 సంవత్సరాలకు పైగా వీడియో షాపులు వచ్చాయి. ఇని ఇప్పుడు 45 వేలకు వచ్చాయి. 3 లక్షల మంది దీని మీద ఆధారపడి జీవిస్తున్నారు. దీనిని ఇంత త్వరగా అరికట్టడం సాధ్యమవుతుందా అనేది అలోచించాల్సిన అవసరం ఉంది. ఈ పైరసీ వల్ల సినీ పరిశ్రమ నష్టపోతోంది. అయితే నరసింహయ్య గారు చెప్పినట్లు పైరసీ వల్లనే పూర్తిగా నష్టపోవడం లేదు. హీరో హీరోయిన్లకు పెరిగిన రెమ్యూనరేషను, పెరిగిన నిర్మాణ వ్యయం కారణాలు. ఫెయిల్యూర్ సినిమాకి కూడా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి తీస్తున్నారు. సినిమాలకు ప్రభుత్వం టికెట్ల రేట్లు పెంచడం వల్ల సామాన్య జనం థియేటరుకు వెళ్లి సినిమా చూసే అవకాశం లేకపోవడం వల్ల, వీడియో కాసెట్సు తీసుకునే అలవాటు రావడం కూడా ఒక కారణంగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.
సా . 5 . 50

అందువలన ఈ పైరసీని అరికట్టడానికి ముందు ఈ పైరసీకి కారణాలు మనం ఆలోచించాలి . వాటిని గమనించి కొంత వారికి రెమ్యూనరేషన్ ఇవ్వడం ద్వారా పైరసీ అరికట్టడం సాధ్యం అవుతుంది . ఈ రోజు సినిమా అందరికీ అందుబాటులో ఉండేవిధంగా ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది . ఈ సినిమావారు వీడియో రైట్స్ ఇవ్వడంలో ప్రైవేటు టివి ఛానల్స్‌కు ఇస్తున్నారు, టివిలలో చూస్తున్నారు . వీడియోలలో చూడడం తప్పు జరిగినట్లు భావిస్తున్నారు . దీనిని కూడా ఆలోచించాలి . ఈ వీడియో పైరసీని ఈ బిల్ ద్వారా అరికట్టాలని ఆలోచన చేయాల్సిన అవసరం లేదు . వారికి వెసులుబాటు ఇవ్వడానికి విడుదల అయిన 100 రోజుల తరువాత వెసులుబాటు కల్పించవచ్చు . వీడియో షాపులకు లైసెన్సులు ఇచ్చిన షాపులకు ఈ వీడియో రైట్స్ ఇవ్వాలి . చాలామంది నిరుద్యోగులు ఈ వీడియో ల మీద ఆధారపడి ఉన్నారు . ఈ సవరణ చట్టాన్ని మేము బలపరుస్తున్నాము . దానితో పాటు వీడియో షాపులకు లైసెన్సు ఇచ్చేట్లుగా మార్పులు చేసి అటు సినిమా థియేటర్లను, ఇటు వీడియో షాపులను ఎవరికీ నష్టం జరగని విధంగా ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను .

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, I am supporting the Bill, which was introduced by the Hon'ble Minister for Sugar. The Hon'ble Minister has introduced this Bill with a noble cause. I would like to make some suggestions and leave it to the consideration of the Hon'ble Minister and the House. ఏదైతే పాలసీ విషయం వచ్చిందో, పాలసీ అనేది సైంటిఫిక్‌గా, టెక్నికల్‌గా, టెక్నాలజీ పెరిగింది, ఎవరికీ ఆపేశక్తి లేదు, ఎవరికీ దగ్గర లేదు .

స్కూల్‌లో ఉన్నా, ఎగ్జామినేషన్ హాల్‌లో వున్నా గాని మొత్తం మీ మొబైల్ ఫోన్లో సినిమా అంతా వస్తుంది. నేను గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. సినిమా వాళ్ల మీద నియంత్రణ ఏ విధంగా చేస్తున్నాము. సినిమాలలో రెమ్యూనరేషన్‌పై మనం ఏదన్నా హీరో, హీరోయిన్లు ఇంతింత తీసుకోవాలని నియంత్రణ పెట్టామా ? చెప్పే శక్తి మనకు ఉందా ? మనం చెబితే వాళ్లు వింటున్నారా ? ఇది ఒక సామాన్యుడు విచారించి, ఒక సామాన్యుడు వారి గురించి మాట్లాడే శక్తి లేని ఉంది. ఆ పరిస్థితి లేదు. మీచేతులు, మా చేతులు దాటి పోయింది. ఒక దళిత మహిళ సిల్క్ స్మిత అని ఒక వ్యాంపు చాలా పెద్ద డ్యాన్సర్ .... జెసి దివాకర రెడ్డి గారి జమానాలో సినిమాలు చూసేప్పుడు ఉండేది. ఆయన మరి అటు చూస్తున్నాడు. అంత పెద్ద డ్యాన్సర్ తిండిలేక ఉరివేసుకుని చచ్చిపోయింది. అంత పెద్ద వ్యాంపు, లేకపోతే హీరోయిన్ ఏముందో ఆమె తల్లి ఒక హరిజన బస్తీలో ప్రభుత్వం ఇచ్చిన ప్లాటులో గుడిసెలో ఉంది చూడండి. మరి హీరో ఎక్కడ వున్నాడు, హీరోయిన్ ఎక్కడ ఉంది. ఈ ఇండస్ట్రీ ఎటుపోతున్నది ? దీనికి ప్రభుత్వం ఏ రకంగా సహాయం చేయగలదో ఆలోచించాలి. నేను మంత్రిగారిని అడుగుతున్నాను. సినిమా ప్రముఖులను పిలిపించి దీనిపై సీలింగ్ పెడతాను అందరికీ వచ్చే అవకాశం ఉంటుందని చెప్పండి. ఈ ప్రభుత్వం బంజారాహిల్స్‌లో, జుబిలీ హిల్స్‌లో నామినల్ ప్రైస్ మీద ఇంత పెద్ద ప్లాట్లు ఎలాట్ చేశారు. దానివలన సామాన్యుడికి వచ్చిన ప్రయోజనం ఏమిటి ? ఏ సినిమా అయినా గానీ యాక్ట్ చేయడానికి లేకపోతే టెక్నికల్‌గా డైరెక్టర్, లేకపోతే ఆర్టిస్ట్‌గా ఒక సామాన్యుడు పోవడానికి అవకాశం వస్తుందా ? దీనిని దృష్టిలో పెట్టుకుని పైరసీ ఆపాలని చెప్పారు. ఆపవలసిందే. కానీ కేబుల్ ఆపరేటర్ ఏమిచేస్తారు ? వాడి చేతులోకి ఏదన్నా సిడి వస్తే వేస్తాడు నడిపిస్తుంటాడు. వాళ్లు బ్రతకాలి కదా ? ఇంకా రోశయ్యగారు కంబా ట్యాక్స్ అని చెప్పి ఒకటి వేశాడు. అని కట్టలేక వాళ్లు పడిపోతున్నారు. ఈ బిల్‌ను పూర్తిగా సమర్థిస్తూ, ఒకసారి సినిమా మనుషులను పిలిపించండి. సీలింగ్ పెట్టండి. ఒక పేదవాడు కూడా సినిమాలలోకి పోవడానికి, ఒక సామాన్యుడికి అవకాశం ఇవ్వడానికి, ఒక సామాన్యహిందూ, దళితునకు, ముస్లిం, క్రిస్టియన్‌కు అవకాశం ఇప్పించండి. ఏదైతే సిల్క్ స్మిత చనిపోయినట్లు ఇంకొకరు చనిపోకుండా అరికట్టడానికి చేయండి. ఇటువంటి బిల్ తెచ్చి వారికి ప్రొటెక్షన్ ఇవ్వాలని మనవిచేస్తూ, ఈబిల్‌ను మరొకసారి సమర్థిస్తున్నాను.

శ్రీ జి కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే మొన్న ఇదే సెషన్లో వీడియో పాలసీ మీద ప్రశ్న వేయడానికి నాకు తమరు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వం కూడా ముందుకు వచ్చింది. ఇది చిన్న విషయం కాదు. ఈ రోజు రాష్ట్రంలో కొన్ని లక్షల మంది ఈ సినిమా ఇండస్ట్రీ మీద ఆధారపడి వున్నవారు. సినిమా షూటింగ్‌లో టెక్నికల్ స్టాఫ్, నాన్ టెక్నికల్ స్టాఫ్ జూనియర్ ఆర్టిస్టులు, సినిమా థియేటర్లలో పనిచేసేవారు, పోస్టర్స్ ప్రింట్ చేసేవాడు, పోస్టర్లు వేసేవాడు, సిడి తయారుచేసేవాళ్లు, రన్ చేసేవాడు, డిస్ట్రిబ్యూటర్స్, డిజైన్ ఆర్టిస్ట్, ఫోటోగ్రాఫర్స్, ఇలా లక్షలాది మంది ఈ రోజు సినిమా ఇండస్ట్రీని నమ్ముకుని ఉన్నారు, కేవలం ఆర్టిస్టు, ప్రొడ్యూసరే కాదు. సినిమా పరిశ్రమ బాగా రన్ అయితే లక్షలాది మందికి పని కలుగుతుంది. అంతేకాదు, ఇది చాలా వినోదం, ధనిక, పేద తారతమ్యం లేకుండా సామాన్య మానవుడు నుండి అందరికీ అందుబాటులో వినోదం కలిగించేది సినిమా. గౌరవ ఆర్థిక శాఖమంత్రి రోశయ్యగారికి ఆదాయం వస్తుంది. అనేక మంది కార్మికులకు పని కలిగిస్తుంది. అటువంటి ఇండస్ట్రీ ఈ సిడి పైరసీ కారణంగా సంవత్సరానికి రు 100 నుండి రు. 150 కోట్లు నష్టపోతున్నది. దీనిని అరికట్టడానికి ఈ చట్టం తేవడం జరిగింది. ఈ రోజు చెన్నయి నుండి తెలుగు పరిశ్రమ హైదరాబాద్‌కు తరలిరావాలని అనేక రకాలుగా చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు పిలుపు ఇచ్చారు. దానికి స్పందించి తెలుగువాళ్లు మనస్పూర్తిగా సహకరించారు. దాదాపు తెలుగు ఇండస్ట్రీ పూర్తిగా హైదరాబాద్‌కు తరలి వచ్చింది. వీడియో పైరసీ కారణంగా చాలా నష్టపోతుంది. పైరసీకి యాక్ట్‌కు సంబంధించి తరువాత వస్తాను. సినిమాలకు సంబంధించి సింగిల్ విండో సిస్టం కు సంబంధించి మొన్నకూడా చెప్పాను. షూటింగ్‌ల గురించిన విషయం కూడా ఆలోచించాలి. ఎందుకంటే టూరిజం మినిస్టరుగారు ఈ బిల్లు ప్రవేశపెట్టారు. టూరిజం స్పాట్స్‌లో షూటింగ్స్‌కు రేటు విపరీతంగా వేస్తున్నారు. మంత్రిగారు ఉదారస్వభావంతో తెలుగు

ఇండస్ట్రీని ప్రోత్సహించడం కోసం టూరిజం స్పాట్స్‌లో చార్జీలు తగ్గించడానికి ప్రయత్నం చేయాలి . ఈ రోజు పరిస్థితి ఎంతవరకు వచ్చిందంటే, గతంలో సంవత్సరానికి 200 సినిమాలు తీసే సినిమా పరిశ్రమ అనేక కారణాల వలన, కేవలం పైరసీ కారణంగా కాకుండా, అనేక కారణాల వలన 70 సినిమాలకు తగ్గింది . చిన్న సినిమాలయితే పూర్తిగా ఆదరణ లేని పరిస్థితి ఉంది . అంటే నేను చెప్పేది పుండు ఒకచోట ఉంటే, మందు ఒకచోట పెడుతున్నాము . ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు దీనికి సంబంధించి కట్టుదిట్టంగా చట్టంతేవాలని సినిమా పైరసీ ఏదైతే మన అరికట్టాలని అనుకున్నామో, అది దీనివలన పూర్తిగా నెరవేరదు . దీనిని మరింత కట్టుదిట్టంగా తేవాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను . ఇందులో చాలా క్లాసిక్‌గా చెప్పారు . యాంటీ వీడియో పైరసీ, విజిలెన్స్ అండే యాంటి ఇల్లీగల్ ఎగ్జిబిషన్ ఆన్ ఫీచర్ పిలిమ్స్ త్రూ కేబుల్ టివి థియేటర్స్, అండ్ వీడియో లైబ్రరీ అని చెప్పారు .

సా.6.00

అదే కాకుండా వారు ఒక విషయం చెప్పారు. The formation of the State and the District level 'Anti Video Piracy Vigilance Cell' -- అనేది చాలా క్యాటగిరికల్‌గా చెప్పారు. ఎందుకంటే ఇది కేరళ రాష్ట్రంలో వుంది, తమిళనాడు రాష్ట్రంలో వుంది. తమిళనాడు ఫిల్మ్ ఇండస్ట్రీకి పెట్టింది పేరు కాబట్టి, ఆ రాష్ట్రాలలో వున్నట్లుగా మన రాష్ట్రంలో కూడా విజిలెన్స్ సెల్‌ను పెట్టమని మన ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు, సినిమా నటులు, సిబ్బంది, అందరూ కలిసి వీడియో పైరసీ మీద, రాజకీయాలకు అతీతంగా ఒక ఊరేగింపు జరిపి మన గౌరవ ముఖ్యమంత్రి గారికి ఒక మెమోరాండం కూడా ఇచ్చారు. దాని కారణంగానే వచ్చింది ఇది.

ఆంధ్ర ప్రదేశ్ ఎగ్జిబిషన్ ఆఫ్ ఫిలిమ్స్ అండ్ టెలివిజన్ స్క్రీన్స్ త్రూ వీడియో క్యాసెట్ రికార్డ్స్ యాక్ట్ 1993, ఎ.పి. యాక్ట్ ఆఫ్ రూల్స్-1970, కాపీ రైట్ యాక్ట్-1957, ది కేబుల్ టి.వి.రెగ్యులేషన్ యాక్ట్-1995, ది కేబుల్ టివి నెట్‌వర్క్ రెగ్యులేషన్ యాక్ట్ - 2002 --- ఇవన్నీ కూడా విజిలెన్స్ సెల్‌లో పొందుపరచి వుండకపోతే ఏ యాక్ట్‌కు ఆ యాక్ట్ ప్రతి సారీ చేస్తున్నాము కాని ప్రయోజనం జరగడం లేదు. ఆ విషయాన్ని కూడా ప్రభుత్వం ఆలోచించాలి. అధ్యక్షా, నేను రెండే రెండు చిన్న విషయాలను చెప్పి ముగిస్తాను.

మనం ఎందుకు నష్టపోతున్నామంటే, ఈ మధ్య కాలంలో లేటెస్ట్ టెక్నాలజీ రావడంతో, సి.డి.ల యుసేజ్ పెరగడంతో, కంప్యూటర్ ఇంట్లో వున్నట్లయితే కొన్ని వందల సి.డి.లను తయారు చేయవచ్చు. ఈ విధంగా వీడియో పైరసీ విపరీతంగా పెరిగిపోతోంది కాబట్టి సినిమా పరిశ్రమ ఆందోళన చెందుతోంది. తమిళనాడు రాష్ట్రానికి సంబంధించి రెండు లైన్లు చదివి వినిపిస్తాను. To curb video piracy, it was decided to bring in amendments to Tamilnadu Prevention and Dangerous Activities of Book Ledgers, Drug Offenders, Forest Offenders, Goondas, Immoral Traffic Offenders Act, 1982 (Act 14 of 1982 of Tamilnadu) including the Video Piracy under preview. ఈ రకంగా తమిళనాడులో చట్టాన్ని తీసుకొచ్చారు. నేను ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. వంద మంది నేరస్తులు తప్పించుకున్నా, ఒక్క అమాయకుడు బలి కాకూడదనే విధంగా ఈ చట్టాన్ని తయారు చేయాలి. కాపీరైట్ విషయంలో సి.డి.లు చేసేటపుడు కాపీ రైట్ వుందా లేదా, కాపీరైట్ ఎవరికి ఇచ్చారు, దాని ద్వారానే ప్రొడక్షన్ వస్తోందా లేదా అనేది చూడవలసిన అవసరం వుంది.

ప్రభుత్వం ఆలోచన చేసి ఈ బిల్లును పునఃపరిశీలన చేసి, కఠినంగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. ఎ.పి. ఛాంబర్ ఆఫ్ ఫిలిమ్ ఇండస్ట్రీ వారు అడిగిన విషయాలు చాలా చక్కగా వున్నాయి. సినిమా ఇండస్ట్రీలోని ప్రముఖులతో కూడా చర్చించి వారిని మరింతగా ఆదుకునే విధంగా చట్టాన్ని చేయాల్సి వుంది. లేనట్లయితే ఏదో తూతూ మంత్రం లాగా జరిగే అవకాశం వుంటుంది. గుడ్డి మొగుడికి రేచీకటి పెళ్లాం అన్నట్లుగా, గుడ్డి కన్ను మూసినా ఒకటే తెరచినా ఒకటే అన్నట్లుగా ఈ

చట్టాన్ని తీసుకొచ్చినా ఒకటే లేకపోయినా ఒకటే అన్నట్లుగా కాకుండా ఈ ప్రభుత్వం సరియైన, సమగ్రమైన చర్యలను చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ డి.శ్రీనివాసరావు (చెన్నూరు): అధ్యక్షా, పెద్దలు గీతారెడ్డి గారు వారి శాఖ ద్వారా ప్రవేశపెట్టిన 1993 టెలివిజన్ చట్టం, వీడియో పైరసీ బిల్లును మా తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ తరపున స్వాగతిస్తున్నాము, సమర్థిస్తున్నాము. ఈ సందర్భంగా కొన్ని విషయాలు సభ దృష్టికి తేదలచుకున్నాను. ముఖ్యంగా ఫిల్మ్ ఇండస్ట్రీని ప్రొటెక్ట్ చేయడానికి ఈ బిల్లు తీసుకు రాబడగా, ఫిల్మ్ ఇండస్ట్రీ నష్టపోవడానికి గల కారణాలు ఎన్ని వున్నప్పటికీ పెద్దలు నరసింహయ్య గారు చెప్పినట్లుగా 30 శాతం మాత్రమే ఇది కారణమైనప్పటికీ ఒక శుభారంభంగా దీనిని ఆహ్వానిస్తున్నాము.

ముఖ్యంగా ఫిల్మ్ ఇండస్ట్రీని కాపాడడం కోసం చర్యలు తీసుకుంటున్న క్రమంలో ఫిల్మ్ ఇండస్ట్రీ ద్వారా మన రాష్ట్రంలో నష్టపోతున్న కొన్ని రంగాలున్నాయి. వాటిని కాపాడవలసిన అవసరం వుందని ప్రభుత్వానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణాలోని జానపద కళా రూపాలు ఈ రోజు భ్రష్టు పట్టిపోవడానికి గల కారణం సినిమా రంగమేనని మేము ఈ వేదిక ద్వారా మీకు విజ్ఞప్తి చేస్తున్నాము. తెలంగాణా పల్లెలలో, తెలంగాణా జానపద కళలు, బుర్ర కథలు వంటి ఎన్నో రకాలైన కళా సంపదలు భ్రష్టు పట్టిపోవడానికి గల కారణం, నాశనమైపోవడానికి గల కారణం ఈ సినిమా రంగమేనని చెబుతూ, ఈ విధంగా నష్టపోయిన కళా రంగాల ద్వారా జీవనం సాగించే కొన్ని లక్షల కుటుంబాలకు కూడా ఈ ప్రభుత్వం ఏమైనా పరిష్కార మార్గం, సంక్షేమ పథకాల ద్వారా, ఇతర మార్గాల ద్వారా కలుగజేయాలని, గౌరవ మంత్రిగారు క్లారిఫేషన్ ద్వారా ఈ విషయాన్ని స్పష్టం చేయాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా సినిమా రంగం నుంచి అశ్లీలమైన చిత్రాలు తీయడం వల్ల ఇటు యువతను, అటు మహిళా లోకాన్ని అనేక విధాలుగా పక్కదోవ పట్టించకుండా, అటు యువతను పక్కదోవ పట్టించకుండా సినిమా రంగాన్ని నియంత్రించవలసిన అవసరం వుంది. ఉదాహరణకు చెప్పాలంటే యమధర్మరాజును టాటా సుమోలోనూ, క్వాలీస్ మీద వస్తున్నట్లుగా మన సినిమాలలో చూపిస్తున్నారు. అటువంటివి చాలా వున్నాయి.

ఇక సినిమాలలో కూడా తెలంగాణా భాషను, సంస్కృతిని, తెలంగాణా ప్రజల మనోభావాలను అగౌరవపరిచే విధంగా తీసినవి చాలా వున్నాయి. తెలంగాణా భాషను అగౌరవపరిచే విధంగా తీసిన సినిమాలను చూస్తే, ఇటు యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజలు, తెలంగాణా ప్రజల మనోభావాలను గౌరవించే విధంగా సినిమా రంగాన్ని కూడా నియంత్రించవలసిన అవసరం వుందని గౌరవ మంత్రి గారికి మనవి చేస్తూ మేము ఈబిల్లును సమర్థిస్తున్నామని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఈ బిల్లును తీసుకురావడం ముఖ్యం కాదు, ఇంప్లిమెంట్ చేయడం ముఖ్యమని భావిస్తూ, ఈ బిల్లును ఇంప్లిమెంట్ చేసే క్రమంలో సినిమా రంగ ప్రముఖులతో, అన్ని పార్టీల నాయకులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, వారి సలహాలనూ తీసుకుని స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ మాగంటి బాబు(దెందులూరు) : అధ్యక్షా, ఈ బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి గీతారెడ్డి గారికి, మా ప్రియతమ నాయకులు డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎన్నో రంగాలలో, ఈ ప్రభుత్వం గత 10 నెలల నుంచి అనేక రకాలైన కార్యక్రమాలు చేస్తూ ప్రతి ఒక్కరినీ దృష్టిలో వుంచుకుని ఆంధ్ర రాష్ట్ర ప్రజలను దృష్టిలో వుంచుకుని, ఇక్కడ రైతాంగాన్ని, రైతుకూలీలను, బలహీన వర్గాలను, బడుగు వర్గాలను, మహిళలను దృష్టిలో వుంచుకుని, పిల్లలను దృష్టిలో వుంచుకుని ఎంతో శ్రద్ధతో వ్యవహరిస్తున్నది.

దానికి అనుగుణంగానే క్యాబినెట్‌లో మంత్రులందరూ కూడా ఆమోదించి, మా సినిమా పరిశ్రమకు ఎంతో మేలు చేయడం జరిగింది. మా సినిమా ప్రముఖులందరూ నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిసి హర్షం వ్యక్తం చేయడం జరిగింది. యావత్ ప్రపంచంలో కాని, ఈ భారత దేశంలో కాని, ఆంధ్ర రాష్ట్రంలో కాని, రెండే రెండు రంగాలు గ్లామరస్ రంగాలున్నాయి. ఒకటి రాజకీయ రంగం, రెండు సినిమా రంగం. రాజకీయ రంగంలో ప్రజాప్రతినిధులను వారు చేసే కార్యక్రమాలనుబట్టి గెలిపించడం జరుగుతుంది. ఇక సినిమా రంగం ప్రేక్షకులతో కూడిన పని. ఈ సినిమా రంగంలో హీరోలందరికీ కోట్లాది మంది ఫాన్స్ వుండి, వారు తమ హీరో సినిమా హిట్ కావాలని ఎన్నో పూజలు చేసి, ఇంకా మరెన్నో కార్యక్రమాలను చేసిన రోజులున్నాయి.

ఎప్పుడైనా సరే, గతంలో 1989-94 మధ్య కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడు కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి గారు మద్రాసులో వున్న తెలుగు సినిమా రంగాన్ని ఈ రాష్ట్రానికి తీసుకురావాలి, మీరు ఈ రాష్ట్రంలో సినిమాలు చేస్తే మేము సబ్సిడీలు ఇస్తాము, ఆ సబ్సిడీలను ఉపయోగించుకుని సినిమా రంగాన్ని డవలప్ చేయమని చెప్పడం జరిగింది. దానికి అనుగుణంగానే ఇక్కడ సినిమా రంగాన్ని అభివృద్ధి చేయడం జరిగింది. ఇక్కడ ఫిల్మ్‌నగర్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది, కల్చరల్ సెంటర్స్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అందువల్ల మన మాజీ ముఖ్యమంత్రి గారి విగ్రహాన్ని ఫిల్మ్‌నగర్‌లో ఆవిష్కరించడం జరిగింది.

అదే విధంగా కోట్ల విజయ భాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు చేపట్టిన కార్యక్రమాల నేపధ్యంలో, వారిని కూడా గుర్తు చేసుకోవలసిన అవసరం వుంది. యాన్టీ పైరసీ బిల్‌ను 1993లో పాస్ చేయడం జరిగింది. గత 11 సంవత్సరాల నుంచీ ఇప్పటి వరకూ గత ప్రభుత్వం ఏ రకంగా సినిమా రంగాన్ని వాడుకున్నారో అందరికీ తెలుసు.
సా.6.10

దానికి భిన్నంగా 11 సంవత్సరాలు పాస్ అవ్వని బిల్లుని ఈ రోజు ముఖ్యమంత్రి వచ్చిన తరువాత 10 నెలల్లో ఇది తెచ్చినందుకు సభాపూర్వకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. రాజశేఖరరెడ్డిగారు తెచ్చారు. అందుకు వారికి ధన్యవాదాలు మరొకసారి తెలియచేస్తున్నాను. ఈ రోజు ఈ ఇండస్ట్రీని ఏ విధంగా ఆదుకోవాలి. వీడియో పైరసీ వల్ల ఇబ్బంది తెలియనిది కాదు. అన్నింటికన్నా ఆ రోజు విజయభాస్కరరెడ్డిగారు వచ్చిన తయవాత గెజిట్ నోటిఫికేషన్ లేకున్నా అమెండ్‌మెంట్ తీసుకురాకపోవడం జరిగింది. 11 సంవత్సరాలు కాలాతీతం అయింది. దానికి భిన్నంగా ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని రకాల కార్యక్రమాలు చేపట్టాము. ఉదాహరణకు ఈ రోజు ( లేస్ చిప్స్ ప్యాకెట్ చూపిస్తూ) ఈ చిప్స్ ప్యాకెట్ రు.20 ఖరీదు ఉంది. ఒక సి.డి., దాదాపు హర్యానా రాష్ట్రంలో, ఇతర రాష్ట్రాలలో మనకు పడేది రు.3. దాని రికార్డింగ్‌కి అర్ధ రూపాయి అవుతుంది. మొన్న పుష్కరాల్లో, మన మహేష్‌బాబు సినిమా ఒక్కడు, సి.డిని చిప్స్ ప్యాకెట్ అమ్ముతున్నట్లుగా (ఒక సి.డిని చూపించారు ) రు.10 లకు అమ్మారు. రెండు మూడు రోజులకు కలెక్షన్స్ డౌన్ అవ్వడం జరిగింది. కోట్లాది రూపాయలతో సినిమా తీయడం అన్నింటికన్నా భిన్నంగా ఇలా జరగడం, ఎవరూ ఆపని పరిస్థితి ఉంది. రు.3, రు.3.50కి అమ్మే సి.డి.తో ఈ రోజు రు.10 తో సినిమా వస్తోంది. దానికి భిన్నంగా చిప్స్ ప్యాకెట్ ఖరీదు ఎక్కువగా ఉంది. కోట్లాది రూపాయలతో తీసిన సినిమా ఈ విధంగా రు.10 లకు లభిస్తుంది.

మిస్టర్ స్పీకర్ః చిప్స్ ప్యాకెట్ అసెంబ్లీల్ ఇచ్చారా, మీరు తెచ్చారా?

శ్రీ మాగంటి బాబుః బయట కొనుక్కొని వచ్చాను. ఈ ఎలక్ట్రానిక్ వరల్డ్‌లో చూస్తే, లోపల ప్రతి ఒక్కరూ వి.సి.డి., వి.సి.పి కావాలని అంటున్నారు. ఈ రోజు ఈ డి.వి.డి ప్లేయర్స్ మొదలైనవి రు.600లకు రావడం ప్రతీ ఇంట్లో పైరసీ క్యాసెట్‌తో ఈ విధంగా కొత్త సినిమాలు ఎన్నో రకాలు చూడడం జరుగుతోంది. ఈ రోజు మన రాష్ట్రంలో 3,050 థియేటర్లు ఉన్నాయి. ఏ క్లాస్,

బి క్లాస్, సి క్లాస్‌అని ఉన్నాయి. గత సంవత్సరంలోనే 452 థియేటర్లు మూసివేయడం జరిగింది. వాటిని కళ్యాణ మంటపాల క్రింద, టాక్స్ కట్టకుండా కొన్ని అదే రకంగా ఖాళీగా పెట్టామనేది తెలియనిది కాదు. మా పశ్చిమ గోదావరి జిల్లాలో 148 థియేటర్లలో 71 థియేటర్లు మాత్రమే పని చేస్తున్నాయి. ఈ రోజు ఈ పైరసీని కంట్రోల్ చేయాలి వందల ప్రింట్స్ తీస్తూ కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతూ ఉన్నాము. కాబట్టి వీడియో పైరసీని కంట్రోల్ చేయడం ముఖ్యం. దాదాపు ప్రభుత్వానికి రు.351 కోట్లు డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా టాక్సెస్‌వల్ల నష్టం వస్తోంది. ఈ విధంగా మనం సేల్స్ టాక్స్ కోల్పోవడం జరిగింది. మేము మంత్రిగారు గీతారెడ్డిగారిని కలిసాము. సినిమా పరిశ్రమ గురించి వారు శ్రద్ధ వహించారు. ఈ రకంగా కార్యక్రమాలు చేయడం సంతోషం. 50,000 షాప్స్ యావత్ రాష్ట్రంలో ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా 7,000 ఉంటే, ఈ రోజు 50,000 ఉన్నాయి. అమ్మవచ్చు, ప్రాపర్‌గా ఉన్నని అమ్మాలి. ఈ రోజు ఏ కిరాణా షాప్ పెట్టుకోవాలన్నా, ఇంకే షాప్ పెట్టుకోవాలన్నా సేల్స్‌టాక్స్ పర్మిషన్ తీసుకుంటాము. అటువంటి పర్మిషన్స్ లేకపోవడం వల్ల 50,000 వీడియో షాప్స్ ఉండడంవల్ల ఈ విధంగా క్యాసెట్స్ అమ్మడం, ఎన్నో రకాల ఇతర క్యాసెట్స్ అమ్మడం జరుగుతోంది. అమ్మవద్దని అనడం లేదు. ఎవరెవరు లైసెన్సులు పెట్టుకున్నారో, కనీసం అథారిటీగా బిల్లు పాసయిన తరువాత దీనిపై పోలీస్‌వారి చెకప్ ఉంటే బాగుంటుంది. తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, ఈ నాడు కొన్ని రాష్ట్రాలలో తమిళనాడు, కేరళ, కర్ణాటకలలో ఆల్‌రెడి ఆక్ట్ వచ్చింది. తప్పకుండా ఇంప్లిమెంట్ అనేది చేయాలి. ఈనాడు, ప్రతి ఒక్కరికి వినోదం కావాలి. తీసే సినిమాలు జానపదం, పౌరాణికం, లేడీస్ ఓరియంటెడ్, లవ్ సబ్జక్ట్, కామిడి, మొదలైన సబ్జక్ట్స్‌తో రెండున్నర గంటలపాటు సినిమాకు వెళ్లి చక్కగా హాయిగా ఎంజాయి చేసే విధానం ఉండాలి. వీడియో పైరసీవల్ల కోట్లాది రూపాయలు ఇండస్ట్రీకి నష్టం వాటిల్లుతోంది. 10 నెలల నుండి అన్నింటి మీద చర్చ వచ్చింది. ఈ రోజు ఈ చర్చ రావడం చాలా మంచిది. ఈ రోజు వీడియో లాంగ్ టర్మ్ పాలసీ ఆక్ట్ విషయంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రకారంగా ఆక్ట్ డిపార్ట్‌మెంట్ పరంగా చేయాలి. ఇందాక నోముల నర్సింహయ్యగారు చెప్పారు. ఈ నాడు వీడియా లైబ్రరీలు మూసివేయడంవల్ల మూడు లక్షల మంది నిరుద్యోగులవుతారని అన్నారు. ఈ ఇండస్ట్రీకి సంబంధించి ఈనాడు దాదాపు 56 లక్షల మంది ఇన్‌వాల్వ్‌అయి ఉన్నారు. రకరకాల ప్రొడ్యూజర్స్, డైరెక్టర్స్, మ్యూజిక్ డైరెక్టర్స్, హీరోస్, హీరోయిన్స్, విలన్స్, కమీడియన్స్, డాన్స్ – ఫైట్ మాస్టర్స్, అవుట్‌డోర్ యూనిట్స్, లిరిక్ రైటర్స్, సాంగ్ రైటర్స్, సింగర్స్ మొదలైనవారు అనేక మంది ఉన్నారు. ఒక సినిమాలో 200 మంది వరకూ పని చేస్తారు. ఎంతో మంది ఎగ్జిబ్యూటర్ నుండి డిస్టిబ్యూటర్, క్రింద గేట్‌మేన్, వాల్ పోస్టర్ బాయి వీరంతా ఈ ఇండస్ట్రీ క్రిందకే వస్తారు. ఇండస్ట్రీ బాగుంటే వీరంతా బాగుంటారు. క్యాంటీన్ కాంట్రాక్టర్ అమ్మే సమెసా కూడా తనకు 5 పైసలు వస్తే, తాను 100 సమోసాలు అమ్మగలనుఅని అనుకుంటాడు. తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, మాకు పర్మిషన్స్ ఎఫ్.డి.సి., ద్వారా ఇస్తే, మేము సదరు లైసెన్స్ రైల్వే స్టేషన్లోకానీ, బస్సు స్టాండ్‌లో కానీ, మున్సిపల్ రోడ్డు మీద కానీ గోల్కొండ ఫోర్ట్‌మీద కానీ, గోల్కొండ టూంబ్స్ వద్దకానీ ఎక్కడంటే అక్కడే కడతాము. పర్మిషన్ ఎఫ్‌డిసి ద్వారా వస్తే ఎంత అయితే అంత కట్టడానికి ఏర్పాటు చేయమనండి. కేబుల్ ఆపరేటర్స్ ద్వారా విలేజ్ టు విలేజ్ స్తంభాలు వేసి కేబుల్ ద్వారా సినిమాలు చూపిస్తున్నారు. దానిని కంట్రోల్ చేయాలి. పాలసీ తేవాలి. వారిని పట్టుకున్నప్పుడు పోలీసే స్టేషన్‌లో పెడితే రు.500 ఫైన్ వేస్తే నాదని ఒప్పుకుని రు.500 కట్టి 2,000 క్యాసెట్స్ నావని చెప్పుకొని వెళుతున్నారు. పోలీస్ స్టేషన్‌లో 10,000 క్యాసెట్స్ పెట్టడానికి స్థలం లేదు. కర్ణాటక నుండి ఈ వీడియో పైరసీ ఆర్.టి.సి. బస్సుల ద్వారా ప్రైవేట్ బస్సుల ద్వారా ఈ సి.డిలు ప్యాకెట్స్‌గా వస్తున్నాయి. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరుతున్నాను. ఈ ఇండస్ట్రీ చాలా ముఖ్యమైనది. క్రికెట్ మ్యాచ్ సినిమా తారలతో ఆడించారు. ప్రముఖ హీరోలు చిరంజీవి, బాలకృష్ణ, పవన్ కళ్యాణ్, ఎన్.టి.ఆర్,నాగార్జున, వెంకటేష్ మొదలైనవారు మొన్న సునామి బాధితుల నిమిత్తం సి.యం రిలీఫ్ ఫండ్‌కి క్రికెట్ మ్యాచ్ ఆడారు. ప్రతి ఒక్కరూ కోఆపరేట్ చేస్తారు. తప్పకుండా ప్రభుత్వం శ్రద్ధ చూపుతోంది. సినీ పరిశ్రమను కాపాడాలి. మాకు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఒకటి ఉంది. ఎన్ని రకాలుగా ఏ ఇబ్బంది వచ్చినా కూడా మేము ఎన్నో రకాలుగా సహాయ సహకారాలను అందిస్తున్నాము. యాంటీ సోషల్ ఎలిమెంట్స్, ఏమీ లేదు ప్రతి ఒక్కరూ ఈజీ సంపాదనకు అలవాటు పడ్డారు. ఈ యాక్ట్ తీసుకువచ్చిన తరువాత వీడియో లైబ్రరీల మీద తప్పకుండా చర్య తీసుకురావలసి ఉంటుంది. ఇందాక చెప్పినట్లు, పోలీస్ మిగతా డిపార్ట్‌మెంట్స్ చిత్తశుద్ధితో చేయాలి. స్క్వార్డ్ వెళ్లడం, వారు వెళ్లేటప్పుడు ముందుగా సమాచారం ఇవ్వడంతో షాప్‌లో అటువంటి

క్యాసెట్స్‌ని ప్రక్కన పెడుతున్నారు. తమద్వారా హోమ్ మినిస్టర్‌ని ఈవిషయంలో శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. కొన్ని వేల కోట్ల రూపాయల సి.డిలు దొరికాయి. ఇంప్రిజన్‌మెంట్ వేశారు. రు.50,000 నుండి రు.2.00 లక్షల వరకూ జరిమానా. యాక్ట్ ప్రకారంగా పోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. సేల్స్ టాక్స్, ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ విషయంలో కూడా ఎన్నో కోట్ల రూపాయలు నష్టం వస్తోంది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. రామకృష్ణగారిని కూడా ఈ విషయంలో పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని సినీ పరిశ్రమను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ముందుకు వచ్చారు. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

సా.6.20

Dr.J.GITA REDDY : I thank the Hon'ble Members who have shown so much of support and solidarity with the Government in supporting this Bill. Mr. Kesav stated that the Bill is good and he expressed his happiness. The State committees and district committees are already existing. We have had Coordination Committees, one headed by the D.G.P. and the other headed by Chief Secretary and now the latest information I have is that ముఖ్యమంత్రి గారు ఫిలిమ్స్‌కి సంబంధించిన సమస్యలపై 25వ తేదిన వారందర్నీ పిలిపించి సాయంత్రం 7 గంటలకు చర్చిస్తారు. ఎటువంటి సమస్య ఉన్నప్పటికీ, ఆ సమావేశంలో వారి వద్దకు తీసుకువెళ్లవచ్చు. షూటింగ్స్ కూడా ఒకే చోట జరగాలి, సింగిల్ విండో పర్మిషన్ కావాలని చెప్పారు.దాని విషయంలో కూడా ముఖ్యమంత్రి గారు చర్చించబోతున్నారు. రిప్రజంటేషన్‌లో ఏ.పి. ఛేంబర్ ఆఫ్ ఫిల్మ్ ఇండస్ట్రీ వారు they are represented in this committee. స్టేట్ లెవల్ కమిటి ఉంది, డిస్ట్రిక్ట్ లెవల్లో కూడా కమిటీలు ఉన్నాయి. ఈ బిల్‌ని 1999వ సంవత్సరంలో మేమే తీసుకు వచ్చాము. గత ప్రభుత్వం though they were closely linked with film industry-- ఆ పది సంవత్సరాలు వారు చేయకుండా ఉన్నారు. మేము అధికారంలోకి వచ్చిన పది మాసాల్లోనే చేశామంటే మమ్మల్ని హర్షించాలి.

పైరసీ సమస్య ఎప్పటి నుండో ఉంది. విడియో క్యాసెట్ రికార్డర్లు గతంలో ఉండేవి. కానీ due to high technology now we have gone to VCDs and DVDs. అవి గత 5,6 సంవత్సరాలుగా వస్తున్నాయి. ఈ రోజు ఫిల్మ్ ఇండస్ట్రీ వారు ముఖ్యమంత్రి గార్ని రిప్రజంట్ చేసిన వెంటనే ఆయన డి.జి.పి. గారితో మాట్లాడం, సి.ఎస్. గారితో మాట్లాడడం జరిగింది. ప్రపోజల్స్‌ని మా క్యాబినెట్‌లో అప్రూవ్ చేసిన తరువాత, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారికి పంపించాము. ఎందుకంటే ఈ సబ్జక్ట్ కాన్‌కరెంట్ లిస్ట్‌లో ఉన్నది. కాబట్టి వి.సి.ఆర్ అని కాకుండా డి.వి.డి.లు, వి.సి.డి.లు అని యాడ్ చేస్తున్నాము. అలాగే కేబుల్ ఆపరేటర్స్ అని కుడా యాడ్ చేస్తున్నాము. లెట్టింగ్ అవుట్ అని కూడా యాడ్ చేస్తున్నాము. Earlier letting అనే వర్డ్ లేదు. దీనిని యాడ్ చేస్తున్నాము. కాబట్టి, ఈ బిల్లు చాలా బలంగా తయారు అయింది. యింప్లిమెంట్ కూడా అలాగే జరుగుతోంది. నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ, మీరు వచ్చి పది మాసాలే అయింది, ఎందుకింత తొందర అని అన్నారు. ఇంతకు ముందు బాబు గారు మాట్లాడుతూ, ఫిల్మ్ ఇండస్ట్రీ, రాజకీయం రెండూ గ్లామరస్ ఫీల్డ్స్ అని చెప్పారు. ఒక గ్లామరస్ ఫీల్డ్ ఇంకో గ్లామరస్ ఫీల్డ్‌ని ఆదుకొంటుది. అలా ఆదుకోవాల్సిన అవసరం వచ్చింది, ఆదుకొంటున్నాము. లెఖ్ఖలు ఉన్నాయా అనికూడా అడిగారు. I hope I can provide the figures also to him. Regarding the cases booked-- 2002 వ సంవత్సరంలో 393 కేసులు, 2003లో 317 కేసులు, 2004లో 520 కేసులు ఉంటే మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, మా పోలీసు యంత్రాంగం ఎంతో గట్టిగా పనిచేసి 2005వ సంవత్సరం మార్చిలోపే 110 కేసులను ఆల్‌రెడీ బుక్ చేయడం జరిగింది. అరెస్టులు చేయడం జరుగుతోంది. This shows that-- పోలీసు యంత్రాంగం స్ట్రిక్ట్‌గా, చిత్తశుద్ధితో పనిచేస్తోంది. డి.వి.డి.లు వి.సి.డి.లు అన్న వర్డ్స్ ఇన్‌కార్పోరేట్ చేయడ మన్నది ఈ బిల్లుకి చాలా ముఖ్యం. The idea is support for the Bill is there. The other Speakers have said that it is only our Governments and our Hon'ble Chief Ministers have done favours and supported the activities of film industry. చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు, ఫిల్మ్ ఇండస్ట్రీని ఇక్కడకు తీసుకురావడం జరిగింది. భూములు ఇచ్చారు. ఎఫ్.డి.సి.కి స్థలం ఇచ్చారు. హౌస్ సైట్స్, స్టూడియోస్‌కి ఇచ్చారు. విజయభాస్కరరెడ్డి గారి హయాంలోనే 1993లో ఈ బిల్ రావడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :– క్రెడిట్ అంతా పూర్తిగా మీ ప్రభుత్వమే తీసుకొంటున్నారు. తొలిసారిగా ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ్యులు, ఫిల్మ్ స్టార్స్ కలిసి క్రికెట్ ఆడుతున్నారు.

శ్రీమతి డా. జె. గీతారెడ్డి :– అందుకనే రెండు టీమ్స్ కలిసి పనిచేస్తున్నాయి. బాబుగారు ఏ సమస్యకైనా వారు ముందుకు వస్తారు whether it is entertainment or whether it is any donations or whether it is collection of funds. విజిలెన్స్ సెల్ గురించి కిషన్‌రెడ్డి గారు గత వారం ప్రశ్న వేశారు. అప్పుడు సమాధానం చెపుతూ, ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. తప్పనిసరిగా, వీలైతే ఈ సమావేశాల్లోనే ఈ బిల్‌ని ఇంట్రొడ్యూస్ చేస్తామని చెప్పాను. చెప్పినట్లుగానే తెచ్చాము. మీరు బిల్‌పై మాట్లాడినప్పుడు ఈ విషయమై మీరు హర్షిస్తారని అనుకొన్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి :– అధ్యక్షా, నేను మాట్లాడినప్పుడు మంత్రి గార్కి ధన్యవాదాలు చెప్పాను.

శ్రీమతి డా. జె.గీతారెడ్డి :– థాంక్యూ. టి.ఆర్.ఎస్. సభ్యులు శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ, బిల్‌కి సపోర్టు ఇస్తూనే, తెలంగాణాలో ఫిల్మ్ ఇండస్ట్రీ వచ్చిన తరువాత జనపద కళలకు, కళాకారులకు నష్టం జరుగుతందని, ప్రభుత్వం వీరి వెల్ఫేర్ యాక్టివిటీలు చేపట్టాలని చెప్పారు. ఇది మంచి సజషన్. వారి వెల్ఫేర్ యాక్టివిటీలు ఆల్‌రెడీ టేకప్ చేస్తున్నాము. 1992వ సంవత్సరంలో మేము జనాపద కళాకారులకు, పేద కళాకారులకు పెన్షన్స్ ఇవ్వడం మొదలు పెట్టాము. కానీ,గత నాలుగు సంవత్సరాలుగా, ఈ పేద కళాకారులకు, జానపద కళాకారులకు పెన్షన్స్ ఇవ్వక పోతే, మేము అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు కోట్ల రూపాయల ఎరియర్స్‌తో సహా ఇచ్చాము. ఆనాడు మా ప్రభుత్వ హయాంలోనే పెన్షన్స్ ఇవ్వడం మొదలు పెట్టాము. ఇప్పుడు కూడా అరియర్స్‌తో సహా ఇచ్చామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్. సత్యానారాయణ రెడ్డి :– (మైక్ లేకుండా ప్రస్తావించారు) జానపద కళాకారులను సినిమా రంగం పూర్తిగా అవహేళన చేస్తోందని చెప్పాను. మా తెలంగాణా భాషపై వారు దాడి చేయకుండా ..........

శ్రీమతి డా.జె.గీతారెడ్డి :– అధ్యక్షా, వారు అశ్లీలత కంట్రోల్ గురించి చెప్పారు. తెలంగాణా ప్రాంత భాషని వక్రీకరిస్తూ, సినిమాల్లో చేయిస్తున్నారని చెప్పారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గార్కి చెపుతాను. వారు 25వతేదీన జరుపబోవు సమావేశంలో ఈ విషయాన్ని లేవనెత్తమని ముఖ్యమంత్రి గార్కి ఈ సభాముఖంగా చెపుతాను. కొమిరెడ్డి రాములుగారు ఈ బిల్‌కి సపోర్టు ఇచ్చారు. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. Implementation is important అని అన్నారు. తప్పనిసరిగా యింప్లిమెంట్ చేస్తాము. మాగంటి బాబుగారు అని విషయాలు వివరంగా చెప్పారు. చిప్స్ ప్యాకెట్ రేటు కంటే కూడా, ఈ సినిమా సీడీల రేటు తక్కువకి లభిస్తున్నాయని చెప్పారు. సినిమా పరిశ్రమ క్రైసిస్‌లో ఉంది. వారిని ఆదుకోడానికి ప్రభుత్వం ధ్యేయం. మా ముఖ్యమంత్రి గారు ఈ విషయాల్లో ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. వట్టిమాటలతో కాలయాపన చేయకుండా పనులు చేస్తున్నారు. ఫిల్మ్ ఇండస్ట్రీ వారు, ముఖ్యమంత్రి గార్కి సెప్టెంబర్‌లో రిప్రజంటేషన్ ఇచ్చిన వెంటనే, డి.జిపి. గారితో మాట్లాడారు. నవంబరులో ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. By November we had sent to the Government of India. Government of India నుండి రాగానే we are here with the Bill in this particular session. అంటే మా ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో very very pro-active. It wants to help the industry అని మెసేజ్ ఇస్తున్నాము. ఎందుకంటే, Film industry is a very very important industry. దాని వల్ల రెవెన్యూ మరియు ఎంప్లాయిమెంట్ జనరేట్ ఔతుంది. పల్లీలు, చిప్స్ అమ్ముకొనే వారు కూడా దీనిపై ఆధారపడుతున్నారు. ఇటువంటివన్ని మూత పడుతున్నాయి. కాబట్టి,

వారి సమస్యలను పూర్తిగా అవగాహన చేసుకొని, ఈ విషయంపై కూలంకషంగా చర్చించి ఈ బిల్‌ని ప్రవేశపెట్టడం జరిగింది. దీన్ని ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ పి.కేశవ్ :- అధ్యక్షా,ఈ బిల్‌ని సపోర్టు చేస్తున్నాము. There is no second thought about it దీంట్లో ఉన్న ఒక చిన్న క్లాజ్ వల్ల ఇబ్బంది వచ్చే పరిస్థితి ఉంది. ఇళ్లల్లో పైరసీ కాబడ్డ సి.డి. ఉంటే, ఈ చట్ట పరిధిలోకి తీసుకు వచ్చే పరిస్థితి ఉంది. నేను కొనుక్కోడానికి వెళ్లినప్పుడు అది ఒరిజినల్ సి.డి.నా లేక పైరేటెడ్ సి.డి.నా తెలియకపోవచ్చు. ఆ క్లారిటీ ఈ యాక్టులో లేదు. ప్రతి కామన్ మ్యాన్ ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. నేను షాప్‌కి వెళతాను, సిడి తెచ్చుకొంటాను, ఆ సి.డి. నా చేతుల్లో ఉంటే, నా పై నేరం బుక్ చేసే పరిస్థితి ఉంటుంది.

సా. 6.30

ఇప్పుడు డూప్లికేషన్‌లో ఆ సిడి ని నేను షాపులోకి వెళ్లి కొంటాను. బయటకు వచ్చిన తర్వాత అది లైసెన్స్‌డ్ వర్షనో, అన్ లైసెన్స్‌డ్ వర్షనో నాకు తెలియదు. దానిని ఏ రకంగా గవర్నమెంట్ డిఫరెన్షియేట్ చేస్తుంది? ఈ యాక్టు ఎలా ఇంప్లిమెంట్ చేయబోతున్నారు అన్న దాని మీద స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, సోదరుడు కేశవులు గారు చెప్పినట్లు వినియోగదారుల మీద కూడా , నేను ఇందాక అందుకే చెప్పాను మంత్రి గారికి సంబంధించిన వారి మీద కూడా మంత్రి గారికి కోపం ఉంటే అటువంటి సిడిలు వచ్చాయిని చెప్పి కేసులు పెట్టడానికి వీలు ఉంది. ఈ బిల్లులో క్లారిటీ లేదని చెబుతున్నాను. మంత్రి గారు కూడా సమాధానం ఇవ్వడరలో క్లారిటీ రాలేదు. నేను కోరేది ఇప్పుడు ఈ వీడియో రైడ్స్ తర్వాత వాళ్లకు ఉన్నటువంటి మొత్తం షాప్స్ అన్నిటికి సంబంధించిన వీడియో ప్రదర్శకులు, అన్ని లోకల్ ఛానెల్స్ ఉన్న వారందరినీ రెగ్యులేట్ చేయడానికి గవర్నమెంట్ లైసెన్సింగ్ విధానం ఇచ్చి వాళ్లను మొత్తం గా రెగ్యులేట్ చేసే ఇఆలోచన ఉందా? వాళ్లను కేసుల పాలు చేయడం చేస్తారా? ఎంత శిక్ష వేస్తారు అం టే అది కూడా వారు చెప్పలేదు. పిడి యాక్టు పెడతారా? ఆర్గనైజ్డ్ క్రైమ్స్ కింద బుక్ చేస్తారా? తమిళనాడులో ఇది ఉంది. మన వద్ద చట్టాలు అన్నీ ఉన్నా జరగవలసింది అంతా జరిగిపోతున్నది. బొంబాయి వెళ్లిపోతున్నారు. అందుచేత చట్టం
ఎంత కఠినంగా ఉందని కాదు. దానిని అమలు చేయడంలో చిత్త శుద్ధి ఉందనేది తెలియజేయాలి.

(అంతరాయం )

నేను అనేది, కంప్యూటర్ నుంచి సి.డి. లు డౌన్ లోడ్ చేసుకోవడం అన్నది ఉంటుంది. దానిని ఏమైనా ప్రివెంట్ చేయడానికి ఏమీ లేదా? మీరు ఈ విధంగా ఇంతకు ముందు దొంగతనం , చౌర్యం చేస్తున్నారు అని వాళ్ల మీద కేసులు పెడుతున్నారు. పెట్టండి. కేసులను ఒకసారి మీరు పునరాలోచించడానికి ఏమౌతుంది? రెండు నెలలు జరిగితే ఏమి? 10 నెలలో చాలా చేస్తున్నారు. మిమ్మల్ని హర్షించే వారు హర్షించారు. వారు హర్షించడాన్ని నేను కాదనను. మీరు ఒకసారి ఆలోచించడానికి ఏమౌతుంది? పర్సనల్‌గా మనం వీడియో చూస్తూ ఉంటాము. ఆ రోజు బస్సులో వీడియో క్యాసెట్ పెట్టడం జరిగిందని ఆర్‌టిపి కి సంబంధించి పేపర్లో వచ్చింది . అది తమకు కూడా తెలుసు. పెద్ద గోల అయింది. ఆ రకంగా ఇబ్బందులు వస్తాయి.

SMT. J.GEETHA REDDY: Rules are being framed. దానిలో మీ సూచనలను మేము ఇన్‌కార్పొరేట్ చేయడానికి ప్రయత్నం చేస్తాం . ఏమి శిక్ష విధిస్తారని అడిగారు. స్ట్రిక్టుగా మేము శిక్ష విధించడం జరుగుతుంది. శిక్ష మూడు

మాసాల నుంచి మూడు సంవత్సరాల వరకూ జైలులో పెట్టడం జరుగుతుంది. లేదా రూ. 10 వేలు జుర్మానా ఉంటుంది. అంత కఠినంగా మేము వారిని శిక్షిస్తాము. ( అంతరాయం ) మిస్టర్ కేశవ్ గారు సమస్యలు వస్తాయని

అన్నారు. కొనుక్కున్న వాటికి డొమెస్టిక్ యూజ్ మీద లేదు. పైరసీ అంటే ఒరిజినల్ వర్షనా? యాక్చ్యువల్ వర్షనా? పైరసీ వర్షనా అన్నది తెలుసుకోవడానికి I don't think we have any mechanism at the moment. But we shall certainly look into it.

MR.SPEAKER: As and when pirated versions are noticed, they are seized.

SMT. J.GEETHA REDDY: Definitely Sir. Squads are working very actively.

శ్రీ పి. కేశవ్ : స్పీకర్ సార్, అది లేకపోతే ఇప్పుడు బాబుగారు సిడి ఒక దానిని ఇక్కడకు తీసుకు వచ్చారు. బిల్ పాస్ అయిన తర్వాత , రేపు బయటకు వెళితే ఆయన మీద కూడా కేసు పెట్టే అధికారం వస్తుంది. తెలిసో తెలియకో మేము షాపులకు వెళ్లి అఫిషియల్ వర్షన్ అని రూపాయలు వందో, రెండొందలో, మూడో లేక నాలుగైదు వందలు పెట్టి ఒక సిడి కొంటే, షాపు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆ షాపు అతను మాకు పైరేటెడ్ వర్షన్ క్యాసెట్ ఇచ్చి ఉంటే ఎవరైనా మా మీద కేసు నమోదు చేయడానికి అవకాశం ఉంది. ఇక సామాన్య మానవుని మీద, సామాన్య వ్యక్తి కి ఇది చాలా డేంజెరెస్.

SMT. J.GEETHA REDDY: I would like to tell the Hon'ble Member here that we are talking about cable operators and video libraries. We are not talking about individuals at all. Individuals can take it and watch it at home. I know they are not going to utilise it for the commercial purpose for the whole area. How can the police just rush to anybody's house and capture the CD version?

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను అనేది ఏమంటే మినిష్టరు గారు ఇండివిడ్యుయల్‌గా ( వ్యక్తిగతంగా) అగైనెస్టుగా , వినియోగదారునికి అగైనెస్టుగా కేసు పెడతారా లేదా అంటే వారు ఇన్‌కార్పొరేట్ చేస్తాం అంటున్నారు. నేను అనేది రూల్స్‌లో ఇన్‌కార్పొరేట్ చేయడం కాదు. యాక్టులో క్లారిటీ లేకుండా మంత్రి గారు క్లారిటీ లేకుండా ఎక్కడ రూల్స్‌లో ఇన్‌కార్పొరేట్ చేస్తారు? ఇప్పటికే దీని మూలంగా చచ్చిపోతున్నారు. రెండు మాసాలు మీరు ఆగలేరా? ఈ రెండు మాసాలలో ఏమవుతుంది?

MR.SPEAKER: If you come up with any good suggestions, they will follow.

The question is:

"That the Andhra Pradesh Exhibition of Films on Television Screen Through Video Cassette Recorders (Regulation) (Amendment) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 13, Clause 1, Enacting Formula and Long Title. The question is:

"That Clauses 2 to 13, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 13, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SMT. J.GEETHA REDDY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Exhibition of Films on Television Screen Through Video Cassette Recorders (Regulation) (Amendment) Bill, 2005 be passed."

MR.SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Exhibition of Films on Television Screen Through Video Cassette Recorders (Regulation) (Amendment) Bill, 2005 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**అభ్యర్థన నెం. XVIII (18) – గృహనిర్మాణం**
**అభ్యర్థన నెం. XXII (22) – గిరిజన సంక్షేమం**
**అభ్యర్థన నెం. XXV (25) – మహిళా, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమం**
**అభ్యర్థన నెం. XXIV (24) – అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం**
**అభ్యర్థన నెం. XXI (21) – సాంఘిక సంక్షేమం**
**అభ్యర్థన నెం. XXIII (23) – వెనుకబడిన తరగతుల సంక్షేమం**

(కొనసాగింపు)

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు (నర్సీపట్నం) : అధ్యక్షా, జనాభాలో నూటికి 84 శాతం మాట్లాడారు. క్రికెట్ అంటూ సభ్యులందరూ వెళుతున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి గారు అందరూ ఉండే విధంగా ఏర్పాటు చేస్తారా లేదా? హామీ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : అయ్యన్న పాత్రుడు గారూ మీరు కూడా క్రికెట్ చూడలని అనుకుంటే తొందరగా పూర్తి చేయండి. నేను పర్మిషన్ ఇస్తాను. మీరు కూడా క్రికెట్ చూడటానికి వెళ్లండి.

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు : అధ్యక్షా, ఆర్థిక శాఖా మంత్రి గారు రోశయ్య గారు సంక్షేమాన్ని సంక్షోభంలో పెట్టారు. రోశయ్య గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ముఖ్యమంత్రి గారు రాజశేఖర రెడ్డి గారు చాలా పొగిడారు. ఇటువంటి ఉత్తమ బడ్జెట్ మునుపు ఎన్నడూ, ఏ రాష్ట్రంలో , ఏ ఒక్కరూ ప్రవేశ పెట్టలేదు అని వైఎస్. రాజశేఖర రెడ్డి గారు ఆయన పై ప్రశంసల జల్లు కురిపించారు. అయితే నేను మనవి చేసేది రాజశేఖర రెడ్డి గారి పొగడ్తలు రోశయ్య గారు సంపాదించారు తప్పించి సామాన్య మానవులు ఎవరూ రోశయ్య గారిని శెభాష్ అని చెప్పి మాట్లాడే పరిస్థితి ఎక్కడా లేదు.

సా.6.40

ఇది వాస్తవం అండీ, గత సంవత్సరం రోశయ్యగారు అన్నారు, నేను సంపూర్ణమైన బ డ్జెటు ప్రవేశపెట్టలేకపోయాను నేను చాలా విచారం వ్యక్తం చేస్తున్నాను. రాబోయే సంవత్సరంలో మా పార్టీ ఎన్నికల ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని మేము చేసిన వాగ్దానమును దృష్టిలో పెట్టుకొని సంపూర్ణమైన బడ్జెటును రోశయ్యగారు బ్రాండ్ బడ్జెటు ప్రవేశపెడతామని చెప్పి వారు చెప్పడం జరిగింది. ప్రజలందరు కూడా చూశారు. 6 నెలలు నుంచి రోశయ్యగారు ఆశపెడుతూ వచ్చారు, చివరికి సామాన్య ప్రజల ఆశల మీద నీళ్లు చల్లారు. కాంగ్రెస్ నాయకులకు రాష్ట్ర వెల్ఫేర్ కంటే సొంత వెల్ఫేర్ ముఖ్యం ఈ 10 నెలలలో చూసుకోవలసిన అవసరం వున్నది. ఎన్నికల ముందు పేద ప్రజల సంక్షేమం మాధ్యేయం ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొస్తాము ఒకసారి అవకాశం ఇవ్వండి చెప్పి అధికారంలోకి వచ్చారు. ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం పూర్తిగా నిర్లక్ష్యం చేసిన విషయాన్ని ఈ 10 నెలల్లో మనం గమనిస్తూనే వస్తున్నాము. 2004-05 సంవత్సరంలో ఎస్‌సి, ఎస్.టి. బిసి, మైనారిటీస్‌లకు 1712 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. వీరు జనాభాలో 84 శాతం మంది ఉన్నారు. మిగిలిన వారు అంతా కలిసి 16 శాతం మంది ఉన్నారు. మరి 84 శాతం మంది ఉన్న వారికి కనీసం బడ్జెటులో 50 శాతం నిధులు కేటాయించవలసిన అవసరం న్యాయం కాదా చెప్పి మీ ద్వారా రోశయ్యగారిని అడుగుతున్నాను. 2004-05లో బిసిల కొరకు 267.66 కోట్ల రూపాయలు కేటాయించి 265 కోట్ల రూపాయలు మాత్రమే రివైజ్డు ఎస్టిమేట్సులో చూపించడం జరిగింది. 2004-05లో మైనారిటీస్ కోసం 39.3 కోట్ల రూపాయలు కేటాయించి ఖర్చు పెట్టింది కేవలం 38.95 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 2005-06 లో ఈ బడ్జెటులో సంక్షేమానికి రోశయ్యగారు అంకెలగారిడి చూపించారు. తప్పించి యాక్చువల్‌గా వారి జనాభా నిష్పత్తిలో వారికి కేటాయింపు చాలా తక్కువ చేశారు చెప్పి తమరి ద్వారా మనవిచేస్తున్నాను. 2005-06సంవత్సరంలో సంక్షేమ శాఖ అంకెలకు "Andhra Pradesh Budget in Brief 2005-2006" నీళ్ల అంకెలకు ఎటువంటి పొంతన లేకుండా వున్నది. అయితే రోశయ్యగారు సంక్షేమానికి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 17.75 కోట్ల రూపాయలు అధికంగా కేటాయింపు చేశామని చెప్పి వారు చెబుతున్నారు. వారి బడ్జెటు స్పీచ్‌లో కాని మిగతా సభ్యులు మాట్లాడినపుడు కాని 17.75 అధికంగా సంక్షేమం కోసం చెప్పి వారు చెప్పారు. ఇది వాస్తవం కాదు. 55,331.30 కోట్లు బడ్జెటులో వుంటే కేవలం 2 వేల కోట్ల రూపాయలు కేటాయించారు. బడ్జెటులో మొత్తం మనం తీసుకుంటే పర్సేంటేజ్‌వైజ్ మొత్తం టోటల్ బడ్జెటులో కేవలం 3.62 శాతం మాత్రమే ఈ సంక్షేమానికి కేటాయింపు జరిగింది. జనాభాలో 84 శాతం ఉన్న జాతుల వారికి మీరు కేటాయించింది కేవలం 3.62 శాతం మాత్రమే అని చెప్పి ఈసందర్భంగా మనవిచేస్తున్నాను. మీరు చేసిన వాగ్దానాలకు ఈ కేటాయింపులకు ఏదైనా సంబంధం వున్నదా అని చెప్పి ఒకసారి రోశయ్యగారు ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఎన్నికల ముందు ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీస్‌లకు అనేక వాగ్దానాలు చేశారు. మీరు వాగ్దానాలకు తగ్గట్టుగా కేటాయింపులు చేయలేదు అనేది వాస్తవం . సాంఘిక సంక్షేమం కోసం 1020.10 కోట్ల రూపాయలు ఈ బడ్జెటులో కేటాయింపు చూపించి అందులో కేవలం 320.5 కోట్ల మాత్రమే కేంద్ర ప్రతిపాదిత పథకాలు చేస్తున్నారు. ఇది పేద ప్రజలను మోసం చేయడం కాదా అనిచెప్పి-ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గిరిజన సంక్షేమానికి రు.634.80 కోట్లు కేటాయించి అందులో 103 కోట్ల కేంద్ర ప్రతిపాదిత కార్యక్రమాల చూపుతున్నారు. ఇది అంకెల గారిడి కాదా చెప్పి తమరి ద్వారా మనవిచేస్తున్నాను. వెనుకబడిన జాతుల సంక్షేమానికి 2003.04లో బడ్జెటులో 348.21 కోట్లు కేటాయించగా ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెటులో కేవలం 300.78 కోట్లు మాత్రం కేటాయించింది రోశయ్యగారిని ఈ సందర్భంగా రిక్వెస్టు చేస్తున్నాను. జనాభాను దృష్టిలో పెట్టుకొని వెనుకబడిన జాతుల సంక్షేమానకి నిధులు పెంచవలసిన అవసరం వుందని చెప్పి దాని కోసం తప్పనిసరిగా కన్సిడర్ చేయవలసిన అవసరం వున్నదని మనవి చేస్తున్నాను. మైనారిటిస్ సంక్షేమం తీసుకుంటే గత ప్రభుత్వం 2003-04 సంవత్సరంలో 62.75కోట్లు ఖర్చు చేస్తే ఈ బడ్జెటులో కేవలం 49.12 మాత్రమే కేటాయించడం జరిగింది. జనాభాలో 84 శాతం ఉన్న వర్గాలకు నిజంగా అన్యాయం చేయడం ఎంతవరకు న్యాయం అని చెప్పి ప్రతిఒక్కరు ఆలోచన చేయవలసిన

అవసరం వున్నది. గత ప్రభుత్వంలో షెడ్యూలు కులాల వారికి ముందడుగు పథకం, షెడ్యూలు తెగల వారికి చైతన్య పథకం, బిసిలకు ఆదరణ పథకం , మైనారిటీస్‌కు రోష్ని పథకం వికలాంగులకు చేయుత పథకం పెట్టి అనేక కార్యక్రమాలు మనం తీసుకున్నాము. ఇప్పుడు ఆ పథకాలు ఏమైనాయి ఎవరికి అర్ధంకాని పరిస్థితి వున్నది. బిసి సంక్షేమం కోసం వస్తే సమాజంలో ఉన్న జనాభాలో 51 శాతం మంది చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న సంగతి మనకు తెలిసిందే. వీరిలో ఎక్కువ మంది ఉన్న 93 కులాల్లో వెనుకబడిన తగరగతుల ప్రయోజనాన్ని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిన సంగతి కూడా తమరి ద్వారా మనవిచేస్తున్నాను. తెలుగుదేశం టైమ్‌లో ఆదరణ పథకం ద్వారా వృత్తి నైపుణ్యాలు పెంపొందించటం కోసం వారికి ఆధునికమైన పనిముట్లు సరఫరా చేయడం జరిగింది. తెలుగుదేశం టైమ్‌లో 2003-04 లో 3408.21 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. కాంగ్రేస్ ప్రభుత్వం 2004-05 లో కేవలం 267.66 కోట్లు మాత్రమే కేటాయించి దానిలో 265.08 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. మా ప్రభుత్వం ఉన్నప్పుడు పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పు కోసం 2003-04 సంవత్సరంలో 80 కోట్ల రూపాయలు మంజూరు చేసి సుమారు 3 లక్షల19వేల మంది విద్యార్ధులకు సహాయం చేస్తే ఈ ప్రభుత్వం 2004-05లో కేవలం 61 కోట్ల రూపాయలు కేటాయించి కేవలం 2 లక్షల 60 వేల మందికి మాత్రమే ఈ స్కాలర్‌షిప్స్ ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం లక్షా 44 వేల మంది విద్యార్ధులకు బకాయిలు చెల్లించాల్సిన అవసరం వున్నది ఈ బకాయిల కోసం ప్రభుత్వం వెంటనే డబ్బు విడుదల చేయవలసిన అవసరం వున్నదని తమరి ద్వారా ఆర్ధిక శాఖా మంత్రిగారిని నేను రెక్వెస్టు చేస్తున్నాను. ఈ సంవత్సరం లక్ష మంది విద్యార్ధులకు స్కాలర్‌షిప్పుకోసం అప్లికేషన్లు పెండింగ్ ఉన్నాయి. లక్షమందికి వెంటనే నిదులు విడుదల చేయవలసిన అవసరం వున్నది. గవర్నర్ ప్రసంగంలో 2004 సంవత్సరంలో మార్జిన్ మనీ సుమారు రు.355.16 లక్షల వుంటే 2552 మంది వెనుకబడిన వర్గాల వారికి సహాయం అందిస్తామని చెప్పి గొప్పగా గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పారు. ఎంత అన్యాయం అండీ? 51 శాతం ఉన్న వారికి ఈ సంవత్సరం 2552 మందికి ఇచ్చామని చెప్పడం ఎంతవరకు సమంజసం చెప్పి మనవిచేస్తున్నాను. మార్జిన్ మనీని ఇంకా ఎక్కువ పెంచి ఎక్కువ మంది వెనుకబడిన తరగతుల ఉన్న యువతకు మార్జిన్ మనీ ద్వారా ఆర్థిక సహాయం చేసి వారికి ఉపాధి కల్పించవలసిన అవసరం ఈ ప్రభుత్వంపైన వుందని చెప్పి మనవి చేస్తున్నాను. అక్కడ రోశయ్యగారు గమనించాల్సిన విషయం ఒకటి వున్నది బిసి ఫైనాన్సు కార్పొరేషన్ వున్నది ఇది ఎన్నాళ్లు అయింది ఏర్పాటు చేసి? ఇన్ని సంవత్సరాల నుంచి బిసి కార్పొరేషన్ ద్వారా వెనుకబడిన తరగతుల వారికి మార్జిన్ మనీ సబ్సిడీ ఇస్తున్నాము. అసలు ఈరాష్ట్రంలో బిసి కుటుంబాలు ఎన్ని ఉన్నాయి, వారికి ఇప్పటివరకు ఆర్ధిక సహాయం ఎంత చేశాము. మనం చేసిన ఆర్ధిక సహాయం లక్ష రూపాయలు వలన ఉపాధి పెరిగిందా, ఆర్ధిక పరంగా ఎదిగారా ఈ డబ్బుని ఉపయోగించుకుంటున్నారా లేదా అనేది చెప్పాలని నేను తమరి ద్వారా కోరుతున్నాను. మనం ఇచ్చిన ఎమౌంట్ వాళ్లు సక్రమంగా ఉపయోగించుకుంటున్నారా లేదా అనేది ప్రతి సంవత్సరం రెవ్యూ చేయవలసిన అవసరం వున్నది దాని కోసం మన ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది. బి.సి. విద్యార్ధులకు ఇంకా హాస్టల్సు ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నది. ఇవాళ సమాజంలో జనాభాలో నూటికి 51 శాతం మంది బి.సి. విద్యార్ధులు వుంటే వారికి ఇచ్చే హాస్టల్సులో ఎన్ని సీట్లు కేటాయింపు చేస్తున్నాము.?

సా.6.50

మనం ప్రభుత్వం తరపున ఇచ్చే 5% ఎమౌంట్‌ను కూడా వారు యుటిలైజ్ చేసుకోలేకపోతున్నారు. సమాజంలో ఎక్కువ శాతం వెనుకబడిన వర్గాలకు చెందిన వారు ఉన్నారు. కాబట్టి వారికి చదువుకోవటానికి, హాస్టల్స్‌లో ఉండటానికి అవకాశం ఇవ్వాలి. కాబట్టి ఎక్కువ హాస్టల్స్ ఏర్పాటుచేయాలి. గత ప్రభుత్వ హయాంలో బి.సి. స్టడీ సర్కిల్స్‌ను ప్రభుత్వం ఏర్పాటుచేసిందనే విషయం మీ అందరకు తెలుసు. ఈనాడు పట్టణ ప్రాంతాల్లో, రూరల్ ప్రాంతాల్లో విద్యార్ధులు చాలామంది చదువుకుంటున్నారు. రూరల్ ప్రాంతంలో ఉన్న బి.సి. విద్యార్ధులు పట్టణ ప్రాంతాల్లో ఉన్న బి.సి. విద్యార్ధులతో కాంపిటీషన్‌లో నిలబడటంలేదు. రూరల్ విద్యార్ధులకు తెలివితేటలు ఉన్నప్పటికీ ప్రొసీజర్, ఏవిధంగా ఫాలో అవ్వాలి, ఏవిధంగా అప్లైచేయాలి అనే విషయాలు తెలియవు కాబట్టి వారు కాంపిటీషన్‌లో నిలబడలేకపోతున్నారు. గత ప్రభుత్వహయాంలో స్టడీ సెంటర్స్ ఏర్పాటుచేయటంవలన వాటిలో చదువుకుని కాంపిటీషన్‌లో నిలిచి మంచి మంచి ఉద్యోగాలు సంపాదించారు. కాని స్టడీ సర్కిల్స్ కోసం కేవలం కేవలం రూ.2 కోట్లు

మాత్రమే బడ్జెట్‌లో కేటాయించారు. అది చాలదు, దానిని ఇంకా పెంచాలి. ఎక్కువమంది వెనుకబడిన జాతులకు చెందిన విద్యార్థులు ఈ స్టడీ సర్కిల్స్‌లో చదువుకునే అవకాశం కల్పించాలి. కనుక దీనికి ఇంకా ఎక్కువగా నిధులు పెంచాలి. తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్.టి. రామారావుగారి టైమ్‌లో గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేశారు. గురుకుల పాఠశాలల్లో మంచి ఎడ్యుకేషన్ ఇస్తున్నారు. మంచి ఎడ్యుకేషన్ అందచేయటంవలన ఎక్కువమంది విద్యార్థులు పాస్ అవుతున్నారు. అటువంటి వాటికి అన్ని ఫెసిలిటీస్ కల్పించాలి. బిల్డింగ్స్, టీచింగ్ స్టాఫ్ మొదలగు అవసరాలను తీర్చి వీటిని ఇంకా ఇంప్రూవ్‌చేసి బి.సి., ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు మంచి ఎడ్యుకేషన్ ఇవ్వటానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలి.

చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వీరిని వెంటనే ఆదుకోవటం మన తక్షణ కర్తవ్యమని రోశయ్యగారు అనేక సందర్భాలలో చెప్పటం జరిగింది. వారి కోసం వెంటనే చీర–పంచె స్కీమ్‌ను ప్రవేశపెడుతున్నామని వారు 10 నెలలనుండి చెబుతున్నారు. దానిని ఇప్పటికైనా ప్రవేశపెట్టే ఆలోచన ఉందా, లేదా అనేది రోశయ్యగారు చెప్పాలి. ఈ స్కీమ్ ప్రవేశపెట్టినట్లయితే సుమారు 30,000 చేనేత కుటుంబాలవారికి జీవనోపాధి కలగటానికి అవకాశం ఉంది. కాబట్టి దానిని ఇమ్మీడియెట్‌గా అమలుచేయటానికి ప్రయత్నంచేయాలి.

చాకలివారు ఉన్నారు. వీరి కోసం దోబీఘాట్స్ నిర్మాణం చేయాలనే ఉద్దేశ్యంతో బడ్జెట్‌లో కేటాయించిన రూ.50 లక్షల నిధులు ఏవిధంగానూ సరిపోవు. ఒక్కొక్క దోబీఘాట్‌కు సుమారు రూ.8 లక్షలవరకు అవసరమౌతుంది. అంత మొత్తం ఉంటేగాని బోరు, దోబీఖానా పూర్తికావు. రూ.50 లక్షలు మాత్రమే కేటాయిస్తే ఆంధ్ర రాష్ట్రంలో మొత్తం మీద సుమారు 30 దోబీఘాట్లకు కూడా వచ్చే పరిస్థితి లేదు. వీటికి నిధులు పెంచాలి. రజక సహకారసంఘాలు ఉన్నాయి. అవి కేవలం రజకుల కోసమే ప్రత్యేకంగా ఉన్నాయి. వాటికి మార్జిన్ మనీ, లోన్స్ కోసం రూ.20 లక్షలు కేటాయించారు. ఈ మొత్తం చాలదు. దీనిని కనీసం రూ.50 లక్షలకు పెంచాలని రోశయ్యగారికి తమరిద్వారా మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణుల సహకారసంఘాలు ఉన్నాయి. వాటికి కూడా రూ.25 లక్షలు మాత్రమే కేటాయించారు. ఇది చాలదు. దీనిపై చాలామంది ఆధారపడి ఉన్నారు. దానిని కూడా రూ.50 లక్షలకు పెంచితే బాగుంటుందని రోశయ్యగారికి సూచిస్తున్నాను.

ప్రస్తుతం ఈ రాష్ట్రంలో ఉన్న హాస్టల్స్ 1,429. వాటిల్లో పక్కా బిల్డింగ్స్ ఉన్నటువంటివి 820 మాత్రమే. మిగిలిన 609 హాస్టల్స్‌కు పక్కా బిల్డింగ్స్ ఎప్పుడు నిర్మిస్తారు? దీనిపై మీ యాక్షన్ ప్లాన్ ఏమిటి? ఈ సంవత్సరం ఎన్ని బిల్డింగ్స్ నిర్మాణంచేయటానికి బడ్జెట్ కేటాయింపులు చేశారో క్లియర్‌గా చెప్పాలి. ఈనాడు వెల్ఫేర్ కోసం మనం కేటాయిస్తున్న మొత్తం రూ.2,000 కోట్లు. దీంట్లో రూ.542 కోట్లు నాన్‌ప్లాన్ క్రింద పోతుంది. అంటే సిబ్బంది జీతభత్యాలకు, మెయింటెనెన్స్ కోసం పోతుంది. ప్లాన్‌లో మిగిలిన ఆ కొద్ది డబ్బుతో ఈ వర్గాలవారి ఆర్థిక పరిస్థితి ఏవిధంగా బాగుచేస్తారో అర్థంకాని పరిస్థితి ఉన్నది. ముఖ్యమంత్రిగారికి బి.సి. వెల్ఫేర్ అంటే ఎందుకు వ్యతిరేకత ఉన్నదో నాకు అర్థంకావటంలేదు. వారికి బి.సి.ల మీద ఉన్న కక్ష్య ఏమిటో నాకు అర్థంకావటంలేదు. రాష్ట్ర జనాభాలో దాదాపు 50% మంది బి.సి.లు ఉన్నారు. బి.సి.ల కోసం ఒక బి.సి. మంత్రిని పెట్టలేదనేది తెలియచేస్తున్నాను. బి.సి. శాఖామంత్రి ఓ.సి. కమ్యూనిటీకి చెందినవారు. వారికి బి.సి.లగురించి ఏమి తెలుస్తుంది?

మిస్టర్ స్పీకర్: పాలసీస్‌పైన, ప్రోగ్రామ్స్‌పైన ఏవైనా కామెంట్స్ ఉంటే చేయండి.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: ఇది తప్పుడు సమాచారం కాదు. బి.సి.లు జనాభాలో నూటికి 50% మంది ఉన్నారు. ఒక బి.సి. వ్యక్తిని మంత్రిగాపెడితే వారి ఇబ్బందులు తెలుస్తాయి. అప్పుడే వారిని ముందుకుతీసుకెళ్లటానికి అవకాశం ఉంటుందనేది చెప్పాను. కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఎ.లలో బి.సి.లు లేరా? కాంగ్రెస్‌లో ఎంతమంది బి.సి.లు లేరు. ఈరోజు ఉన్న

ఎమ్.ఎల్.ఏ.లలో బి.సి., ఎస్.సి., ఎస్.టి., మైనారిటీలను లెక్కవేసుకుంటే సుమారు 125 మంది మేము ఉన్నాము. వారెవరికైనా ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: అయ్యన్నపాత్రుడుగారూ, దయచేసి వినండి. పర్సన్స్ ఎఫిషియెన్సీపైన మీరు కావాలంటే కామెంట్ చేయండి. If there is anything relating to this, you comment.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: నేను పొరపాటు మాట్లాడటంలేదు. మంత్రి ఉన్నారా, లేదా అనేది వారి ఇష్టం. బడ్జెట్ డిమాండ్స్‌పైన మాట్లాడుతున్నాము కాబట్టి మేము సూచన చేస్తున్నాము. మేము జనాభాలో దాదాపు 50%మంది ఉన్నాము కాబట్టి బి.సి. మంత్రిని పెట్టినట్లయితే వారికి అవగాహన ఉంటుంది, డిపార్ట్‌మెంట్ బాగా పనిచేయటానికి అవకాశం ఉంటుందని మనవిచేశాను తప్ప వేరే ఉద్దేశ్యం లేదు. ఎస్.సి., ఎస్.టి.లకు ఉద్దేశించబడిన 50,000 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. 70,000 ఖాళీలు బి.సి.లకు ఉన్నాయి. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఖాళీలన్నీ భర్తీచేస్తామని కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రణాళికలో పెట్టటమేకాకుండా సభల్లో కూడా వాగ్దానంచేసిన సంగతి మీరు మరచిపోయినప్పటికీ మేము మరచిపోలేదు. తప్పుడు వాగ్దానాలుచేసి నిరుద్యోగులను, బలహీనవర్గాల యువకులను మోసంచేశారు. ఎన్నో ఖాళీలు ఉన్నాయి. అవన్నీ ఎప్పుడు భర్తీచేస్తారు? ఈ విషయాన్ని గవర్నర్ ప్రసంగంలో ఎందుకు చెప్పలేకపోయారని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. సాధారణంగా ఈ వివరాలన్నీ డిమాండ్స్ బుక్‌లో రావటం గతంలో మేము చూశాము. బ్యాక్‌లాగ్ పోస్ట్‌లుగాని, ఉమెన్ పోస్ట్‌లుగాని ఎన్ని ఉన్నాయనేది డిమాండ్స్ బుక్‌లో వస్తాయి. కాని ఈసారి డిమాండ్స్ బుక్‌లో అవి చూపించలేదు. కారణమేమిటో అర్థంకావటంలేదు. చేసిన వాగ్దానాలు నిలుపుకోలేదు కాబట్టి చూపలేదా? పోస్ట్‌లు ఫిలప్ చేస్తారా, లేదా, ఫిలప్ చేసేట్లయితే ఎన్ని పోస్ట్‌లు ఫిలప్ చేస్తారనేది ఇప్పుడైనా ఈ సభద్వారా చెప్పాలి.

తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ఎస్.సి., ఎస్.టి.ల కొరకు రూ.223 కోట్ల విద్యుత్ బకాయీలు రద్దుచేయగా ఈనాడు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వారినుండి దౌర్జన్యంగా బకాయీలు వసూలు చేస్తున్నారు. ఈ విషయం కూడా ఆలోచన చేయాలి. వీరికి సహాయం చేయవలసిన అవసరం ఉన్నది.
రా.7.00

షెడ్యూల్డ్ కులాల వారికి సమాన సామాజిక న్యాయం అందించడానికి షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ విషయంలో గతంలో ఈ సభ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.ఈ వేళ దానిపై ఈ ప్రభుత్వ వైఖరి ఏమిటో ఈ సభా ముఖంగాచెప్పాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను. షెడ్యూల్డ్ కులాల వారి ఆర్థిక అభ్యున్నతి కోసం మనం ఎస్సీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దాని ద్వారా ఆర్థిక సహాయం పొందిన కుటుంబాలు వాటిని ఏవిధంగా యుటిలైజ్ చేసుకున్నాయి, ఏ మేరకు ఆర్థికంగా బాగు పడ్డాయన్న వివరాలు ఇంతవరకు మన దగ్గర లేవు. కాబట్టి ఈ సందర్భంగా నా సలహా ఏమంటే మనం ఫైనాన్స్ చేసిన తరువాత ప్రతి సంవత్సరం కూడా మనం ఇచ్చిన ఫైనాన్స్‌ను వాళ్లు ఏవిధంగా ఉపయోగించుకున్నారు, ఏ మేరకు ఆర్థికంగా లాభపడ్డారన్న విషయాలపై సర్వే చేయించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఎస్సీ కులాలకు చెందిన విద్యార్థులకు హాస్టల్ మెస్ ఛార్జీల క్రింద నెలకు రు. 250/ల చొప్పున మాత్రమే ఇస్తున్నాము. అంటే అది రోజుకు ఎనిమిది రూపాయలు కూడా కాదు. ఈ రోజున నిత్యావసరసరుకుల ధరలు అదేవిధంగా కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయినందున ఇది ఎంతమాత్రం సరిపోదు. కావున ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా దీనిని కనీసం నెలకు రు. 350/లకు పెంచాలని ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఈ రోజున ఇందిర ప్రభ అని ఒకొ కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని క్రింద ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పేదలకు భూమి పట్టాలు ఇవ్వడం జరిగింది. కాని దీని కోసం భూమి కొనలేదు. ఎప్పుడో 20, 30 సంవత్సరాల క్రితం నుంచి ఆ భూముల్లో వున్న వారికి పట్టాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి

సంబంధించి ఎల్ ఎలను ఛైర్మన్‌గా పెట్టి  కమిటీలను ఏర్పాటు చేసినప్పటికీ ఆ పట్టాలిచ్చే కార్యక్రమాలకు ఎం ఎల్‌ఎలను పిలవకుండానే పట్టాలివ్వడం జరిగింది. ఆ కమిటీలకు మమ్మల్ని ఛైర్మన్‌గా పెట్టమని మేము అడిగామా?  అసలు ఆ పట్టాలు ఎవరికిచ్చారనేది కాని, ఎన్ని పట్టాలిచ్చారనేది కాని మాకు తెలియకుండా, మా సంతకాలు కూడా లేకుండా  ఈ కార్యక్రమాలు నిర్వహించడమనేది మా ఎం ఎల్ ఎల్‌ఎ లను అవమానించడమేనని నేను ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను. అందుకే అధ్యక్షా, ఈ విషయంలో మీరు ఎం ఎల్ ఎలను ప్రొటెక్ట్ చేయవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఈ విషయాన్ని మా జిల్లా ప్లానింగ్ బోర్డు మీటింగ్‌లో కూడా రెయిజ్ చేసి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి దృష్టికి  తీసుకెళ్లి సంబంధిత అధికారులపై చర్య తీసుకోవలసిందిగా కోరినప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్యా తీసుకోలేదని తెలియజేస్తూ ఈ విధంగా ఎం ఎల్ ఎలను అవమానించడం ఎంతవరకు సమంజసమని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.  ఇక ఎస్సీలకు  స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వీటి ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. వీటిని మరింతగా ఇంప్రూవ్ చేయవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఈ ఎస్సీ, ఎస్టీ, బీసీ స్టడీ సర్కిల్స్ ద్వారా మరింత మంది విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించవలసిన అవసరముంది. ఈ ఎస్సీ స్టడీ సర్కిల్  ద్వారా 1980 నుండి 2004 వరకు మనం చూస్తే 345 మంది వున్నత పదవులకు వెళ్లిపోయారు. దానిలో ముఖ్యంగా ఐ ఎ ఎస్‌కు 11 మంది, ఐ పి ఎస్‌కు 38 మంది, ఐ ఎఫ్ ఎస్‌కు 7 మంది ఇతర కేడర్ సర్వీసులకు 271 మంది సెలెక్ట్ అయి ఉన్నత స్థాయి అధికారులుగా పని చేస్తున్నారు. కాబట్టి దీనికి మరిన్ని ఎక్కువ నిధులు కేటాయించవలసిన అవసరముంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కమ్యూనిటీలకు చెందిన విద్యార్థులకు ఎక్కువ అవకాశాలు కల్పించేందుకు తద్వారా వారు మంచి పొజిషన్‌లోకి వెళ్లేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక ఎస్సీ, ఎస్టీ కాలనీలలో మంచి నీటి ఫరాకోసం  ఏర్పాటు చేసిన  విద్యుత్‌సరఫరా ను పునరుద్ధరించవలసిన అవసరముందని ఈ సందర్భంగా మనవి చేస్తూ అందు  కోసం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే రెవిన్యూ మంత్రి గారు ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా చేస్తామని చెప్పడం జరిగింది. కాని ఈ రోజున వరుస కరువుల కారణంగా గ్రామాలకు గ్రామాలే సరియైన విధంగా మంచినీటి వసతి లేనందువల్ల, పనులు లేనందువల్ల వూళ్లను ఖాళీ చేసి  వలసలు పోయే పరిస్థితి వచ్చింది.  ఒకసారి మనం వెనక్కు వెళ్లి చూస్తే గతంలో రాజశేఖర రెడ్డి గారు పాద యాత్రలు చేసినప్పుడు నాకు ఆ ఊరి పేరు బాగా గుర్తు లేదు కాని...... ఒక ఊర్లో ఎండిపోయిన నూతి దగ్గరకెళ్లి  ఎండిపోయిన నూతిని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారంటూ క్యాప్షన్ రాసిన ఫోటో ఒకటి పేపర్లలో వచ్చింది.  ఆ నెక్స్ట్ రోజున మరో వూర్లో ఎండిపోయిన చెరువును చూస్తూ నిర్ఘాంతపోయారన్న క్యాప్షన్‌తో పెద్ద ఫోటో వేశారు.  ప్రజలు త్రాగడానికి కూడా మంచినీరు దొరకకుండా వుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు గారు  ఏమి చేస్తున్నారని అడుగుతున్నట్లు  పేపర్లలో వచ్చింది.  ఇప్పుడు అదే పరిస్థితి అదే పరిస్థితి అన్ని చోట్లా కనిపిస్తుంటే మరి దానికి రాజశేఖర రెడ్డి గారు ఏమి చెబుతారని నేను అడుగుతున్నాను.  ప్రతి ఇంటికి మంచినీటికి కొరత లేకుండా చేసామని రెవిన్యూ మంత్రి గారు చెప్పారు. కాని   మా విశాఖపట్నం జిల్లాలో మంచినీటి సమస్య గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బోర్లు వేయించమని కోరితే  ఆయన పైసా కూడా ఇవ్వలేమని నిర్మోహమాటంగా చెప్పారు.  బోర్ వేయాలంటే ఆ గ్రామ ప్రజలు రు. 3500 కడితేనే వేయిస్తామన్నారు.  ఇదేం ఘోరం అధ్యక్షా?   నా నర్సీపట్నం నియోజకవర్గంలోని గ్రామాలలో బోర్లు వేయించడం కోసం  గ్రామస్తుల దగ్గర పోగు చేసిన డబ్బుతో రు. 3500 చొప్పున  మొత్తం 23 డి డి లను పంపించడం జరిగింది. కాని ఇంకా అక్కడ బోర్లు వేయించలేదు. కాని రెవిన్యూ మంత్రి గారేమో ప్రతి ఇంటికి నీటి సమస్య లేకుండా చేస్తామని చెబుతున్నారు. కాని వాస్తవాలు మాత్రం వేరుగా వున్నాయి. దీనిపై మంత్రి గారు ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఇకపోతే ఎస్టీ వెల్ఫేర్ విషయానికి వస్తే వీరు జనాభాలో ఏడు శాతం వున్నారు. వీరి అభివృద్ధి గురించి మనందరం ఎప్పుడూ మాట్లాడుతూ వుంటాము.  అయినా వీరి సంక్షేమం కోసం బడ్జెట్‌లో కేటాయించింది మాత్రం చాలా తక్కువ. ఎక్కడో దూరంగామారుమూల  కొండల్లో, కోనల్లో నివసించే వీరిసంక్షేమం కోసం ఇంకా ఎక్కువ నిధులు కేటాయించవలసిన అవసరముంది. ఈ నాడు గిరిజన ప్రాంతాలలో కాని,  ఏజన్సీ ప్రాంతాలలో కాని హాస్పిటల్స్ వున్నా అక్కడ డాక్టర్లు లేనందువల్లమరియు నర్సులు

తదితదర పేరా మెడికల్ సిబ్బంది తగిన సంఖ్యలో లేకపోవడం వల్ల వాళ్లకు సరియైన రీతిలోఆరోగ్య సౌకర్యాలు కల్పించలేకపోతున్నాము. అదేవిధంగా స్కూళ్లలోటీచర్ల కొరత వల్ల వారి పిల్లలకు సరియైన విద్యా సౌకర్యాలు కూడా కల్పించలేకపోతున్నాము. అందువల్ల గిరిజన ప్రాంతాలలోని విద్య, వైద్య రంగాలపై దృష్టి పెట్టి అక్కడున్న ఖాళీలను వెంటనే భర్తీ చేయడానికి తగు చర్యలు తీసుకోవలసిన అవసరముంది. ఈ రోజు గిరిజనులు నివసించే ఐటి డి ఎ ప్రాంతాలను మాత్రమే అభివృద్ధి చేయడానికి శ్రద్ధ తీసుకుంటున్నారు కాని ప్లెయిన్ ఏరియాలలో వుంటున్న గిరిజనుల పట్ల తగిన శ్రద్ధ లోపించిన కారణంగా ప్లెయిన్ ఏరియాలలో నివసించే గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంతాల అభివృద్ధి విషయంలో మాకు సంబంధం లేదని ఐ టి డి ఎ వాళ్లు అంటున్నారు. అందువల్ల ప్లెయిన్ ఏరియాలలో నివసిస్తున్న గిరిజనుల సంక్షేమం పట్ల కూడా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవలసిన వసముందని మనవి చేస్తున్నాను. ఇక టూరిజం మంత్రి శ్రీమతి గీతా రెడ్డి అంటే మాకు చాలా గౌరవం . ఎందుకంటే వారు మా జిల్లాలోని బుర్రా కేవ్స్‌ను టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దడం కోసం అక్కడ లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయించడం జరిగింది. అదేవిధంగా గిరిజన ప్రాంతాలలో అనేక అందమైన లొకేషన్స్ వున్నాయి. అలాంటి వాటిని గుర్తించి వాటిని టూరిజం స్పాట్స్‌గా రూపుదిద్దినట్లయితే ఆ గిరిజన ప్రాంతాలలోని యువకులకు, ప్రజలకు జీవనోపాధి లభిస్తుంది కాబట్టి ఈ విషయంలో తగు శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

ఇక గిరిజనులు పండించే అటవీ వుత్పత్తులైన చింతపండు, తేనె, జిగురు లాంటి వాటిని కొనడానికి అవసరమైన నిధులు జీసీసీ వద్ద లేనందువల్ల వాటిని కొనుగోలు చేయలేని సందర్భాలలో సరియైన ధర రాకుండా మధ్య దళారీలు వారిని దోచుకుంటున్నారు. అందువల్ల ప్రభుత్వం వాటిని జీసీసీ ద్వారా కొనుగోళ్లు జరిపించడానికి అవసరమైన నిధులు జీసీసీకి తప్పకుండా ఇవ్వాలని కోరుతున్నాను.

రా 7.10

అదే విధంగా గుండె జబ్బులతో బాధపడుతున్న పిల్లలు ఎక్కువగా ఏజన్సీ ప్రాంతంలో వున్నట్లుగా మనకు తెలుసు . ముఖ్యమంత్రిగారు ఒక మంచి స్టెప్ తీసుకుని ఈ పిల్లలందరికీ ఆపరేషన్స్ చేయించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికి మీరు 5550 మంది పిల్లలను ఐడెంటిఫై చేశారు, కాని ఇప్పటి వరకు కేవలం 590 ఆపరేషన్లు మాత్రమే చేశారు . ఈ సంవత్సరం దీనికి సంబంధించి రూ. 8కోట్లు కేటాయించామన్నారు. కాని కనీసం రూ. 20 కోట్లు అయితేగాని సరిపోదని డాక్టర్లు అంటున్నారు. మీరు కేటాయించిన రూ 8కోట్లు సరిపోదు గనుక తప్పనిసరిగా రూ. 20కోట్లు బడ్జెటులో కేటాయించవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. వర్షాలు లేక,త్రాగడానికి మంచినీళ్లు లేక గిరిజన ప్రాంతాలలో చాలా ఇబ్బందులు పడుతున్నారు ప్రజలు . మంత్రిగారు ఇక్కడ లేరు, వాళ్లేమో మేఘ మథనం అంటున్నారు, ఏమి మథనం జరిగిందో మాకైతే తెలియదు గాని దానికి రూ. 20కోట్లు ఖర్చు పెడితే అందులో రూ. 3కోట్లు స్వాహా అయ్యాయని పత్రికలలో రావడం జరిగింది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, హౌస్‌లో మంత్రిగారు లేరు. ఆయన మాట్లాడుతున్నది is it relevant to that demand? ఆయన మాట్లాడుతున్నది డిమాండ్‌కు సంబంధించిందా? ఆయన మంత్రిగా కూడా పని చేశారు. ఈరోజు హౌసింగ్, ట్రైబల్ వెల్ఫేర్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్‌కు సంబంధించిన డిమాండ్స్‌ను టేకప్ చేశాం . మేఘ మథనానికి ఏమి సంబంధం? సీనియర్ శాసనసభ్యులు, మంత్రిగా పని చేశారు, డిమాండ్స్ మీద బడ్జెటు మీద మాట్లాడాల్సింది, లేదా రేపు అప్రోప్రియేషన్ బిల్లు మీద మాట్లాడండి, రేపు అందరూ వుంటారు, సమాధానం చెబుతారు.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు ః డిస్కషన్ జరిగేటపుడు మంత్రిగారుండాలి ఇక్కడ . ఈరోజు ఏజన్సీ ప్రాంతాలలో ఎక్కడా కూడా మంచినీరు లేదు. దానికి కారణం వర్షాలు లేవు . మరి వర్షాలు పడడం కోసం మీరు మేఘ మథనం

చేస్తామన్నారు, ఏమైంది మేఘ మథనం? ఇది రెలెవెంట్ కాదా? తాగునీరుకు వర్షానికి లింక్ లేదా? వర్షానికి మేఘ మథనానికి సంబంధం లేదా? మేఘ మథనానికి మీరు రూ. 8 కోట్లు ఖర్చు పెట్టారు, అందులో రూ. 3 కోట్లు అన్యదా పోయిందన్నారు, మేము అనడం లేదు, పత్రికలలో వ్రాశారు. అందుచేత మీ నిజాయితీ నిరూపించుకోవాలంటే మేఘ మథనానికి సంబంధించిన ఫైళ్లన్నీ వెరిఫై చేయడానికి స్పీకర్‌గారి ఛేంబర్‌లో పెడుతారా? దాంట్లో ఎంత ఖర్చు పెట్టారు, ఎంత తిన్నారు, ఎంత దుర్వినియోగం అయింది అనే విషయాలను తేల్చడానికి ఫైళ్లన్నీ స్పీకర్‌గారి ముందు పెట్టాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

కరువు విపరీతంగా వుంది. ఈ కరువు కూడా రెలెవెంట్ కాదని అంటారేమో మంత్రిగారు. కరువు బారిన పడిన వాళ్లలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల వారు ఎక్కువ మంది వున్నారు. కరువులో ప్రజలను ఆదుకుంటామని, పనులు, డబ్బులు ఇస్తామన్నారు. ఈరోజు పనులు చేపడుతున్నామని, బియ్యం ఇస్తున్నామని అంటున్నారు. ఈరోజు కొన్ని గ్రామాలలో పనులు ఇచ్చారు. మాజిల్లాలో ఏడు మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేశారు. మా నియోజకవర్గంలో కూడా రెండు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. మా జిల్లాలో 450 పనులు శాంక్షన్ చేశామన్నారు, వాటికి నిధులు ఇచ్చామన్నారు. దాంట్లో 370 పనులు అయ్యాయంటున్నారు. కాని ఎంఎల్‌ఏ లుగా మాకు ఎక్కడ ఏమి జరిగిందో తెలియని పరిస్థితి వుంది. మా నియోజకవర్గంలో ఎక్కడ వర్క్స్ జరిగినా మాకు చెప్పవలసిన బాధ్యత మీకు లేదా? వాళ్లేనా ఎంఎల్‌ఏ లు? మేము కాదా? ఆర్ అండ్ బి మినిష్టర్‌గారు మాజిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రిగా వున్నారు. చాలా ఇన్‌సల్ట్ జరిగిన విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను. ఆర్ అండ్ బి మినిష్టర్‌గారు మాజిల్లాకు వచ్చారు . అపుడు మేము అడిగాం, ఆర్ అండ్ బి ఎమౌంటు వచ్చింది, అందరు ఎంఎల్‌ఏ లకు ఇస్తున్నారు, మాకెందుకు ఇవ్వరని అడిగితే, తెలుగుదేశం వాళ్లకు ఇవ్వమని ముఖం మీదే చెప్పిన మంత్రి ఈ ఆర్ అండ్ బి మినిష్టర్‌గారు. మేము ఎంఎల్‌ఏలం కాదా? మాకు ప్రజలు ఓట్లు వేయలేదా? ఒక మంత్రిగా ఉండి ఆవిధంగా సమాధానం చెబితే మాకు దిక్కెవరు అధ్యక్షా?

శ్రీ జక్కంపూడి రామమోహన్ రావు : అధ్యక్షా, మీరు కూడా ఆయన మాట్లాడుతున్న సందర్భాన్ని అబ్జర్వ్ చేస్తూనే వున్నారు. ఇంతకు ముందు మినిష్టర్‌గారు చెప్పినట్లు ఆయన కూడా మంత్రిగా చేశారు, రెలెవెంట్‌గా మాట్లాడితే బాగుంటుంది. గతంలో అడవుల మంత్రిగా వున్నపుడు దోచేసిన అడవుల సంగతి, ఆర్ అండ్ బి మంత్రిగా ఉన్నపుడు చేసిన ఇర్రెగ్యులారిటీస్ అన్నీ చెబుతాను, తర్వాత కొంచెం నాకు అవకాశం ఇవ్వండి. తెలుగుదేశం వాళ్లకు ఇవ్వమని చెప్పినట్లుగా రుజువు చేయమనండి
.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ సిహెచ్ . అయ్యన్నపాత్రుడు : నేను తప్పు చేశానని మీరనుకుంటే మంత్రిగా ప్రభుత్వంలో వున్నారు, దమ్ముంటే రుజువు చేసి యాక్షన్ తీసుకోండి.

మిష్టర్ స్పీకర్ : అయ్యన్నపాత్రుడుగారు, డిమాండ్స్ మీద మాట్లాడండి, దయచేసి మీరు ఛైర్‌ను అడ్రస్ చేయండి.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు : తెలుగుదేశం వాళ్లకు గాని, బిజెపి వాళ్లకు గాని మేము ఇవ్వమని ఏనాడు చెప్పలేదు. ఎక్కడ రోడ్లు అవసరమైతే, ఎక్కడ బాగా దెబ్బతిన్నాయో వాటికి సంబంధించి ఒక రిపోర్టు తెప్పించుకుని గ్రాడ్యువల్‌గా చేసుకుంటూ వెళుతున్నాం . గవర్నమెంట్లు మారినప్పుడెల్లా రోడ్లు, నిర్మాణాలు, ఇంట్రెస్ట్‌లు మారకూడదనే ఉద్దేశ్యంతో కొన్ని విధాన నిర్ణయాలు తీసుకున్నాం . ఆయన సంబంధం లేకుండా ఏమేమో మాట్లాడుతున్నారు.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, మేము వెళ్లి రోడ్లు కావాలండీ అని అడిగితే ఆర్ అండ్ బి మినిష్టర్‌గా ఎవరున్నా, వారికి ఇష్టం ఉన్నా లేకపోయినా తప్పకుండా పరిశీలిస్తామని చెబుతారు. కాని అలాగాకుండా తెలుగుదేశం వాళ్లకు మేము ఇవ్వమని చెప్పిన మంత్రి సార్ ఈ మంత్రిగారు. ఇప్పుడు మీ ప్రభుత్వం వుంది, మీరు మంత్రిగా వున్నారు, మీకు దమ్ముంటే ఎంక్వైరీ చేసి నా మీద యాక్షన్ తీసుకోండి . మేము కూడా ఎలెక్ట్ అయిన ఎంఎల్ఏ లమే. వాళ్లకే కాదు, మాకు కూడా ప్రజలు ఓట్లు వేశారు. ఎంఎల్ఏ లుగా అడుగుతున్నాం, అవకాశం వుంటే చేయండి. మేము తెలుగుదేశం వాళ్లకు ఇవ్వమంటే ఇదేమన్నా మీ ఇంట్లో సొమ్మా? ఇది ప్రజల సొమ్ము, ఇది ప్రభుత్వ సొమ్ము . అందరికీ ఇవ్వవలసిన బాధ్యత మీ మీద వుంది. సార్, మంత్రిగా వున్న వ్యక్తి ఆయన, ముందు ఆయనకు మాట్లాడడం నేర్పండి సార్.

(ఈ దశలో ఆర్ అండ్ బి మినిష్టర్ శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు మైకు లేకుండా ఏదో మాట్లాడుతున్నారు.)

ఊర్కోవయ్యా, నీ సంగతి నాకు తెలుసు .

(అధికార పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరం)

మిష్టర్ స్పీకర్ : అయ్యన్నపాత్రుడుగారూ, మీరు ఛైర్‌ను అడ్రస్ చేయండి. This is a bad behaviour of either side. Leave it here now. Please conclude. అటువైపు నుంచి మాట్లాడిన భాష గాని, ఇటువైపు నుంచి మాట్లాడిన భాష గాని that does not good. Please speak on demands. You cannot instigate like this. Please conclude now.

శ్రీ కె. కళావెంకట్రావు : (మైకు లేకుండా) సార్, మంత్రిగారు ఈవిధంగా హౌస్‌ను డిస్టర్బ్ చేస్తే ఎలా? మీరు pull up చేయండి.

(ఈ సందర్భంగా మాట్లాడడానికి తనకు అవకాశం ఇవ్వాలని ఆర్ అండ్ బి మినిష్టర్ శ్రీ జక్కంపూడి రామ్మోహన్‌రావు కోరారు.)

MR. SPEAKER : Do you want to set the records straight?

శ్రీ జక్కంపూడి రామ్మోహన్‌రావు : సార్, ఆయనగారు ఆర్ అండ్ బి మినిష్టర్‌గా వున్నపుడు కమలాపురం నియోజకవర్గంలో రూ. 3కోట్ల విలువైన టోల్‌గేటు విషయంలో పది శాతం ఎక్సెస్ చేసి సేమ్ పర్సంటేజీని కంటిన్యూ చేసిన వ్యక్తి ఆయన . అప్పుడు ఎన్ని డబ్బులు బల్లల కింద చేతులు మారాయో చెప్పనలవి కాదు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుంచి ఎప్పుడూ ఆవిధంగా జరగలేదు. కావాలంటే నేను రికార్డ్స్ చూపిస్తాను. అటువంటి వ్యక్తి ఏమయ్యా, గీమయ్యా అంటే ఒరే, గిరే అని కూడా అంటాను నేను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు : సార్, నేను ముందే చెప్పాను, మీ ప్రభుత్వం వుందిపుడు, మీరు మంత్రిగా వున్నారు, నేను తప్పు చేసినట్లు దమ్ముంటే రుజువు చేయండి . లాస్సర్‌కు డబ్బులు లేకుంటే నోట్లు వ్రాయమని చెప్పిన మంత్రి సార్ ఈయన .

MR. SPEAKER: Ayyannapathrudu garu, please confine to the demands. Don't speak anything other than the demands.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, ఈ తొమ్మిది మాసాల కాలంలో ఈ ప్రభుత్వం మైనారిటీ సంక్షేమానికి ఏమి చేసిందో ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది. గత ప్రభుత్వం 2003-04 సంవత్సరంలో మైనారిటీ వెల్ఫేర్‌కు రూ. 62కోట్లు ఖర్చు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2004-05 సంవత్సరానికి కేవలం రూ. 39కోట్లు కేటాయించిగా, ఈ సంవత్సరం అంటే 2005-2006 బడ్జెటులో రూ. 49కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. మైనారిటీస్ రాష్ట్ర జనాభాలో పదకొండు శాతం వున్నారు. వాళ్లకు పది శాతం రిజర్వేషన్ కూడా ఇస్తామన్నారు.
రా.7.20

ఐదు శాతం ఇచ్చారు. అది కోర్టులో ఇమడలేకపోయింది. కాంగ్రెసు ఎన్నికల మానిఫెస్టోలో ముస్లిం మహిళల కోసం ఒక ప్రత్యేకమైన కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని అనౌన్సు చేయడం జరిగింది. అది కూడా మరచిపోయారు. వక్ఫ్ బోర్డ్ స్థలాలు అనేకం ఆక్రమణల్లో ఉన్నాయి. వాటిని కూడా రాబట్టాలి.

/అంతరాయం/

మా ప్రభుత్వంలో మైనారిటీల కోసం దుకాన్ అవుర్ మకాన్ స్కీము ఉంది. ఇప్పుడు అది ఉందా, లేదా? చెప్పాలి. తొమ్మిది నెలల్లో ఒక్క మశీదు కాని షాదీకానాకు కాని రిపెయిర్సుకు కాని కన్‌స్ట్రక్షన్స్‌కు కాని ఒక్క పైసా కూడా రిలీజ్ చేయలేదు. గత ప్రభుత్వంలో ఉన్న జిఒలకు ఇంతవరకు అమౌంట్సు రిలీజ్ చేయలేదు. వెంటనే ఆ అమౌంటు రిలీజ్ చేయాలని కోరుతున్నాను. మైనారిటీలలో యూత్ ఉన్నారు. వారు వర్క్ షాపులలో చిన్న చిన్న పనులు చేసుకుంటున్నారు. వారి కోసం ప్రత్యేకమైన స్కీమ్ ఏదైనా ఏర్పాటు చేస్తే, వారికి జీవనోపాధి కలుగుతుందని మనవి చేస్తున్నాను. ఈ హౌస్‌లో సుమారు 125 మంది బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీల ఎమ్ఎల్ఏలు ఉన్నారు. రోశయ్యగారు సంక్షేమం కోసం రు.1 కోటి ఇస్తామన్నారు. నూటికి 44 శాతం ఉన్న ప్రజల కోసం డబ్బులు సరిపోవు కాబట్టి రోశయ్యగారిని రెక్వెస్ట్ చేసేదేమంటే పార్టీకి అతీతంగా బడ్జెట్ పెంచాలని కోరుతున్నాను. మనందరం ప్రయత్నం చేయాలని ఎమ్ఎల్ఏలను కోరుతున్నాను. మన వాళ్లు 145 మంది ఉన్నారు. వాళ్లంతా మన కోసం పని చేస్తున్నారని అనుకుంటారు. కాబట్టి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని కోరుతున్నాను.

/అంతరాయం/

హౌసింగ్‌కు సంబంధించి ఎన్నికల ముందు ఎన్నికల తరువాత కూడా ఐదు సంవత్సరాలలో 40 లక్షల ఇళ్లు కడతామని వాగ్దానం చేశారు. అంటే సంవత్సరానికి 8 లక్షల ఇళ్లు కట్టాలి. శాంక్షన్ చేసింది ఆరు లక్షలు . దానిలో మా ప్రభుత్వంలో మిగిలిపోయిన ఇళ్లు కడితే ఆరు లక్షలు ఇచ్చారు. ఈ నెలాఖరుకు హౌసింగ్ స్టార్ట్ చేయకపోతే మొత్తం క్యాన్సిల్ చేస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇదెక్కడి న్యాయం? ఇది తుగ్లక్ పరిపాలన కాదా? ఈ రోజుకు శాంక్షన్ ఇస్తారా. ఎమ్ఎల్ఏలకు ఇళ్లు ఇచ్చారు. తెలుగుదేశం ఎమ్ఎల్ఏలకు 500 ఇచ్చారు. ఈ రోజు కూడా 35 ఇళ్లు ఇంకా శాంక్షన్ కాలేదని కలెక్టరుగారు అన్నారు. శాంక్షన్ అవ్వకుంటే కట్టకుండా రద్దు చేస్తామని అంటే ఎలా? ఇదేమి పరిపాలన? తుగ్లక్ పరిపాలన కాదా? శాంక్షన్ కాకుండా రద్దు చేయడమంటే అన్యాయం . రోశయ్యగారు ఒకసారి ఆలోచన చేసి రివైజ్డ్ ఆర్డర్స్ ఇస్తే బాగుంటుంది.

యూత్‌కు సంబంధించి సిఎమ్‌ఇవై, రాజీవ్ యువశక్తి అని పెట్టారు. ఎన్నికల ప్రణాళికల్లో మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండు లక్షల యాభై వేల ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేశారు. ఇప్పటి వరకు ఎంతమందికి ఉపాధి కల్పించారు? పది వేలతో ఏమి చేస్తారు? మేము అడిగితే మీ ప్రభుత్వం ఏమి చేసిందని అనడం, మీవల్ల తాము ఏ పనులు చేయలేకపోతున్నామని అంటారు. ఆసుపత్రులు సరిగా లేవంటే మా ప్రభుత్వం ఏమి చేస్తుంది? మీ చేతకాని తనాన్ని ఒప్పుకోకుండా మమ్మల్ని అంటే ఏమి లాభం? మీరు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఉద్యోగాలు ఎప్పుడు ఫిలప్ చేస్తారు? బ్యాక్‌లాగ్ పోస్టులు ఫిలప్ చేస్తారా, లేదా?

ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న వారిని పీకేశారు. కోపరేటివ్ రంగంలో, వ్యవసాయ శాఖలో ఎంతమందిని తీసి వేశారు? దీనికి సమాధానం చెప్పాలి. రాజీవ్ యువశక్తి అని కొత్తది పెట్టారు. మీరు ఎన్నికల మానిఫెస్టోలో పెట్టింది చెప్పాను. నేను తప్పు చెప్పలేదు. ............

/అంతరాయం/

రాజీవ్ యువశక్తి ద్వారా చాలామందికి ఉపాధి కల్పిస్తామన్నారు.

MR. SPEAKER: There is a little bit of clarification. ఇప్పుడు తీసుకున్న డిమాండ్స్, They are 18,22,25,24 and 21. యూత్ అనేది మరల నెక్స్ట్ డిమాండ్‌లో టేకప్ చేయండి.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడుః నేను 1983 నుండి ఎమ్ఎల్ఏగా ఉన్నాను. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలలో యూత్ లేదా? ఏమి మాట్లాడుతారు? .........

/అంతరాయం/

రాజీవ్ యువశక్తి అని పెట్టి లక్ష మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పి ఎమ్ఎల్ఏలు అప్లికేషన్సు అమ్ముకున్నారు. సిగ్గుచేటు. అప్లికేషన్సు అమ్ముకున్నారు..............

/అంతరాయం/

వికలాంగులను చూసి జాలి పడతాము. ప్రేమగా మాట్లాడుతాము. కాని బడ్జెట్‌లో మాత్రం నిధులు చాలా తక్కువగా ఉన్నాయి. రోశయ్యగారు వికలాంగుల కోసం చాలా తక్కువ అమౌంట్ కేటాయించారు............

/అంతరాయం/

నీకు మెంటల్ ఎక్కి ఉంటుంది./శ్రీ జక్కంపూడి రామ మోహన్‌రావును ఉద్దేశించి/వారికి నిదులు పెంచాలని కోరుతున్నాము. ఎమ్ఎల్ఏకు కోటి రూపాయలు ఇస్తామన్నారు. వాటిలో రు.50 లక్షలు ఇస్తున్నారు. అవసరాన్ని బట్టి కేటాయింపు చేయాలి. ఒక్కొక్క ఎమ్ఎల్ఏకు ఇస్తున్న డబ్బు నుండి రు.5లక్షలు తగ్గించి వికలాంగులకు కేటాయించాలని కోరుతున్నాను. దయతో అంగీకరించాలి.

పెన్షన్సుకు సంబంధించి చంద్రబాబు నాయుడుగారు రు.75లు ఇస్తున్నారు. టీ ఖర్చులకు కూడా చాలడం లేదు. మేము అధికారంలోకి వస్తే రు.250లు ఇస్తాము. అది కూడా మీ ఇంటికి తెచ్చి మీ జేబులో పెడతాము అన్నారు. ఏమి చేయలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు రు.25లు మాత్రమే పెంచారు. ముఖ్యమంత్రిగారి సమాధానం లేదు. ఇంకా నాలుగు సంవత్సరాలు ఉంది, ఎన్నికల ముందు ఇస్తామన్నారు. మీరు అన్న విధంగా పెన్షన్సు పెంచాలని కోరుతున్నాను..........

/అంతరాయం/

MR. SPEAKER: It is not proper. Please conclude. If you put forth such demands you do not get reply.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడుః వారు సాధించిన ప్రగతి పది నెలల్లో అయింది. ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్, రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం, ఆఖరికి రాజీవ్ పల్లెబాట, రాజీవ్ నగర బాట, రాజీవ్ అడవి బాట, రాజశేఖర్ రెడ్డి బాట ఇలా పేర్లు

మారుస్తున్నారు. రోశయ్యగారు అంటారు, మా ఇష్టం వచ్చిన పేర్లు పెట్టుకుంటామన్నారు. ఈ రాష్ట్రంలో చాలామంది త్యాగాలు చేసిన వారున్నారు. ఆపేరు మీకు అంతగా అభిమానం ఉంటే మీ అమ్మాయిలకు, అబ్బాయిలకు, మీ మనవరాలికో పెట్టుకోండి.
రా 7.30

అధ్యక్షా, మే 14వ తారీఖునుండి పునరంకిత వారం అని చెప్పారు. ఈ వారంలో ఏమి సాధిస్తారు? ఇవాళ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఆకలితో ఆత్మహత్యలు, ఎన్‌కౌంటర్స్, ఎక్కడ చూసినా రక్తపాతం. ఈ రాష్ట్రములో ప్రశాంతత లేదు. ఏమి సాధించారు? ఈ వారాలు తీసుకొని ఏమి సాధిస్తారు?

MR. SPEAKER : Please, conclude చేయండి.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, మనమందరమూ కలసి నిధుల కేటాయింపు కాకుండా సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయించవలసిన అవసరం వుంది. దాని కోసం అందరము కూడా ఆలోచించవలసిన అవసరం వుందని మరొక్కసారి మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డియం. వరప్రసాదరావు (తాడికొండ) : " వాని రెక్కల కష్టంబు పెట్టినాడు, సస్యరము పండి పులకింప సంతసించు, వాడి చెమటోడ్చి ప్రపంచానికి భోజనం పెట్టు, అతనికి భుక్తి లేదు " . అధ్యక్షా, వెల్ఫేర్ డిమాండ్స్ క్రింద మనం ఈ రోజున చర్చిస్తున్నాము. వెల్ఫేర్ డిమాండ్స్ క్రింద యస్‌సి., యస్‌టి., బిసి., మైనారిటీలు, వికలాంగులు, వృద్ధులు, జోగినులు, యాచకులు, ఇలా అనేక మంది వస్తారు. సమాజంలోని యనభై శాతం ప్రజలు వెల్ఫేర్ డిమాండ్స్ క్రింద వస్తారు. దాని గురించి ఇందాక పెద్దలు అయ్యన్నపాత్రుడు గారు చెప్పారు. చాలా మంచి సజెషన్స్ ఇచ్చారు. అయితే వారు గుర్తించవలసిన విషయాలు ఏమిటంటే వారి ప్రభుత్వంలో జరిగిన ఘనకార్యాలు గురించి వారు చెప్పుకోకపోవడం నిజంగా చాలా దురదృష్టకరం. నేను బడ్జెట్ డీటైల్స్‌లోకి పోయే ముందు కొన్ని విషయాలను ముందు చర్చిస్తాను.

నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ గారి గురించి కొన్ని మాటలు చెప్పాలి. ఈ సభ, సభలోని సభ్యులందరూ కూడా గుర్తుంచుకోవాలి. అది ఏమిటంటే విద్య, ఆరోగ్యం, భూపంపిణీ, ఆహార సరఫరా ఇలాంటి విషయాలలో సక్రమంగా చేసినప్పుడే సమాజంలో డెమోక్రసీ గాని, ప్రజాస్వామ్యం గాని నిలబడుతుంది. ఇటువంటి విషయాలను నిర్లక్ష్యం చేస్తే సమాజంలో, సివిల్ సొసైటీలో సివిల్ వార్స్ వస్తాయి. కాబట్టి ఈ విషయాల పట్ల ప్రభుత్వాలు బాధ్యతగా వుండాలనేది నా విజ్ఞప్తి. అంబేద్కర్ గారు ఒక మాట చెప్పారు. ఈ సందర్భములో వెల్ఫేర్ డిమాండ్స్ గురించి చర్చిస్తున్నాము కాబట్టి అంబేద్కర్ మహానుభావుడిని ఒకసారి స్మరించుకోవడం సభ్యతగా వుంటుంది అనేది నా ఉద్దేశ్యము. ఆయన ఏమి చెప్పారంటే without Social Democracy మన ప్రజాస్వామ్యం నిలబడదు. పొలిటికల్ డెమోక్రసీ నిలబడదు. ఈ సోషల్ డెమోక్రసీని సాధించాలంటే ఏమి సాధించాలి? ఎకనామిక్ డెమోక్రసీ కావాలి. మనకు ఎకనామిక్ డెమోక్రసీ అంటే ఏమిటి? ఈ వెల్ఫేర్ డిమాండ్స్‌కి సరైన ప్రాతినిధ్యం, సరైన గుర్తింపు ఇవ్వడాన్ని ఎకనామిక్ డెమోక్రసీ అవుతుంది. ఎకనామిక్ డెమోక్రసీ వచ్చినప్పుడే సోషల్ డెమోక్రసీ వస్తుంది. సోషల్ డెమోక్రసీ వచ్చినప్పుడే వ్యవస్థలో ఈ ప్రజాస్వామ్యం నిలబడుతుంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు వినూత్నమైన పథకాలను ప్రవేశ పెట్టారు. చెప్పాలంటే ఇరిగేషన్ క్రింద ఒక మాట మెన్షన్ చేశారు. ఇరిగేషన్ క్రింద ఈ రోజున ఏ ప్రాంతములో, ఏ దేశములో కూడా జరగని గుర్తింపు రాజశేఖర్ రెడ్డి గారు తెచ్చారు. ఇరిగేషన్ వలన ఏమవుతుంది? బడ్జెట్‌లో 41 శాతమును రోశయ్య గారు ఇరిగేషన్ కొరకు కేటాయించారు. ఇరిగేషన్ వస్తే దేశంలోని పంట భూములన్నీ కూడా సస్యశ్యామలం అవుతాయి. భూములన్నీ కూడా పంటలు పండడం వలన గ్రామాలు సస్యశ్యామలం అవుతాయి. గ్రామాలు బాగుపడితే గ్రామాలలో వుండే వ్యవసాయ కూలీలు, రైతు వర్గాల వారు, పేద వర్గాల వారు అందరూ కూడా బాగుంటారు. మరలా

సస్యశ్యామలమై గ్రామాలన్నీ కూడా కళకళలాడతాయి. అంటే రాజశేఖర్ రెడ్డి గారికి అంత దూరదృష్టి వున్నందునే ఇరిగేషన్ పైన కేటాయించారు. ఈ సందర్భములో ఒక విషయాన్ని సభకు తెలియజేయదలచుకున్నాను. ఇరిగేషన్ మంత్రిగా స్వాతంత్ర్యము రాకముందే అంబేద్కర్ గారు వైస్రాయి క్యాబినెట్‌లో వున్నారు. అంబేద్కర్ అంటే చాలా మందికి రాజ్యాంగమును వ్రాసిన వ్యక్తిగా మాత్రమే తెలుసు. ఆయన దళితుల యొక్క లీడర్ అంటారు గాని మొట్టమొదటిసారిగా ఈ దేశంలో ఇరిగేషన్ మంత్రి ఎవరంటే అంబేద్కర్ గారే. భాక్రానంగల్, హీరాకుడ్ లాంటి ప్రాజెక్టులను తెచ్చింది అంబేద్కర్ గారే. ఇరిగేషన్ వుంటే దేశంలోని పేద వర్గాలకు లాభం చేకూరుతుందని చెప్పారు. భూ పంపిణీ మీద, ల్యాండ్ రిఫార్మ్స్ మీద అంబేద్కర్ గారు నొక్కి చెప్పారు. అంటే ఆయన ఉద్దేశ్యం ఈ రోజు రాజశేఖర్ రెడ్డి గారిలో చూస్తున్నాను. ఆ రోజున ఇరిగేషన్ గురించి, ల్యాండ్ రిఫార్మ్స్ గురించి అంబేద్కర్ గారు ఏ విధంగా చెప్పారో, వాటిని ఈ రోజున గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు అమలు చేస్తున్నారు. ఇందిరా ప్రభ అని చెప్పారు. దళిత వర్గాల కోసం, పేద, బీద వర్గాల కోసం ఇందిరా ప్రభ అని పెట్టారు. సుమారు 500 కోట్ల రూపాయలను తెచ్చి ....

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

వినండి సార్, 500 కోట్ల రూపాయలను తెచ్చి ఇందిరా ప్రభ స్కీం ద్వారా దళితుల భూములు, పేద వర్గాల భూములను సస్యశ్యామలం చేస్తున్నారు. అంటే భూమి వుంటే ఆత్మాభిమానం వుంటుంది. భూమి వుంటే దళితులలో చైతన్యం వస్తుంది. భూమి వుంటే అందరికీ గౌరవం పెరుగుతుందనేది రాజశేఖర్ రెడ్డి గారి ఉద్దేశ్యము. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు ఇందిరా ప్రభ స్కీం ద్వారా దళితుల భూములన్నీ కూడా సస్యశ్యామలం చేశారు. దాని వలన వారికి సమాజంలో గౌరవం పెరుగుతుంది. సమాజంలో గౌరవం పెరిగితే దేశం బాగుపడుతుందనేది వారి ఉద్దేశ్యము. నేను అంబేద్కర్ గారి గురించి చాలా చదివాను. అంబేద్కర్ ఆశయాలను, లక్ష్యాలను ఈ రోజున ముందుకు తీసుకువెళుతున్న ఏకైక వ్యక్తి రాజశేఖర్ రెడ్డి గారు అని చెబుతున్నాను. ఇందాక అయ్యన్నపాత్రుడు గారు బడ్జెట్ గురించి మాట్లాడారు. 1984-89 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ఈ సంక్షేమ శాఖకు ఎక్కువ బడ్జెట్ వుండేది. అయితే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1994వ సంవత్సరము నుండి వున్న బడ్జెట్‌కు సంబంధించి మొత్తం పేపర్స్ ఇక్కడ వున్నాయి, వాటిని పరిశీలించినట్లయితే మూడు శాతానికి పడిపోయింది. 1989-94లో రోశయ్య గారు ఆర్థిక శాఖ మంత్రిగా వున్నారు. బడ్జెట్‌లో 8 నుండి 9 శాతం మేరకు దళితుల కోసం, సంక్షేమ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు పెట్టారు. తెలుగుదేశం హయాంలో ఆ బడ్జెట్‌ను మూడు శాతానికి దించి మొత్తం వ్యవస్థను, సంక్షేమ రంగాన్ని కుప్పకూల్చివేసిన ఘనత వారిదేనని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. సరిగ్గా చెప్పాలంటే ఆ మూడు శాతం కూడా సరిగ్గా ఖర్చు చేయలేదు. కేటాయించిన మూడు శాతం కూడా అనేక ఇతర రంగాలకు డైవర్ట్ చేసి, దళితులకు అన్యాయం చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని చెప్పి తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రములో వారి జనాభా నూట ముప్పయి లక్షలు, అంటే 16.19 శాతం వుంటే, వాళ్లు గ్రామాలలో చివర, పట్టణాలలో మురికివాడలలో వుంటారు. వీరికి కనీసం ఏడు శాతం భూమి కూడా లేదు. ఇలాంటి దయనీయ పరిస్థితులలో బ్రతుకుతున్న ఈ దళితుల కోసం ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వములో ఏ విధంగా కేటాయింపులు చేసిందో గౌరవ సభ్యులు అయ్యన్నపాత్రుడు గారు వినాలని కోరుతున్నాను. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం, ఇంకా ఎంతో దూరం వెళ్లవద్దు, మొన్న ఎన్నికల సంవత్సరములో 2003-04 సంవత్సరానికి సంబంధించి యస్‌సి.,ల కోసం 807 కోట్ల రూపాయలను కేటాయించారు. దానిలో ఖర్చు పెట్టింది కేవలం 750 కోట్ల రూపాయలు మాత్రమే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వములో గౌరవ ఫైనాన్స్ మినిస్టర్ రోశయ్య గారు, వెల్‌ఫేర్ మినిస్టరు రెడ్యానాయక్ గారి నాయకత్వంలో ప్రభుత్వం సోషల్ వెల్‌ఫేర్‌కి సంబంధించి సుమారు 860 కోట్ల రూపాయలను కేటాయించినది. 860 కోట్ల రూపాయలను కేటాయించి ఈ సంవత్సరము చివరకు వచ్చేసరికి కనీసం 932 కోట్ల రూపాయలకు పెంచినది. ఈ విషయాన్ని మీరు అర్థం చేసుకోవాలి. దళిత వర్గాలు ఏ విధంగానైనా అభివృద్ధి చెందాలి అనేటటువంటి దృక్పథముతో గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి

గారిని ఒప్పించి 860 కోట్ల రూపాయలను కేటాయిస్తే, మరలా స్కాలర్‌షిప్స్ అని, అవ్వని, ఇవ్వని అనేక స్కీములు ఇంప్లిమెంట్ కాకపోతే, 932 కోట్ల రూపాయల వరకూ ఎక్సెస్‌గా రిలీజ్ చేసిన ఘనత గౌరవనీయులైన రెడ్యానాయక్ గారికి దక్కుతుంది.
రా. 7.40

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, మీరు చేసారంటే 800 కోట్ల రూపాయలు కేటాయించారు. సుమారు 700 కోట్లు వాళ్లు బడ్జెట్‌లో ఇతర రంగాలకు కేటాయించి దుర్మార్గమైన పరిపాలన చేశారని తెలుసుకోవాలి. ఈ సంవత్సరం బడ్జెట్‌లో గౌరవ ముఖ్యమంత్రి గారు, ఫైనాన్స్ మినిస్టర్ రోశయ్య గారు దళిత వర్గాల వారికి మేలు జరగాలనే ఉద్దేశ్యంతో సుమారు 1020 కోట్లు కేటాయించారు. అనేకమైన స్కీమ్స్, వినూత్నమైన పథకాలను దళితుల కోసం ఈనాడు ప్రవేశపెట్టారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈ రాష్ట్రంలో పది సంవత్సరాలలో కొత్తగా ఒక్క సోషల్ వెల్ఫేర్ హాస్టల్ కూడా శాంక్షన్ చెయ్యలేదు. ఈరోజు మన రెడ్యా నాయక్ గారు 44 హాస్టల్స్ బాలికలకు .....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

(శ్రీమతి పడాల అరుణను ఉద్దేశించి) నా దగ్గర అన్ని రికార్డ్స్ ఉన్నాయి. నేను చెప్పే ప్రతిదానికి రికార్డ్ ఉందమ్మా ! రికార్డ్స్ పరిశీలిద్దాము.

శ్రీ పి. కేశవ్: మంత్రి గారిని ఆన్ రికార్డ్ చెప్పమనండి.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు: కేశవ్ గారు! ప్రతి దానికి నా దగ్గర రికార్డ్ ఉంది. కావాలంటే పరిశీలించుకోవచ్చు.

అధ్యక్షా, వారి ప్రభుత్వ హయాంలో ఎస్.సిల కోసం ఒక్క హాస్టల్ కూడా కేటాయించలేదు. రెడ్యా నాయక్ గారు 44 హాస్టల్స్‌ని ఇచ్చారు. ప్రతి జిల్లాకు ఒక హాస్టల్ ఇచ్చారని వాళ్లు తెలుసుకోవాలి. అదే విధంగా 85 రెసిడెన్షియల్ స్కూల్స్‌కి హడ్కో నుండి రుణాలు తెచ్చి ఈరోజు పక్కా బిల్డింగ్స్‌ని కట్టిస్తున్నారు. వారి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఉన్న దళితులకు సరైన భద్రత ఉందా, సరైన బిల్డింగ్స్ ఉన్నాయా, సానిటేషన్ ఉందా, సరిగ్గా చదువుకోలేకపాయారనే విషయాలను గమనంలోకి తీసుకోవాలి.

(ఇంటరప్షన్స్)

రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఎంత ఖర్చు అయినా సరే దళిత విద్యార్థుల కోసం, పేద విద్యార్థుల కోసం వాళ్లు బాగా చదువుకోవాలి, మంచి బిల్డింగ్స్‌లో ఉండాలి, మంచి ఆరోగ్యంతో ఉండాలని ...

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, 85 హాస్టల్స్‌కి ఈ రోజు పక్కా బిల్డింగ్స్ కట్టిస్తున్నారు. ఈ సంవత్సరం కొత్తగా 46 కాలేజీ హాస్టల్స్ శాంక్షన్ చేసారు. గత ప్రభుత్వ హయాంలో ఒక హాస్టల్ కూడా కాలేజీ విద్యార్థులకు ఇవ్వలేదు. మా రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం వచ్చాక 45 కాలేజీ హాస్టల్స్ శాంక్షన్ చేశారు. హాస్టల్స్‌లో వార్డెన్స్ లేకపోతే దళితులు సరిగ్గా చదువుకోరు, మంచి పాఠాలు రావు, మంచి రిజల్ట్స్ రావు అని భావించి మూడు వందల వెల్ఫేర్ ఆఫీసర్స్ పోస్టులను ఫిలప్ చేయించడం జరిగింది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

గత ప్రభుత్వం ఒక్క వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టును కూడా ఫిలప్ చెయ్యకుండా, వార్డెన్స్ లేకుండా, విద్యార్థులకు చదువులేకుండా చేశారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఇంకా రెసిడెన్షియల్ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక, ఉన్న వాళ్లు కాంట్రాక్ట్ బేసిస్ మీద చేస్తూ వాళ్లకు పోస్టులు లేక, సరైన విద్యా విధానం అందడం లేదని భావించి రాజశేఖర్ రెడ్డి గారు, రెడ్యా నాయక్ గారి నాయకత్వంలో మొత్తం దాదాపు 1429 పోస్టులను రెగ్యులరైజ్ చేశారు. ఈ విధంగా చెయ్యడం వల్ల విద్యార్థులకు క్వాలిటీ విద్య వస్తుంది, దళితులకు క్వాలిటీ విద్య వస్తుంది, దళితులు మంచి మార్క్స్ తెచుకొని కాంపిటేటివ్ స్పిరిట్‌తో వారు నిలబడతారని రాజశేఖర రెడ్డి గారు ఎంతో గౌరవంగా ఎంతో బాధ్యతగా ....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, రాష్ట్రంలో అనేక సార్లు దళితుల మీద అనేక దాడులు జరిగాయి. అత్యాచారాలు జరిగాయి. ఈ కేసులను విచారించడానికి కోర్టులలో డిలే అవుతుందని, కోర్టులు చాలా ఉండాలని గతంలో డిమాండ్ ఉండేది. అయితే, గత ప్రభుత్వం ఒక్క కోర్టును కూడా శాంక్షన్ చెయ్యలేదు. ఈరోజు దళితుల పై జరిగిన అత్యాచారాలను విచారించడానికి ఈ రాష్ట్రప్రభుత్వం, గౌరవ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ప్రతి జిల్లాలో ఒక కోర్టు ఉండాలని 15 కోర్టులను శాంక్షన్ చేశారు. గతంలో ఒక్క కోర్టు కూడా ఇవ్వలేదు. అదే విధంగా ఇళ్ల స్థలాల కోసం పెద్ద డిమాండ్ ఉంది. దళితులు ఇళ్లు లేక ఉన్నారు. ఇందిరా గాంధి గారి నాయకత్వంలో ఒక అనుమానం ఉండేది దళితులకు. ఇందిరమ్మ రాజ్యంలో, ఇందిరా గాంధి హయాంలో దళితులకు భూమి ఉండేది, న్యాయం జరిగేది, ఉద్యోగం, ఇళ్లు దొరికేవి ఏదో ఒకటి ప్రభుత్వ పరంగా దొరికేది. అలాంటి నమ్మకం ఈనాటికి దళిత వాడలలో ఉంది. ఇందిరమ్మ అంటే ఈరోజుకి దళిత వాడలలో ఒక గౌరవం ఉంది. గౌరవ రాజశేఖర రెడ్డి గారు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని, దళితుల కోసం ఇందిరమ్మ కలలు కన్న విధంగా రాజ్యం స్థాపిస్తామని చెప్పారు. దానిని నిలబెట్టుకోడానికి రాజశేఖర రెడ్డి గారు ఇళ్ల స్థలాల కోసం 32 కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ విషయాన్ని అందరూ గమనించాలని కోరుతున్నాను. ఇళ్ల స్థలాలు గతంలో ఎప్పుడూ ఇవ్వలేదు.

అధ్యక్షా, ఈ విధంగా అనేక కార్యక్రమాలు దళితుల కోసం చేస్తున్నారు. అయితే, రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వాన్ని, గౌరవ మంత్రివర్యులందరికీ కూడా ఈ సంధర్బంగా కొన్ని సూచనలు చెయ్యదలచుకున్నాను. ముఖ్యంగా ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల మీద ఈనాడు పెద్ద చర్చ జరుగుతుంది. యు.పి.ఎ మ్యానిఫెస్టోలో కూడా కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో ఈ విషయాన్ని చెప్పడం జరిగింది. అలాంటప్పుడు ప్రభుత్వం దళితుల కోసం ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల విషయమై కూలంకషంగా ఆలోచించి తొందరలో ఒక నిర్ణయం తీసుకోవాలని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు తక్కువ కాబట్టి దళితులు చాలా మంది ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా ఉన్నారు. బాగా చదువుకొని, మంచి విద్యనేర్చుకొని నిరుద్యోగులుగా తిరుగుతున్నారు. వాళ్లను ప్రైవేట్ రంగం ఆదుకోకపోతే సమాజం మీద ఒక కంటెంప్ట్ తెచ్చుకునే అవకాశం ఉంది. గత ప్రభుత్వం దళితులను నిర్లక్ష్యం చేసి , దళిత విద్యార్థులు అనేక మంది ప్రభుత్వానికి దూరంగా ఉండి ప్రభుత్వం మాకు ఏమి చెయ్యడంలేదనే నిరాసనిస్పృహలకు లోనైన పరిస్థితి ఉంది. ఈనాడు రాజశేఖర రెడ్డి గారు అనేక నిర్ణయాలు తీసుకుంటున్నారు. దానిలో భాగంగా దళితుల కోసం, దళిత విద్యార్థుల కోసం, యువకుల కోసం ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల మీద ఒక ప్రణాళికతో ముందుకు రావాలని ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను. గౌరవ మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ గారి నాయకత్వంలో దళితుల విషయంలో బోపాల్ డిక్లరేషన్ అని మహత్తరమైన డిక్లరేషన్ చేశారు. దళితుల యొక్క ఆలోచనలు, దళితులు ఈ సమాజంలో ప్రస్తుతం ఉన్న ఎకనమిక్ రిఫార్మ్స్‌లో, ఆర్థిక సంస్కరణల యుగంలో దళితులను ఎలా ఆదుకోవాలి, దళితులకు ఏ విధంగా ఉపయోగపడాలని భూపాల్ డిక్లరేషన్ చర్చించడం జరిగింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆయన నాయకత్వంలో కొన్ని కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అదే విధంగా రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో కూడా ఏ.పి డిక్లరేషన్ అని దళితుల కోసం తేవాలని ఈ

సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. లేకపోతే రాజశేఖర రెడ్డి గారి డిక్లరేషన్ అని పెట్టుకోండి. ఆ విధంగా చేస్తే దళితులలో కాన్ఫిడెన్స్ ఏర్పడుతుంది. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం తెస్తుందనే ఒక నమ్మకం, కాన్సెప్ట్, కాన్ఫిడెన్స్ ఏర్పడుతుందని, దళితులకు ఒక నమ్మకం ఏర్పడుతుందని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

ఈ మధ్య పేపర్‌లో చూసాము. మూడు లక్షల కోట్ల బ్యాంకు రుణాలు, అది ప్రజల డబ్బు. ఆ డబ్బుని కొంత మంది పారిశ్రామిక వేత్తలు దోచుకున్నారని పత్రికలలో చూసాము. దళితుల కోసం లోన్స్ ఇవ్వడం లేదు. బ్యాంకుల వాళ్లు లోన్లు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. సమాజంలో ఈ ప్రజానీకం ఉద్యోగాలు లేక ఎలాంటి అవకాశాలు లేక బాధ పడుతుంటే మూడు లక్షల కోట్లు ఒక ప్రక్క పారిశ్రామిక వేత్తలు తినేస్తుంటే అది సమాజానికి మంచిది కాదు. బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ మంచి మనసుతో, పెద్ద మనస్సుతో సామాజిక శ్రేయస్సు దృష్ట్యా in larger interest of the society మంచిగా వీళ్లకు రుణాలు ఇవ్వాలని, వీళ్లను ఆదుకోవాలని ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్రంలో మన్మోహన్ సింగ్ గారి ప్రభుత్వం 15 రోజుల క్రితం ఒకా క్యాబినెట్ సబ్ కమిటీని వేసారు.
రా.7.50

అధ్యక్షా, దళితుల కోసం, దళితుల కొరకు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను రెవ్యూ చేయడానికి, సూపర్‌వైజ్ చేయడానికి కేంద్రం ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేసింది. అలాగే మన రాష్ట్రంలో కూడా ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేసి, దాని ద్వారా నెలకో, రెండు నెలలకు ఒకసారి దళితుల యొక్క అభివృద్ధి కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయో చూసేందుకు ఒక రెవ్యూ కమిటీని, ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేయాలని కోరుకుంటున్నాను.

ఇక స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ విషయానికి వస్తే, ఎస్.సి.పి. కింద దళితులకు 15 శాతం నిధులను, ట్రైబల్ సబ్ ప్లాన్ కింద ఆరు శాతం నిధులను బడ్జెట్‌లో కేటాయించాలి. అయితే ఎస్.సి.పి. నిధులు సక్రమంగా రావడం లేదని దళిత వర్గాల్లో చాలా ఆందోళన ఉంది. కాబట్టి, రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం ఈ ఎస్.సి.పి. విషయంలో సరైన చర్యలు తీసుకుని, తప్పకుండా 15 శాతం నిధులను బడ్జెట్‌లో కేటాయించేటట్లు చర్యలు తీసుకోవాలని సభ ద్వారా కోరుతున్నాను.

గతంలో తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని ప్రభుత్వం అన్ని నియోజకవర్గాల్లోని అగ్రవర్ణాలకు చెందిన కాలనీల్లో రోడ్లు, మంచి నీటి వసతి వంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్‌ను కల్పించింది కాని, దళిత వాడల్లో ఒక్క రోడ్డు కూడా గత తొమ్మిది సంవత్సరాలుగా వేయించలేదు. మిగతా సెక్షన్స్ ఉన్న దగ్గర బ్రహ్మాండమైన రోడ్లు, బ్రహ్మాండమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మంచి నీళ్లు దొరుకుతాయి. తెలుగుదేశ ప్రభుత్వం దళిత వాడలను నిర్లక్ష్యం చేసింది అని చెప్పడానికి ఈ ఒక్క ఎగ్జాంపుల్ సరిపోతుంది. దళితులు ఎక్కువుగా మురికివాడల్లో ఉంటారు, వారికి సరైన ఇళ్లు ఉండవు, వసతి ఉండదు, తాగునీటి వసతి ఉండదు, కాబట్టి అటువంటి దళిత వాడల్లో రోడ్లు, మంచి నీటి వసతి, ఇండ్ల నిర్మాణం వంటి వాటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నేను ఈ సభ ద్వారా కోరుకుంటున్నాను.

గిరిజనుల కోసం చేసిన కార్యక్రమాల విషయానికి వస్తే, తెలుగుదేశం ప్రభుత్వ చరిత్రను తీసుకోవాలి. గిరిజనులను వారు ఎంతగా నిర్లక్ష్యం చేశారో మనకు తెలుస్తుంది. గిరిజనులు ఎంత ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నారో చూస్తే మనకు ఆశ్చర్యం కల్గుతుంది. రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం ఈ సంవత్సరం ట్రైబల్ వెల్ఫేరుకు సంబంధించి కనీసం రూ. 634 కోట్లను కేటాయించింది. గత సంవత్సరం రూ. 544 కోట్లు కేటాయించారు. అదే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ. 435 కోట్లు కేటాయించి, ఖర్చు చేసింది కేవలం రూ. 330 కోట్లు మాత్రమే. ఇదెంత మోసమే చూడండి అధ్యక్షా. ట్రైబల్స్‌ను ఏ విధంగా గత ప్రభుత్వం మోసగించిందో ఈ లెక్కలే చెపుతాయి. నాబార్డు ద్వారా సుమారు

రూ. 85 కోట్ల ఋణం తెచ్చి, ట్రైబల్ ఏరియాలో రోడ్ల నిర్మాణం కొరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ట్రైబల్స్ కొండల్లో, గుట్టల్లో ఉంటారు, వారికి సరైన రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల వారు అనేక అవస్థలు పడుతున్నారు. అందుకుని వారి కోసం రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక రోడ్ల నిర్మాణం చేపట్టింది. అదే విధంగా దళిత వాడల విద్యుదీకరణ కోసం బడ్జెట్‌లో చాలా చక్కగా ఏర్పాటు చేశారు. ఈ రోజు నాకు ఎవరో ఫ్రెండ్ చెప్పారు ట్రైబల్ సబ్ ప్లాన్ కింద 6 శాతం నిధులను ఖచ్చితంగా బడ్జెట్‌లో కేటాయించాలంటూ జి.ఓ. జారీ చేసినట్లుగా చెప్పారు. అందుకు రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వాన్ని ఈ సభ ద్వారా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను....

మిస్టర్ స్పీకర్ : సిక్స్ పర్సెంట్ నుండి సెవన్ పర్సెంట్‌కు పెంచినట్లుగా ఉంది..........

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : సారీ సార్, సెవెన్ పర్సెంట్. అదే విధంగా 50 మండలాల్లో కొత్తగా పాఠశాలలు పెట్టాలని చెప్పి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

వెనుకబడిన తరగతుల వారి కోసం గత ప్రభుత్వాలు చేసిన నిర్వాకం తెలుసు. అనేక పేర్లు అయితే పెట్టారు కాని వారికి జరిగింది ఏమీ లేదు. ఈ సంవత్సరం బి.సి. ల కోసం రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం 3 వేల కోట్ల రూ.ల బడ్జెట్‌ను కేటాయించింది. బి.సి.లో అనేక మంది చేతి వృత్తుల వారు ఉన్నారు. ప్రత్యేకంగా చేనేత కార్మికులు చాలా దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నారు. అందుకని వారికి క్రెడిట్ కార్డులను ఇష్యూ చేయడం అయింది. అదే విధంగా నూలు విషయంలో ఎక్సైజ్ డ్యూటీని తగ్గించడం, వారికి పెన్షన్లు ఇవ్వడం జరిగింది. స్కాలర్‌షిప్స్ విషయంలో చాలా ఆందోళనకర పరిస్థితి ఉంది. నేను బి.సి. వెల్ఫేర్ మినిస్టర్‌గారిని కోరుకుంటున్నాను. స్కాలర్‌షిప్స్ కోసం ఇంకా ఎక్కువ నిధులు కేటాయించాలి. అదే విధంగా బి.సి. వెల్ఫేర్ మినిస్టర్ గారిని, రాజశేఖర్‌రెడ్డిగారిని బి.సి.ల తరఫున అప్రిషియేట్ చేస్తున్నాను. రాష్ట్రంలో కొత్తగా బి.సి. బాలికల కొరకు 94 ఆశ్రమ పాఠశాలలను శాంక్షన్ చేయడం అయింది. గత ప్రభుత్వం బి.సి.ల కోసం వల్లమాలిన కబుర్లు చెప్పింది, నిత్యం బి.సి.ల జపం చేశారు తప్ప, ఒక్క రెసిడెన్షియల్ స్కూల్ కూడా ఇవ్వలేకపోయారు. అయితే రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఈ ఒక్క సంవత్సరంలోనే 94 బి.సి. బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలను శాంక్షన్ చేయడం జరిగింది. అధ్యక్షా, మరి ఒక కోటి రూ.లతో హైదరాబాద్‌లో బి.సి. భవన్‌ను కట్టాలని రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఈ విధంగా బి.సి.ల సంక్షేమ కోసం రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం చాలా మంచి నిర్ణయాలు తీసుకుందని ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాను.

మైనార్టీల సంక్షేమ విషయానికి వస్తే, రాష్ట్రంలో 11 శాతం ముస్లింలు ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ వారి ప్రభుత్వాలే ఉన్నాయి. అప్పట్లో ఏ పేపరు తిరిగి చూసినా, ఏ పత్రిక చూసినా, ఎక్కడో ఒక చోట మైనార్టీల మీద దాడులు, క్రైస్తవ మిషనరీల మీద దాడులు, నన్స్‌లను రేప్ చేయడం, ముస్లింల ఊచకోత జరిగేవి. గుజరాత్‌లో అయితే మారణకాండ సృష్టించారు. గుజరాత్ రాష్ట్రంలో జరిగిన దాడుల్లో తెలుగుదేశం పార్టీ పాత్ర కూడా ఉంది...........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ పి. కేశవ్ : సార్ గౌ.సభ్యులు డిమాండ్స్ మీద మాట్లాడవలసింది పోయి, ఏదేదో మాట్లాడుతున్నారు. బహుశా వారు అసెంబ్లీలో ఉన్నామనే విషయాన్ని మరచిపోయి, పార్లమెంట్‌లో ఉన్నాను అనుకుంటున్నారేమో. మాట్లాడేముందు సభా సాంప్రదాయాలను, పద్ధతులను దృష్టిలో పెట్టుకోవాలి. వారు ఇప్పుడు మాట్లాడిన మాటలు ఏమిటి అధ్యక్షా? బాబ్రీ మజీదు కూల్చిన పాపం ఎవరిది? కాంగ్రెస్‌ది కాదా? శిలాన్యాసం చేసినపుడు ఏమి చేస్తున్నారు? రాజీవ్‌గాంధీ ఏమి చేశారు? ఆ చరిత్రలోకి ఇప్పుడు పోదామా? ఆనాడు తెలుగుదేశం పార్టీ ఒక స్పష్టమైన విధానంతో ముందుకు పోయింది. గుజరాత్‌లో అల్లర్లు

జరిగినపుడు తెలుగుదేశం పార్టీ కేంద్రంలోని బిజెపికి మద్ధతు ఇస్తున్నప్పటికీ, చాల స్పష్టంగా వ్యక్తీకరించడమయింది. గుజరాత్ ఛీఫ్ మినిస్టర్‌గారిని రాజీనామా చేయమనండి లేదా, హైకమాండ్ ఒక డెసిషన్ తీసుకోవాలని టి.డి.పి. చాలా స్పష్టంగా చెప్పింది అని ఈ సందర్భంగా సభ ద్వారా సభ్యులకు గుర్తు చేస్తున్నాను. శిలాన్యాసం జరిగింది రాజీవ్‌గాంధీ టైమ్‌లో కాదా? ఈ మూలం మొదలుపెట్టి, ఈ భారతదేశాన్ని విభజించి, పాలించింది కాంగ్రెస్ పార్టీ కాదా అని చెప్పి అడుగుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : అధ్యక్షా, కేశవ్‌గారు మరచిపోయేరేమో ! గుజరాత్‌లో మారణకాండ జరుగుతున్నప్పుడు కేంద్రంలో మీరు భాగస్వాములు అనే విషయం మరచిపోయేరేమో. అధ్యక్షా, 11 శాతం మైనార్టీలు ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో ఉన్నారు. వాళ్లు చాలా ఘెరమైన పరిస్థితుల్లో జీవనం గడుపుతున్నారు. వాళ్లు ప్రతి విషయంలో **they are on par with S.C.** వాళ్లు కటిక పేదరికంలో ఉంటారు. అవిద్య, నిరుదోగ్యం, చదువు ఉండదు., చాలా ఘెరమైన పరిస్థితులో జీవిస్తున్నారు. నా నియోజకవర్గంలో 15వేల మంది ముస్లింలు ఉన్నారు. చదువుకున్న ముస్లిం యువకులు కూడా టైర్లు పంక్చర్ చేసుకుంటూ, కిళ్లీ కొట్లు నడుపుకుంటూ, సోడాలు అమ్ముకుంటా బ్రతుకుతున్నారు.
రా.8.00

ప్రభుత్వానికి బాధ్యత లేదా? ముస్లింలను ఆదుకోవాలి. వారిని రిచ్‌మెన్‌గా, నవాబులుగా చూపిస్తూ ఒకప్రక్క దాడుచేయటం, విదేశీయులుగా చూపిస్తూ రకరకాల పేర్లతో వారిని హింసించిన చరిత్ర గతంలో బి.జె.పి., తెలుగుదేశం హయాంలో జరిగింది. ఈనాడు ముస్లిం మరియు క్రిష్టియన్ ప్రజలు రాష్ట్రంలో, కేంద్రంలో వారిని ఈక్వల్ సిటిజన్స్‌గా ట్రీట్‌చేసే ఈ గవర్నమెంట్ కావాలని కోరుకోవటం జరిగింది. రాజ్యాంగం ప్రకారం తాము కూడా అందరితో సమానంగా బ్రతకాలనే కోరిక ముస్లింలలో పెరిగింది. ఈనాడు కేంద్ర, రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం ఇచ్చిన ఘనత ఆ ముస్లిం సోదరులకు దక్కుతుంది. వారు ఈనాడు రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్రంలోనూ, మన్మోహన్‌సింగ్ మరియు సోనియాగాంధీల నాయకత్వంలో కేంద్రంలోనూ ఒక సెక్యులర్ గవర్నమెంట్‌లో సంతోషంగా ఉన్నారు. దేశంలో ఈక్వల్ సిటిజన్స్‌గా బ్రతకవచ్చుననే ఆత్మసంతృప్తితో వారు ఈనాడు బ్రతుకుతున్నారు. వారి జీవనోపాధి, ఆర్థికస్థితి షెడ్యూల్డ్ కులాలకు ఈక్వల్‌గా ఉంటుంది. అయినప్పటికీ వారిని ఓ.సి.లుగా చూపిస్తున్నారు. వారికి కూడా రిజర్వేషన్ కల్పించాలని, ఆ పేదవర్గాలకు, యువకులకు కూడా మంచి స్థానం కల్పించాలనే ఒక మంచి ఉద్దేశ్యంతో రాజశేఖరరెడ్డిగారు ఈరోజు ముస్లింలకోసం రిజర్వేషన్స్ కల్పించారు. ఆ విషయమై కోర్టులలో కొన్ని టెక్నికాలిటీస్ వచ్చినప్పటికీ ఆ ప్రామిస్‌ను తప్పకుండా నిలుపుకుంటానని రాజశేఖరరెడ్డిగారు చెప్పనందులకు ముస్లిం ప్రజల తరపున వారికి నా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ముస్లింలకు రూ.49 కోట్ల బడ్జెట్‌ను కేటాయించారు. ముస్లింల విద్య కోసం, వారి కల్చర్ పరిరక్షణ కోసం, వారి అభివృద్దికోసం రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం కట్టుబడి ఉన్నది.

అదేవిధంగా క్రిష్టియన్ మైనారిటీస్. క్రిష్టియన్ మైనారిటీస్ సంస్థలకు సంబంధించిన కోట్ల రూపాయలు విలువచేసే ఆస్తులు అన్యాక్రాంతం అయిపోతున్నాయి. ఆ విషయంలో గత ప్రభుత్వం ఎప్పుడూ చర్య తీసుకోలేదు. ఈ విషయం ఈ మధ్య కాలంలో సభలో చర్చకు వచ్చినప్పుడు హౌస్ కమిటి వేసి ఒక కాంప్రహెన్సివ్ లా ముస్లి మైనారిటీల కోసం, క్రిష్టియన్ మైనారిటీల కోసం తీసుకువస్తామని ఒప్పుకోవటం జరిగింది. నేను క్రైస్తవ మైనారిటీల తరపున కూడా విజ్ఞప్తిచేస్తున్నాను. దళిత క్రైస్తవులు ఎక్కువగా ఉంటారు. వారికి ఎస్.సి. స్టేటస్ కావాలనే డిమాండ్ ప్రజలలో ఉన్నది. చాలాకాలంగా ఆ డిమాండ్ ఫుల్‌ఫిల్ కాలేదు. ఈ సభద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మన ప్రభుత్వంద్వారా కేంద్రప్రభుత్వానికి తెలియచేసి దళిత క్రైస్తవులకు ఎస్.సి. స్టేటస్ వచ్చేవిధంగా చూడాలని కోరుతున్నాను.

ఈనాడు రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వానికి మహిళల విషయంలో ఎంతో కమిట్‌మెంట్ ఉన్నది. గృహనిర్మాణం, ఇందిరప్రభవంటి అనేక కార్యక్రమాలలోగాని, మొన్న జనవరి 26వ తేదీన లక్ష ఎకరాలకు పైచిలుకు భూములను పంచారు. ప్రతిదీ మహిళల పేరుమీద కేటాయించటం జరిగింది. మహిళలు అభివృద్ధి చెందితే ఈ సమాజం బాగుంటుందనే ఒక మంచి ఉద్దేశ్యంతో, గొప్ప ఆశయంతో రాజశేఖరరెడ్డిగారు పనిచేస్తున్నారు. ప్రతి విషయంలోనూ మహిళలకు ప్రత్యేకమైన కేటాయింపులు, గుర్తింపు ఇస్తున్నారు. ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ మొదలుకొని అనేక కార్యక్రమాలు ఈనాడు మహిళల కొరకు చేపడుతున్నారు. ఈనాడు పౌష్టిక ఆహారానికి, ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్‌కు ఈనాడు వందలాది కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించటం జరిగింది. మహిళా దినోత్సవంనాడు ఒక మహిళపుడితే లక్ష రూపాయల భీమా పథకం రాజశేఖరరెడ్డిగారు ప్రవేశపెట్టారు. నేడు మహిళా జనాభా పడిపోతోంది. ప్రతి 1000 మంది పురుషులకు 942 మంది మహిళలు మాత్రమే ఉన్నారు. మహిళల జనాభా బ్యాలెన్స్ లేకపోతే సమాజంలో అనేక దుష్ఫలితాలు వస్తాయి. ఈ విషయాన్ని గమనించిన రాజశేఖరరెడ్డిగారు మహిళ పుడితే లక్ష రూపాయల భీమా పథకాన్ని ప్రవేశపెట్టారు. మహిళాభివృద్దిని దృష్టిలో పెట్టుకుని డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీకే వారికి ఋణాలు అందచేయటం జరుగుతోంది. గత ప్రభుత్వం మహిళలను అనేక కార్యక్రమాలకోసం వాడుకుంటే రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం మహిళాభివృద్ధి, మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తోంది. ఉమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం రూ.515 కోట్లు కేటాయించటం జరిగింది. ఉమెన్ ఎంపవర్‌మెంట్‌కు రూ.286 కోట్లు

కేటాయించారు. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వానికి మహిళల సమగ్ర అభివృద్ధిపట్ల ఎంత చిత్తశుద్ధి ఉన్నదో, ఎంత దీక్ష ఉన్నదో ఈ బడ్జెట్ కేటాయింపులబట్టే అర్ధమౌతుందని తెలియచేస్తున్నాను. మహిళా రిజర్వేషన్ బిల్లు వచ్చినప్పుడే వారి సమగ్ర అభివృద్దికి అవకాశం ఉంటుందనే సూచనను ఈ సభద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

వికలాంగులకు సంబధించిన విషయం మరొక ముఖ్యమైన అంశం. దీనిని గత ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం చేసింది. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం డిజేబుల్డ్ వెల్ఫేర్ కోసం సుమారు రూ.33 కోట్లు ఖర్చుచేస్తోంది. ఈ మధ్యకాలంలో అనేక ఉద్యోగాలలో వికలాంగులను రిక్రూట్‌చేసుకోవటానికి రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈ విధంగా వికలాంగులలో కూడా ఒక కాన్ఫిడెన్స్ పెంపొందించటం జరిగింది. వారికి అంగవైకల్యం ఉన్నప్పటికీ ఈ సమాజంలో గౌరవంగా బ్రతకవచ్చుననే నమ్మకం కలిగించటానికి రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం అనేకమైన మంచి చర్యలు తీసుకుంటోంది. సుమారు 15,000 మందికి పెన్షన్స్ ఇవ్వటం జరుగుతోంది. అదేవిధంగా ఓల్డ్ ఏజ్ పెన్షన్స్‌ను రూ.75 నుండి రూ.100కు పెంచారు. సుమారు 1,50,000 మందికి ఈనాడు పెన్షన్స్ ఇవ్వటం జరుగుతోంది.

హౌసింగ్ విషయానికి వస్తే గత ప్రభుత్వం హౌసింగ్ విషయాన్ని ఎంతగా నిర్లక్ష్యం చేసిందో మనం దరకు తెలుసు. ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి., బి.సి. వర్గాలకు చెందిన పేదవారికి హౌసెస్‌లేకుండా చాలా ఇబ్బందిపెట్టిన ఘనత గత ప్రభుత్వానికి ఉంది. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం సుమారు రూ.724 కోట్లు హౌసింగ్‌కు కేటాయించి సుమారు 6,50,000 ఇళ్లు కట్టాలనే నిర్ణయం తీసుకున్నది. ఇంత మంచి కార్యక్రమం రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం తీసుకున్నది. హౌసింగ్ విషయంలోగాని, ఎస్.సి. వెల్ఫేర్, బి.సి. వెల్ఫేర్‌లలోగాని అనేక కార్యక్రమాలను తీసుకుంటూ బీదవారిని ఆదుకోవటానికి రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం ముందుకు వస్తోంది.

అధ్యక్షా, నేను ఒక్క విషయాన్ని సభ దృష్టికి తీసుకురాదలచాను. Economic and Political Week అనే ఒక ప్రముఖ మ్యాగజైన్ ఉన్నది. చంద్రబాబునాయుడుగారు ఓడిపోయిన తరువాత వారు ఒక ఎనాలిసిస్ చేశారు. ఆయన చేసిన ఘనకార్యాలగురించి ఈ మ్యాగజైన్‌లో చెప్పారు. "Andhra Pradesh, call of CEO in the arena of democracy. Chandrababu Naidu, the man considered to be the darling of the media, corporate world and global funding

agencies. ఈవిధంగా వ్రాసుకొస్తూ, ఆయన మీడియాద్వారా ఎంత ప్రొజెక్షన్ తెచ్చుకున్నారు, ఏవిధంగా అభూతకల్పనల్లో మరియు ఊహాలోకాల్లో జీవించారు అనేది ఈ మ్యాగజైన్‌లో చాలా చక్కగా ఎనలైజ్ చేశారు. దాంట్లోనే చెబుతారు, "Under his rule Andhra Pradesh was considered to be the testing ground of economic reforms. ఇంత చేసినా, స్మార్ట్ గవర్నమెంట్ అని పేరు తెచ్చుకున్నా ప్రజలు వారిని ఒప్పుకోలేదు. ఎందుకు రిజెక్ట్ చేశారో కూడా వారు ఎనలైజ్ చేశారు. ముఖ్యంగా వెల్ఫేర్ విషయాల్లో ఆయన నిర్లక్ష్యం చేయటంవలన ఓడిపోవటం జరిగిందని చెప్పారు. ఓటింగ్ పాట్రన్‌ను ఎనలైజ్‌చేస్తే ఎస్.సి.లు 67% కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటువేస్తే చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వానికి 25% ఓటువేశారు. ఎస్.టి.లు 59% మంది కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటువేస్తే 36% మంది టి.డి.పి.కి ఓటువేశారు. ముస్లింలు 63% మంది కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటువేస్తే 35% మంది తెలుగుదేశానికి ఓటువేశారు. ఈ కారణాల దృష్ట్యా, ఈ వర్గాలను నిర్లక్ష్యం చేయటంవలన చంద్రబాబునాయుడుగారు ఇంటికి వెళ్లారని, ఆ darling of the mediaకు వారు సలహా ఇచ్చారు.

ఆయన సి.ఇ.ఓ.గా చెప్పుకున్నారు. చాలాసార్లు పత్రికల్లో చెప్పుకున్నారు. మా రాజశేఖరరెడ్డిగారు అయితే I am a constitutional head అని చెప్పుకున్నారుగాని ఎప్పుడూ కూడా నేను సి.ఇ.ఓ.ను అని చెప్పలేదు. సి.ఇ.ఓ. కాన్సెప్టే వేరు. ఆయన ఒక కంపెనీకి లేక ఫ్యాక్టరీకి హెడ్ కాబట్టి వారికి ఉండే ఆలోచనలే ఉంటాయి. ఒక ప్రజాస్వామ్యక వ్యవస్థలో సి.ఇ.ఓ. మనస్తత్వం రావటమే చాలా తప్పు. రాజ్యాంగపరమైన హక్కు ఉంటే, రాజ్యాంగపరమైన ఆలోచన ఉంటే ఒక డెమొక్రటిక్ ఆలోచన, బాధ్యత ఉంటాయి.

రా.8.10

రాజశేఖర్‌రెడ్డిగారు ఈ రోజు Constitutional Head గా భావించడం వల్ల, చాలా ప్రజాస్వామ్యయుతంగా పనిచేస్తున్నారు. అధ్యక్షా, గత ప్రభుత్వం యొక్క failures గురించి ఇంకొక కారణం కూడా చెప్పారు. ఇరిగేషన్ విషయంలో అట్టర్ ఫ్లాప్ అయిందని వ్రాశారు. ఎంప్లాయిమెంట్ జనరేషన్‌లో failure అయిందని చెప్పడం దరిగింది. ఈ విధానాల వల్లే తెలుగుదేశం ప్రభుత్వం ఓడిపోయిందనే మాట చెప్పారు. అధ్యక్షా, మరి ఈ విషయాలన్నీ ఇలా ఉంటే, చంద్రబాబునాయుడు గారు ఇంటికి వెళ్లిపోయారు. అంటే వెల్ఫేర్‌కు ఎంత ప్రాధాన్యత ఉందో, ప్రభుత్వం విషయంలో ఎంత ప్రాధాన్యత ఉందో అర్థం చేసుకోవాలని ఈ సభ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.........

డా.ఎన్. జనార్దనరెడ్డి : రోశయ్యగారు తెలుసుకోండి. వెల్ఫేర్ బడ్జెట్ చాలా ముఖ్యమని చెపుతున్నారు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, జనార్దన రెడ్డిగారి ధోరణి ఎలా ఉందంటే, వెనుకటికి మా ఊర్లో ఒకాయన ఉండేవాడు. పొద్దునే సైకిలు వేసుకుని సెంటరుకు వచ్చి, ఏమి చెప్పేవాడంటే, మద్రాసులో పలానా వాడిని కొట్టారంటా అనేవాడు. ఎవరు చెప్పారంటే, మా రేడియో చెప్పింది, మా రేడియో చెప్పింది అంటుండేవాడు. మరుసటి రోజు మళ్లీ వచ్చి మరో వార్త గురించి చెప్పేవాడు. తిరిగి అడిగితే మా రేడియో చెప్పింది, మా రేడియో చెప్పింది అనేవాడు. ఒకసారి అడిగారు ఏమయ్యా మా రేడియో మా రేడియో, అంటున్నావు, మా రేడియో, మీ రేడియో అని ఉండదు అంటే, మీరు ఇవన్నీ అడుగుతారనే, నేను చెప్పేసి వెంటనే వెళ్లిపోతున్నాను అనేవాడు. అట్లాగే మీరు ఇప్పుడు మాట్లాడిన మాటలన్నీ మాట్లాడి, మేము వెళ్లిపోతాము, మేము వెళ్లిపోతాము అంటే ఎట్లా? ఓపికగా కూర్చోండి. వినండి జవాబు. నాకు తెలిసినంతవరకు వరప్రసాదరావుగారిది maiden speech. చక్కగా మాట్లాడుతున్నాడు. విషయాలన్నీ వివరించే దానికి ప్రయత్నం చేస్తున్నాడు. తన వాదనను వినిపించే దానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఒకవేళ అది మీకు నచ్చకపోతే, అందరికీ నచ్చుతుంది అని అనుకోను, కొందరికి నచ్చకపోవచ్చు, కాని అతను మాట్లాడుతున్న తీరునైనా ప్రశంసించాలి కదా ! ఎంతో substantiate గా మాట్లాడుతున్నాడు. మీరు రోజూ పేపర్లో ఆ రోజు

వచ్చిన వార్తను తీసుకుని అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇవ్వడం మనం చూస్తున్నాము. ఆయన అట్లా కాదు కదా ! అట్లా కాకుండా substantiate గా ఆయన మాట్లాడుతున్న ప్రతి మాటను with authority గా చెప్పే ప్రయత్నం చేస్తున్నాడు.

డా.ఎన్. జనార్ధనరెడ్డి : అధ్యక్షా.........

(ఈ దశలో శ్రీ కాశిపేట లింగయ్య జనార్ధన రెడ్డి ప్రసంగానికి అడ్డు తగలడం మొదలుపెట్టారు )

నేను ఎస్.సి.ల ఓట్లతోనే ఇక్కడ కూర్చొన్నాను. బి.సి.ల ఓట్లతోనే నేను ఎం.ఎల్.ఏ.గా ఇక్కడ కూర్చొన్నాను. రోశయ్యగారికి పెద్ద వాళ్లు ఓట్లు వేసి ఉండొచ్చు. నాకెవరూ పెద్ద వాళ్లు ఓట్లు వేయలేదు. బలహీన వర్గాల వాళ్ల ఓట్లతోనే గెలిచాను.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో దళితులకు, బి.సి.లకు ఏమేమి చేశామో ఒకసారి వెనక్కి వెళ్లితే తెలుస్తుంది. రెసిడెన్షియల్ స్కూల్స్ వ్యవస్థను ఎవరు తెచ్చారో ఒకసారి చెప్పమనండి. ఆరోజున మేము ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయలేదు. ఆరోగ్యం విషయంలో మేము శ్రద్ధ తీసుకున్నాము. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చాము. ఈనాడు ఒకవైపు బి.సి.లకు స్కాలర్‌షిప్స్ లేకుండా బాధపడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : జనార్ధన రెడ్డిగారూ, వరప్రసాదరావుగారు ఒక మెంబర్. వారు, వారి పార్టీ యొక్క అభిప్రాయాలను తెలుపుతున్నారు. మంత్రిగారు రిప్లయ్ ఇస్తారు. దానిపైన క్లారిఫికేషన్స్ అడగండి. How can a Member give a clarification? వారు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : రోశయ్యగారు పిట్ట కథలు చెప్పేందుకు బాగా సమయం ఇస్తారు. రోశయ్యగారిని నేను ఒక్కటే సూటిగా అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో మీరు నిజంగానే వెల్ఫేర్ చేయాలనుకుంటే, మైనార్టీలకు సంబంధించి ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపులు ఎందుకు తగ్గించారండీ? హాస్టల్ విషయం మీరు మాట్లాడుతున్నారు. మీరు మరింత మెరుగైన సేవలు ఇస్తామని ఎందుకు చెప్పలేకపోతున్నారు? ఎంతసేపూ గత ప్రభుత్వం ఎందుకు ఓడిపోయిందో చెపుతున్నారు. ఇప్పుడు మీరు చెప్పినవన్నీ చేస్తారా? మేము చేసినవన్నీ ఇప్పుడు మీరు చేయడం లేదా?

MR. SPEAKER: He is giving some suggestions. Let him continue.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో సుమారు 42 కోట్ల రూ.ల స్కాలర్‌షిప్స్ కుంభకోణం జరిగింది......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

కుంభకోణం జరిగితే, గౌ.మంత్రి రెడ్యానాయక్ చర్యలు తీసుకున్నారు. చాలా మందిని సస్పెండ్ చేయడం జరిగింది. బడ్జెట్ కేటాయింపులు వృధా కాకుండా, దళితుల కోసం కేటాంచిన బడ్జెట్ దుర్వినియోగం కాకుండా రాజశేఖర్‌రెడ్డి మరియు గౌ. రెడ్యా నాయక్ నాయకత్వంలోని ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ చక్కటి వెల్ఫేర్ స్కీమ్స్‌ను ఇంప్లిమెంట్ చేస్తున్నారు.

చివరగా ఒక విషయం చెప్పి ముగిస్తాను అధ్యక్షా. అధ్యక్షా, మన ప్రజాస్వామ్య వ్యవస్థ మీద నిన్నటి హిందూ పేపర్‌లో ఒక చక్కటి ఆర్టికల్ వచ్చింది. సరైన చర్యలు తీసుకోకపోతే, డెమక్రాసీ ఎట్లా దెబ్బతింటుందో చెప్పారు. Our unforgivable failure christines of abject poverty and destituion. It is a matter of shame that nearly six decades after Independence we have, any where between 1/3rd and 1/4th of our people are desparately poor and

denied of the minimum of human existence. The largest number of illiterates are the millions of mal-nutrition children and many of them are even crippled or blind. అధ్యక్షా, అలాంటి పరిస్థితులున్నాయి. మరి దీనిని ఎలా పూరించాలంటే, we must find ways to correct this by bringing closer our political and economic Demoracy.

అధ్యక్షా, మరి ఈ విధంగా ఎన్ని స్కీమ్స్ తీసుకుని వస్తున్నా, చాలా పావర్టీ ఉంది అనే దానిని మనమందరం గుర్తించాలి. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ, ఈ అసెంబ్లీలు, ఈ పార్లమెంట్, ఈ గౌరవాలు నిలబడాలంటే, వెల్ఫేర్ స్కీమ్స్ విషయంలో సరైన చర్యలు తీసుకుని పావర్టీని రెడ్యూస్ చేయడానికి, అన్‌ఎంప్లాయిమెంట్‌ను రెడ్యూస్ చేయడానికి మంచి చర్యలు తీసుకోవాలి. గౌ.ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు ల్యాండ్ విషయంలో చాలా మంచి చర్యలు తీసుకున్నారు. ల్యాండ్ పర్చేజ్ స్కీమ్‌ను ఇంకా ఇంప్రూవ్ చేయాలని, వెల్ఫేర్‌స్కీమ్స్‌ను ఇంకా ఇంప్రూవ్ చేయాలని నేను కోరుకుంటూ రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలోని ఈ ప్రభుత్వాన్ని, అందులో మంత్రిగా పనిచేస్తున్న వెల్ఫేర్ మినిస్టర్ గౌరవనీయ రెడ్యా నాయక్‌ను అప్రిషియేట్ చేస్తూ, ఇంత మంచి బడ్జెట్‌ను ముందుచూపుతో ప్రవేశపెట్టినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ, ముగిస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, నేను మాట్లాడేముందు ఒక అనుమతిని మిమ్మల్ని కోరుతున్నా. నేను ఎస్.టి., ఎస్.సి.లకు సంబంధించిన డిమాండ్స్ మీద మాట్లాడుతాను. మిగతా డిమాండ్స్ మీద మా డిప్యూటీ లీడర్ గఫూర్‌గారు మాట్లాడేందుకు అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, సంక్షేమ రంగానికే సంక్షేమం కరవైన పరిస్థితి ఉన్నది. ఈ రాష్ట్ర జనాభాలో ఎస్.సి.లు, ఎస్.టి.లు, బి.సి.లు, మైనార్టీలు కలుపుకుని దాదాపు 84 శాతం బడుగు, బలహీన వర్గాలకు చెందిన జనాభా ఉంది. కాని ఈవేళ పరిస్థితి చూస్తే, రాష్ట్ర జనాభాలోని గిరిజనుల పరిస్థితి చూస్తే, అన్ని వర్గాలకన్నా, అన్ని తరగతుల కన్నా వారు బాగా వెనుకబడి ఉన్నారు. ఈరోజు చూస్తే, 56 మండలాల్లో మెజార్టీ గిరిజనులు నివశిస్తున్నారు. 131 మండలాల్లో 25 శాతం గిరిజన జనాభా ఉంది. అన్ని రంగాల్లో, అన్ని విషయాల్లో వెనుకబడ్డారు. ఆర్థికంగా, సాంఘికంగా, రాజకీయంగా వెనుకబడిన వారు మా గిరిజనులు. ఎందుకంటే ఈవేళ ఉన్న పరిస్థితుల్లో చూస్తే, రాష్ట్రంలోని తొమ్మిది ఐ.టి.డి.ఏ.లు అటు శ్రీకాకుళం నుండి ఇటు ఆదిలాబాద్ వరకు గొలుసుకట్టుగా ఉన్న ఏరియా మొత్తం గిరిజన జనాభా సాంద్రతతో ఉన్న ప్రాంతం. కాని ఈవేళ ఉన్న పరిస్థితుల్లో చూస్తే, జనాభాలో ఎస్.సి.లు 15 శాతం, గిరిజనులు 7 శాతం ఉన్నారు. వీళ్లకు ఉన్నటువంటి పరిస్థితులుచూస్తే, విద్య, ఆరోగ్యం, వైద్యం అందక, ఎంతో వెనుకబడి ఉన్న పరిస్థితులు ఉన్నాయి.

రా. 8.20

ఈ పరిస్థితులలో చూస్తే, గిరిజనుల ఆర్థిక పరిస్థితికి వ్యవసాయమే ప్రధానమైనది. నూటికి 80 నుంచి 90 మంది గిరిజన ప్రాంతాలలో వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న రైతులు. స్థిరవ్యవసాయం, పోడు వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ రోజు 25 లక్షల ఎకరాల అడవి తల్లిని నమ్ముకుని జీవిస్తున్న గిరిజనులు ఈ భూమి ఉంటుందా ఊడిపోతుందా, ఏ ప్రభుత్వం వచ్చి ఏం చేస్తుందో అనే భయాందోళనలలోఉన్నారు. ఎందుకంటే, రీబ్యాక్ పోలసీ అనే పేరుతో గత ప్రభుత్వం అడవుల నుంచి నివాస ప్రాంతాలకు తరలించాలని 112 నెంబరు జీవోను తెచ్చి గిరిజనులను వెళ్లగొట్టే ప్రయత్నం చేసింది. ఆనాడు రాష్ట్రంలో ఉన్న గిరిజనులందరూ ఒక్కటై ఇది ఉండాలని కోరుకున్నాం కాబట్టి ఇది నిలబడింది. ఈ పరిస్థితులలో తాతల తండ్రుల కాలం నుంచి అదే ఊళ్లో అదే అడవిలో ఉంటున్న గిరిజనులు వాళ్లు సాగు చేస్తున్న భూములను, పోడు భూములను, చెలకలను, కుంటలను వారికి పట్టాలు ఇచ్చి, వారికి చట్ట భద్రత కల్పించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కాని వ్యవసాయం మీద ఉన్న వాళ్లను ఫారెస్టు డిపార్టుమెంటు గాని, ప్రభుత్వం గాని, ఎందుకంటే, ఒక పక్క ప్రభుత్వం చెబుతోంది,

1980కి పూర్వం ఉన్న వ్యవసాయం చేస్తున్న గిరిజనులను ఎట్టి పరిస్థితులలోనూ తొలగించకూడదని. కాని ఎక్కడ వ్యవసాయం చేసినా తప్పుడు కేసులు, అక్రమ కేసులు పెట్టి జైళ్ల పాలు చేస్తున్నారు.

మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సాగు చేస్తున్న భూములన్నిటికీ పట్టాలు ఇవ్వాలని, అక్రమ కేసులు పెట్టిన వాటిని బేషరతుగా ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

( శ్రీ ఎ. గోవిందనాయక్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

రెండవది, విద్య గురించి చూస్తే ఈ వేళ ఆశ్రమ పాఠశాలలు రాష్ట్రంలో 505 ఉన్నాయి. గురుకుల పాఠశాలలు గాని, రెసిడెన్షియల్ పాఠశాలలు గాని 115 వరకూ ఉన్నాయి. హాస్టల్స్ పరిస్థితి చూస్తే వార్డెన్లు, టీచర్లు లేరు. సరైన పరిస్థితులలో పిల్లలకు భోజనం పెట్టడం లేదు. ఆశ్రమ పాఠశాలల్లో చదవడానికి ఊళ్ల నుంచి ఇంటికి ఒక్కరే చదవాలని గత ప్రభుత్వం 130 నెం.జీవోను తెచ్చింది. ఇంటికి ఒక్కరే చదవాలని పెట్టేసరికి చాలామంది చెట్టుకొకరు పుట్ట కొకరు అయ్యారు. ఈ ప్రభుత్వం అయినా కనికరించి, కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి హాస్టల్సులో ఉచితంగా విద్యను అందించడానికి పూనుకోవాలి. అక్షరాస్యత మన రాష్ట్రంలో 50 నుంచి 60 శాతం ఉందంటున్నారు. కాని గిరిజనులలో కేవలం 20 నుంచి 25 శాతం కంటే ఎక్కువ లేదు. అటువంటి వాళ్లను పూర్తిగా తీర్చిదిద్ది అక్షరాస్యులను చేసి, తెలివితేటలు రావాలన్నా, ఉపాధి కల్పించాలన్నా దానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఎన్నో ఆశలు పెట్టి, ఈ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి గిరిజనులు కూడా కీలకపాత్ర వహించారు. అటువంటి వాళ్లకు హాస్టల్సులో తినడానికి పళ్లేలు లేవు. కప్పుకోడానికి బట్టలు, దుప్పట్లు లేవు. ఆశ్రమ పాఠశాలల్లో పూర్తిగా ఎటువంటి ఆధారం లేని పరిస్థితి. గిరిజనుల పిల్లలు అన్నం తింటే గ్లాసులు లేవు మంచి నీళ్లకు. 58 ఏళ్ల కు ముందు బ్రిటిష్ కాలంలో మన గిరిజనులు ఆకలితో అలమటించేవారు. ఈవేళ కూడా 58 ఏళ్లు అయినప్పటికీ గిరిజన ప్రాంతాలలో, మారుమూల ప్రాంతాలలో, హాస్టల్సుకు పోయి చూస్తే గుండె తరుక్కుపోయే పరిస్థితి ఉంది. వారు అన్నం తిన్నాక అదే కంచంలో బోరింగు వద్దకు వెళ్లి, మంచి నీళ్లు పట్టుకునే దుస్థితి ఉంది. ఆశ్రమ పాఠశాలల్లో పళ్లేలు గాని, గ్లాసులు గాని ఉండవు.

టీచర్సు విషయం చూస్తే ఖమ్మం జిల్లాలో, అధ్యక్షా, అప్పుడు మీరు కూడా ఎస్‌టి కమిటీ ఛైర్మన్‌గా వచ్చి చూశారు, 2 వేల మంది టీచర్సు ఖమ్మం జిల్లాలో లేని పరిస్థితి. ఆశ్రమ పాఠశాలలు ఐటిడిఎలో ఉన్నవి చూస్తే, ఎటిడబ్ల్యుఓలు ఉంటారు. వాళ్లు ఎప్పుడు వస్తారు? నెల మొదటి వారంలో కలెక్షను కోసం వస్తారు. హాస్టలులో ఏమాత్రం వసతులు ఉండవు. పంతుళ్లు సరిగా వస్తున్నారా, హెడ్మాస్టర్లు ఉంటున్నారా ఇలాంటివి ఏవీ వాళ్లు చూడరు. నెలకొకసారి సూపర్‌విజన్ పేరు మీద వచ్చి, డబ్బు వసూలు చేసే దయనీయ మైన పరిస్థితులలో ఆశ్రమ పాఠశాల లున్నాయి. వాటికి భవనాలు లేవు. గ్రామాలు చూస్తే అటవీ ప్రాంతంలో చిరత పులులు, పెద్ద పులులు, విష సర్పాలు హాస్టల్సులో సంచరించే పరిస్థితి. వాటికి భవనాలు కట్టించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

ఈవేళ ఆడపిల్లలు ఉండే చోట లేడీ టీచర్సును వేయాల్సి ఉండగా మగ టీచర్లను వేయడం వల్ల సమస్యలు వస్తున్నాయి. ఉదాహరణకు, ఒకటి రెండు చోట్ల 6వ తరగతి నుంచి 10 వ తరగతి చదివే చోట గిరిజన విద్యార్థినులు గర్భవతులై, తల్లులైన పరిస్థితి వుంది. ఈ ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల్లో బాలిక లున్న చోట లేడీ టీచర్సును వేయాలని కోరుతున్నాను. ఒకవేళ మగ వాళ్లను హెడ్మాస్టర్లుగా, ప్రిన్సిపాల్సుగా వేయాల్సి వస్తే 50 సంవత్సరాలకు పైబడిన వారిని వేయాలి. ఒక్కొక్క చోట, ఒక్కొక్క అవినీతి. ఇలా గర్భవతులు అవుతున్న పరిస్థితులను, అన్నింటినీ నివారించవలసిన పరిస్థితి ఉంది. కొన్ని చోట్ల రెండు మూడు హాస్టల్సుకు కలిపి ఒక వార్డెను, ఒక హెడ్మాస్టరు ఉండే పరిస్థితి. వీటి నన్నింటినీ నివారించవలసిన అవసరం ఉంది.

ఉపకార వేతనాల గురించి చెప్పాలంటే, ఇవి ఎంత ఇస్తున్నారు? 6 వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ రూ.275 నుంచి 300 వరకూ ఇస్తున్నారు. ఈవాళ పెరుగుతున్న ధరవరలలో దానికి అనుగుణంగా మిగతా వర్గాల ప్రజలు జీవిస్తున్న విధంగానే మన గిరిజనులు కూడా మంచి బట్టలతో, తెలివితేటలతో ఉండాలి. హైస్కూలులో ఒక్కొక్క విద్యార్థికి రూ.200 ఇచ్చేది, ఇంటర్మీడియెట్, డిగ్రీ చదివే వారికి రూ.1000 కి తగ్గకుండా పెంచాలని, ఈ పెరిగిన ధరవరలలో ఆ విధంగా జీవన విధానం కొనసాగాలని, వాళ్లు కూడా సాంబారు, పప్పు, ఉప్పు వేసుకోవాలంటే ఆ విధంగా పెంచవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, ఈవేళ విద్యకు పూర్తిగా హాస్టల్సులేవు. ఇప్పుడిప్పుడే గిరిజనుల పిల్లలు ఇంటర్మీడియెట్, డిగ్రీ, పిజి వంటి ఉన్నత విద్య చదువు కుంటున్నారు. వారికి హాస్టలు వసతి లేదు. ఈరోజు వారికి కేంద్రంలో ఎక్కడైతే ఐటిడిఎలు ఉన్నాయో అక్కడ గిరిజన ప్రాంతాలలో తప్పనిసరిగా సెల్ఫ్ మేనేజ్డ్ హాస్టల్సు ఉండాలి. పై చదువులకు వెళ్లే వారికి ఎటువంటి ఆంక్షలు లేకుండా చదువులు కొనసాగించడానికి ప్రభుత్వం సహాయం చేయాల్సిన అవసరం ఉంది.

ఇక వైద్యం అధ్యక్షా. గిరిజన ప్రాంతాలలో మైళ్ల కొద్దీ అనగా 10 నుంచి 20 కిలోమీటర్లు వెళ్లి హాస్పిటల్‌కు వెడితే అక్కడ డాక్టర్లు ఉండరు. డాక్టర్లుంటే మందులు ఉండవు. గతంలో 20–30 ఏళ్ల క్రితం ఒక పిహెచ్‌సికి రూ.12 వేల నుంచి 20 వేలు మందుల కోసం కేటాయించేవారు. ఈవేళ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గిరిజన ప్రాంతాలలో ప్రతి ఆసుపత్రికి మినిమం 3 నెలలకు ఇచ్చే మందుల కొరకు ఒక లక్ష రూపాయలను తగ్గకుండా ఇవ్వాలి. కుక్క కాటుకు మందు ఉండదు. పాము కాటుకు మందు ఉండదు. అటవీ ఫలసాయం కొరకు అడవులలోకి వెళ్లి గాయపడి వస్తే వారికి కనీస వైద్యం కూడా లభించని పరిస్థితి. డాక్టర్సు గురించి మొన్ననే చర్చించాం అధ్యక్షా. అనేక హాస్పిటల్సులో డాక్టర్ల లెక్కలను వైద్య శాఖ మరియు ఆరోగ్య శాఖా మంత్రి గారు చెప్పారు. గిరిజన శాఖ మంత్రి గారు చెప్పారు. ఒక్కొక్క జిల్లాకు 20 నుంచి 30 డాక్టర్సు లేని పరిస్థితి ఉంది. నా నియోజకవర్గంలో ఇప్పటికీ 8 మండలాల్లో ఉన్న 21 పిహెచ్‌సిలలో 6–7 మంది డాక్టర్సు మాత్రమే ఉన్నారు. ఆ కారణంగా బాధితులకు వైద్యం అందే పరిస్థితి లేదు. ఇంతకు ముందు మూడేళ్ల నాడు గిరిజనులకు ఏదైనా జబ్బు చేస్తే, హాస్పిటల్‌లో వైద్యం అందక పోతే హైదరాబాదు ఉస్మానియాకు గాని, నిమ్సుకి గాని రిఫర్ చేసేవారు.

రా . 8 . 30

ఇప్పుడు ఆ పరిస్థితి లేదు . గిరిజనుడికి దెబ్బతగిలినా, ఇబ్బంది వచ్చినా హైదరాబాద్‌కు తరలించాలంటే ఐటిడిఏలు చేతులెత్తే పరిస్థితి ఉంది . నిమ్స్‌కు ఖమ్మం ఐ టిడిఏ ఇప్పటివరకు రు 1, 2 కోట్లు బకాయి ఉన్న నేపథ్యంతో అని ఐ టిడిఏలకు వైద్య అవకాశం లేని పరిస్థితి ఉంది . గిరిజనులకు మండల స్థాయి నుండి మేలైన వైద్యం అందించాలంటే , సీరియస్ కేస్ గా వుండి హైదరాబాద్‌కు వైద్యానికి వచ్చే పరిస్థితి ఉండాలి . విషజ్వరాలకు గానీ, అంగ వికలురైన పరిస్థితిలో గానీ ఏదన్నా ప్రమాదం జరిగినపుడు గానీ హైదరాబాద్ వచ్చే లోపల చనిపోతున్న పరిస్థితి ఉంది . రావడానికి కూడా పివో, ఐటిడిఏలు తమకు బడ్జెట్ ఎలొకేషన్ లేదని అంటున్నా రు . కాబట్టి వెంటనే ఈ ఆర్థిక సంవత్సరంలో ఐ టిడిఏ పివోలకు రు 1 కోటి వైద్యాని కేటాయించవలసిన అవసరం ఉంది . వైద్యం మెరుగుపరచాల్సిన అవసరం ఉంది .

ఈ రోజు రహదారులు కూడా ఏ మాత్రం లేవు . గిరిజన ప్రాంతాలలో మైళ్ల కొలదీ జబ్బుచేసినా, లేకపోతే, ఎంఆర్వో, ఎండివో ఆఫీసుకు పోవాలంటే ఒక ప్రాంతం నుండి 20, 30 కిలోమీటరు కాలినడకన పోవలసిన పరిస్థితి ఉంది . గత ప్రభుత్వం లాభాల కోసం వందల కోట్లు వెచ్చింది గిరిజనులను విస్మరించింది . ఏజెన్సీ ప్రాంతంలో, రిమోట్ ఏరియాలో తప్పకుండా రహదారి సౌకర్యాలు నా నియోజకవర్గం ఖమ్మంలో జిల్లాలో బొమ్మనపల్లి గ్రామం నుండి మండల హెడ్‌క్వార్టరుకు రావాలంటే నడిచి కూడా రాలేని పరిస్థితి ఉంది . చర్ల మండలం కొత్తపల్లి గ్రామం 20 కిలోమీటర్ల రహదారికి ఏ అధికారి వచ్చినా, ఐ టిడిఏ పివో, ముఖ్యమంత్రిగారు, జిల్లా కలక్టరుగారు ఎవరికి రిప్రజెంటేషన్ ఇచ్చినా డబ్బులు లేవని అంటున్నారు . అక్కడ రహదారి లేని పరిస్థితి ఉంది . విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాల్లో గిరిజన

ప్రాంతాల గురించి కూడా లక్ష్మణమూర్తిగారు చెప్పారు . బేర్‌వాడ అనే గిరిజన గ్రామానికి 30 కిలోమీటర్లు నడిచివెళ్లాలి అంటే అటువంటి మారుమూల ప్రాంతానికి రహదారి కల్పించాలి . మండల హెడ్‌క్వార్టరుకు వచ్చి వోటు వేయడానికి వచ్చే పరిస్థితి లేదు .

ఇక ఇంటర్‌క్యాస్ట్ మ్యారేజ్ విషయానికి వస్తే గతంలో 3, 4 సంవత్సరాల క్రితం రు 10 వేలు వర్ణాంతర వివాహం చేసుకున్న వారికి ఉండేది . మూడేండ్ల నుండి ఒక్కరికి కూడా ఇవ్వలేదు . వారిని ప్రోత్సహించవలసింది పోయి ఈ విధంగా ఒక్క రూపాయి కూడా ఇవ్వని పరిస్థితి చాలా అన్యాయం . కాబట్టి వర్ణాంతర వివాహం చేసుకున్న వారికి మినిమం రు . 20 వేలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది . జరుగుతున్న పరిస్థితికి అనుగుణంగా ఇవ్వాల్సిన అవసరం ఉంది .

ఇక అత్యాచారాలకు సంంధించి ఎస్‌సి, ఎస్‌టి, లపై అత్యాచారాలు జరుగుతుంటే ప్రభుత్వ యంత్రాంగం అంటీముట్టనట్లు ఉంది . గిరిజనులకు అన్యాయం జరిగితే, అత్యాచారానికి గురై, పోలీసస్టేషన్లో రిపోర్టు ఇస్తే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తే తప్పకుండా రు . 50 వేలు ఇవ్వాలి . అధికారులు రుజువయిన తరువాత విచారణ అయిన తరువాత రు . 25 వేలు, పూర్తిగా కోర్టునుండి వచ్చిన తరువాత రు . 25 వేలు ఇస్తారుట . ఈ రోజు ఉన్న పరిస్థితిలో ఇది ఏ మాత్రం సరిపోదు . కేసు విచారణ అయేప్పుడు రు 1 లక్ష ఇవ్వాలి . ఇల్లు ఇవ్వాలి . భూమి ఇవ్వాలి . చదువుకున్న కుటుంబం అయితే ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరుతున్నాను . పరిస్థితి చూస్తే ఏ మాత్రం అమలుజరిగే విధంగా లేదు . అత్యాచారానికి గురైనవారికి న్యాయం జరిగే పరిస్థితి లేదు మండల ఆఫీసులో ఎంఆర్‌వో కోర్టు ఉండాలి . ఒక కేసు కావాలంటే కొత్తగూడెం, వరంగల్ కోర్టుకు పంపుతున్నారు . మండలానికి చిన్న చిన్న సమస్యలు, భూమి సమస్యలు ఇంకొక సమస్య వస్తే పరిష్కారం చేయడానికి మండల కోర్టు ఉండాలి . డివిజన్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఉండాలి . న్యాయవ్యవస్థ గిరిజనులకు ఏ మాత్రం అందే విధంగా లేదు . ఈ భూవివాదాలు కూడా 1 /70 ఉంది . చట్టం పకడ్‌బందీగా అమలు చేయాలి . పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డి గూడెం వద్ద పోలవరంలో 8 వేల గిరిజన కుటుంబాలు ఉంటే అక్కడ వున్న వారి భూములు పెద్ద పెద్ద భూస్వాములు, భూ బకాసురులు ఆక్రమించుకుని , భూమి కావాలని అడిగితే 8 వేల కుటుంబాల నుండి 6 వేల మందిపై కేసులు పెట్టారు . ఇది పెండింగ్‌లో ఉంది . ఆ భూవివాదం పరిష్కరించే పరిస్థితి లేదు . ఈ పరిస్థితిలో భూ వివాదాలు పరిష్కరించడానికి స్పెషల్ కలక్టరు, లేక ట్రైబ ల్ స్పెషల్ డెప్యూటీ కలక్టరును నియమించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది . సబ్‌ప్లాన్ ఏరియాలో 50 శాతం డబ్బులు ఇ వ్వాలి . మిగతా రాష్ట్రాలలో లేదు అంటే తమిళనాడులో ఉంది . మహారాష్ట్రలో ఉంది . బడ్జెట్ కేటాయింపు ఎంత వుంది ? మనకు కేవలం రు 624 ఉంటే, మన అవసరాల రీత్యా భూమి అభివృద్ధి గానీ, వ్యవసాయం అభివృద్ధి, విద్య, వైద్యం, రహదారి గానీ మినిమం రు . 1000 కోట్లు వార్షిక బడ్జెటు ఉండాలి . సిపి ఐ పార్టీ నుండి మా డిమాండ్ గిరిజన ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలంటే మినిమం రు . 2 వేల కోట్లు ఉంటేగానీ, గిరిజన మండలాల అభివృద్ధికి సరిపోదు . గిరిజన మండలాలను కూడా అటానమస్ చేయాలి . లేకపోతే అధికారుల ఇష్టారాజ్యంగా ఉండి, వారి వారి చేతుల్లో నడిపే పరిస్థితి ఉంది . గిరిజనులకు స్వయం పరిపాలన మా బెంగాల్‌లో ఇస్తున్నారు . మనకు కూడా మన రాష్ట్రంలో ఇవ్వాలి . గిరిజనులు గిరిజనులనే పాలించుకునే పరిస్థితి రావాలి . గిరిజన జిల్లాలను ఏర్పాటుచేయాలి . ప్రధానంగా ఈ రోజు జిసిసి ఉంది . అటవీ ఉత్పత్తులు దాదాపు 25 రకాలు సేకరించే గిరిజనులు ఏజెన్సీ ప్రాంతాలలో వున్నారు . తేనె, చింతపండు, ఆకులు, అడ్డాకుల, జిగురు వీటికి సరియైన ధర ఏ మాత్రం ఇవ్వని పరిస్థితి ఉంది . 10 రోజుల క్రితం నం అందరం చూశాము . చింతపండు విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో గిరిజన రైతులు మంచి పంట పండించితే గత సంవత్సరం కిలో రు . 10 పెట్టి కొనుగోలు చేయాలంటే వ్యాపారులు పడనీయలేదు . ఈప్రభుత్వదృష్టికి తెస్తే గౌరవ ముఖ్యమంత్రిగారు, గిరిజన శాఖ మంత్రిగారు ఆ మూడు జిల్లాలకు అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు గాను రు . 3 కోట్లు ఇచ్చారు . అందుకు నేను ఈ రాష్ట్రప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . కానీ ఒక

తిరకాసు ఉంది . ఇటీవల నేను కొన్ని పేపర్లలో చూశాను . అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేయడానికి 1975 లో, ఇందిరమ్మ రాజ్యం అని ఏదయితే ప్రభుత్వం పెద్దలు చెప్పుకుంటున్నారో, ఆ ఇందిరాగాంధీగారు ఉన్న 1975–76 సంవత్సరంలోనే ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజనులు అక్కడ వున్న వ్యాపారుల చేతుల్లో దగా, మోసానికి గురైవున్నారు . వీరికి కావలసిన నిత్యావసర వస్తువులు జిసిసి ద్వారా సరఫరా చేయాలి . వారు సేకరించే 25 రకాల అటవీ ఉత్పత్తులు జిసిసి ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు . పేపర్లల్లో పత్రికలలో వస్తున్న ఉటంకాలు చూస్తూ ఉంటే రు 130 కోట్లు వచ్చే సేకరించిన అటవీ ఉత్పత్తుల కేంద్రాన్ని అటవీ శాఖనుండి తీసివేస్తారనే ఉదంతం వచ్చింది . జిసిసిని రక్షించాలి . గిరిజనులకు కల్పవృక్షమైన ఈ సంస్థ విషయంలో రాష్ట్రప్రభుత్వానికి ఈ జిసిసి ద్వారా అటవీ ఉత్పత్తులు కొనాలనే లక్ష్యం ఉండాలి . లేకపోతే వారి సంక్షేమాన్ని దుర్వినియోగం చేసినట్లు అవుతుంది . వెంటనే ఆ ప్రయత్నం రాష్ట్రంపభుతం గానీ, కేంద్రం గానీ చేసినట్లయితే దానిని నిరోధించాలని నేను కోరుతున్నాను . జిసిసి ని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది . రక రకాల విధానాలలో గిరిజనులను ఆదుకునే సంస్థ . అటువంటి సంస్థ పది కాలాలపాటు కొనసాగించాలని కోరుతున్నాను .

రెండవది దళితులు రాష్ట్ర జనాభాలో 15 శాతం ఉన్నారు . వారికి ఉన్న భూములు గానీ, సంక్షేమ పథకాలు గాని ఏ మాత్రం అందడంలేదు .

రా.8.40

ఉన్న ఈ పరిస్థితులలో ఆ నాడు మా రామయ్య గారు, గఫూర్ గారు, అప్పటి ప్రభుత్వం మీద వత్తిడి తీసుకొచ్చి, ఈ రాష్ట్రంలో అన్ని విధాలా దోపిడీకి గురవుతున్న దళితులను ఆదుకునేందుకు, వారి సంక్షేమానికి ప్రత్యేకంగా ఒక కమిషన్‌ను నియమించాలని ఆందోళన చేస్తే, ఆ ఆందోళన ఫలితంగానే, మా సి.పి.ఐ. పార్టీ వారి ఆందోళన ఫలితంగానే జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను నియమించడం జరిగింది.

జస్టిస్ పున్నయ్య కమిషన్ ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లా కలెక్టర్, ఎం.ఆర్.ఒ., ఎం.డి.ఒ.లతో జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో, డివిజన్ స్థాయిలో సమావేశమై అక్కడ వున్న అంటరానితనాన్ని పరిశీలించి చర్యలుతీసుకోవాలి. కాని అది ఏ మాత్రమూ అమలు జరగడం లేదు. దళితులకై ఉద్దేశించబడిన సంక్షేమ పథకాలు వారికి అందే పరిస్థితి లేదు.

హైదరాబాదు నగరంలో వున్న 57000 ఎస్.సి., ఎస్.టి. కుటుంబాల వారికి ఒక్కొక్కరికి 30 యూనిట్ల వరకూ విద్యుత్‌ను ఉచితంగా ఇవ్వాలి. వారికి రు.100 బిల్లు నెలకు వచ్చే చోట్ల రు.30,000, రు.40,000 బిల్లు వచ్చే పరిస్థితి వుంది కాబట్టి 30 యూనిట్లు విద్యుత్ నెలకు ఉచితంగా ఇవ్వాలి. అధికారంలోకి వస్తూనే రు.1200 కోట్ల మేరకు రైతాంగానికి విద్యుత్ బకాయిలను మాఫీ చేసిన మన గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. రు.1200 కోట్ల విద్యుత్ బకాయిలను మాఫీ చేసిన ప్రభుత్వానికి ఎస్.సి., ఎస్.టి.ల యొక్క రు.100 విద్యుత్ బకాయిలను మాఫీ చేయడం లెక్కలోది కాదు కాబట్టి ఎస్.సి., ఎస్.టి.ల యొక్క విద్యుత్‌బకాయిలను కూడా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

దళితులకు స్పెషల్ కంపోనెంట్ ప్లాన్‌ను అన్ని శాఖల నుంచీ అమలు చేయాలి. మన రాష్ట్రంలో దళితులకు బడ్జెట్ రు.1024 కోట్లు వుంది. దేశంలో ఇతర రాష్ట్రాలలో రు.2600 కోట్లు వుంది. అయితే మన రాష్ట్రంలో 15 శాతంగా వున్న దళిత జనాభాను అభివృద్ధి చేయాలంటే వారికి ఇవ్వాల్సిన స్పెషల్ కంపోనెంట్ ప్లాన్ బడ్జెట్‌ను ఖచ్చితంగా ఇవ్వాలి. మన పొరుగున వున్న మహారాష్ట్రలో ఎస్.సి., ఎస్.టి.ల అభివృద్ధికి స్పెషల్ కంపోనెంట్‌ను ఒక ప్రత్యేకమైన నోడల్ వ్యవస్థ ద్వారా అమలు జరుపుతున్నారు.

మన రాష్ట్రంలో కూడా ఆ విధంగా అమలు చేయాలని కోరుతున్నాను. ప్రత్యేకంగా ఒక నోడల్ అధికారిని నియమించి, ఈ రాష్ట్రంలో ఎస్.సి., ఎస్.టి.ల అభివృద్ధికి 15 శాతం ఎస్.సి. స్పెషల్ కంపోనెంట్ నిధులను ఇవ్వాలని కోరుతున్నాను.

అట్లాసే సంవత్సరానికి రు.36000 ఆదాయం వున్న ఎస్.సి., ఎస్.టి.లకు తెల్ల రేషన్‌కార్డులను ఇవ్వాలి. గత ఎన్నికలలో మన గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ప్రతి దళిత వాడలో, ప్రతి గిరిజన తండాలో ఎస్.సి., ఎస్.టి.ల బ్యాక్‌లాగ్ వేకెన్సీలను భర్తీ చేస్తామని చెప్పారు. ఈ రాష్ట్రంలో ఎస్.సి., ఎస్.టి.ల బ్యాక్‌లాగ్ వేకెన్సీలు 46000 వున్నాయి, వాటిని తక్షణమే భర్తీ చేయాలి. అదే విధంగా ఇంటర్మీడియట్, డిగ్రీ, పి.జి., వంటి వున్నత విద్యలు చదువుకున్న ఎస్.సి., ఎస్.టి.లు వున్నారు. వారికి నెలకు రు.500 నుంచి రు.1000 వరకూ నిరుద్యోగ భృతి కల్పించాలి.

అదే విధంగా దళిత కుటుంబాల వారికి ఒక్కొక్కరికి 3 ఎకరాల భూమిని ఇవ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే గిరిజనుల తరువాత అత్యంత నిరాదరణకు గురైన వర్గం దళితులు. అందువల్ల వారికి 3 ఎకరాల భూమిని పంపిణీ చేయాలి. అట్లాగే కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రు.50000 చొప్పున ఇవ్వాలని, ఒక ప్రభుత్వోద్యోగం ఇవ్వాలని, 5 ఎకరాల భూమి ఇవ్వాలని, ఒక ఇంటిని నిర్మించి ఇవ్వాలని కోరుతున్నాను. కుల వివక్షత నిర్మూలనకు ప్రతి నెలలో 3 రోజుల పాటు కమిషన్ మీటింగ్‌ను నిర్వహించి పరిస్థితిని సమీక్షించాలి. దళితులపై హత్యలు, అత్యాచారాలు, సాంఘిక బహిష్కరణ వంటి వాటికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి. అత్యాచారానికి గురైన దళితులకు 5 లక్షల రూపాయలను ఇవ్వాలి, ఒకరికి ప్రభుత్వోద్యోగం ఇవ్వాలి.

అట్లాగే ఎస్.సి., ఎస్.టి.ల కమీషన్‌కు జుడిషియల్ పవర్స్‌ను ఇవ్వాలి. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను తు.చ.తప్పకుండా పాటించాలి. 80 సంవత్సరాలకు పైబడిన కురు వృద్ధుడు, కాలికి బలపం కట్టుకుని ఆంధ్ర దేశాన్ని మొత్తం తిరిగి సుమారు 2000 పేజీల రిపోర్టును ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. దానిని ఈ ప్రభుత్వం తు.చ. తప్పకుండా పాటించాలని కోరుతున్నాము.

ఎస్.సి., ఎస్.టి. లకు సంబంధించిన కేసులను విచారించేందుకు ప్రత్యేకమైన కోర్టులు లేవు కాబట్టి ప్రత్యేకంగా జిల్లా కోర్టులను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లను కల్పించాలి. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లను కల్పిస్తామని మన ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షంలో వుండగా చెప్పిన ప్రకారం ప్రైవేటు రంగంలో ఎస్.సి., ఎస్.టి. లకు రిజర్వేషన్లను కల్పించాలి. ఈ రోజు ఏ ఉద్యోగమూ వచ్చే పరిసితి లేదు, వున్న పరిశ్రమలనే మూసి వేస్తునానరు కాబట్టి ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లను కల్పించాలని కోరుతున్నాను.

అదే విధంగా ఎస్.సి., ఎస్.టి. జనాభా ఎక్కువగా వున్న ఈ రాష్ట్రంలో 94 లెదర్ ఇండస్ట్రీ పార్కులను ఏర్పాటు చేసారు. కాబట్టి చర్మకారులకు ఉపాధిని కల్పించాలి. కాటికాపరులు అన్ని విధాలుగా దగా చేయబడుతున్నారు కాబట్టి వారికి ఉపాధి కల్పించాలి. అట్లాగే అన్ని శాఖలలో ఎస్.సి., ఎస్.టి. లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను కల్పించాలి. ఐ.ఎ.ఎస్. క్యాటగిరీ నుంచి, అటెండర్ క్యాటగిరీ వరకూ మొత్తం అన్ని క్యాటగిరీ ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఖచ్చితంగా కల్పించాలి. దళితులందరికీ పక్కా ఇళ్లు కట్టించి ఇవ్వాలని కోరుతున్నాను.

అట్లాగే, ఎస్.సి., ఎస్.టి. హాస్టల్ భవనాలు పర్మనెంట్‌గా కట్టించాలని, దళితులలో విద్యను పెంపొందించడానికి విద్యార్థులకు రు.1000 లకు తక్కువ కాకుండా వారికి ఉపకార వేతనాలను ఇవ్వాలని మనవి చేస్తున్నాను. ఆంధ్రరాష్ట్ర ప్రజలను ఉత్కంఠపరచిన సంఘటన చుండూరు సంఘటన. అటువంటి చుండూరులో వందల, వేల సంఖ్యలో ఎస్.సి., ఎస్.టి. లు వున్నారు. అక్కడ హాస్టల్ భవనాలు కట్టించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది.

చివరిగా నేను కొన్ని విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచుకున్నాను. 500 జనాభాకు పైబడి వున్న గిరిజన ప్రాంతాలను, తాండాలను, గూడెంలను పంచాయతీలుగా అభివృద్ధి చేయాలి. అన్ని ఎస్.సి., ఎస్.టి. రెసిడెన్షియల్ పాఠశాలల్లోనూ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. అట్లాగే గిరిజనులు వున్న చోట్ల నీటి సౌకర్యాలు ఎక్కువగా లేవు, పెద్ద వారు వున్న చోట్లనే ప్రాజక్టులను కడుతున్నారు కాబట్టి గిరిజనులు ఎక్కువగా వున్న చోట్ల మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, చెక్ డామ్‌లు, ప్రాజక్టులు వంటివి ఏర్పాటు చేసి వ్యవసాయాభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నాను.

గిరిజన సంక్షేమానికి దోహదపడే వీటికన్నిటికీ కలిపి మొత్తం రు.1000 కోట్లు ఖర్చవుతుంది కాబట్టి ఆ మొత్తాన్ని, దళితుల అభివృద్ధికి రు.2600 కోట్లుతో ఒక ఎస్.సి. స్పెషల్ కంపోనెంట్ ప్లాన్‌ను మహారాష్ట్రలో లాగ మన రాష్ట్రంలో కూడా అభివృద్ధి చేయడానికి ఒక నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేయాలని కోరుతూ, నాకు ఈ అవకాశాన్నిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

రా.8.50

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్యః పెద్దలు రోశయ్యగారు సభలో ఉన్నారు. మాకేమీ అభ్యంతరం లేదు. ఇప్పుడు రోశయ్యగారి ఓపిక. మంత్రులు చెప్పడానికి సిద్ధంగా ఉంటే, రాత్రి ఒంటి గంట వరకూ అయినా సిద్ధంగా ఉన్నాము. రోశయ్యగారు చెప్పాలి.

ఛైర్మన్ః సోషల్ వెల్‌ఫేర్ డిమాండ్స్ అందరూ వింటారు. దేవుడుగారు మాట్లాడండి...

( అంతరాయం )

శ్రీ కె. రోశయ్యః జనార్ధనరెడ్డిగారు అందరిని పంపించి తాను ఒక్కరే కూర్చున్నారు. రాత్రి వరకూ కొనసాగిద్దామంటున్నారు. ఇది న్యాయం కాదు. మనం బిజినెస్‌ని రెగ్యులేట్ చేసుకోవలసిన అవసరం ఉంది. రేపటి ప్రశ్నలకు తయారుకావలసిన అవసరం ఉంది. 9 గంటలకు పూర్తి చేయండి. మిగతాది రేపు చూద్దాము.

ఛైర్మన్ః దేవుడుగారూ, 10 నిమిషాల్లో ముగిస్తారా, లేక రేపు మాట్లాడతారా?

శ్రీ జి. దేవుడుః రేపు మాట్లాడతాను...

Mr. CHAIRMAN: Now the house is adjourned to meet again at 8.30 am tomorrow i.e. 24th March,2005.

( The house then adjourned at 8.53 p.m., to meet again at 8.30 a.m., on Thursday, the 24th day of March,2005 )